సంపుటము XVI
నెం. 2

29 ఆగస్టు, 1991
గురువారం,
(శక సం. 1913,
భాద్రం – 7).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ నెం.

1. ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. 145

2. స్వల్పావ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు. 180

3. ప్రకటన:

శ్రీ కె. బలరామ్ కృష్ణమూర్తి, ఎం.ఎల్.ఎ. విడుదల గురించి. 189

4. సభా కార్యక్రమము. 189

5. రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:

మహబూబ్‌నగర్ నివాసి శ్రీ బార్ల శంకర్ తప్పిపోవుటను గూర్చి. 210

(తరువాయి 3వ కవరుల్లో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ, ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1991

J.No. 179

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ డి. శ్రీపాదరావు
ఉపసభాపతి	:	శ్రీ ఏ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి
	:	శ్రీ డి. నరసయ్య
	:	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
	:	శ్రీ డి. చినమల్లయ్య
కార్యదర్శి	:	శ్రీ ఏ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి
	:	శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఏ. పద్మనాభన్
	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
	:	శ్రీ బి.వి. రామారావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ కె. శౌరిరెడ్డి
	:	శ్రీ ఏ. సత్యనారాయణమూర్తి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
	:	శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ బి. శ్రీనివాసులు
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
	:	శ్రీ ఏ. వెంకట్రావు
	:	శ్రీ ఎస్. స్వామిలాస్
	:	శ్రీ వై. వెంకటేశ్వరరావు
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ ఎమ్.వి. హెచ్. కేశవరావు

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

నల్గొండ జిల్లా, నూతనకల్లులో సి.ఐ. బాధులకు అక్రమ చెల్లింపులు

71–

*1658– సర్వశ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం), ఎ. మాధవరెడ్డి (భోన్గిర్).– సాంక్షిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెల్పెదరా:

(అ) నల్గొండ జిల్లా నూతనకల్లు మండలంలో మండల రెవిన్యూ అధికారి సామూహిక నేద్యపు బాధులకు రైతులకు బిల్లులు చెల్లించుటలో మద్దిరాల గ్రామ రైతులకు డబ్బు చెల్లించకుండా ఖాళీ కాగితములపై వారి సంతకాలను తీసుకొని రూ 20,000/–ల మేరకు ఆ గ్రామ రైతులను మోసగించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు అధికారిపై తీసుకున్న చర్యయేమి?

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి ఎమ్. లక్ష్మీదేవి):–

(అ) అవునండీ, మండల రెవిన్యూ అధికారిపై నల్గొండ కలెక్టరు ఉత్తరువు చేసినట్టి రెగ్యులరు విచారణలో అయిదు ఆరోపణలు చేయడం జరిగింది. వీటిలో ఈ క్రింది ఆరోపణలను రుజువు చేయడమయింది:

(1) మండల రెవెన్యూ అధికారి లబ్ధిదారులకు చెల్లింపులు చేసే బదులు మద్దిరాల గ్రామంలో సామూహిక నేద్యపు బాధులు త్వివ్వకంకోసం ప్రయివేటు కంట్రాక్టరును నియోగించారు.

(2) విద్యుత్ మోటార్లను సరఫరా చేయడమవుతుందని చెప్పి ఖాళీ కాగితాలపై మండల రెవెన్యూ అధికారి లబ్ధిదారుల సంతకాలను తీసుకున్నారు. అయితే లబ్ధిదారులకు విద్యుత్ మోటార్లను సరఫరాచేయడం జరుగలేదు.

(2) నల్గొండలోని షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరునుండి అందిన మదింపు నివేదికల ప్రకారం నాలుగు సామూహిక నేద్యపు బాధుల త్వివ్వకానికిగాను మండల రెవెన్యూ అధికారి రూ 10,701–00ల అధిక మొత్తాన్ని చెల్లించారు.

*An asterisk before the name indicates confirmation by the Member.

(ఆ) నియమావళి ప్రకారం శిక్ష విధించడానికై నల్గొండ కలెక్టరు అపరాధి అయిన అధికారికి షోకాజ్ నోటీసును జారీ చేస్తున్నారు.

Sri P. Ashoka Gajapathi Raju (Vijayanagaram):- Show cause notice is being issued to the delinquent officer by the Collector. This is the answer given by the Hon'ble Minister. She has agreed that the M.R.O. is in fault. Procedures have been followed. The concerned officer is involved. What is the action taken? Show cause notice issued to the delinquent officer by the Collector. If this is the way the Government functions...? Is it not encouraging dishonesty? What is the action taken against the officer? She has agreed that he is corrupt and there is dereliction of duty and everything. She said that show cause notice is issued. This Government does not appear to be serious about dishonest practices.

శ్రీమతి ఎమ్. లక్ష్మీదేవి:- అధ్యక్షా, ఈ స్కీము 1987-88కి సంబంధించినది.

(ఇంటరప్షన్స్)

ఆన్సర్ చెపుతున్నాను. ఫైనల్ రిపోర్టు 26-8-91 చ్చింది. షోకాజ్ నోటీసు - ఛార్జి మెమో ఇచ్చారు. దానిపైన ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేశారు. మరి 26వ తేదీన మనకు ఫైనల్ రిపోర్టు వచ్చింది. షోకాజ్ నోటీసు కలక్టరుగారు ఇవ్వబోతున్నారు.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we are in the eighth month. Collector has not taken action as per rules.

Mr. Speaker:- She is going to take action.

Sri P. Ashoka Gajapathi Raju:- She is going to take action after five year term is over.

Mr. Speaker:- Question No. 72 is postponed. It will be posted tomorrow when the Chief Minister will be present.

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రిగారు లేరు కనుక రేపు పెట్టిస్తున్నాము.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్):- సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. గవర్నమెంట్ ఇంప్లిమెంట్ చెయలేదు.

Mr. Speaker:- It is postponed for tomorrow. ఆన్సర్ అవుతుందనే- మీ మంచికే·

నిరుద్యోగులకు సారాయిదుకాణాల కేటాయింపు

73-

*3103- సర్వశ్రీ సి· దాస్ (సత్యవేడు), టి· పురుషోత్తమరావు (వరంగల్లు), కె· శాయిరెడ్డి (హుజూరాబాద్), వి· శివరామకృష్ణారావు (బద్వేలు):- ముఖ్యమంత్రి దయచెసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పెడదారి పట్టిన యువతను తీవ్రవాద కార్యకలాపాలకు దూరం చేయడానికై, ప్రస్తుత వేలం విధానానికి స్వస్తిచెప్పి ఇప్పుడున్న ఆదాయ స్థాయిని నిలబెట్టేందుకై జారీ ధరను తగిన విధంగా నిర్ణయించి సారాయిదుకాణాలను నిరుద్యోగ యువజనులకు కేటాయించే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) ప్రస్తుతం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న చెరుకు మడ్డి (మొలాసిస్) పరిమాణం ఎంత, అందులోనుండి సారా తయారీకై ఎంత పరిమాణం కేటాయిస్తున్నారు, సారా కొనుగోలు, అమ్మకపు ధరలు లీటరు ఒక్కింటికి ఎంత, ప్రస్తుతం జారీచేస్తున్న, విక్రయిస్తున్న సారా పరిమాణం ఎంత;

(ఇ) సారాయి బట్టీల సరఫరా చేస్తున్న పరిమాణానికి మించి ప్రతి ఏటా దాదాపు 40 కోట్ల లీటర్ల సారాను దొంగవాటుగా తయారుచేసి బాటిల్ చేసి విక్రయిస్తున్న విషయం వాస్తవమేనా?

ముఖ్యమంత్రి తరఫున రవాణా శాఖామంత్రి (శ్రీ పి· సాంబశివరావు):- అధ్యక్షా,

(అ) లేదండి·

(ఆ) వివరణను సభ సమక్షములో వుంచడమైనది·

(ఇ) లెదండి·

సభ సమక్షములో వుంచిన వివరణ

(బి) అంశానికి సమాధానం నిమిత్తం వివరణ:

1· మొలాసెస్ ఉత్పత్తి

1. 1990-91 చక్కెర సంవత్సరానికి మొలాసెస్ ఉత్పత్తి — 3·67 లక్షల మెట్రిక్ టన్నులు

2· 1990-91 ఆబ్కారీ సంవత్సరం (1990 డిసెంబరు నుండి 1990 జూన్ వరకు) నిమిత్తం సారా తయారీదార్లకు కేటాయించినట్టి శుద్ధిచేసిన స్పిరిటు పరిమాణం : 301·11 లక్షల బల్క్‌లీటరు

3.	1-10-89 నుండి సారా కొనుగోలు ధర	రూ.
	క్యాప్టివ్ డిస్టిల్లరీలు:	30 యు.పి. బల్కులీటరు ఒక్కింటికి రూ. 1.59 లు. 60 యు.పి. బల్కు లీటరు ఒక్కింటికి రూ. 0.93 లు.
	నాన్-క్యాప్టివ్ డిస్టిల్లరీలు:	30 యు.పి. బల్కులీటరు ఒక్కింటికి రూ. 1.74 లు.
4.	సారా జారీ ధర:	
	1-10-1990 నుండి	60 యు.పి. బల్కులీటరు ఒక్కింటికి రూ. 1.01 లు.
		30 యు.పి.సారాబల్కు లీటరు ఒక్కింటికి రూ. 10-50 లు.
		80 యు.పి.సారాబల్కు లీటరు ఒక్కింటికి రూ. 6-50 లు.
		30 యు.పి. సువాసన గల సారా బల్కు లీటరు ఒక్కింటికి రూ. 11.00 లు.
5.	1990 అక్టోబరు నుండి 1991 జూన్ వరకు 1990-91 ఆబ్కారీ సంవత్సరంలో జారీ అయి, తీసుకొన్న సారా పరిమాణం	915.48 లక్షల బల్కులీటర్లు.

శ్రీ టి. పురుషోత్తమరావు:- మొదటి ప్రశ్నకు లేదండి అన్నారు. వరంగల్లు, ఇతర జిల్లాలలో రాబోయేసారి సారాదుకాణాలు వేలం పెట్టడానికిగాని, ఇప్పుడు ఉన్నటువంటి బ్యాంది, ఇతర షాపులను మూసివేయాలని చెప్పడంవల్ల అసలు వేలంకు రావడానికి ఎవరూ సిద్ధముగా లేరనే విషయం మీ దృష్టికి వచ్చిందా? దృష్టికి వస్తే దీని విషయములో వచ్చే సంవత్సరం ల్సెసెన్సులు కూడా ఇవ్వరు. దీనిని మళ్ళా తీసుకోడానికి సిద్ధముగా లేరని మీ దృష్టికి వచ్చిందా? వస్తే దీనిమీద ఏవిధంగా చర్య తీసుకుంటారు? దీనిని సరిచేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. సాంబశివరాజు:- ఈ ప్రశ్న నిరుద్యోగ యువకులకు సారా షాపులు ఇవ్వడం గురించి వేశారు. దానికి నిరుద్యోగ యువకులకు ఇచ్చినందువల్ల కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఉద్దేశముతో ఇది తీసుకొవడం జరగలేదు. వరంగల్లు విషయములో వారు మనవి చేసినట్లు నక్సల్బెల్ట్ ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో సరిగా పాటలు రావడం లేదు. దానిపై చర్య తీసుకొనే దానికి వారు చెప్పిన విధంగా మేము కన్సిడర్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు:- తమరు కొద్దిగా నా రెస్క్యూకి రావాలి. ఈ విషయం మీకుకూడా పూర్తిగా తెలిసిన విషయమే. కరీంనగర్, వరంగల్లు జిల్లాలలో, దాదాపు తెలంగాణాలో ఉన్నటువంటి ఐదారు జిల్లాలలో ఈ సారా కాంట్రాక్టర్స్‌ను ఏవిధంగా తీవ్రవాద కార్యకలాపాలు చేసేవారు ఉపయోగించుకుంటున్నారో, దానితో ఏవిధంగా ఇది, ముఖ్యంగా ప్రజలపైన తీవ్రవాద ప్రభావం పడుతుంచనే ఉద్దేశముతో గ్రామాలలో ఉన్న నిరుద్యోగులకు

ముఖ్యంగా బలహీనవర్గాలకు సంబంధించిన వారికి మనము ఇది చేసి వారికి నామినేషన్ పద్ధతి మీద, ఈ దుకాణాలు ఇస్తే, హరిజనులకు, గిరిజనులకు ఇస్తే మనము వారి కార్య కలాపాలు అరికట్టడములో ఇప్పుడు ఉన్నటువంటి కంటాక్టర్స్ పద్ధతిలో, వేలం వేసే పద్ధతికి బదులుగా చేస్తే 50 శాతం····

Mr. Speaker:- Why do you give a definition of all the things?

శ్రీ టి· పురుషోత్తమరావు:- మీ దృష్టికి తెస్తున్నాను· ప్రత్యామ్నాయ పద్ధతిలో ఏమైనా ఏర్పాటు చేస్తారా?

శ్రీ పి· సాంబశివరాజు:- ఇప్పుడు నిరుద్యోగ యువకులకు ఇవ్వడం వలన ఆదాయం పడిపోయే ప్రమాదం ఉంది· అయితే తెలంగాణా జిల్లాలలో నక్సలైట్స్ ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో మాత్రం·····

(ఇంటరప్షన్స్)

రేపు వచ్చే నెలలో ఆక్షన్స్ జరుగుతాయి· అక్కడ ఆక్షన్స్‌లో సరయిన పోత్సాహం రానప్పుడు పురుషోత్తమరావుగారు చెప్పినట్లు దానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది·

డాక్టర్ టి· రాజేశ్వరరావు (వర్ధన్నపేట):- వరంగల్లు జిల్లాలో ఈ సారా పాకెట్స్ మెషీన్స్ ప్రతి కంట్రాక్టర్‌కి ఒక్కొక్కటి ఉన్నదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా; కొన్ని పోలీసు స్టేషన్స్‌కి పోతే ఎదురుగా ఈ సారా పాకెట్స్ మెషీన్స్ దర్శనమిస్తున్నాయి· గత సంవత్సరం నుంచి మాస్తున్నాను· ఇది ఈ ప్రభుత్వ దృష్టికి వచ్చినా నిర్లక్ష్యం చేసొంది అంటే ప్రభుత్వం దొంగసారా తయారికి కంట్రాక్టర్స్‌కి ఏమైనా లైసెన్స్ ఇచ్చిందా? ఎందుకంటే ప్రభుత్వం ఇచ్చే సారాయి కంటే కంట్రాక్టర్స్ ఎక్కువ అమ్ముతున్నారు· అంటే వారికి ఎక్కడి నుంచి వస్తొంది· ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా, వస్తే ఏమి చర్య తీసుకున్నారు? ఇక ఎక్కడైనా తీవ్రవాదుల బెడదవల్ల దుకాణాలు నడవక నష్టం 8·40 వాటిల్లుతున్నదో ఆ ప్రాంతాలలో నిరుద్యోగ యువకులకు ఇవ్వడంలో ప్రభుత్వానికి నష్టం ఉ· ఏమిటి?

మిష్టర్ స్పీకర్:- దొంగసారా తయారీకి పర్మిషన్ ఇచ్చారా?

(నవ్వులు)

శ్రీ పి· సాంబశివరాజు:- దొంగసారా తయారీకి అయితే పర్మిషన్ ఇవ్వలేదు· ఎక్కడైనా కంప్లెయింట్స్ వస్తే చర్య తీసుకొవడం జరుగుతోంది· ఇక వారు అడిగిన రెండవ ప్రశ్నకు అప్పుడే సమాధానం చెప్పడం జరిగిఖది·

శ్రీ డి· శివరామరాజు (అశ్వారావుపేట):- అధ్యక్షా, ఏటా 40 కోట్ల లీటర్ల సారాను దొంగచాటుగా తయారుచేసి విక్రయిస్తున్న మాట వాస్తవమేనా అంటే 'నో' అన్నారు· అంటే రాష్ట్రంలో దొంగసారా తయారు కావడంలేదని ప్రభుత్వ ఉద్దేశమా? డిస్టిలరీలలో తయారవుతున్న మొలాసిస్‌కంటే బయట ఇంకా ఎక్కువ మొలాసిస్ తయారవుతున్నది· ఈ రోజు

'ఆంధ్రజ్యోతి' పేపర్ చూడండి. 42 కోట్ల రూపాయల కుంభకోణం అని ఫ్రంట్ పే వచ్చింది. వారు ఒక్కమాటతో 'నో' అని కొట్టివేశారు. మొత్తం మీరు ఎన్ని కేసులను పట్టుకొన్నారు? ఎంత దొంగసారా తయారవుతున్నదో ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ఇక రెండవ విషయం ఏమిటంటే మా తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు 16 వేలమంది నిరుద్యోగ యువకులకు లెసెన్సులు ఇచ్చి వ్యవహారం చేసింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 10 లక్షలు అని బోరాలు ఆడడం తప్ప కనీసం 500 మంది నిరుద్యోగులకైనా ఇచ్చిన పాపాన పోలేదు. దానికి కారణం ఏమిటి? కాంట్రాక్టర్లకు బాహాటంగా, డైరెక్టుగా దొంగసారా సప్లయి అవుతోందని ఈవేళ పేపర్లో బార్డర్ కట్టి వేశారు. అది మంత్రిగారు గమనించకుండా ఒక్కమాటలో 'నో' అని కొట్టిపారేశారు.

శ్రీ పి. సాంబశివరాజు:– వారి ప్రశ్నలో 40 కోట్ల లీటర్ల దొంగసారా తయారవుతున్నదా అంటే లేదు' అని చెప్పాను. 1989–90లో 1,46,516 లీటర్ల సారాను పట్టుకోవడం జరిగింది. అలాగే 1990–91లో 2,59,143 లీటర్ల సారాను పట్టుకోవడం

శ్రీ డి నర్సయ్య (అసిఫాబాద్).– అధ్యక్షా, ప్రస్తుతం మహారాష్ట్రంలో ఉన్న విధంగా లెసెన్సులు ఇచ్చే పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెడుతుందా? దీనివల్ల నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వానికి రెవెన్యూ లాస్ కాదు, కాబట్టి దీనిని అమలుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ పి. సాంబశివరాజు:– ఆ ఆలోచన ప్రస్తుతానికి లేదు సరైన సమయంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. పురుషోత్తమరావు:– అధ్యక్షా, తెలంగాణలో ఉన్న ప్రాంతాలలో తెలంగాణులు సారాను అమ్మకుండా నిరోధిస్తున్నారన్న నెపంతో అక్కడి కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి రెంటల్ కట్టడంలేదు. ప్రభుత్వానికి రెంటల్ కట్టకుండా దొంగమిషన్స్ పెట్టి గ్రామాలలో దొంగసారాను అమ్ముకొంటున్నారు. అందువల్ల వారినుంచి రెంటల్ వసూలు చేయడానికి ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా?

శ్రీ పి. సాంబశివరాజు:– దొంగ మిషన్స్ విషయంలో డిస్ట్రిక్ట్‌వైజ్ ఇన్‌ఫర్మేషన్ కావాలంటే తరువాత తెలియజేస్తాను. మా దృష్టికి వచ్చినవాటి విషయంలో చర్య తీసుకోవడం జరుగుతుంది.

Sri P. Ashoka Gajapathi Raju:- I want to draw your attention along with the Minister's attention to the answer. He has said quantity of arrack issued and lifted during the similar period 9,15,48,000 lakh bulk litres. Arrack is nothing but rectified spirit and water. There is a ratio that is involved. The crux of the problem is what is that ratio. This answer itself is in proportion to that ratio. This is my question. దానిలోనే ఉంది అంతా కుంభకోణం. Let him tell what the ratio

Sri P. Sambasiva Raju:- Please put the question again.

Mr. Speaker:- He wanted to know the bulk ratio.

Sri P. Ashoka Gajapathi Raju:- After all what is the arrack? It is rectified spirit and water and nothing else.

Sri P. Sambasiva Raju:- I request the Hon'ble Member to put the question separately. It is a question pertaining to unemployed youth but not that.

Sri P. Ashoka Gajapathi Raju:- The Minister is incapable of answering. Please tell us. This question is a supplementary. మొత్తం రాష్ట్రాన్ని లూటీచేస్తుంటే మమ్మల్ని కూర్చోమంటే, సపరేట్ క్వశ్చన్ వేయమంటే ఎట్లా?

శ్రీ కె· రామచంద్రరాజు (ఉండి):- అధ్యక్షా, రాష్ట్రంలో సారా కంట్రాక్టర్లు దొంగతనంగా సారా పాకెట్లను తయారు చేస్తున్నారు· ప్రభుత్వం దానిని గుర్తించి దొంగసారా పాకెట్లను తయారుచేసే ఎన్ని మిషన్స్ పట్టుకొన్నారు? పశ్చిమ గోదావరి జిల్లాలో ఏమైనా మిషన్స్ హాండోవర్ చేసుకొన్నారా?

శ్రీ పి· సాంబశివరాజు:- అధ్యక్షా, ఎన్ని మిషన్స్ సీజ్ చేసుకోవడం జరిగిందో డిస్ట్రిక్ట్‌వైజ్ ఇన్‌ఫర్మేషన్ సభ్యులకు ఇవ్వడం జరుగుతుందని ఇందాకే మనవిచేశాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్కెకల్):- అధ్యక్షా, ప్రస్తుత ఆబ్కారీ సంవత్సరంతో ప్రైవేటు వ్యక్తులకు ఎంతమేరకు రెక్టిఫైడ్ స్పిరిట్ ఇవ్వడం జరుగుతున్నది? సారా కంట్రాక్టర్లకు కాకుండా ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చారా? ఇస్తే ఎంత ఇచ్చారు? అది పూర్తిగా దొంగసారాను తయారుచెయడానికి ఉపయోగించడం జరుగుతోందని ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే ఏం చర్య తీసుకొన్నారు?

శ్రీ పి· సాంబశివరాజు:- ప్రైవేటు వ్యక్తులకు ఎంత ఇచ్చారన్న సమాచారం నా దగ్గరలేదు· కాని····

(అంతరాయము)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చారో లేదో కూడా తెలియదా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:- ప్రభుత్వానికి లాభంవచ్చే విధంగా సలహా ఇస్తాం అధ్యక్షా·

Mr. Speaker:- Please hear him. He is telling.

శ్రీ పి· సాంబశివరాజు:- ఈ ఆబ్కారీ సంవత్సరంలో ఆర్· ఎస్· ప్రొడక్షన్ 542 లక్షల బల్క్‌లీటర్స్ వచ్చింది· అందులో అరక్ తయారీకి 380 లక్షల బల్క్ లీటర్స్ ఎలాట్

చెయడం జరిగింది. ఇంకెవరెవరికి ఇచ్చామో మనవి చెస్తాను. Rectified spirit is allotted to industrial and pharmaceutical and other units. This allocation for the last few years will be given separately. డిటెయిల్స్ సపరేట్‌గా ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఈ ఎక్సయిజ్ ఇయర్‌లో పెర్సెంటేజు వ్యక్తులకు ఎంత ఇచ్చారో చెప్పకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– అంతకన్నా ఎక్కువ ఆన్సరిలెదు. లేటర్స్‌తో సహా చెప్పారు

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఆన్సర్ లేకపోతే ఇంకేమి ఉంది?

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట):– అధ్యక్షా, నావి రెండు ఉప ప్రశ్నలు, నిరుద్యోగులకు సారా దుకాణాలు ఇస్తున్నారన్న ప్రతిపక్ష రానవసరం లేదు. ఎందుకంటే ఇప్పటికే 8, 10 మంది చొప్పున ప్రతి గ్రామంలోనూ ఈ వృత్తిలో ఉన్నవారు ఉన్నారు. కాని ప్రభుత్వంవారు ఇప్పటిమాదిరిగా గ్రూపు వారీజులు పెట్టకుండా ఏ ఊరికి ఆ ఊరు ఏ దుకాణానికి ఆ దుకాణం – విడివిడిగా ఇస్తారా? ఇక రెండవ ఉప ప్రశ్న ఏమిటంటే మీరు ఒక ఫిక్స్‌డ్ రేట్ ఏర్పాటుచేసి అందులో కమిషన్ ఇంత అని ఏర్పాటు చేసి అమ్మిస్తారా?

శ్రీ పి. సాంబశివరావు:– కిందటి సంవత్సరం ఏ పాలసి ఉందో ఆ పాలసినే కంటిన్యూ చెయడం జరుగుతుంది.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సలహా 'ఇస్తామండి ... వన్ సెకండ్ ఇవ్వండి...

మిస్టర్ స్పీకర్:– నో... యు కాంట్ కమాండ్... I have given chance to Mr. Chandrababu Naidu, but you cannot demand like that.

Sri N. Chandrababu Naidu:– Sir, in the reply, they have said "No". మీరు చెప్పిన సమాధానంలో 'లేదు' అన్నారు. ఈ రోజు చెప్పుతున్నాను మీకు – ఒక్క నల్గొండ జిల్లాలో 60 లక్షల లీటర్లు దొంగసారాయి అమ్ముతున్నారని ఆంధ్రప్రభ పేపర్‌లో వచ్చింది. ఒక లీటర్‌కు రు. 40 రెవిన్యూ పోతూ ఉన్నది. మొత్తం కలిసి 24 కోట్ల రూపాయలు ఒక్క నల్గొండ జిల్లాలో ప్రభుత్వానికి నష్టం వస్తుంది. రావలసిన ఆదాయం పోయింది. ఇక్కడే కాదు రాష్ట్రం మొత్తం అన్ని జిల్లాలలో కూడా ఇదీ జరుగుతూ ఉన్నది. విలేజ్‌లో కాటేజ్ ఇండస్ట్రీగా తయారైంది. దీన్ని లాస్ట్ టైమ్ రెయిజ్ చేశాను, ఆ రోజు మంత్రి హామీ ఇచ్చారు. ఏక్షన్ తీసుకోలేదు. ఈ రోజు రాష్ట్రంలో ఎన్ని లక్షల లీటర్లు సారాయి దొంగతనంగా తయారు చేస్తున్నారు? దీనివల్ల ఎంతనష్టం వస్తుంది. ప్రభుత్వం ఏమి ఏక్షన్ తీసుకుంది? వివరాలు దయచేసి [illegible]చేయండి?

శ్రీ పి· సాంబశివరాజు:– అధ్యక్షా, నేను ఇదివరకే చెప్పడం జరిగింది· 40 కోట్ల లీటర్లు కరెక్టు కాదు· 1989–90లో ఒక లక్షా 46 వేలు, 90–91లో 2 లక్షల 59 వేలలీటర్లు అక్రమ సారాయిని పట్టడం జరిగింది· ఇవాళ పేపర్లో వచ్చింది అన్నారు – అది యదార్థం కాదు· ఏమైనా స్పెసిఫికిగా ఉంటే, వారు చెప్పితే మేము చర్య తీసుకోవడం జరుగుతుంది· ఈ క్వశ్చన్ వేసింది వేరు, సప్లిమెంటరీస్ వేరుగా ఉన్నాయి·

శ్రీ ఎన్·టి· రామారావు (హిందూపూరు):– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న, ప్రజలకు సంబంధించినది· కేవలం ఏ మంత్రివర్యులకో, ఏ శాసనసభ్యులకు సంబంధించింది కాదు· కాని, ఇది ప్రజల డబ్బు· ప్రజల డబ్బును పూర్తిగా సంక్షేమ కార్యక్రమాలు చెయడానికి మనకు ప్రజలు అధికారాలు ఇచ్చారు· కేవలం గుత్తాధికారంగా, మనకు వచ్చిన అధికారాన్ని దుర్వినియోగపరుస్తూ, ప్రజల కోసం ఆత్మను అమ్ముకోవడం ఇదివరకు తెలుగుదేశం కంటే ముందు సారీనా 220కోట్ల ఆదాయం వచ్చింది· తరువాత మా హయాంలో 440 కోట్లు పెంచడం జరిగింది· ప్రతి విషయంలో కూడా శ్రద్ధ వహించి, గుత్తాధికారం, పెత్తనం పోవాలనేటటువంటి విధానం అమలు చేయడం జరిగింది· సిన్నకాక మొన్న ఎన్నికల సందర్భంగా మూడు రోజులు నిషేధం అన్నారు· రెండు రోజులు ప్రభుత్వానికి ఇచ్చుకున్నారు· పూర్తిగా వారికి తెలియదు· యీ విషయంలో తెలుసుకోండి? అదేవిధంగా, చిత్తూరు జిల్లాలో అక్రమ సారా తయారు చేశారు· Sir, this is my question – I am asking it. అక్రమంగా రిసీజన్ చేశారు, కొటానుకొట్ల రూపాయలు అక్కడ గౌరవనీయులైన ఉన్నతపదవిలో ఉన్న వ్యక్తి, ఆయన పూర్తిగా పంచేటట్లు పూర్తిగా జేబులో వేసుకొన్నారు·

(ఇంటరప్షన్స్)

లెట్‌మీ ఫినిష్· అధికారులు వారు డబుల్ చేయడానికి అవకాశం ఇచ్చి నల్లగొండ జిల్లాలో చేశారా లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను· సూటిగా సమాధానం చెప్పండి? ఎందుకంటే ఇది ప్రజల డబ్బు·

శ్రీ పి· సాంబశివరాజు:– అధ్యక్షా, ప్రతిపక్షనాయకుల ఉపన్యాసం విన్నాం· దానికి సరైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది·

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్·టి·రామారావు:– నిచానికి పాల్పడిన దానికి నిరసనగా నా తుండు గుడ్డను మీకు అర్పిస్తున్నాను·

(తెలుగుదేశం పార్టి సభ్యులందరు తమ స్థానంలో నిలబడ్డారు, వెంటనే శ్రీ ఎన్·టి· రామారావు వెళ్లి తమ తుండుగుడ్డను సభాపతి టేబుల్‌పైన ఉంచి వచ్చారు)·

(ఇంటరప్షన్స్)

Sri P. Ashoka Gajapathi Raju:– Sir, this is not the correct answer. There is a Point of Order. What is this Sir?

Mr. Speaker:- There cannot be any Point of Order in the Question Hour. This is for your information please. The answer is already given. Please resume your seat.

సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి (శ్రీ పి. కృష్ణమూర్తి):- అధ్యక్షా,...

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్...

శ్రీ పి. కృష్ణమూర్తి:- నా కళ్లజోడును మీ బల్లమీద పెడతాను అధ్యక్షా...

(వెంటనే శ్రీ పి. కృష్ణమూర్తి కళ్లజోడును తీసి సభాపతి బల్లపై ఉంచడం జరిగింది)

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- పాయింటు ఆఫ్ ఆర్డర్...

మిస్టర్ స్పీకర్:- నో పాయింటు ఆఫ్ ఆర్డర్...

(ఇంటరప్షన్)

శ్రీ పి. సాంబశివరాజు:- అధ్యక్షా, సుదీర్ఘమైన ప్రశ్నవేశారు వారు. దానికి వారు అనేకమైన అభిప్రాయాలు వ్యక్తంచేశారు. వారి తాలూకు సహకారం తీసుకుని, వారు చెప్పిన విషయాలను శ్రద్ధగా పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

(తెలుగుదేశం పార్టీకిచెందిన గౌ. సభ్యులందరూ నిలబడ్డారు)

శ్రీ ఎన్.టి. రామారావు:- ప్రజలకు సంబంధించిన డబ్బు కొట్టుకుపోతుంటే మనం ఎందుకు ఇక్కడ? తమద్వారా అడుగుతున్నాను. ఇది ప్రజల డబ్బు. సమాధానం చెప్పాలి. ప్రజల డబ్బు దుర్వినియోగం అయింది. రు. 150 కోట్లు తిన్నారు సమాధానం చెప్ప మనండి. ప్రజల పక్షాన అడుగుతున్నాను. కావాలంటే హౌస్ కమిటీ వెయండి. నేను డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్రతిదానికీ హౌస్ కమిటీ అంటే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీ సభ్యులతో) మీ లీడర్ మాట్లాడుతున్నారు. దయచేసి కూర్చోండి

శ్రీ పి. సాంబశివరాజు:- ఎక్కడయినా దుర్వినియోగం అయితే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ఈ సంవత్సరం ఆదాయం....

(తెలుగుదేశం పార్టీకిచెందిన గౌ. సభ్యులు ఒక్కసారిగా మాట్లాడనారంభించారు)

నన్ను చెప్పనివ్వండి.....

మిస్టర్ స్పీకర్:- ఎప్పుడు చెప్పినా ఇంతకంటె ఎక్కువ అన్సర్ రానప్పుడు ప్రెస్ చేయడానికి లేదు. ఈ ప్రశ్నకు 15, 20 నిముషాలు ఇచ్చాను. ఛాన్స్ ఇవ్వకపోలేదు. ప్రతిపక్ష నాయకుల ప్రశ్నకు మంత్రిగారు చెబుతున్నారు చెప్పనివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి· వెంకటేశ్వరరావు (మధిర):– ఒక్క అవకాశం ఇవ్వండి· ప్రొసీజర్‌కి సంబంధించి చెబుతాను· తమరు ఛైంబర్స్‌లో సమావేశం పెట్టారు ఫ్లోర్ లీడర్స్‌తో· సభను పీస్‌ఫుల్‌గా నడుపుకునేందుకు కొన్ని సియమసిబంధనలు అనుకున్నాము· సర్వేన పద్ధతిలో అధికార పార్టీవారు సమాధానాలు అందించడం లేదు· మంత్రులు రెచ్చగొట్టే సమాధానాలు చెప్పరాదు· మర్యాదగా మాట్లాడాలి· మాట్లాడేవారికి ఎవరి పద్ధతులు వారికుంటాయి· అపోజిషన్ లీడర్ కాని సభానాయకులు కాని మాట్లాడేటప్పుడు కనీస మర్యాదలేకుండా ఉంటె హౌస్‌కు ఉన్న విలువెమిటి? శ్రీ పి· కృష్ణమూర్తిగారు స్పందించిన తీరు ఏమిటి? మీరు ఇచ్చే రూలింగ్‌కు మేము బద్ధులమవుతాము·

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· కృష్ణమూర్తి:– అధ్యక్షా,·····

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– వారు మర్యాద ఉల్లంఘిస్తున్నారు· ఇదెం మర్యాద? అట్లాగే తెలుగుదేశం పార్టీవారికి చిన్నసూచన, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడేటప్పుడు, డెప్యూటీ లీడర్ మాట్లాడెటప్పుడు వారివెపు నుంచి ఇద్దరు, ముగ్గురు ఒకెసారి లెచి మాట్లాడరాదు· ప్రధానంగా అధికార పక్షం ఇది పాటించాలి· తమరు రూలింగ్ ఇవ్వాలి· ఎవరి పద్ధతి వారికి ఉంటుంది· సమాధానం సర్వేన పద్ధతిలో చెప్పాలి కాని, రెచ్చగొట్టేలా చెప్పరాదు·

(ఇంటరప్షన్స్)

శ్రీ నిపౌచ· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, నెను చెప్పెది····

మిస్టర్ స్పీకర్:– ఎప్పటికి మీరు మాట్లాడాలి అంటే, నేను ఎట్లా క్వశ్చన్ అవర్ పూర్తి చెయ్యగలను?

శ్రీ నిపౌచ· విఠల్‌రెడ్డి:– మా అభిప్రాయం తెలుసుకోవాలి కదా?

మిస్టర్ స్పీకర్:– మి అభిప్రాయం తెలిసింది కనుకనే చెబుతున్నాను· గం· 9–05 వరకూ ఈ ప్రశ్నకు అవకాశం ఇచ్చాను· రూలింగ్ వెరె తరువాత· క్వశ్చన్ వెసిన వారు తప్ప, మీగతా వారంతా లెచి మాట్లాడె పద్ధతులు అవలంభించడం మంచిది కాదు· మరొకసారి విజ్ఞప్తి చెస్తున్నాను· ప్రతిపక్ష నాయకులు లెచినప్పుడు, సభానాయకుడు లెచినప్పుడు ఇరుపక్కవ వారూకూడా ఒకెసారి నలుగురు లెచి మాట్లాడడం మంచిది కాదు· మాసెందుకు బాగుండదు· వెంకటేశ్వరరావుగారు ఎంతో బాధతో చెప్పారు· దానిని గుర్తించక పొతె ఎట్లా? నెను అల్‌రెడి రిక్వెస్ట్ చెశాను· అయినా మళ్ళి రూల్స్‌కి వ్యతిరెకంగా పొతున్నాము·

(ఇంటరప్షన్స్)

పంచదార, వాణిజ్యం, ఎగుమతుల ప్రొత్సాహం శాఖలమంత్రి (శ్రీ మహమ్మద్ జాని):– అధ్యక్షా,····

Mr. Speaker:- I have not completed my point. You have to give respect to this Chair whoever he may be. When I said that, after this question there cannot be anything. I am going to another question. సభను హుందాగా నడపడానికి సమావేశం పెట్టుకున్నాము· సోమవారం కూడా సమావేశం పెడతాను· నేను ఎంతో బాధతో చెబుతున్నాను· ఒకేసారి నలుగురు లేచి, మాట్లాడితే సభా నాయకుడు బాధ పడతారు· ప్రతిపక్ష నాయకుడు బాధ పడతారు· మనకు కొంచెం కూడా బాధ లేకపోతే ఎట్లా? పెనుమన్న వారు అంతా నవ్వుతారు· మూడడానికి అకివర్డిగా ఉంటుంది· మీరు ఏమనుకున్నా సరే· I am not going to give this time to you also. సబ్జెక్ట్ కనసర్న్ లేకుండా, డెలికెట్ చెసిన వారు తప్ప, అనవసరంగా సభ్యులు మాట్లాడడం మంచిది కాదు· క్వశ్చన్ నెం·3366 తిసుకుందాము· మినిష్టర్ ఫర్ ముసిసిపల్ అడ్మినిస్ట్రేషన్····

(ఇంటరప్షన్స్)

ఎవరూ మాట్లాడరాదు నేను రూలింగ్ ఇచ్చాను·

(పురపాలక శాఖామంత్రి శ్రీ ఎం· నరసింహారెడ్డి ప్రశ్నకు సమాధానం చదవడం ప్రారంభించారు)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- నో, నో, నో···

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నేను రూలింగ్ ఇచ్చిన తరువాత మాట్లాడడానికి వీలులేదు·

శ్రీ ఎన్·టి·రామారావు:- పెద్ద ప్రజలమీద కొంత గౌరవం ఉంచండి ఒకటి, రెండూ కాదు· రూ· 150 కోట్ల కుంభకోణం· మెము అందరమూ, గొంతుకలు పోయెట్లు అరుస్తున్నాము· హవుస్ కమిటీ వేయడానికి అభ్యంతరం ఏమిటి? తప్పేమిటి? దయచేసి చెప్పమనండి· న్యాయం చెప్పాలి·

Mr. Speaker:- I appreciate that thing also but when I have given the ruling, you also consider that. After that (the Ruling) there cannot be anything further.

శ్రీ ఎన్·టి· రామారావు:- హవుస కమిటీ వెయండి· ప్రజల సొమ్ము ఈ విధంగా దోపిడీ చేయబడుతుంటె ఎట్లా? ఎట్లా ఊరుకొమంటారు?

మిస్టర్ స్పీకర్:- కావలిస్తే, దీనిమీద ఏమి ఇబ్బంది ఉందో మంత్రిగారిని అడుగుతాను· రిటెన్ ఆన్సర్ పంపడం జరుగుతుంది అంతె కాని రూలింగ్ మీద క్వశ్చన్ లెదు·

శ్రీ సివాని· విద్యాసాగరరావు:- మి రూలింగును నేను ప్రశ్నించడంలెదు· ఈ ప్రశ్న క్లంప్లీట్ కాలేదని అంటున్నాను· ఎందుకంటె కండువా, కళ్ళజోడు అక్కడె ఉన్నాయి·

పరిష్కారం చెయ్యండి· క్వశ్చన్ వాయిదావేసి ప్రొటెస్టుగా మీరు కండువా వేసుకుని, కళ్లజోడు పెట్టుకోకండి·

మిస్టర్ స్పీకర్:- ఎవరివి వారికి పంపుతాను·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:- మీరు అందరికీ అవకాశం ఇస్తారు· నాకు ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి· క్వశ్చన్ నెం· 3366·

(శ్రీ ఎం· నరసింహారెడ్డి ప్రశ్న నెం· 3366 కు సమాధానం చదవసాగారు)·

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అభ్యంతరం తెలుపసాగారు)·

మిస్టర్ స్పీకర్:- తిరిగి ఒకెసారి పదిమంది లేచి మాట్లాడుతున్నారు· ఏమిటిదీ? మీరు ఏమయినా అనుకోండి· ఇదెంత మాత్రం మంచిది కాదు·

శ్రీ ఎ· మాధవరెడ్డి:- మా అభిప్రాయాలు చెప్పనవసరం లేదా?

మిస్టర్ స్పీకర్:- ఇది పద్ధతి కాదు· మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి·

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరం తెలుపుతూ మాట్లాడసాగారు)

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- When I have given a ruling, please don't talk about it. I have already given a ruling.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- ఏమిటిది? అసెంబ్లీ ఎందుకు? మీమందుకు? ఎందుకిక్కడ? నో - నో

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ· సభ్యులు మాట్లాడసాగారు)

మిస్టర్ స్పీకర్:- రూలింగ్‌కు విరుద్ధంగా పోతే మంచిది కాదు· విరుద్ధంగా పోతే If you don't consider the ruling also, how can I manage? అందరికీ చెబుతున్నాను· If you don't consider that also, I have to name....

Sri K. Vidyadhara Rao (Chintalapudi):- Sir, you are shielding the Government and....

(ఇంటరప్షన్స్)

Sir, this Government, in its attitude is involving itself 9·10
and is involved in large scale siphoning off of finances which ఉ·
have to come to the State by receiving heavy kick backs. అధ్యక్ష,

నిన్నకూడ మెజరీ యూనిట్స్‌కు రెక్టిఫైడ్ స్పిరిట్ ఇవ్వకుండా డైరెక్టుగా మొలాసిస్ ఎందుకు ఇచ్చారంటే సరయిన సమాధానం చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్:– నిన్నటిది ఈరోజు ఎందుకు?

శ్రీ కె. విద్యాధరరావు:– వినండి దయచేసి. ఇవ్వాళ వీళ్ళు భారీఎత్తున మిస్‌యూజ్ చేస్తున్నారు. ఎక్సయిజు పాలసీని ఇష్టం వచ్చినట్లు వాడి డైల్యూట్ చేసి They are encouraging illicit distillation. Let a House Committee be appointed. All the issues will come out. దయచేసి హౌసు కమిటీ వేయమనండి. అన్ని విషయాలూ బయటకు వస్తాయి. స్కేట్‌కు లాస్ వస్తోంది.

మిస్టర్ స్పీకర్:– రిటెన్ ఆన్సర్స్. అన్ని టెబిల్‌మీద పెట్టమనడం జరుగుతోంది. అంతకన్నా మీరు అడిగిన దానిలో ఆన్సర్ వచ్చేట్లుగా లేదు. అంతకన్నా రాదు. It will be placed on the Table.

శ్రీ కె. విద్యాధరరావు:– లార్జ్‌స్కేల్‌లో థెఫ్ట్ జరుగుతోంది. రాష్ట్రానికి కోట్లాది రూపాయలు నష్టం వస్తున్నది. హౌసు కమిటీ వెయ్యమనండి. *** వారు తీసుకోకపోతే హౌసు కమిటీ వేయమనండి. *** నిన్నకూడా తమ సమాధానంలో చెప్పారు. కోట్ల రూపాయలు ఇండస్ట్రియల్ యూజ్‌కి.....

(అంతరాయం)

Mr. Speaker:- Minister for Municipal Administration.

(శ్రీ ఎం. నరసింహారెడ్డిగారు క్వశ్చన్ నెం. 74కు సంబంధించిన జవాబును చదవడం కొనసాగించారు).

(Interruptions)

Mr. Speaker:- You must regard me atleast.

Sri K.Vidyadhara Rao:- Is this Government interested in appointing a House Committee or not? ఒకసారి చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:– అలరెడి లేదని వారు చెప్పారు. మళ్ళీ అడిగినా అదే వస్తుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– మళ్ళీ చెప్పమనండి.

Mr. Speaker:- No House Committee.

శ్రీ కె. విద్యాధరరావు:– అయితే ***

(అంతరాయం)

ఈ రాష్ట్రాన్ని అమ్మెయ దలచుకున్నారా ఈ ప్రభుత్వం.

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair.

పంచదార, వాణిజ్యం, ఎగుమతుల ప్రోత్సాహ శాఖలమంత్రి (శ్రీ మహ్మద్ జానీ):– సర్, వన్ క్లారిఫికేషన్· ***ఈ హౌసులో ఎలిగేషన్స్ చెస్తున్నారు· వాళ్ల డిక్టేషనతో నడవ వలసిందేనా ఈ హౌసును· మీరు చెప్పవలసిందిగా మీ దగ్గరనుంచీ క్లారిఫికేషన్ అడుగుతున్నాను· హౌసు కమిటీ వెయమంటున్నారు· నేను కూడా 7సంవత్సరాల నుంచి ఈ హౌసులో సభ్యుడిగా ఉన్నాను· అనేక క్లారిఫికేషన్స్ అక్కడ ఉండి వారిని అడిగాను· ఏ మాత్రం క్లారిఫికేషన్స్ ఇచ్చారో ఇక్కడ తమకూ అనుభవమే· మనకూ అనుభవమే· దయచేసి వారి డిక్టేషన్ ప్రకారం కాకుండా తమరు రూల్సుప్రకారం సభ నడపాలని కోరుతున్నాను·

(అంతరాయం)

Minister for Major Industries (Sri P. Ramachandra Reddy):– Sir,...

Sri P. Ashoka Gajapathi Raju:– Mr. Speaker, Sir...

Sri P. Ramachandra Reddy:– I am on my legs and want to speak about maintaining order in the House. If people like Mr. Raju would like to speak-whatever they like.....

(Interruptions)

సర్, వాళ్లకు సంబంధం లేదు నేను హౌసు ఆర్డర్ విషయంలో ఉన్నాను తెమరు నాకు అనుమతి ఇచ్చారు· నేను మాట్లాడుతున్నాను· గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు వెళ్లిపోయారు· వారు నిలబడినప్పుడు కూడా వాళ్ల పార్టీవాళ్లు 10 మంది లేచి నిలబడడం, మాట్లాడడం సంప్రదాయం కాదు·

మిస్పర్ స్పీకర్:– ఐ హావ్ ఆల్రెడీ సెడ్

(అంతరాయం)

శ్రీ పి రామచంద్రారెడ్డి:– నాకు తెలుసు· మీరు చెప్పినా వారు వినే పరిస్థితిలో లేరు· అవసరం లేదని అనుకుంటున్నారు· జ్ఞాపకం పెట్టుకోండి ఈ పద్ధతిమారకపోతే ఇక్కడ కుస్తీలు జరుగుతాయి· అసెంబ్లీ జరగదు· అశోకగజపతి రాజువంటివాడు, తెలివి గలవాడూ, చదువుకున్నవాడూ, ఆ విధంగా ఉంటే హౌసు ఎట్లా నడపాలి· అన్ని సమాధానాలు చెప్పాము· ఒక పదము వేరే ఉద్దేశ్యంతో వాడుకుంటే అది కూడా కరెక్టు చెసుకున్నాము· విద్యాధరరావుగారు సడెన్‌గా లేచి *** అది రికార్డులలోకి పోకుండా తొలగిస్తే బాగుంటుంది ఇకముందు అట్లా అనకండి -మేము కూడా అనగలుగుతాము చాలా బాధ్యతారహితంగా అన్నారు

(అంతరాయం)

మిస్పర్ స్పీకర్:– ఐ లుక్ ఇన్‌టు ఇట·

*** Expunged as ordered by the Chair.

శ్రీ వి. రామచంద్రారెడ్డి:- చాలా బాధ్యతారహితంగా మేము కూడా అనగలుగుతాము. ***

(అంతరాయం)

వాటిజ్ దిస్. ఈజిట్ ది వె....

విద్యాధరరావుగారు వాళ్ల మెంబర్లను కంట్రోల్‌లో పెట్టుకొలేకపోతే వారి లీడర్‌ను పిలవండి. ఇది పద్ధతి కాదు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- నేను ఇప్పటికి 74వ ప్రశ్నకు 2 సార్లు సమాధానం చదివాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎందుకు భయపడుతున్నారు. ప్రభుత్వానికి రెవిన్యూ అవసరం లేదా?

(అంతరాయం)

Mr. Speaker:- If you don't concede, I am sorry. Now, Minister for Municipal Administration.

(The Minister for Municipal Admn. read out the Answer amidst interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మా క్వశ్చన్‌కు ఆన్సర్ రాలేదు.

Mr. Speaker:- Now, I request you once shall I carry on with the business or postpone. The question has been answered and now they will place it on the Table of the House. The matter is over.

(Interruptions from Opposition Benches)

I have given my ruling.

శ్రీ కె. విద్యాధరరావు:- కోట్లాది రూపాయలు స్కేట్‌కు నష్టం వచ్చిందని మేము మీ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంటే వారు అంగీకరించడం లేదు. The Government is not at all bothered.

Mr. Speaker:- That is over, now we have to close the matter.

(శ్రీ ఎం. నరసింహారెడ్డిగారు 74వ ప్రశ్నకు ఆన్సర్ చదవడం మొదలుపెట్టారు).

***Expunged as ordered by the Chair.

ప్రశ్నలు – వాయిదా సమయం మించిపోయింది. 2 [illegible]

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా

(అంతరాయం)

(Sri P. Ashoka Gajapathi Raju and some other [illegible] rose to speak)

మిస్టర్ స్పీకర్:– ఒకరు నిలుచుని మాట్లాడుతుంటే [illegible] ఆచారాన్ని వీడిది పెట్టుండి. వాళ్ళూ, మేయ [illegible] నుద్దేశించి) లెట్ దెమ్ స్పీక్.

శ్రీ ఎన్ టి. రామారావు:– నేను వెళ్ళలేదు యాంటీ ఛాంబర్ [illegible] కింద నేను

(Interruptions)

Mr. Speaker:– That matter is over. I request the Leader.....

(Interruptions)

You have no patience at all. Do you want to carry on like that? మీ అందరికీ తెలిసిన మాటలే. మళ్ళీ ఒకసారి రూలింగును రిపీట్ చేస్తే నాకూ బాధగా ఉంటుంది.

శ్రీ ఎన్.టి. రామారావు:– రామచంద్రారెడ్డిగారు చెప్పారు చాలా సంతోషం. ఏమయినా పొరపాట్లు ఉంటే మాటదాటితే ఏమి అనుకోవద్దు. అనుమానాలున్నాయి మీకు తెలుసు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎన్ని హౌసు కమిటీలు వేసింది, ఎన్ని జుడీషియల్ ఎంక్వయిరీలు వేసింది – నేనే వేసాను. మీరే చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– వెయవమ్ము, దానిలో ఏమీ లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:– ఈనాడు రు 150 కోట్లకు సంబంధించి అనుమానాలున్నాయి. అనుమానం వచ్చింది అనుకోండి అనుమానం కాదూ, మీరు వేసినది నిజం కాదూ అని నిరూపించుకోవడం వారి ధర్మం కాదా? మేము ప్రజాప్రతినిధులుగా అడిగి తెలుసుకునే హక్కు మాకు లేదా? అని రామచంద్రారెడ్డిగారికి సవినయంగా మనవి చేస్తున్నాను. చెప్పండి.

మిస్టర్ స్పీకర్:– వారు జవాబు చెప్పరు. వారు జవాబు చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:– ఈ శాసనసభలో తమరిద్వారా వారిని అడుగుతున్నాను. రామచంద్రారెడ్డిగారు పెద్దలు, విజ్ఞులు, సమాధానం చెప్పనివ్వండి. ప్రజలకు మనం విశ్వాసం కలిగించాలా, లేదా? కేవలం జీతభత్యాలకోసం వచ్చామా? ఏ యామి సార్ ఫరిట్

Mr. Speaker:– I request the Leader of Opposition. ఎప్పుడయినా రూలింగ్ యిచ్చిన తరువాత దాని విషయం మాట్లాడేది లేకుండి. ఆ విషయం మీకు

కూడా తెలసిందే. I think you know the procedure and I need not dictate to you.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, తమరు క్షమించాలి. మాకు తృప్తి లేకుండా దాటేసి వెంటనే రూలింగు ఇవ్వామంటే ఐ మామ్ సారి. మా హక్కులను పరి రక్షించుకోవాల్సిన బాధ్యత మాపైన ఉంది.

(Interruptions)

(TDP Members, on their legs)

Mr. Speaker:- I have given twenty supplementaries and sacrificed the other questions. Do you want to stall the House?

శ్రీ ఎన్.టి. రామారావు:- అయ్యా, పెద ప్రజలను కాపాడండి. వారి హక్కులను రక్షించండని అభ్యర్థిస్తున్నాను. అది మా ధర్మం కాదా అని అడుగుతున్నాను. కుంభకోణం ఉంది అంటున్నాము. అది రామచంద్రారెడ్డిగారిని చెప్పమనండి. హౌస్ కమిటీ వేయడం న్యాయం కాదా?

Mr. Speaker:- Please hear me. You don't hear the Speaker also? మేము రూలింగు ఇచ్చిన తరువాత మళ్ళీ ఒకసారి ఏదయినా సమస్య వచ్చినప్పుడు తీసుకునే రూలింగు మీకు తెలిసే ఉంటుంది. ఎందుకంటే ప్రతిపక్ష నాయకులు. మీకు తెలియకుండా ఎవరికి తెలుస్తుంది?

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, పెద్దవారు ఉన్నారు. ప్రజలు వింటున్నారు. మర్చిపోవద్దు.

మిస్టర్ స్పీకర్:- ఐ అపి

శ్రీ ఎన్.టి. రామారావు:- ప్రజల సొమ్ము రు. 150 కోట్లు ఇంది. ఏవిధంగా దాటవేసారో ప్రజలు వింటున్నారు. ప్రజలకు సంబంధించిన విషయం. అదే మీ పద్ధతి అయితే చట్ట ఆల్టర్నేట్. కాదనేది లేదు.

Mr. Speaker:- Allright. Now, the Minister for Municipal Administration.

(శ్రీ ఎం. నరసింహారెడ్డిగారు మరలా 74వ ప్రశ్నకు జవాబు చదవడం మొదలు పెట్టారు)

(Interruptions by TDP Members)

That matter is over.

శ్రీ ఎన్. టి. రామారావు:- ఇది ఏమి లాభం లేదు. మాకు విశ్వాసం పోతోంది. మేము వెళతున్నాము.

(టి.డి.పి. గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

గుడివాడ పురపాలక సంఘంచే ఫినాయిలు కొనుగోలు

74–

*3366– శ్రీ పి· వెంకటేశ్వరరావు (ముదినెపల్లి)·– పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుడివాడ పురపాలక సంఘం కృష్ణాజిల్లా, గుడివాడలోని ఆనంద్ కార్తీక్ ఇండస్ట్రీస్‌కు పెద్ద పరిమాణాలలో (అనుమతించబడిన పరిమాణానికి మించి) సున్నం, ఫినాయిలు సరఫరాకై ఆర్డరు సిచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆనంద్ కాటేజ్ ఇండస్ట్రీస్ వారు సున్నాన్ని ఉత్పత్తి చేయని విషయం లేగ వారికి సున్నం పరిశ్రమ లేదన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకు బాధ్యులైన వారిపై తీసుకొన్న చర్య ఏమి;

(ఈ) ఆనంద్ కాటేజ్ ఇండస్ట్రీస్ తయారు చేసే వస్తువుల వివరాలెవ్వి?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:–

(అ) కాదండీ, అనుమతించిన పరిమాణానికి గుడివాడ మునిసిపాలిటీ లోబడి సున్నం, ఫినాయిలు సరఫరాచేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థకు ఆర్డరుచెసింది· కాని నేరుగా మెసర్సు ఆనంద్ కాటేజ్ ఇండస్ట్రీస్‌ను కోరలేదు· గత నాలుగు సంవత్సరాలలో పరిమితిని దాని సున్నం, ఫినాయిలును కొనుగోలు చేయలేదు·

(ఆ) కాదండి·

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు·

(ఈ) కృష్ణా జిల్లాలోని జిల్లా పరిశ్రమల కెంద్రం జనరలు మెనేజరు జారిచేసిన రిజిస్ట్రేషను ధృవపత్రాల ప్రకారం, గుడివాడలోని మెసర్సు ఆనంద కాటేజ్ ఇండస్ట్రీస్ గుల్లసున్నం, ఫినాయిలు, ఎమ్·ఎల్· ఆయిలు తయారుచెస్తుంది·

శ్రీ పి· వెంకటేశ్వరరావు:– ఆనంద కాటేజ్ ఇండస్ట్రీస్ వారికి సున్నం, ఫినాయిల్ 9·20 తయారు చెసె ఇండస్ట్రీ లెదు· దానిమీద ఎస్·ఎస్·ఐ· సర్టిఫికెట్ ఎలా వచ్చిందో మాకు ఉ· అర్థం కావడం లెదు· దానిమీద విచారణ జరపాలి·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– ఇది ఎ·పి·ఎస్·ఎస్·ఐ·డి·సి· వారు అసిస్టెంట్ యూనిట్‌గా దీనిని పరిగణించి లైసెన్సు ఇచ్చినారు· అందుకొరకు అది ఆనంద్ కాటేజ్ ఇండస్ట్రీవారితో కొనడం జరగలేదు· డైరెక్టుగా ఎ·పి·ఎస్·ఎస్·ఐ·డి·సి· యూనిట్ ఆర్డర్ ఇచ్చినచో వాళ్లపరంగా దానిని కొని ఇచ్చినారు·

మాట్లాడినవారు

(ఎ) విజయవాడలో స్థాపించిన మల్టీ పర్పస్ కారాగారం ఎప్పటికి మేము బదలు చేయగలము, మందులు మొదలైన సదుపాయాలు లేకుండా తరలివస్తలో ఎంతమంది ఉన్నారు

(బి) ఆమోదిత ప్రమాణాలకు విరుద్ధంగా సదరు జైలులో ఎక్కువ మంది ఖైదీలను ఉంచడం వల్ల ఏమైనా ప్రమాదం కూడా వాస్తవమేనా;

(సి) విచారణలో ఉన్న ఖైదీలను న్యాయ స్థానాలకు తీసుకువెళ్లే సమయంలో వెంట రక్షణగా వెళ్లడానికి సదరు కారాగారంలో పోలీసు బలగం లేదన్న విషయం కూడా నిజమేనా

(డి) అయినచో, సదరు కారాగారాన్ని నిర్దేశిత ప్రమాణాల మేరకు మెరుగుపరచడానికి, ఖైదీలకు సదుపాయాలు కల్పించడానికి తీసుకొనదలచిన చర్యలేవి?

హోం శాఖామంత్రి (డాక్టర్ ఎం.వి మైసూరారెడ్డి).-

(ఎ) లేదు
(బి) లేదండి
(సి) అవునండి
(డి) ఈ ప్రశ్నకు తావులేదు

శ్రీ ఎస్ సత్యనారాయణరావు:- లేదు, లేదు అనే సమాధానం వచ్చింది. ప్రభుత్వ రికార్డులో కూడా విజయవాడలోని జైలు శిధిలావస్థలో లేదని రుజువు చేస్తారా? ఆ రికార్డులను హౌస్‌లో ప్లేస్ చేయడానికి సిద్ధమేనా? ఆ జైలు అకామడేషన్ కెపాసిటీ ఎంత? గత రెండు సంవత్సరాలనుంచి ఎంతమందిని అక్కడ వుంచుతున్నారు?

Dr. M.V. Mysoora Reddy:- Every prisoner is entitled for a ground space of 4.65 Sq.Metres, i.e., 51 Sq. feet. Authorised accommodation in district jail, Vijayawada is 166. ప్రస్తుతం 325 మంది వున్నారు. ఎందుకంటే మామూలుగా డిస్ట్రిక్ట్ జైళ్లలో It can accommodate convicts sentenced upto two years. Undertrial prisoners are just like flooding population. వాళ్లు రోజు, రోజుకు మారుతూ ఉంటారు. వాళ్లు హాజరు అవుతారు, బెయిల్ వస్తూనే వెళ్లిపోతూ వుంటారు. కాబట్టి పొంటింగ్ పాపులేషన్ మాదిరి రావడం, వెళ్లడం వుంటుంది కాబట్టి కొంత నార్మల్ ప్రిసెక్ట్రిడ్ సెట్టింగ్స్ కంటే ఈ జైళ్లలో ఎక్కువ వున్నారు.

మిస్టర్ స్పీకర్:- నెం. 76 - నిడుమూరు మండలంలో ఫ్లోరైడ్ కలుషితాలకు సంబంధించిన ప్రశ్నను సభ్యునియొక్క అనుమతి మేరకు తొలగించడమయినది

నల్గొండ జిల్లాలో సిమెంటు ఫ్యాక్టరీల వలన కాలుష్యము

77-

*1977-సర్వశ్రీ పి. వాగేశ్వరిరావు, జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), ఏ. నారాయణరావు (మునుగోడు), కే. వెంకట్‌రెడ్డి, వి.చంద్రశేఖర్‌రావు (కోదాడ), ఎ మాధవ రెడ్డి, మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), ఎం.వి. చౌహాన్ (దేవరకొండ), వి నరసింహా రెడ్డి (వైరా), డి. ముద్దుకృష్ణమనాయుడు (పుట్టూరు):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ జిల్లాలోని సిమెంటు ఫ్యాక్టరీల నుండి వెలువడు విషపూరిత ధూళి, సదరు ఫ్యాక్టరీల చుట్టుపక్కలనున్న గ్రామాలలోని పంటలకు మరియు మంచినీటికి విపరీత నష్టం కలిగించుచున్న విషయం వాస్తవమేనా?;

(ఆ) నల్గొండ జిల్లా మరియు ప్రస్తుతం సిమెంటు ఫ్యాక్టరీలు వున్న ఇతర జిల్లాల రైతులనుండి ఫిర్యాదులేవైనా అందినవా;

(ఇ) అయినచో, సిమెంటు ఫ్యాక్టరీలనుండి వెలువడు విషపూరిత ధూళిని నివారించుటకు యింతవరకు తీసుకున్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున భారిపరిశ్రమల శాఖమంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):-

(అ) అవునండి, సిమెంటు ఫ్యాక్టరినుంచి వెలువడే విషపూరితమైన ధూళివలన సమస్యలు వున్నాయి.

(ఆ) అవునండి. నల్గొండ జిల్లా రైతులు, సిమెంటు ఫ్యాక్టరీలువున్న ఇతర జిల్లాల లోని రైతులు రిప్రజెంటేషన్స్ ఇచ్చినారు.

(ఇ) వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది:

అవసరమైన వాయు కాలుష్య నియంత్రణ పరికరాలను స్థాపించనందుకు లేదా నియంత్రణ పరికరాలు నిరంతరంగా పూర్తికాలం పనిచెయనందుకు 1986, పరిసరాల (పరిరక్షణ) చట్టంలోని నిబంధనల క్రింద నల్గొండ జిల్లాలోని ఈ క్రింది సిమెంటు ఫ్యాక్టరీలపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రభుత్వం చర్య తీసుకొన్నాయి.-

(1) మెస్సర్స్ హైమాద్రి సిమెంట్స్
2. మెస్సర్స్ విష్ణు సిమెంట్స్
3. మెస్సర్స్ సువర్ణ సిమెంట్స్
4. మెస్సర్స్ కోరమాండల్ సిమెంట్స్

మెస్సర్స్ హైమాద్రి సిమెంటు విషయంలో హైకోర్టు ఆదేశాల ప్రకారం పరిసరాల పరిరక్షణ చట్టం క్రింద చర్య తీసుకోవడమైంది. పరిశ్రమ, ఎలెక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్స్‌ను నెలకొల్పడానికి 1991, డిసెంబరు వరకు గడువును కోరింది. ఇంతవరకు మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టింది.

మెస్సర్స్ విష్ణు సిమెంట్స్‌వారు ఇటీవల స్థాయిని పెంచిన కాలుష్య నియంత్రణ పరికరాలను నడుపుతున్నారు. అయితే, వెలువడే ధూళి ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదు.

అవసరమైన కాలుష్య నియంత్రణ పరికరాలను నెలకొల్పనందుకు పరిసరాల పరిరక్షణ చట్టంక్రింద రాష్ట్రప్రభుత్వం మూసివేత ఉత్తరువులను జారి చేసింది. అయితే, మెస్సర్స్ సువర్ణ సిమెంట్స్, మెస్సర్స్ కోరమాండల్ సిమెంట్స్‌వారు హైకోర్టునుండి వరుసగా 13.7.89 తేదిన, 11.7.89 తేదిన స్టే ఉత్తరువులు పొందారు. ఈ విషయం హైకోర్టులో ఇంకా పెండింగులో వుంది. వారు ఇటీవల, ధూళి కాలుష్యాన్ని నియంత్రించడానికిగాను క్రొత్త ఎలక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్స్‌ను నెలకొల్పబోతున్నారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– కొన్ని వివరాలు ఇప్పుడు చెబుతాను. కాలుష్య నియంత్రణ పరికరాలు స్థాపించిన ఫ్యాక్టరీలలో ఈ విషపూరితమైన సిమెంట్ డస్ట్ రావడం లేదు. మిని సిమెంట్స్, మేజర్ సిమెంట్స్ కలిసి సుమారు 12 ఫ్యాక్టరీలు నల్గొండ జిల్లాలో ఉన్నాయి. గత శాసనసభా సమావేశాలలో ఈ సమస్య ఉత్పన్నం అయినప్పుడు ఒక హౌస్ కమిటీని వేశారు. ఆ కమిటీలో నేను, రామయ్యగారు ఇంకా చాలామంది గౌరవసభ్యులు వున్నారు. ఆ ఫ్యాక్టరీలను ప్రత్యక్షంగా చూసే అవకాశం కలిగింది. దానిపైన నిర్మాణాత్మకమైన సూచనలతో చాలా ఉపయోగకరమైన హౌస్ కమిటీ రిపోర్టుకూడా యివ్వడం జరిగింది. దానిలో ముఖ్యమైన సమస్య ఈ సిమెంట్ పొల్యూషన్ న్యూసెన్స్ వ్యాల్యూ. విషం కంటె ఎక్కువ. డస్ట్ పంట పైన పడి పంట పెరగదు. మనుషుల కడుపులోకి పోయి క్షయవ్యాధి, రొమ్ము పడిశెము ఏర్పడే అవకాశాలు వున్నాయి. ఇంతవరకు ఎవరు కూడా దానిమీద ఎక్కువ శ్రద్ధతో విచారణ జరపలేదు. కాని దినిని కమిటీ సభ్యులు చాలా డిటెయిల్స్‌కు వెళ్ళి, జిల్లా పశు సంవర్ధక శాఖ డైరెక్టరుగారిని, పబ్లిక్ హెల్త్ డిస్పెన్సిక్ ఆఫిసరుగారిని, ఇతరులను పరిక్షించినప్పుడు ఇలాంటి కెసులు ఏమి నోటీసుకు రాలేదన్నారు. ఇకముందు వారు గ్రామాలను సందర్శించి ఎవరు ఏ జబ్బులకు గురి అవుతున్నారనేది, అలాగే పశుపుల విషయంలో కూడా రికార్డు మెయింటెయిన్ చెయమన్నారు. కమిటీవారు ఈ ఫ్యాక్టరీలలో ఎక్విప్‌మెంట్స్ ఫిట్ చెయమని సిఫారిస్ చేశారు. ఎలక్ట్రోస్టాటిక్స్ ప్రెసిపిటేటర్స్ ఫిక్స్ చెసినట్లయితే ఎలాంటి డస్ట్ రాదు. కాని కమిటీవారు వెళ్ళి చూసినప్పుడు ఇలాంటి ఎక్విప్‌మెంట్స్ పెట్టిన ఫ్యాక్టరీలలో డస్ట్ వెస్తూ వుండెను. దానికి కారణం సడెన్‌గా కరెంట్ కోత్ అయినప్పుడు ఈ డస్ట్ వస్తుందని చెప్పారు. అందుచేత ఈ ఎక్విప్‌మెంట్స్ పెట్టినా కూడా ఫ్యాక్టరీ మట్టూ పొడవు చెట్లు, యూకలిప్టస్ చెట్లు కాని, దెవదారు చెట్లు కాని పెట్టినట్లయితే ఆ డస్ట్ హరించుకుపోతుంది. ఈ పొల్యూషన్ దురదృష్టవశాత్తు భోపాల్ ట్రాజెడి తరువాత ప్రజలలో చైతన్యం వచ్చింది అంత గొప్ప ట్రాజెడి బాధాకరమే కాని ప్రజలలో చైతన్యం వచ్చిందంటె అది శుభసూచకం. ఎక్కడయినా ఇలాంటి పొల్యూషన్ వచ్చినట్లయితే వెంటనె అధికారుల దృష్టికి తిసుకురావడం అవసరం. అది చేశారు. దినిమీద ప్రభుత్వం ఎలాంటి దయలెకుండా చర్య తీసుకుంటున్నది. ఈ ఎక్విప్‌మెంట్స్ ఫిట్ చెయకుండా కొరమాండల్, హైదాద్రి సిమెంట్ ఫ్యాక్టరీలు మిగిలిపోయాయి.

ఇవి కూడా కోర్టులో వ్యే వుండడం వలన ఆగిపోయాయి కోరమాండల్ వాళ్ళు ఎక్విప్ మెంట్స్ ఫిక్స్ చేసినా కాని ఉపయోగకరంగా లేదు హేమాద్రివారు కోర్టు వ్యే కింద డిసెంబర్ వరకు టైం అడిగారు. ఫిట్ చేసిన చోట ఎఫెక్టివ్‌గా లేని సంగతి ప్రభుత్వానికి తెలుసు. పొల్యూషన్ బోర్డు వాళ్ళు దానిపైన తగు చర్య తీసుకుని అవసరం అయితే ఫ్యాక్టరీ క్లోజ్ చేస్తారు. ప్రజలకు నష్టం మాత్రం జరగకుండా చూస్తారు. ఈ సిమెంట్ పొల్యూషన్, ఏరీ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్ అంత ప్రమాదం కాదు. దీనిని నిర్ధారణ కొరకు యంత్రాలు వున్నాయి. యంత్రాలు పెట్టని ఫ్యాక్టరీలను మూసివేయుటకు నోటీసులు ఇచ్చారు. ప్రత్యేకంగా మిగిలిపోయిన ఫ్యాక్టరీలు హేమాద్రి సిమెంట్స్. కోరమాండల సిమెంట్స్ తప్ప ఇంక వేరే ఏమీ లేవు.

మిస్టర్ స్పీకర్:– మీ జిల్లాకు సంబంధించిన ఇటువంటి ఎన్నో ప్రశ్నలు అయి 9.30 పోయాయి.

(Interruptions)

I do not need your recommendation. Mr. Yadagiri Reddy, take your seat.

శ్రీ సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పారు. ఎమ్మె ఉపప్రశ్న వేయకుండా పూర్తిగా వివరాలు చెబితే మాకు సంతృప్తికరంగా ఉండేది. కాని హైకోర్టు ఆదేశాల ప్రకారం హేమాద్రిసిమెంట్ ఫ్యాక్టరీలో చర్యలు తీసుకోవలసి ఉన్నది. వారు మళ్ళీ డిసెంబర్ వరకు టైము ఎందుకు యిచ్చారో మంత్రిగారు సమాధానం చెప్పాలి. అక్కడ చాలా తీవ్రమయిన పొల్యూషన్ వలన చాలా నష్టం జరుగుతున్నది. ప్రభుత్వం వెంటనే హైకోర్టు ఆదేశాల ప్రకారం మనయొక్క హౌస్‌కమిటీ రిపోర్టు ప్రకారం చర్యలు తీసుకొని వెంటనే ఫ్యాక్టరీ మూసివేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– పొల్యూషన్ చట్టంక్రింద వారికి నోటీసు యిస్తే, గౌరవ హైకోర్టువారు స్టే యివ్వడం జరిగింది. పొల్యూషన్ వున్నది అని పబ్లిక్ రిప్రజెంటేషన్ లిటిగేషన్ దరఖాస్తు యిస్తే నేను విచారణ చేసి డైరెక్షన్ యిస్తాను. ఇది రెండూ పరస్పర భిన్నంగా వున్నందున ఈ పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం పొల్యూషన్ విషయంలో చాలా సీరియస్‌గా వున్నది. ప్రజల ప్రాణాల, పశువుల, పంటల విషయంలో ఈ కాలుష్యం చాలా ప్రమాదకరంగా పరిణమించింది. దీని నివారణకు పరికరాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించవచ్చును. చట్టప్రకారం పరికరాలు పెడితే పొల్యూషన్ రాదు. అది ఉపయోగించని వారిని క్షమించము. చుట్టుప్రక్కల గ్రామాలవారితో ఏమాత్రం సన్నిహిత సంబంధాలు విరికి లేవు. అవి వుంటే కొన్ని అపోహలకు గురి కాకుండా ఉండడానికి అవకాశం ఉండేది. కోర్టు ఆదేశాలువున్నా, లేకపోయినా కాలుష్యంకాకుండా, డస్ట్ రాకుండాచేసే బాధ్యత ప్రభుత్వానిది. పొల్యూషన్ బోర్డు సీరియస్‌గా దీనిమీద యాక్షన్ తీసుకుంటారు. ఇకపోతే, హేమాద్రి గురించి చెప్పాలంటే వారు ఎక్విప్‌మెంట్ ఫిట్‌చేయకుండా కోర్టునుండి స్టే తెచ్చుకున్నారు కోర్టువారు కూడా పెట్టండి అని అన్నారు.

శ్రీ సి. విఠల్‌రెడ్డి:– హేమాద్రి మీద స్టే లేదు.

మిస్టర్ స్పీకర్:– మాదివరెడ్డిగారూ, ఇన్ని తెలిసి, అందులో అన్నీ వున్నాయి. అట్లా సోలోగా వచ్చి అన్నట్టు ఎంచేది బాగా లేదు. ఏదన్నా ఏమైనా మీరు క్వశ్చన్ చెప్పవచ్చు. సమాధానం చెప్పండి

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇదివరకు గత అసెంబ్లీలో దీనిమీద వర్క్ జరిగినప్పుడు వారు వచ్చారు. వారు కూడా ఈ కమిటీలో మెంబరుగా వున్నారు. వారికి అంతా తెలుసు కాని ఆనాడు కాలుష్యం మీద వేసిన కమిటీ విచారణచేసి రిపోర్టు యిచ్చింది ఆ రిపోర్టు ప్రకారం ఇంతవరకు అమలు జరగలేదు. దాని అమలు జరిపిస్తారా? సిమెంటు దుమ్ము పొరడంవల్ల, పంటలమీద దుమ్ము పడి అన్నం, కూరగాయలు, సిక్కు మనుషుల ఆరోగ్యం కూడా దెబ్బతింటున్నది. పాడిగేదెలు, ఆవులు, గొర్రెలు కూడా చనిపోతున్నాయి కోళ్లకు కూడా ఇది ఎఫెక్ట్ అవుతున్నది రైతాంగం చాలా నష్టపోతున్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? ఎప్పటి వరకు చర్యలు తీసుకుంటారు?

శ్రీ వి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, సుమారు నల్గొండ జిల్లాలో 12 సిమెంట్ ఫ్యాక్టరీలు ఉంటే 4 సిమెంట్ ఫ్యాక్టరీలలో ఈ పరిస్థితి వుంది. చెకప్ చేసి సరిగా పని చేస్తుందా లేదా అని ఏర్పాటు చేయడం కూడా జరిగింది. హేమాద్రి సిమెంటు విషయంలో ఎక్విప్‌మెంట్ పెట్టారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు డిసెంబరు వరకు సమయం వారికి యివ్వమన్నా, ప్రభుత్వం వారిమీద పత్తిడి తెస్తున్నారు. హేమాద్రి ఫ్యాక్టరీ గుట్టలలో ఉంది. దగ్గరగా గ్రామాలు కూడా లేవు. దానిమీద కూడా చర్యలు తీసుకుంటాము. సువర్ణ సిమెంట్‌వారు కోర్టులో స్టే తెచ్చుకున్నారు. విష్ణు సిమెంట్‌వారు ఎక్విప్‌మెంట్ పెట్టారుకాని, కెపాసిటీ పెంచారు. కోరమాండల్ సిమెంట్ ఎక్విప్‌మెంట్ ఫిటింగ్‌లేదు. ఈ నాలుగు పరిశ్రమల మీద తగు చర్యలు తీసుకుంటాము అని హామీ ఇస్తున్నాను.

శ్రీ వి. చందర్‌రావు:– అధ్యక్షా, మంత్రిగారు ప్రత్యేకంగా ఫ్యాక్టరీలోనే అన్ని వివరంగా చెప్పడం జరిగింది. వాస్తవంగా ఈ కాలుష్య నియంత్రణ యంత్రాలు అక్కడ అమర్చారు గాని అవి ఒక్కటికూడా పనిచేయడం లేదు. మంత్రిగారు వచ్చినప్పుడు 1, 2 పని చేస్తున్నాయి. మిగిలినవి లేదు. చాలామంది చుట్టుపక్కల రైతులు ఎంతో ఆవేదన చెందుతూ ఒక పెద్ద సమావేశాన్ని పెట్టారు. ఈ కాలుష్య నియంత్రణ యంత్రాలు అన్ని చోట్లా ఏర్పాటయే విధంగా మంత్రిగారు చూడాలని కోరుతున్నాను. ఆ విధంగా చేయకపోతే పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. వారు కోర్టులకు పోయి స్టే తెచ్చుకుంటున్నారు. దీనివలన ప్రభుత్వం ఏమీచేసే పరిస్థితిలో లేదు. స్టే తొలగించి, ధూళినుండి పంటలకు నష్టం కలుగకుండా చూడాలని, అది ప్రభుత్వ బాధ్యత కాబట్టి నెలరోజుల లోపల ఈ కార్యక్రమం చేపట్టి ఈ యంత్రాలు....

Mr. Speaker:– Mr. Chandar Rao, you are giving advice. You are not putting the question. He need not answer the Why do you want to give suggestion then?

Sri V. Chandar Rao:– Sir, I am putting the question. వివరి పొలాల్లో మిరప, పొగతోటలు, పత్తితోటలు వేస్తున్నారు కాని వారికి చాలా నష్టం

జరుగుతుంది. ఆ నష్టాన్ని ప్రభుత్వం భరించవలసి ఉంది. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమయిన పనులలో ఈ కాలుష్య నివారణకూడా ఒకటి. సిమెంటు గానీ, ఫార్మాస్యూటికల్సు గాని, ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్, డస్ట్ పొల్యూషన్ నుండి నష్టం కాకుండా చూస్తామని, వాళ్ళు మొత్తం పంక్షనింగ్ చేయకుండా ఫ్యాక్టరీ క్లోజ్ చేస్తాము కాని కనికరం చూపమని తెలియజేస్తున్నాను. జిల్లా అధికారులను పెట్టి వెటర్నరీ పశువుల విషయంలో, అగ్రికల్చర్ విషయంలో రికార్డ్ మెన్‌టెన్ చేయమని చెబుతాము. ఆ విధంగా నష్టం ఎక్కడయితే అయిందో కంపెన్సేషన్ విషయం ఆలోచిస్తామని అది ఒక స్కాండల్ కాని విధంగా, పంటలు నిజంగా నష్టపోతే దానిమీద కాంపెన్సేషన్ యివ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి (సుజాతానగర్):– అధ్యక్షా, మంత్రిగారు దయతో చాలా వివరాలు చెప్పారు. ఈ కాలుష్యాన్ని అరికట్టడానికి వారు తీసుకునే స్టెప్స్ ఏమిటో క్లియర్‌గా రాలేదు. ఇంత చర్చ అయినా వారు వివరంగా చెప్పారు. ఏవిధంగా అరికడతారో, ఏమీ యాక్షన్ తీసుకుంటారో చెప్పలేదు. నల్గొండ జిల్లాలో ఈ పరిశ్రమలు ఉన్నాయి. దీనివలన పంటలు, మనుషులు ఈ కాలుష్యంతో దెబ్బతింటున్నారు. అలాగే కె.టి.పి.ఎస్. విషయంలో కూడా జరుగుతున్నది. మీరు ప్రామ్ప్ట్‌గా యాక్షన్ తీసుకునే విషయం చెబితే సంతృప్తికరంగా ఉంటుంది. మిగిలినవి అవసరం లేదు. ఆ విధంగా చెప్పాలని కోరుతున్నాను. కాలుష్యం వలన ఎంత నష్టం జరుగుతున్నదో ఊహించని విషయం.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు రజబ్ అలీగారు చెప్పినట్లు 9.40
మేము డిస్ట్రిక్ట్ అగ్రికల్చరల్ ఆఫీసరును యిన్‌స్ట్రక్ట్ చేస్తాము. ఈ విధంగా పంటలు ఎ·
ఎక్కడెక్కడైతే కాలుష్యం వల్ల పోతున్నాయో రిపోర్ట్ చేయుమని – కలెక్టరుగారి రికమెండేషను వుంటే యాజమాన్యం నుండి వారికి నష్టపరిహారం యిప్పిస్తాము. రెండవది, రాజకియ పార్టీలకు గ్రామాల్లో తమ కార్యకర్తలు వుంటారు. వారికి ట్రైనింగు యివ్వండి. ఇట్లా కాలుష్యంతో మనుష్యులుగాని, పశువులుగాని, పంటలు గాని నష్టపడితే వెంటనే జిల్లా కలెక్టరుకు రిపోర్ట్ యివ్వమనండి. వారి రిపోర్ట్ ఆధారముగా కంపెన్సేషను కూడా యిప్పించబడుతుంది.

శ్రీ కె. సుబ్బారెడ్డి (కొయిలకుంట్ల):– అధ్యక్షా, మంత్రిగారు చాలా సీనియర్ సభ్యులు. అనుభవం వుంది. వారికి ఎలా చెప్పాలో తెలుసు. వారు సమాధానం యిస్తూ, ఇలాంటివి అన్ని వారు అమలు జరుపుతున్నారు. తప్పక చూస్తారు అని చెబుతున్నారు. అమలు జరుపుతామని చెప్పండి. ఫ్యాక్టరీ వారు అమలు జరుపుతారు. కాలుష్య నివారణకు చర్యలు తీసుకుంటున్నారు. అమలు జరుపుతారు. వారు చూస్తారు అని అంటున్నారు. వారు మాడడం కాదు. మంత్రిగారిని అమలు జరుపమనండి. యింపోజ్ చేయమనండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, గతములో చట్టం లేకుండెను. ఇప్పుడు పొల్యూషన్ కంట్రోలు యాక్టు అని వుంది. పొల్యూషను కంట్రోలు బోర్డు మనరాష్ట్రంలో

స్థాపించబడింది. చాలా స్క్రింజెంట్ యాక్షను తీసుకుంటాము. ఎక్విప్‌మెంటు ఫిట్ చేయడంలో ఏమాత్రము అలసత్వం కానివ్వము. ఫిట్ చేసినా పని చేయకపోతే వాటిని నివారణ చేయిస్తాము. అంత కష్టం కలిగితే నష్ట పరిహారం యిప్పిస్తానని పదే పదే చెప్పాను. చాలా చిత్తశుద్ధితో సిన్సియరిగా డీసిని అమలు చేసి ప్రజలను రక్షిస్తామని వాగ్దానం చేస్తున్నాను

కడపజిల్లా, మైలవరం ప్రాజెక్టులో యంత్రముల అమ్మకము

78–

*4655–(వై.)– సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, బి. వెంకటేశ్వరరావు, పి. రామయ్య (సిడుమోలు), డి రాజగోపాల (ఆచంట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపుదురా:

(అ) కడప జిల్లాలోని మైలవరం ప్రాజెక్టు అధికారులు మెకానికల్ వర్క్‌షాపులో, మరమ్మత్తుచేసి, ఉపయోగంపగల కోట్లాది రూపాయల విలువగల యంత్రములను అమ్మి వేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు అమ్మకానికి ప్రభుత్వం అనుమతిని ఇచ్చినదా;

(ఇ) లేనిచో, అమ్మకపు నిజాయితీపై ప్రభుత్వం విచారణను జరిపించుతుందా?

ముఖ్యమంత్రి తరపున వై.ఎస్., ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):–

(అ) లేదండి.

(ఆ) శాటకు ఉపయోగపడని "సి" తరగతి మిషనరిని విక్రయించటానికి ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది. ఎ, బి తరగతుల క్రిందికి వచ్చే ఉపయోగపడే మిషనరిని విక్రయించడానికి ఉత్తర్వులేవీ జారీ చేయలేదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, సి. తరగతి మిషనరిని అమ్మితామని పర్మిషను తీసుకొని ఎ, తరగతి మిషనరిని అమ్మారు. విచారణ జరిపించండి. పోతే సి, తరగతిది ఎంత ఖరీదు గలది ఎంతకు అమ్మారు? ఆ వివరాలు మంత్రిగారు చెప్పగలరా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, సి, తరగతి క్రింద గుర్తించబడి విక్రయానికి అనుమతి యివ్వబడిన మిషనరి గాకుండా ఎ, తరగతికో బి, తరగతికో చెందిన మిషనరి ఏదైనా విక్రయించివుంటే తప్పనిసరిగా విచారణ చేయించి తగిన చర్య తీసుకుంటాము. రెండవది, బి, తరగతిది గాకుండా అంటే మైనర్ రిపేరుతో బాగు చేసేది, అలాంటిది గాకుండా– సి, తరగతిలో వున్నటువంటి 204 పరికరాలను 13 లక్షల 41 వేల 400 రూపాయలకు అమ్మవచ్చునని తీర్మానం చేసి జీ.ఓ. యిస్యూ చేయడం జరిగింది. దానిని అమ్మకానికి

పెట్టినప్పుడు 43 లక్షల 68 వేల 700 రూపాయలు వచ్చినవి. అలాగ మరొక లాట్‌లో 3 లక్షల 84 వేలు రావచ్చునని అంచనా వేశారు, అంతకు అమ్మవచ్చునని చెప్పారు. కాని అది వికయించినప్పుడు 9 లక్షల 87 వేలు వచ్చినవి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- దానిని బట్టి దయచేసి తమరు దాని [illegible] తెలియజేస్తారండి అందులో పెద్ద మిషన్లను కూడ చేర్చారు. కొన్ని కోట్ల రూపాయల సొమ్ము అయిందండి.

శ్రీ కె. రోశయ్య:- తప్పనిసరిగా వారు చెప్పినట్లే మాటను వివరణ చెయిస్తాను.

MISAPPROPRIATION OF FUNDS IN PRIMARY AGRICULTURAL CO-OPERATIVE SOCIETY, BRAHMAMGARI MATHAM

79-

*1740.-Sri N. Varadarajula Reddy (Proddatur) Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that thirty one lakhs of rupees have been mis-appropriated in Primary Agricultural Co-operative Society, Brahmamgari Matham in Cuddapah District; and

(b) if so, the action taken against the persons responsible for the same?

Minister for Co-operation (Sri V. Rambhupal Chowdary):

(a) An enquiry under section - 51 of the Andhra Pradesh Co-operative Societies Act was conducted by the District Co-operative Officer, Cuddapah and it was found that an amount of Rs. 9,80,419/- was misappropriated in the Somireddipally Primary Agricultural Co-operative Societies at Brahmamgari Matam.

(b) Action taken:

(i) Civil Action:

The Divisional Co-operative Officer, Rajampet has issued surcharge orders against the delinquents on 4-2-91 and action is pursued for recovery of the amounts by way of E.Ps. The Properties of Sri R.Narasimhareddy, Ex-President of the Society were conditionally attached.

(ii) Criminal Action:

The Divisional Co-operative Officer, Rajampet has filed Criminal complaint against the delinquents before the Station House Officer, Brahmamgari Matam on 31.1.91, which was registered in Cr.No. 12/91 and investigation is in progress.

డా॰ వి॰ శివరామకృష్ణారావు:– అధ్యక్షా, 30 లక్షల దుర్వినియోగం జరిగింది. 9 లక్షలు అని చెప్పినట్లుగా వుంది మంత్రిగారు. కాని 30 లక్షలు తిన్నట్లుగా రికార్డులో నమోదు అయింది. మంత్రిగారు కేవలం 9 లక్షలు స్వాహా చేసినట్లు చెబుతున్నారు. ఏమైనా, కనీసం 9 లక్షలు తిన్నాడని ప్రభుత్వం ఒప్పుకుంటున్నప్పుడు ఎంత కాలం క్రింద యీ ఎంక్వయిరి చేయబడింది? What is the action taken so far? జరిగిన చిట్టా ఎంత? ఎంత కాలము లోపల ఆ ప్రెసిడెంటు నుండి మీరు డబ్బును రాబట్టుకుంటారు? డబ్బు రాబట్టడానికి ఏదైనా ప్రతిపాదన మీ వద్ద వుందా?

శ్రీ వి॰ రాంభూపాల్ చౌదరి:– డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసరు, కడప, 51 ఎంక్వయిరీ క్రింద డిటేల్డ్ ఎంక్వయిరీ చేసి 357 మందిని ఇన్వెస్టిగేట్ చేసి 405 పేజీలు గల ఒక లెంథీ రిపోర్టు యివ్వడం జరిగింది. వారి రిపోర్టులో 9 లక్షల 80 వేల 419రూపాయలు అని క్లియర్‌గా తెలియజెయడం జరిగింది. ఈవన్ యింటరెస్ట్ కాంపోనెంట్ కలిపినా కూడా As on today, that amount may come to Rs.17,81,251. మరి అక్కడ దుర్వినియోగం జరిగిన మాట వాస్తవం. అక్కడ వున్నటువంటి ప్రెసిడెంట్ అయితేనేమి సెయిడ్ సెక్రటరీ అయితేనేమి, ప్రెసిడెంటు యొక్క భార్య అయితేనేమి అన్ని విధాల ఇర్రెగ్యులారిటీస్ జరిపిన మాట వాస్తవం. యాక్షనులో ఎందుకు ఆలే జరిగిందంటే 357 మందిని ఇన్వెస్టిగేట్ చేయడానికి చాలా టైము పట్టింది. డిటేల్డ్ రిపోర్టు యివ్వడం జరిగింది. సివిల్ యాక్షన్ క్రింద సర్‌చార్జ్ నోటీసు యివ్వడం జరిగింది. వారి ప్రాపర్టీస్ కూడ కండిషనల్‌గా ఎటాచ్ చేయడం జరిగింది. క్రిమినల్ యాక్షన్ కూడ–క్రైం నెం॰12/91 ప్రకారం యిన్వెస్టిగేషను కూడ స్టారు అయింది. ప్రభుత్వపరముగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది.

డాక్టర్ వి॰ శివరామకృష్ణారావు:– అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:– నో, నెక్స్ట్ క్వశ్చన్ నెంబరు.....

డా॰ వి॰ శివరామకృష్ణారావు:– మిగతా వారికి సమయం ఇచ్చి మాకు ఇవ్వరు?

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్ అంటె 9–30 వరకే.

Dr. V. Sivarama Krishna Rao:– The Hon'ble Minister has not answered the question fully. I want...

Mr. Speaker:– I have given one supplementary. There can not be second supplementary.

తెలంగాణా ప్రాంతంలో వైద్యకళాశాలలు, ఆస్పత్రులు

80– *2887–సర్వశ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) వి· జయపాల్ (పర్కాల్), ఆర్· రవీంద్రనాథరెడ్డి (ఆలంపూర్), టి· రాజేశ్వరరావు (వర్ధన్నపేట):– వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాజధాని నగరాన్ని మినహాయించి తెలంగాణా జిల్లాలలో వైద్య కళాశాలలు ఎన్ని ఉన్నాయి; ఒక్కొక్క కళాశాలలోఎన్ని సీట్లు ఉన్నాయి;

(ఆ) ఆంధ్రప్రాంతంలో ప్రస్తుతం ఎన్ని వైద్య కళాశాలలు ఉన్నాయి; ఒక్కొక్క కళాశాలలో ఎన్ని సీట్లు ఉన్నాయి;

(ఇ) బోధన మరియు జిల్లా ఆసుపత్రులతో సహా విడివిడిగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని ఆసుపత్రులలో మొత్తము పడకల సంఖ్య ఎంత?

శ్రీ కె· రోశయ్య:–

(అ) తెలంగాణా ప్రాంతంలో వరంగల్లులో కాకతీయ వైద్యకళాశాల అనే వైద్య కళాశాల ఒకటి వుంది· ఈ కళాశాలలో ఎం·బి·బి·ఎస్·లో 100 సీట్లు, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో 72 సీట్లు ఉన్నాయి·

(ఆ) ఆంధ్రప్రాంతంలో నాలుగు వైద్య కళాశాలలు వున్నాయి· ఈ కళాశాలలోని సీట్ల సంఖ్య వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

కళాశాల పేరు	సీట్ల సంఖ్య			
	ఎం·బి·బి·ఎస్·	పి·జి·	సూపర్ స్పెషాలిటీస్	మొత్తం
ఆంధ్ర వైద్యకళాశాల, విశాఖపట్నం	125	97	4	226
రంగరాయ వైద్యకళాశాల, కాకినాడ	100	68	–	168
గుంటూరు వైద్యకళాశాల, గుంటూరు	125	78	–	203
వెరశి మొత్తం:	350	243		597

వీటికి తోడు విజయవాడలో సిద్ధార్థ వైద్యకళాశాల అనే వైద్య కళాశాల ఒకటి ఉంది· ఇది రాష్ట్రీయేతర సంస్థ· ఈ కళాశాలలో ఎం·బి·బి·ఎస్·లో 100 సీట్లు వున్నాయి· వీటిలో 85 సీట్లను ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల స్థానిక అభ్యర్థులకు వరుసగా 42:36:22 నిష్పత్తిలో రిజర్వు చేయడమయింది· మిగిలిన 15 సీట్లను ప్రతిభను ప్రాతిపదికగా తీసుకొని మూడు ప్రాంతాల అభ్యర్థులనుండి కేటాయించడం జరుగుతున్నది·

(ఇ) ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని ఆసుపత్రులలో మొత్తం పడకల సంఖ్య ఈ క్రింది విధంగా ఉంది

ప్రాంతం	బోధనా ఆసుపత్రులు	జిల్లా ఆసుపత్రులు	మొత్తం
ఆంధ్రప్రాంతం	3955	1582	5537
పట్టణనగరాలతో సహా తెలంగాణా ప్రాంతం	6477	1284	7761
మొత్తం:	10,432	2,866	13,298

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ మెడికల్ కాలేజీలు చూసినప్పుడు ఎన్నో సంవత్సరాలనుంచి ఈ విధంగా కంటిన్యూ అవుతున్నది తెలంగాణా రీజియన్‌లో ముఖ్యంగా నిజామాబాద్, తదితర ప్రాంతాలలో ప్రభుత్వపరంగా మెడికల్ కాలేజీ పెట్టాలనే ప్రతిపాదన ఉండేది. నిజామాబాద్‌లో మెడికల్ కాలేజీకి భూసేకరణ చేయడం ప్రతిపాదనలు అయిపోయినాయి. కాని దానికి చర్యలు తీసుకోవడం లేదు. దానికి చర్యలు తీసుకుంటారా? జంట నగరాలలో ప్రభుత్వ వైఫల్యాలకు కారణంగా ఎన్నో ప్రయివేటు హాస్పిటల్స్‌లో క్రిక్కిరిసిన జనం ఉంటున్నారు ప్రయివేటు హాస్పిటల్స్‌కు పేషెంట్స్ పోవడం వల్ల చాలామంది ఇబ్బందులకు గురి అవుతున్నారు. నిమ్స్ హాస్పిటలులో ఈవేళ హార్ట్ ఆపరేషన్స్‌కు ప్రభుత్వపరంగా గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌కు ఇచ్చేటటువంటి సదుపాయం కూడా సరిగా పొందడం లేదు. గతంలో మంత్రిగారు ఇచ్చేవారు లేకపోతే ముఖ్యమంత్రిగారు వ్రాసేవారు. ఇప్పుడు నేరుగా వారిని హాస్పిటలుకు పొమ్మని అంటున్నారు. ఎంతోమంది పేషెంట్స్ ఎడ్మిట్ అయిన తరువాత ఈ ప్రాసెస్‌లో మరణిస్తున్నారు కనుక ఈ సదుపాయం చేయడానికి మీరు ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె రోశయ్య:– అధ్యక్షా, మెడికల్ కాలేజీలు తెలంగాణా ప్రాంతంలో ఇంకా అవసరం ఉందనే మాట చెప్పారు అలాగే ఇతర ప్రాంతాలనుంచి రిక్వెస్టులు ఉన్నాయి వారు చెప్పినటువంటి నిజామాబాదులో స్థలసేకరణ వివరాలు ఇప్పుడు నా దగ్గర రెడీగా లేవు. ఏమైనా ఈ సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తుంది. నిమ్స్ హాస్పిటలులో ట్రీట్‌మెంటు కానీ ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కాని వైఫల్యం అనేది కాదు కాని అనేకమైన ప్రయివేటు హాస్పిటల్స్ వస్తున్నటువంటి మాట నిజం. శక్తి కలిగినటువంటివారు అక్కడికి వెళుతున్నారు. అందువల్ల మన ప్రభుత్వ హాస్పిటల్స్‌లోకూడా అన్నిరకాల ప్రజలకు గతంలోవలె వైద్య సౌకర్యాలు లభ్యం అవుతాయనేటటువంటి విశ్వాసం ప్రజలలో కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అలాగే నిమ్స్‌లోకానీ, అక్కడ వ్యవధి లేనప్పుడు మిగిలిన రికగ్నయిజ్డ్ హాస్పిటల్స్‌లో ట్రీట్‌మెంటు ఇవ్వడానికి ఒక సిస్టం ఇప్పుడు ఉంది. ఆ సిస్టం ధరల పుగుదల దృష్ట్యా మధ్యమధ్యలో ఇబ్బందులు వస్తున్నాయి. ఆలస్యం కూడా అవుతున్నది. దానికి శ్రీ విద్యాసాగరరావు గారు చెప్పినటువంటి సూచనను దృష్టిలో ఉంచుకొని సింప్లిఫై చేసి ఎమర్జెన్సీ అనే చోటే వారికి ఇబ్బంది లేకుండా వైద్యసౌకర్యం కల్పించడానికి ప్రయత్నం చేస్తాము.

బొబ్బిలి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాలికలపై వార్డెను దౌర్జన్యం

56–

*3091–సర్వశ్రీ వి· శివరామకృష్ణారావు, టి· పురుషోత్తమరావు, సి· దాస్, కె· శాయిరెడ్డి:– సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బొబ్బిలి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం వార్డెను ఇటీవల ఒక ఉద్యోగిని సహాయంతో వసతి గృహంలోని కొందరు బాలికలపై లైంగిక దౌర్జన్యం విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దోషులపై తీసుకున్న చర్య ఏమి;

(ఇ) భవిష్యత్తులో అట్టి సంఘటనలు జరగకుండా నివారించుటకై తీసుకున్న చర్య లేవి?

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖమంత్రి (శ్రీ జె· చిత్తరంజన్‌దాస్).–

(అ) అవునండి, విజయనగరం జిల్లా కలెక్టరు నుండి అందిన నివేదికల ప్రకారం హాస్టలులో వుంటున్న వారిని వార్డెను మానభంగం చేసినట్లు ప్రాథమిక ఆధారం వుంది

(ఆ) ఇన్‌చార్జి వార్డెను శ్రీ జె· రామారావును, వంటమనిషి శ్రీమతి వి· అప్పల నరసమ్మను సస్పెండు చేయడమయింది· విజయనగరం జిల్లా కలెక్టరు విచారణాధికారిని నియమించారు· పోలీసులు వార్డెనుపై క్రిమినలు కేసును కూడ రిజిష్టరు చేశారు· విజయ నగరం సంచార న్యాయస్థానంలోను, బొబ్బిలి సబ్–కోర్టులోను పోలీసులు చార్జిషీటు దాఖలు చేశారు· బొబ్బిలి, సాంఘిక సంక్షేమ సహాయ అధికారిని కూడ సస్పెండు చేయడ మయింది· విజయనగరం జాయింటు కలెక్టరు విచారణ నివేదిక ఆధారంగా విధులను సక్రమంగా నిర్వహించనందుకు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి (వెనుకబడిన తరగతుల సంక్షేమ)ని బదిలీ చేయడమయింది· వార్డెనుపై విచారణ అధికారి సమర్పించిన నివేదిక సంతృప్తికరంగా లేనందున కొత్తగా విచారణ నిర్వహించేందుకు సినియరు అధికారిని నియమించవలసిందిగా విజయనగరం కలెక్టరును కోరడమయింది

(ఇ) భవిష్యత్తులో అట్టి సంఘటనలు జరగకుండా చూడటానికి బాలికల హాస్టలులో పురుష వార్డెన్లను నియమించకుండా ఆదేశాలు జారీ చేయడమయింది· మార్కెటు నడిమధ్యలో వున్న హాస్టలు భవనాన్ని సురక్షిత స్థలంలోకి మార్చడం జరిగింది· బొబ్బిలిలోని వెనుకబడిన తరగతుల బాలికల హాస్టలుకు రెగ్యులరు మాట్రిను నియమించడమయింది· రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోని స్థితిగతులను మెరుగు పరచవలసిన అవసరం గురించి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారితోను, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రిగారితోను చర్చించారు బాలికలకు మరుగు కల్పించవలసిన అవసరాన్ని దృష్టిలో వుంచుకొని, వారికి కావలసిన కనీస లేదా ప్రాథమిక అవసరాలను అంటే మరుగుదొడ్డి, త్రాగునీటి సౌకర్యం మొదలైన వాటిని బాలికల హాస్టలు కాంపౌండులోనే సమకూర్చుటకై ఆదేశాలు జారీ చేయడమయింది· ప్రభుత్వ బాలికల [illegible]

ప్రహారగోడ, ఎలక్ట్రిక్ కార్యాలయ [illegible] ఆదేశాలు జారీ చేయడం జరిగింది

డా. వి.శివరామకృష్ణారావు – అధ్యక్ష, ఎంతో బాధ్యతాయుతమైన సభానంలో తీసుకున్న చర్యల గురించి, తీసుకోవలసిన చర్యల గురించి చెప్పారు. ఒకటి నాకు అర్థం కాలేదు. ఆ వార్డెన్ ఎవరైతే హాస్టలును పొంబడిక్కు చేయవలసిన వ్యక్తి ఉన్నాడో వాడే ఆ హాస్టలులో ఉండే కొంతమంది బాలికలపై ఈ రకమైన కార్యక్రమం చేస్తే ఇమ్మీడియట్‌గా ఆయనను... he should have been removed from the service. Not removal. As a matter of fact, he should be hanged. అట్లాగ చేయకుండా కేవలం డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేశాము, ఇంక్రిమెంటు ఆపేశామని చెప్పి ఈ సభను తప్పుత్రోవ పట్టించే సమాధానం మంత్రిగారు చెబుతున్నారు. దీనికి సరైన సమాధానం రాలేదు. ఇప్పుడు తీసుకున్నటువంటి యాక్షను ఏమిటి? ఈ పోలీసు కేసులో అసలు కోర్టులో ఛార్జిషీటు ఫైలు చేయడం జరిగిందా? ఇంకా విచారణలో అక్కడే నలుగుతున్నదా అనే విషయం మంత్రిగారు చెబుతారా?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– ఇక్కడ రేప్ జరిగినట్లుగా 17-8-1991న అక్కడ ఉన్నటువంటి అసిస్టెంటు షోషల్ వెల్ఫేరు ఆఫీసరు దృష్టికి వచ్చింది. వెంటనే ఆయన ఎంక్వయిరీ చేసి వెంటనే ఇన్‌ఛార్జి వార్డెనుగా ఉన్నటువంటివారిని రిలీవ్ చేయడం జరిగింది. తరువాత 18-8-1991న ఆయనను సస్పెండు చేయడం జరిగింది. తరువాత క్రిమినల్ కేసు కూడా బుక్ చేయడం జరిగింది. 18-8-1990 తేదీనాడు సస్పెండు చేయడం జరిగింది. క్రిమినల్ కేసులు ఐ.పి.సి. 376 మరియు కొన్ని సెక్షన్లు క్రింద వారిని బుక్‌చేసి జుడీషియల్ కస్టడీకి పంపడం జరిగింది. బొబ్బిలి కోర్టులో కేసు పెండింగులో ఉంది. సస్పెండు చేశారు. ఎంక్వైరీ ఆఫీసరును వేశారు. ఆర్.డి.ఓ.ను ఎంక్వైరీ ఆఫీసరుగా వేశారు. వార్డెన్ అతనితో ఎంక్వైరీ చేయించకూడదని లీగల్ నోటీసు యిచ్చాడు. ఆయన ఎంక్వైరీ చేయడానికి వీలులేదని టెక్నికల్‌గా కొన్ని అబ్జెక్షన్లు లీగల్ నోటీసు ద్వారా మూవ్ చేసినప్పుడు యం.ఆర్.ఓ.తో ఎంక్వైరీ చేయించడానికి ఆయనను ఎంక్వైరీ ఆఫీసరుగా వేయడం జరిగింది. యం.ఆర్.ఓ. రిపోర్టు సబ్‌మిట్ చేయడం జరిగింది. ఆ రిపోర్టు సంతృప్తికరంగా లేని కారణంగా డిల్లా కలెక్టరు జాయింట్ కలెక్టరుతో ఎంక్వైరీ వేయడం జరిగింది.

Sri P. Ashoka Gajapathi Raju:– This is an unfortunate incident of rape of a minor girl; that too in a Social Welfare Hostel, she being a B.C. The Government has been kind enough to agree to the fact. But what puzzels us is that this incident has been taken place in the month of August last year and the Government has suspended Mr. J. Rama Rao, the incharge Warden and the Cook Smt. V. Appalakondamma. Suspension is not a punishment. Besides that, the District Social Welfare Officer (Backward Classes Welfare), Vizianagaram was transferred based on the enquiry report of the Joint Collector,

Vizianagaram for deriliction of duties. His dereliction of the duty resulted in a rape of 3 minor girls. Is it the punishment? Since one year, no action was taken. Will the Government prevent rapes of minor girls? Will the Government take appropriate action against those persons? They should be hanged as one Hon. Member said. So also, the people asked for stringent punishment.

(Interruptions)

శ్రీ జె· చిత్తరంజన్‌దాస్:– అధ్యక్షా, జరిగినటువంటి ఇన్సిడెంట్ గ్రేవ్ క్రైమ్ అటువంటి సంబంధిత అధికారుల మీద పూర్తి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది· ఒక అమ్మాయిని 21-4-90 తేదీనాడు, జ్యోతి అనే అమ్మాయిని, 4-8-90 నాడు 10-8-90 తేదీన మరొక అమ్మాయిని అటెంప్ట్ చేశాడు· 17-8-90 తేదినాడు ఈ ఇన్సిడెంట్ జరిగింది· వెంటనే అయిదు గంటలకు అసిస్టెంటు సోషల్ వెల్ఫేరు ఆఫీసరు ఎంక్వైరీ చేసినాడు· 17-8-90 నాడే విచారణ జరిపి ఇన్‌చార్జి రామారావును రిమూవ్ చేయడం జరిగింది· 18వ తేదీన మూడు సెక్షన్లు క్రింద 376, 133/90, 181/90 క్రిమినల్ కేసు బుక్ చేయడం జరిగింది· క్రిమినల్ కేసు బొబ్బిలి కోర్టులో పెండింగులో ఉంది· అసిస్టెంటు సోషల్ వెల్ఫేరు ఆఫీసరు ఇమీడియేట్‌గా అటెండు అయి రిపోర్టు యిచ్చారు· 18వ తేదీన సస్పెండు చేశారు· లోకల్ టెన్షను వచ్చింది· లోకల్ టెన్షను దృష్టిలో పెట్టుకుని ఎ·యస్·డబ్ల్యు·ఓ·ను సస్పెండ్ చేశారు· డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేరు ఆఫీసరు పార్థసారధి బొబ్బిలికి రావడం జరిగింది· టెన్షను మూలముగా అతను విజిట్ చేయలేకపోయినాడు· అతను టెన్షన్ ఉంది· విజిట్ చేయలేకపోయినానని ఎక్స్‌ప్లనేషన్ యిచ్చినాడు· Already S.I.Fs are involved in this incident. The Police is investigating into the matter. అయినప్పటికి ప్రభుత్వము ఎక్కడా క్షమించి ఊరుకోలేదు· అతను పోయితీరాలనే ఉద్దేశ్యంతో – తరువాత అతని మీద జాయింటు కలెక్టరు విచారించడం జరిగింది· 27వ తేదీన రెవిన్యూ మినిష్టరు, కలెక్టరు, లోకల్ యం·యల్·ఏ·తోపాటు విజిట్ చేయడం జరిగింది· జాయింటు కలెక్టరు కలెక్టరుకు రిపోర్టు సబ్‌మిట్ చేయడం జరిగింది· జాయింటు కలెక్టరు రిపోర్టులో అతనిని ట్రాన్స్‌ఫరు చేయమని రిపోర్టు వ్రాసి కలెక్టరుకు పంపారు ఒక గెజిటెడ్ ఆఫీసరును సస్పెండు చేయడానికి రూల్సు ఒప్పుకోవు· సి·సి·ఎ· రూల్సు ప్రకారం ఒక గెజిటెడ్ ఆఫీసరు మీద ఏక్షను తీసుకోవాలంటే––

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– అధికారం లేదు అని చెబుతారేమిటి మంత్రిగారు? సస్పెండు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది····

శ్రీ జె· చిత్తరంజన్‌దాస్:– రూల్సు అండ్ రెగ్యులేషన్సు లేవా? సి·సి·ఎ· రూల్సు ప్రకారం జాయింటు కలెక్టరును ఎంక్వైరీ చేయమని అపాయింట్ చేశారు· 19 ఎ రూలు పరకారం వేశారు· మేజరు పనిష్‌మెంట్ యివ్వాలంటే కొన్ని రూల్సు ఉన్నాయి·

Mr. Speaker:– Whether they have taken any action?

Sri J. Chittaranjandas:– We have appointed a regular Enquiry Officer.

Sri P. Indra Reddy:- Is it pending in the Court?

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- క్రిమినల్ యాక్షను తీసుకుంటున్నారు·····The Hon. Minister said that the Enquiry Officer was appointed and the enquiry is going on.

(Interruptions)

శ్రీ జె· చిత్తరంజన్‌దాస్:- క్రిమినల్ యాక్షను తీసుకుంటున్నారు· వేరే యాక్షన్ కూడా తీసుకుంటున్నారు·····

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, ఈ రాష్ట్రములో వెనుకబడిన తరగతుల వసతి గృహాలకు సంబంధించి అనేక అత్యాచారాలు జరుగుతున్నాయని మీ దృష్టికి తెస్తున్నాను· గౌరవనీయ మంత్రిగారు ఒకహాస్టలులో అత్యాచారము జరిగిందని అన్నారు· ఒక హాస్టలులో ఒక వార్డెన్, అటెండర్, కామాటి. కుక్ నలుగురుంటారు· ఇటువంటి అత్యాచారాలు నివారించడానికి ప్రతి డివిజన్‌లో వున్నటువంటి వెనుకబడిన తరగతుల హాస్టలులోన్ని స్క్రాంగ్‌ని బట్టి దాన్ని దృష్టిలో పెట్టుకొని, ఆ హాస్టలును రెసిడెన్షియల్ స్కూలుగా కన్వర్ట్ చెస్తే, అప్పుడు స్టాఫ్ పాటరన్ ఎక్కువగా వుంటుంది కాబట్టి, అందరూ మాడటానికి వీలుంటుంది కాబట్టి, భవిష్యత్తులో ఇలాంటి అత్యాచారాలను నివారించడానికి వీలు ఏర్పడుతుంది· రెసిడెన్షియల్ స్కూలుగా మార్చడంవల్ల విద్యా ప్రమాణాలు కూడా పెరుగుతాయి· అరాచకాలు, దౌర్జన్యాలు తగ్గుతాయి·

జె· చిత్తరంజన్‌దాస్:- ఇది పరిశీలన చెస్తాము·

కె· ఎర్రన్నాయుడు:- మంత్రిగారు ఇపుడు స్టేట్‌మెంట్ ఇచ్చారు· ఇందులో వుంది·

శ్రీ జె చిత్తరంజన్‌దాస్:- అది ప్రభుత్వ పరిశీలనలో···

మిస్టర్ స్పీకర్:- ఆ స్టేట్‌మెంట్ ప్రభుత్వ పరిశీలనలో వుందని అంటున్నారు·

శ్రీమతి పి· అరుణమ్మ (గజపతినగరం):- ఏప్రిల్ 20వ తేదిన మానభంగాలు అసలు నార్మనే చెశాడు అయనపై క్రిమినల్ కెసు పెట్టారని అన్నారు· ఓకే· సంతోషము· ఇది జరిగి సంవత్సరంపైన అవుతుంది· ఈ క్రిమినల్ చర్య అనేది కంటితుడుపు చర్యగా తీసుకొవడం జరిగింది· జరిగి సంవత్సరంపైన అయితె ఇంతవరకు ఏమి లెదు· కంటితుడుపుగా ఈ క్రిమినల్ కెసు పెట్టడం మంచి పద్ధతి కాదు· తరువాత కొండమ్మ అనే వ్యక్తితో అసలు డి·ఎస్·డబ్ల్యు·ఓ·కు కాంటాక్ట్‌ని ఉన్నాయని ఒక వాదన వుంది· ఈ ఫయిలు తమకు పంపుతున్నాను· (ఫయిల్ పంపారు) అన్ని విషయాలు తెలుస్తాయి· ఆ కొండమ్మను ఎక్కడా సస్పెండు చెసినట్లు కనిపించలెదు· నాగరత్నం అనే వాచ్‌మెన్ ఆ అమ్మాయిని పొచపాటి మండలంలొని ఆశ్రమ పాఠశాలలొ చెర్పడం జరిగింది· ఆ [illegible] ను వెళారు· ఆ ఎం·ఆర్·ఓ· ఏమీ చెయలెరున్నారంటె,

"ఏమి జరగలేదని ఒప్పుకో" అని డిమాండు చేస్తున్నారు. దాన్ని ప్రభుత్వము పరిశీలన చేయాలని కోరుతున్నాను. వెంటనే యాక్షన్ తీసుకోకపోతే, దినప్పెన రియాక్షన్ ఎక్కువగా వుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- Please put a question. You want suspension? Suspension is not punishment.

శ్రీమతి పి. అరుణమ్మ:- డి.ఎస్.డబ్ల్యు.ఓ.ను వార్డెన్‌ను కుకిను ఈ ముగ్గురిని వెంటనే సర్వీసునుండి రిమూవ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- ఇదివరకే, వెంటనే వార్డెన్‌ను, కొండమ్మను (కుక్) సస్పెండు చేశాము. వాళ్ళు ఇపుడు సస్పెన్షన్‌లో వున్నారు. వారిపై క్రిమినల్ కేసు పెట్టాము. ఆ కేసు పెండింగులో వుంది.

శ్రీ ఎం.బి. చౌహాన్:- అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, రామకోటి గ్రామంలో మొగుళ్ల సత్యవతి అనే చెనెత కార్మికురాలిని తాప సుబ్బారెడ్డి అనే భూస్వామి రెండుసార్లు రేప్ చేసినా కూడా ఇంతవరకు కేసు నమోదు చేయలేదు.

(ఇంటరప్షన్స్)

(సమాధానము లేదు)

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- మాట్లాడ కానివ్వండి. వార్డెన్ కానివ్వండి. బదిలీ చేసే అధికారం కలెక్టరుకు వుంది కదా? జిల్లాలో కలెక్టరుకు పొసిటింగ్స్ ఇచ్చే అధికారం ఉంది. అలాంటి బాధ్యతగల కలెక్టరు గరల్స్ హాస్టలులో మేల్ వర్కర్‌ని వార్డెన్‌గా ఏవిధంగా ఎపాయింట్ చేశారు? ఎట్లా చేశారు? గౌరవనీయ మంత్రిగారు జవాబు చెప్పాలి. అసలు కలెక్టరును సస్పెండు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- అడగేవారు ఎక్కువయ్యారు. సమాధానము చెప్పేవారు ఒకరయ్యారు.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- అతను ఇంచార్జి వార్డెన్ మాత్రమే అక్కడ...

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- ఇంచార్జి వార్డెన్ అయినా అవ్యవస్థను గరల్స్ హాస్టలులో ఎట్లా వేశారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- జిల్లా కలెక్టర్లందరకు సస్పెన్షన్స్ ఇవ్వడం జరిగింది. గరల్స్ హాస్టలులో మేల్ మెంబరును వార్డెన్‌గా వేయవద్దని చెప్పడం జరిగింది

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- ఇది చాలా తీవ్రమైన ప్రశ్న. సరియైన సమాధానము ఇవ్వాలి. ఇంచార్జి వార్డెన్‌గా డి.ఎస్.డబ్ల్యు.ఓ. ఎపాయింట్ చేస్తే, డి.ఎస్.డబ్ల్యు.ఓ.ను రెగ్యులర్ వార్డెన్‌గా కలెక్టరు చేసివుంటే కలెక్టరును సస్పెండ్ చేయాలి. మంత్రిగారిని సమాధానము చెప్పమనండి.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– నేను చెప్పింది వినండి. అప్పుడు పోస్టులు లేవు. బ్యాన్ వుండింది. తరువాత మేము రూల్సు రిలాక్సేషన్ పర్మిషన్ తెచ్చాము. ఇపుడు ఎంక్వయిరీ ఆఫీసరును వేశాము. డి.ఎస్ డబ్ల్యు.ఓ.పై యాక్షన్ తీసుకొనడానికి సి.సి. రూల్సు ప్రకారం ఎంక్వయిరీ ఆఫీసరును వేశాము. వారి రిపోర్ట్ లేనిదే ... ప్రయిమా ఫేసీ లేనిది యాక్షన్ తీసుకొనడానికి వీలు లేదు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:– ప్రయిమా ఫేసి ఉంది.

Sri P. Ashoka Gajapathi Raju:– The subject is very clear. Raping of a minor girl in a Social Welfare Hostel coming from backward class and scheduled castes. This is the question. Rules are very clear. Rules have been violated and conceded by the Government. An year passed since this came to light. No action was taken against the culprits. They agreed that it is a dereliction of duty by the B.C. Welfare Officer which resulted in the incident. What is the answer made by him? Is suspension a punishment? Then what is the action taken by the Government? Nothing Sir. If it does not act it will never be a deterrant to the anti-social elements. Why this Govt. is protecting. This is imporbtant. మీరే డెరెక్షన్ ఇవ్వండి. సరిపోతుంది.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– వెంటనే వారిని సస్పెండు చేశాము.

స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూపు సమాధానములు

ఇ.ఇ.సి. కార్యక్రమం క్రింద పథకాలు

80–ఎ

5440–ఎన్.– శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:– గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ దిగువ సమాచారాన్ని తెలియజేస్తారా:

(అ) ఇ.ఇ.సి. కార్యక్రమం క్రింద అనేక పథకాల అమలు నిధుల కొరతమూలంగా ఆగిపోయిన మాట నిజమేనా;

(ఆ) కరీంనగరు జిల్లాలో పూర్తిఅయిన ఎఫ్.డి.ఆర్. పనులకుగాను సాగునీటిశాఖ కోటి రూపాయలను చెల్లించవలసివున్న మాట కూడ నిజమేనా;

(ఇ) అయితే ఇ.ఇ.సి. కార్యక్రమం క్రింద పథకాలను చేపట్టి, పూర్తిచేయడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి? ఎఫ్.డి.ఆర్. బకాయిలను చెల్లించడానికి ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

చిన్నతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ సి. రామచంద్రారెడ్డి):–
(అ) లేదండీ

(ఆ) అవునండీ, 1988, 1989 సంవత్సరాలలో సంభవించిన వరద నష్టాలకుగాను 28-2-1991 తేదీనాటికి బకాయి క్రింద రూ· 65·00 లక్షలను, మిగతా అవసరాల నిమిత్తం రూ· 37·30 లక్షలను చెల్లించవలసి వుంది·

(ఇ) ఇ·ఇ·సి· కార్యక్రమం క్రింద చేపట్టిన పనులను పూర్తిచేయడానికై 1991-92 బడ్జెటులో రూ· 686 లక్షలను కేటాయించడమైనది· వరద నష్టాల మరమ్మతుల బకాయిలకు సంబంధించి అదనపు నిధులను సమకూర్చే విషయం పరిశీలనతో ఉంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఇందులో మీరు ప్రభుత్వానికి సదుపాయంగా ఉండ 10·20
డానికి రెండు ప్రశ్నలు ఒక దానిలో పెట్టించారు· (1) ఇ·ఇ·సి· స్కీమ్స్ (2) కరీంనగర్ ఉ·
జిల్లా ఎఫ్·డి·ఆర్· వర్క్సుకి సంబంధించినది· అయినప్పటికి అడుగుతున్నాను···

మిస్టర్ స్పీకర్:– ఈ రెండూ ఎందుకు వచ్చాయి అంటే మెమ్బర్ ఇరిగేషన్‌కు సంబంధించినవి చూసి ఇచ్చాను·

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:– మొదటి ప్రశ్న ఇ·ఇ·సి· స్కీమ్స్· ఇ·ఇ·సి· క్రింద మనకు ఇచ్చిన ఎయిడ్ ప్రకారం చేపట్టబడ్డాయి· మన లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఎన్·టి·రామారావుగారికి ధన్యవాదాలు తెలపాలి· ఎందుకంటే తమిళనాడు, కేరళ తీసుకోక పోతే అప్పుడు వారు తీసుకొని ఇటువంటివి బ్రహ్మాండముగా ఆంధ్రప్రదేశ్‌లో ఇంట్రడ్యూస్ చేయబడ్డాయి· అందులో మంత్రిగారు మొట్టమొదటి దానికి సమాధానం ఇస్తూ ఇ·ఇ·సి· స్కీమ్స్ నిధులు లేని కారణాన నిలుపుదల చేయబడ్డాయా అంటే లేదన్నారు· మరి ఎందుకు నిలుపుదల చేయబడ్డాయి? వారు జవాబు చెప్పాలి· నా నియోజకవర్గములో గంభీర్‌పూర్ ప్రాజక్టు ఉంది· దానిని కట్టడానికి రు· 30 లక్షలు అయింది· దాని తూము తెగిపోతే ఎస్టిమేట్ ఒక కోటి రూపాయలు వేస్తున్నారు సెక్రటేరియట్‌లోని మన అధికారులు·

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఏ కారణాలవల్ల ఈ స్కీమ్స్‌హోల్డ్ అఫ్ అయ్యాయి· ఇ·ఇ·సి· స్కీమ్స్? గంభీర్‌పూర్ ప్రాజక్టు కట్ట పోయడానికి రు· 30 లక్షలు అయింది· దాని తూము తెగిపోతే రు·1 కోటి ఎస్టిమేట్ వేస్తున్నారు? ఇది హెల్డ్ అప్ అయిపోతోంది· రెండవది· బొమ్మనా ప్రాజక్టు· రంగాపూర్ ఇవి కూడా ఇ·ఇ·సి· స్కీమ్స్· ఇవి ఎందుకు హెల్డ్ అప్ అయిపోయాయి· ఇవి ఎప్పుడు పూర్తి చేస్తారు? ఎఫ్·డి·ఆర్స్ ఉన్నాయి· ఇది స్పెసిఫిక్‌గా కరీంనగర్ జిల్లాకు సంబంధించిన క్వశ్చన్ 28-2-91 వరకు రు· 65 లక్షలు బకాయి అన్నారు· మిగతా అవసరాల నిమిత్తం రు· 37·30 లక్షలు చెల్లించవలసి ఉంది అన్నారు· కరీంనగర్ జిల్లాలోని ప్రతి మండలములో మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు, ఎమ్·ఎల్·ఏస్ కలిసి కంట్రాక్టర్స్‌తో పనులు చేయించారు· ఒక పెద్ద అనుమానం వస్తోంది అధికారులకు· ఓట్ ఆన్ ఎకౌంట్ అయిపోయిన తరువాత మేము సెక్రటేరియట్‌లో అడిగితే వోట్ ఆన్ ఎకౌంట్‌లో ప్రొవైడ్ చేయలేదు· ఫుల్ బడ్జెట్ పాస్ అయిన తరువాత మేము చేస్తాము· ప్లాన్ ఎమౌంట్స్‌లో ఎఫ్·డి·ఆర్స్‌కి ఇవ్వలేదని ఫైనాన్స్ నుంచి మాకు డైరెక్షన్ వచ్చింది· అంతే కాకుండా ఈ ఫ్లడ్ ఏరియాలో కోస్తా తీరములో,పేపర్స్‌లో వార్తలు వస్తూ ఉంటే ఇక్కడ భయపడి కరీంనగర్‌లో వారికి డబ్బులు ఇవ్వలేదు· దాదాపు కొన్ని లక్షల రూపాయలు విలువ కలిగినవి పూర్తి కావడం, వీళ్ళు వదలినవి రైతులు వాడుకుంటున్నప్పటికి వాటికి డబ్బులు

ఇవ్వడం లేదు. అక్కడ ఇ.ఇ.లు మా దగ్గరకు వచ్చి, శ్రీపాదరావుగారి దగ్గరో, కరీంనగర్ ఎమ్.ఎల్.ఏల దగ్గరకో వచ్చి కంట్రాక్టర్స్ తన్నుతారేమోనని ఇక్కడికి వచ్చి ఉంటున్నాము అంటున్నారు. వారికి ప్రొటెక్షన్ ఇవ్వడం లేదు. ఈ ఎఫ్.డి.ఆర్. వర్క్స్‌కి ఎమౌంట్స్ ఎప్పుడు క్లియర్ చేస్తారో స్పెసిఫిక్‌గా చెప్పాలి. ఇ.ఇ.సి. ప్రాజక్ట్స్ గురించి కూడా క్లియర్‌గా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– గౌరవసభ్యులు విద్యాసాగరరావుగారు అడిగినట్లు ఇ.ఇ.సి. గురించి మొట్టమొదట 55 స్కీమ్స్ తీసుకోడానికి అప్రాయిజల్ కమిటీ అప్రూవల్ ఇచ్చిన విషయం గౌరవసభ్యులు దృష్టికి తీసుకువస్తున్నాను. దాని తరువాత ఫైనల్‌గా ఇ.ఇ.సి. క్రింద వారు అప్రూవ్ చేసిన స్కీమ్స్ 27 మాత్రమేనని కూడా గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. దాని ద్వారా ఈ మిగతా స్కీమ్స్, ఏవయితే వారు 3 స్కీమ్స్ చెప్పారో అవి ఇన్‌క్లూడు కాలేదు. గంభీర్‌పురం, బొమ్మన ఇంకోటి ఏదో చెప్పారు. 27 స్కీములు ఏవయితే ఇన్‌క్లూడు అయినాయో వాటికి నిధుల కొరత లేదని నా సమాధానం.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– ఇప్పుడు మంత్రిగారు సమాధానంలో గంభీర్‌పూర్, రంగాపూర్ ప్రాజక్ట్ ఇ.ఇ.సి. క్రింద ఇన్‌క్లూడ్ కాలేదని చెప్పారు. అధికారులు వారికి తప్పుడు సమాచారం ఇచ్చారు. మంత్రిగారు తప్పుడు సమాచారం మాకు అందించడానికి ప్రయత్నం చేస్తున్నారని మనవి చేస్తున్నాను. Only Bommana was included – but as far as these two projects are concerned, they are under issue.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– నేను తమరికి మనవి చేసేది మొత్తం టోటల్‌గా 55 స్కీమ్స్ అప్రాయిజల్ కమిటీ అప్రూవల్ ఇచ్చి ఆ విధంగా రికమెండ్ చేయడం జరిగింది. కాని ఇ.ఇ.సి. వారు 27 స్కీమ్స్ మాత్రమే తీసుకోడానికి అనుమతి ఇచ్చారు. వారు నిధులు కూడా ఇంతవరకు రు. 6,740 లక్షలు మాత్రమే ఇవ్వడం జరిగింది. దానికి ఎస్టిమేట్స్ చేయడం జరిగింది 55 స్కీమ్స్. దాని తరువాత ఇ.ఇ.సి. వారు రు. 3,397 లక్షలు ఇవ్వడానికి నిర్ణయం చేయడం చేత ఈ 55 స్కీములు తీసుకోకుండా 27 స్కీములను తీసుకోవడం జరిగిందని నేను గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. అయితే మిగతా రెండు ఇ.ఇ.సి. స్కీమ్స్, వారు చెప్పిన పేర్లు నాకు జ్ఞాపకం ఉండడం లేదు. పేర్లు చెప్పిన స్కీమ్స్ అవి కరీంనగర్ జిల్లాలో ఇన్‌క్లూడు అయినాయి. గంభీర్‌పూర్, రంగాపూర్ పార్ట్ అఫ్ అన్ గోయింగ్ ఇ.ఇ.సి. స్కీమ్స్. దీనికి డబ్బుల కొరత లేదని మాత్రము తమ దృష్టికి తీసుకువస్తున్నాను. మిగతా స్కీమ్స్ అయితే.....

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– తొందరగా కంప్లీట్ చేయమనండి. డెజైన్స్ చేయడం లేదు. ప్రపంచము నుంచి అప్పు తెచ్చుకున్న తరువాత ప్రాజక్ట్ కట్టడానికి రు. 30 లక్షలు అయితే దాని తూము తెగిపోతే రు. 1 కోటి ఎస్టిమేట్ వేస్తున్నారు. I have seen it with my own eyes. It is being unnecessarily held up in the Secretariat. అది మీరు ఎస్యూరెన్స్ ఇవ్వండి ఒక నెల లోపల పూర్తి చేస్తామని.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– మార్చి 92 వరకు మాకు అనుమతి ఉంది. మార్చి 92 వరకు కంప్లీట్ చేయడానికి ఇబ్బంది మాత్రము ఉండదని తప్పనిసరిగా ఇక్కడ పోమే [illegible] జరుగుతుంది. దానికి కారణాలు తమ దృష్టికి తీసుకు [illegible] Delay in

survey - delay in land acquisition - delay in [illegible] etc., కొన్ని కొన్ని ఆర్డర్లు పెండింగులో ఉన్నాయి - ఈ 3 కారణాలు ఉన్నాయి ఈ రెండు స్కీమ్స్ కాకపోవచ్చు మిగతా కారణాలు. ఈ 3 కారనాలు తమ దృష్టికి తేసుకు వస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎఫ్.డి ఆర్స్ గురించి చెప్పలేదు. ఒక్క కరీంనగర్ జిల్లాలో రు 65 లక్షలు ప్లస్ రు. 37.30 లక్షలు బకాయిలు ఉన్నాయి. సెకండ్ క్వశ్చన్ ఎఫ్.డి.ఆర్ వర్క్స్. The Government is required to clear the debt. of Rs. 1 crore ఎంత లోపల చేస్తారు?

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- నేను చెప్పాను. ఇది గవర్నమెంటు పరిశీలనలో ఉంది. గౌరవసభ్యులు చెప్పారు - ఈ ఎఫ్.డి.ఆర్. స్కీమ్స్‌లో పేపర్స్‌లో రావడం చేత - ఇది తప్పక దీనికి డిటెయిల్డ్‌గా ఎంక్వయిరీ వేయించి, విచారణ జరిపిస్తా ప్రాంప్ట్‌గా విచారణ జరిపించి వర్క్ జరిగింది అంటే పేమెంట్ చేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎఫ్.డి.ఆర్. అనేవి స్కీమ్స్ కావు. 1983లో వచ్చిన 10.30 వరదలవల్ల డామేజ్ అయినవాటికి రిపేర్స్ చేయడం. కరీంనగర్ జిల్లాలో ఫ్లడ్ రిపేర్స్ఉ. వర్క్స్‌కు సంబంధించి వర్క్స్ జరగలేదని ఏ పేపర్లోనూ, ఎక్కడా వార్తలు రాలేదు. కంప్లెయింట్ ఇస్తేనే ఎంక్వయిరీ చేయనివారు అసలు ఎలాంటి కంప్లెయింట్స్ లేని వర్క్సుపై ఎంక్వయిరీ ఎందుకు చేయబోతున్నారో నాకు అర్థం కావడం లేదు. 1983లో వరదలవల్ల దెబ్బతిన్నవాటికి రిపేర్స్ పూర్తిఅయినాయి. వాటర్‌కూడా వదలిపెట్టారు. కంట్రాక్టర్లు డబ్బు ఖర్చుపెట్టి 5 లక్షల రూ.ల పనులు చేస్తే మీరు డబ్బు రిలీజ్ చేయకపోతే ఎట్లా? ఏ వర్క్‌కు సంబంధించికూడా ఎలాంటి కంప్లెయింట్ లేదు. అందువల్ల వెంటనే డబ్బు రిలీజ్ చేయండని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- కరీంనగర్ జిల్లాలో అని కాదు. ఆంధ్రరాష్ట్రంలో ఎఫ్.డి.ఆర్. వర్క్స్ మిస్‌యూజ్ అవుతున్నాయన్న అభిప్రాయం ప్రజలలో వచ్చింది. అందువల్ల అక్కడ పనులు జరిగాయో లేదో తెలుసుకొనేందుకు ఒక టెక్నికల్ ఆఫీసరును పంపి వర్క్స్ జరిగితే పేమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తాం. 15 రోజులలోగా కరీంనగర్ జిల్లాకు ఒక టెక్నికల్ ఆఫీసరును పంపుతాను. I am giving an assurance of sending a Technical Officer to scrutinise the work and if they have done correctly, we will arrange for payment.

Mr. Deputy Speaker:- When they have approved it to be correct, they have to pay it.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- పేమెంట్ విషయంలో నేను కమిట్ కావడంలేదు.

Sri Ch. Vidyasagar Rao:- Sir, they have approved it.

Mr. Deputy Speaker:- The purpose of enquiry is to ascertain the execution of work. వర్క్ అయితేనే డబ్బు [illegible]

Mr. Speaker:- You have to release the amount.

Sri Ch. Vidyasagar Rao:- The question is - whether it is a fact whether number of schemes under E.E.C., programme are held up for want of funds? మీ డిపార్ట్‌మెంట్ అధికారులే పనులు చేయిస్తున్నారు. అలాంటప్పుడు డబ్బు ఇవ్వకపోతే ఎట్లా? తప్పు ఉంటే ఇవ్వకండి. ఫినిష్‌చేయండి. మీ టెక్నికల్ ఆఫీసర్ 15 రోజులలో రిపోర్ట్ ఇస్తే, ఆయన రిపోర్ట్ ఇచ్చినవెంటనే డబ్బు చెల్లించండి. ఓట్-ఆన్-ఎకౌంట్ బడ్జెట్ పెట్టినప్పుడు డబ్బు పే చేయమని అడిగితే ప్లాన్ ఫండ్స్ ఉన్నాయి కాంట్రీ ఆ డబ్బును డ్రైవర్ట్ చేయలేమన్నారు. ఇప్పుడు పూర్తి బడ్జెట్ సెషన్ జరుగుతోంది. తప్పులేకపోతే డబ్బు ఇవ్వాలి కదా. లేకపోతే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ను, మంత్రిగారిని అటాచ్ చేయవలసి వస్తుంది కోర్టుకువెళ్ళి.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- అప్పుడు విద్యాసాగర్‌రావుగారినే అడ్వకేట్‌గా అపాయింట్ చేసుకొంటాం.

Mr. Deputy Speaker:- After the report, if you approve, the works were done and executed, then you have to pay.

Sri C. Ramachandra Reddy:- We will try to pay it Sir. The Government will try to pay.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- వారు లక్షలాది రూపాయల పనులు చేసినా డబ్బు చెల్లించక పోవడం పొరపాటుకాదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు అసలు వాస్తవాలు చెప్పడం లేదు. Whether it is a fact that a number of schemes under EEC Programme are held up for want of funds - అంటే 'లేదు' అన్నారు. మంత్రిగారిని స్పష్టంగా ప్రశ్నిస్తున్నాను. రాష్ట్రప్రభుత్వం యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటీ ఎయిడ్‌తో ఎక్కువ సంఖ్యలో ప్రాజెక్ట్‌ను ఎప్రూయిజల్స్ తీసుకొని ఎగ్రిమెంట్ కమెన్స్ చేసిన మాట వాస్తవమేనా, మీరు తీసుకొన్న ప్రాజెక్ట్‌ను ఈనాడు ఇ.ఇ.సి. అప్రూవల్ చేయకపోవం మూలంగా నిధులులేక పనులు నిలిపివేసిన మాట వాస్తవమేనా? ఈనాడు రిజర్వాయర్స్ పూర్తి అయిన్నటికీ కెనాల్స్ త్రవ్వకానికి ల్యాండ్ ఎక్విజిషన్‌కై డబ్బు ఇవ్వకపోవడంవల్ల కెనాల్ త్రవ్వకం పనులు ఆగిపోయిన మాట వాస్తవమే. మంత్రిగారి నియోజకవర్గంలోనూ అలా జరిగాయి. నేనుకూడా కొన్నింటి విషయం వారి దృష్టికి తెచ్చాను. వారికి తెలిసుండి కూడా లేదు అని సమాధానం చెప్పడం సమంజసంగా లేదు. దయచేసి స్పష్టంగా చెప్పండి. ఇ.ఇ.సి. అంగీకారం పొందని మూలంగా ఆగిపోయిన ప్రాజెక్టులు ఎన్ని? వెంటనే వాటిని పూర్తి చేయడానికి తగు చర్య తీసుకొని నిధులు కేటాయిస్తారా?

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- 28 స్కీమ్స్ ఆయిపోయాయని మనవిచేశాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఏ ఏ స్టేజెస్‌లో ఆగిపోయాయి?

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– తమరు అనుభవజ్ఞులు· ఆ స్టేజెస్ గురించి చెప్పడం కష్టంగాని మొత్తానికి 28 స్కీమ్స్ ఆగిపోయాయి· మొత్తం 55 స్కీమ్స్ అప్రయిజల్ కమిటీకి పంపిన మాట వాస్తవమే· అందులో వారు 27 స్కీమ్స్‌కు ఆమోదం తెలిపారు· అందుకు కారణం ఏమిటంటే వారు 3,393 లక్షలు మాత్రమే ఇవ్వడానికి ఒప్పుకొని దానిని 27 స్కీమ్స్‌కు మాత్రం లిమిట్ చేయడం జరిగింది· మిగతా 28 స్కీమ్స్‌ను సెకండ్ ఫేజ్‌లో తీసుకొనేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి· ఇ·ఇ·సి· వారు సెకండ్ ఫేజ్‌లో డబ్బు ఇచ్చాక వాటినికూడా తొందరలో పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను· సెకండ్ ఫేజ్‌లో ఈ 28 స్కీమ్స్ ఇంక్లూడ్ చేయడానికి ప్రపోజల్ పంపే ఏర్పాటు చేస్తున్నాం· అవి తొందరలోనే మంజూరు అవుతాయని సభకు తెలియజేస్తున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– మైనర్ ఇరిగేషన్ ఫండ్స్ ఇవి· ఉదాహరణకు నా నియోజక వర్గంలో 2 కోట్ల 98 లక్షలతో ప్రాజెక్టు టేకప్‌చేస్తే 2 కోట్లు ఖర్చుపెట్టి మీరు రిజర్వాయరు పూర్తిచేశారు· కాని ల్యాండ్ ఎక్విజిషన్‌కు మిగతా 98 లక్షలు ఇవ్వకపోవడం వల్ల ప్రజలు మీకు వ్యతిరేకంగా రివోల్ట్ కాబోతున్నారు· మిమ్మల్ని అటాక్ చేయ బోతున్నారు· ఆ స్టేజ్‌లో మీరు పెట్టుకుకూర్చున్నారు· రూల్స్ ప్రకారంగా– People are going to revolt again you. Unless and until the land acquisition is completed you cannot close the reservoir. రిజర్వాయరులో నీళ్లు స్టోర్ చేయడానికి వీలులేదు సబ్‌మర్షన్‌కు, కాలువలు త్రవ్వడానికి వీలులేదు ల్యాండ్ ఎక్విజిషన్ చేయనిదే· ఆ దశలో మీరు ఆపివేసి కూర్చుంటే మీరు ఖర్చుపెట్టిన డబ్బు వ్యర్థంగా పోవడంలేదా? ఒకవైపు ప్రభుత్వానికి రావలసిన రెవెన్యూ రావడంలేదు· రెండవవైపు రైతులు నష్టపడుతున్నారు· అందువల్ల మీరు ప్లాన్ ఫండ్స్‌నుంచి అయినా టేకప్‌చేయండి· As and when you get the second phase approval – till that time how can you adjust the accounts? అలా టేకప్ చేస్తారా లేదా?

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– నందమూరి విజయసాగర్ ప్రాజెక్టు గురించి నిన్ననే డిస్కస్ చేయడం జరిగింది· దీనిని ప్లాన్ స్కీమ్స్‌లో ఇంక్లూడ్‌చేసి డబ్బు కేటాయించి పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాం

శ్రీ ఎన్· అంజనేయులు (ఎల్గారెడ్డి):– అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో నేను ప్రాతి నిధ్యం వహిస్తున్న ఎల్గారెడ్డి నియోజకవర్గంలో గుజ్జులవాగు ప్రాజెక్టుకు 31–7–85న శంఖుస్థాపన చేయడం జరిగింది· దానికి 1986లో 83 లక్షల 15 వేల రూపాయలు ఇ·ఇ·సి· ద్వారా మంజూరు చేయడం జరిగింది· ఆ తరువాత 13, 14 పర్సెంట్ పనిమాత్రం జరిగి 1988 మార్చినుండి పనిని నిలిపివేయడం జరిగింది· కరువు ప్రాంతాలలో ప్రాజెక్టులకోసం ఇ·ఇ·సి· వారు డబ్బు మంజూరుచేసినా ఇలాంటి అడ్డంకులు రావడం శోచనీయం· 27–11–90న దానికి రివైజ్‌డ్ ఎస్టిమేట్స్ కూడా పంపడం జరిగింది· అసలు గుజ్జులవాగు ప్రాజెక్టు పథకం ఇ·ఇ·సి·లో ఉందా? లేదా? దీనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– ఇక్కడ ప్రధానమైన ప్రశ్న ఏమిటంటే ఇ ఇ·సి· నిధుల కొరత ఉందా అన్నది· వారు ఇండివిడ్యువల్ ట్యాంకు గురించి అడిగారు· అసలు ప్రశ్నకు

నిధులకొరత లేదని సమాధానం చెప్పాను. వారికి 55 స్కీమ్స్ పంపించడం జరిగింది. అందులో వారు అప్రూవ్ చేసిన వాటికి నిధుల కొరత లేదు. అప్రూవ్ చేసిన వాటిలో గౌరవ సభ్యులు చెప్పిన ప్రాజెక్టు ఉందో, లేదో వారు నా దగ్గరికి వస్తే చూపిస్తాను. లేకపోతే నేను ఇక్కడ మొత్తం లిస్టు చదవవలసి వస్తుంది.

Mr. Deputy Speaker:- Please take these things under consideration and do.....

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:- అధ్యక్షా, ప్రశ్నలోని మొదటి భాగానికి మంత్రిగారు 'లేదండి' అని సమాధానపిచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలోని సారంగ్ మండలంలోని మినిట్యాంక్, అలాగే పేరమూర్‌లో ఒకటి, అలాగే మంత్రిగారి నియోజకవర్గంలోని నందిగోమ్ అనే స్కీమ్స్ నిధులకొరతవల్ల ఆగిపోయిన మాట వాస్తవమేనా? ఎందుకు చెపుతున్నానంటే ఇ.ఇ.సి. నిధులకొరత మూలంగానే పనులు ఆగిపోయాయని మాకు లెటర్స్ వచ్చాయి. Due to lack of funds and paucity of funds in E.E.C.,...అని లెటర్ వచ్చింది. అధికారులు ఇచ్చిన సమాధానాన్నే వారు చదివారు; కాని నిధుల కొరతమూలంగానే కొన్ని స్కీమ్స్ ఆగిపోయినమాట వాస్తవం. ఇక ఎఫ్.డి.ఆర్. గ్యారంట్స్ విషయానికి వస్తే మా జిల్లాలో కూడా ప్రాబ్లం ఉండి ఎఫ్.డి.ఆర్. లయబిలిటీస్ కోటి రూ.ల దాకా ఉన్నాయి. దీని గురించి నిర్మల్ డివిజన్‌లోని కాంట్రాక్టర్లు కలక్టర్ ఎదురుగా 8, 9 రోజులు హంగర్ 40స్ట్రయిక్ చేశారు. హంగర్ స్ట్రైక్‌కు చేస్తున్నారు. చివరకు, జాయింటు కలెక్టరు, సంబంధిత అధికారులు వచ్చి కమిట్‌మెంటు చేసి, 40 డేస్‌లో ఎమౌంటు ఇస్తామని అన్నారు. ఆ కాంట్రాక్టర్లు సమ్మె విరమించారు. కాబట్టి, మంత్రిగారు ఆదిలాబాదుకు చెందినవారు కనుక ఎప్పటిలోగా ఇప్పిస్తారు? ఇంతకు ముందు చెప్పాను నందిగామ స్కీమ్‌గాని, పారమూరు స్కీమ్‌గాని ఎప్పుడు పూర్తి చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. టోటల్‌గా ఇ.ఇ.సి. క్రింద స్టేట్ గవర్నమెంటు ఉత్సాహంతో 50 స్కీమ్‌లను పంపడం జరిగింది. వారు 27 స్కీమ్స్‌కు మాత్రమే అనుమతి ఇచ్చారు. మీరు చెప్పిన పారమూరు గాని, నందిగామ స్కీమ్‌గాని ఇంక్లూడ్ చేయలేదు. ఎప్రూవల్ కమిటి రికమండ్ చేసిన మాట వాస్తవమే కాని, 3,393 లక్షలు ఇస్తామంటే, 27 స్కీమ్స్‌ను మాత్రమే నిర్ణయించడం జరిగింది. అవి ఇన్‌క్లూడ్ కాలేదు. రెండవది – మీరు ఏది అయితే ప్లానులో చేర్చి పనులు పూర్తి చేస్తారని అడుగుతున్నారో దానికి సమాధానం – యీ ప్లాన్‌లో 1991-92లో వచ్చే ప్లానులో తప్పని సరిగా నిధులు సమకూర్చుతామని మనవి చేస్తున్నాను.

డా. ఎస్. వేణుగోపాలాచారి:- వచ్చిన లెటర్స్‌లో డ్యూ టు పాసిట్ ఆఫ్ ఫండ్స్ అని ఉంది. అందువల్ల యీ స్కీమ్స్ యీ సంవత్సరం కన్‌సిడర్ చేయబడవు అన్నారు. మంత్రిగారికి స్పెసిఫిక్‌గా ఇచ్చాము. ఇప్పుడు క్వశ్చన్లవాదాలకు సందర్భం కాదు. ఆ జిల్లాలో కేవలం 16 శాతం వాటర్‌ను వెలికి తీసారు. కంపేర్డ్ టు వెస్ట్ గోదావరి, కృష్ణా, గుంటూరుకు సంబంధించి 16 పర్సెంటు మాత్రమే వెలికి తీశారు. ఇ.ఇ.సి. నార్మల్ స్కీమ్ మాత్రమే యీ ప్లానులో ఇన్‌క్లూడ్ చేయండి.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- నార్మల్ స్కీమ్‌లో ఫండ్స్ కొంపెన్సేట్ చేస్తామని చెప్పాము

శ్రీ కె· ఎర్రన్నాయుడు.– ఏవి అయితే యూరోపియన్ ఇకనమిక్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో 27 స్కీమ్స్‌ను ఇన్‌క్లూడ్ చేశారన్నారు కదా, అందులో మా శ్రీకాకుళం జిల్లాలో 5 స్కీమ్స్ ఉన్నాయి· కళింగదల, దబారసింగ, కొత్తవలస, భూమిక ఇవి ఎందుకు నిలుపుదల చేయబడ్డాయి· అప్పటి ప్రభుత్వం 1989కే పూర్తిచేసి రైతాంగానికి నీరు ఇస్తామని చెప్పి హామీ ఇచ్చినమాట వాస్తవమా? నిధుల కొరత లేకుంటే, అవి నత్తనడక ఎందుకు నడుస్తున్నాయి? ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమయింది? ఎందుకు విఫలమవుతున్నాయని అడుగుతున్నాను·

శ్రీ సి రామచంద్రారెడ్డి:– కళింగ రివర్, మందస మండలంలో ఒక స్కీమ్ ఉంది ఇది ఒకటి మాత్రం డ్రాప్ అయింది· ఫారెస్టు తరువాత రెవిన్యూ డిపార్టుమెంటే యొక్క ప్రాబ్లెమ్ ఉన్నది· ఒరిస్సా వారు కూడా అభ్యంతరం తెలిపారు·· కాబట్టి, యీ స్కీమ్ ఇ·ఇ·సి·లో చేర్చలేదు· 1992లో మార్చుతున్నారు· మొత్తం స్కీమ్స్ కంప్లీట్ చేయాల్సి ఉన్నది కాబట్టి, యీ స్కీమ్స్ అందులో ఇన్‌క్లూడ్ చేయలేదు· ఇ·ఇ·సి·ని అడగడానికి ఇబ్బంది కలుగుతుంది అని యీ స్కీమ్స్‌ను డ్రాప్ చేయడం జరిగింది· ఒరిస్సా గవర్నమెంటుతో డిస్‌ప్యూట్ సెటిల్‌మెంటు అయిన తరువాత దీన్ని ప్లాన్ స్కీమ్‌లో నిధులు సమకూర్చి పూర్తి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– మంత్రిగారు యీ సభలో చెప్పారు· ఇంటర్‌స్టేట్ డిస్‌ప్యూట్ అని, పౌండేషన్ వేసేటప్పుడు ఏ డిస్‌ప్యూట్స్ లేవని ప్రభుత్వం ఆమోదం ఇచ్చింది· అనవసరంగా ఒరిస్సా స్టేట్ అని చెప్పుతున్నారు· దీన్ని ఆసరాగా తీసుకుని, చేయకపోతే, ఆంధ్రప్రదేశ్ నష్టపోతుంది· ఒరిస్సా ప్రభుత్వం ఎన్నో ఆనకట్టలు కట్టింది· మనే భూభాగంలో మనకు అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను· మనకు రైపేరియన్ రైట్స్ ఉన్నప్పటికి కూడా అటువంటి సాకుతో శ్రీకాకుళం జిల్లాలో కట్టకపోతే, మన రాష్ట్రానికి మనకు అన్యాయం జరుగుతుంది· ప్లీజ్ తెప్పించి చూడండి· ఇంతకు ముందు ఆమోదం ఇచ్చారు కాబట్టి, దానికి కట్టుబడి పూర్తి చేయాలని మనవి చేస్తున్నాను·

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– ఒరిస్సా ప్రభుత్వంతో మాట్లాడి చర్య తీసుకుంటాము···

శ్రీ బి·జనార్ధన్(చెన్నూరు):– ఆదిలాబాదు జిల్లాలో ఏవి అయితే ఎఫ్·డి·ఆర్· వర్క్స్ గురించి దాదాపు లక్షలాది రూపాయలు పని కాంట్రాక్టర్లుతో పూర్తిచేసిన విషయం వాస్తవం కాదా? అదేవిధంగా, పనులు పూర్తిచేసినవారికి 5, 6 సంవత్సరాల నుంచి బిల్లులు ఇప్పటి వరకు చెల్లించకుండా ఉన్న విషయం వాస్తవం అయితే, యీ బిల్లులు ఎప్పటిలోగా చెల్లిస్తారు? ఇప్పటికైనా ఇస్తారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను·

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– స్క్రూటినీ చేస్తాము – ఇంతకు ముందు శ్రీ విద్యాసాగర రావు అడిగారు ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్లు జిల్లాలకు ఒక టెక్నికల్ ఆఫీసర్‌ను పంపించడం జరుగుతుంది·

శ్రీ బి· జనార్ధన్:– వర్క్స్ కంప్లీట్ చేసుకున్నారు· ఎప్పటిలోగా చెల్లిస్తారు? ఒక టైమ్ చెప్పండి·

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– ఇంతకు ముండే చెప్పాను. చాలా పేపర్లో ఎఫ్.డి.ఆర్. విమర్శలు వస్తున్నాయి. ముందు ఒక టెక్నికల్ ఇంజనీరును పంపించి అక్కడ ఇన్స్పెక్టు చేయించి, వర్కు జరిగినట్లు వారు ఇన్ఫర్మేషన్ ఇస్తే పేమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– నల్లగొండ జిల్లాలో యీ ఇ.ఇ.సి. కింద చాలా పనులు పెండింగులో ఉన్నాయి. ఎప్పుడు పూర్తి చేస్తారు. ఎఫ్.డి.ఆర్. నల్లగొండ జిల్లాలో 2 కోట్ల వర్కు పూర్తిఅయి పెండింగులో ఉన్నది? కాంట్రాక్టరు తీవ్రమైన ఆందోళన చేస్తున్నారు. ఎంతవరకు పూర్తిచేస్తారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– మీరు నా రెసూక్కకు రావాలి. ఇది షార్ట్ నోటీసు క్వశ్చన్. అయాం నాట్ ఇన్ ఎ పొజిషన్ టు రిప్లయి.

శ్రీ ఎన్. యతిరాజారావు(చెన్నూరు):– అధ్యక్షా, ప్రతి జిల్లాలో 1989లో తెగి పోయిన చెరువులు మరమ్మత్తు కాకుండా ఉన్నాయి. మరమ్మత్తు అయినప్పటికీ బిల్లులు ఇవ్వకుండా ఉన్నాయి? ఈ విధంగా రాష్ట్రం మొత్తం మీద రు. 20 కోట్లకు పైగా ఇవ్వాల్సి ఉంటుంది. ఇది ఎప్పుడు పూర్తి చేస్తారు? చెరువులు రిపేర్ చేస్తారా?.....

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– డిమాండు మీద అడగండి అప్పుడు చెబుతాను.

శ్రీ ఎన్. యతిరాజారావు:– చేసిన పనులకు డబ్బులు ఎప్పుడు ఇస్తారు?

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– ప్రత్యేకమైన ప్రశ్న వేయాలి. డిమాండుమీద అడగండి అప్పుడు చెబుతాను.

శ్రీ ఎ. విఠల్‌రెడ్డి(రామాయంపేట):– మెదక్‌లో 70 కోట్లు అన్ని జిల్లాలకు కేటాయించి కాంట్రాక్టరున్నకు బిల్లులు ఇచ్చే ఏర్పాటు చేస్తారని వామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– మిత్రులు అడిగిన ప్రశ్నకు సమాధానం అదే. డీపియేట్ చేసే సమస్య లేదు. అందరికి అదే రిప్లయి. Sir, the reply for this is furnished to me by 12 0' clock in the night. The reply was delivered to me at that time. If everybody is asking me about F.D.R. and E.E.C., schemes, I am not in a position to answer them Sir. It is a Short-Notice Question and since Sri K.Vidyadhara Rao, has asked me, I have replied and he was satisfied. You must come to my rescue Sir, if you allow all these questions by all other Hon'ble Members, I may not be in a position to answer.

ప్రకటన

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి, ఎం.ఎల్.ఎ. – విడుదల గురించి.

Mr. Deputy Speaker:- I am to announce to the House that Shri K. Balaram Krishna Murthy, M.L.A., who was arrested at 7.45 P.M., on 21.7.1991 was released on Bail, on the direction of the High Court on 23.8.1991.

సభా కార్యక్రమము

శ్రీ పి. శివారెడ్డి (జమ్మలమడుగు):- ఈ గౌరవసభలో ఒకసారి ప్రస్తావించాను. మళ్ళీ మళ్ళీ ప్రస్తావించి, అందునా నా వ్యక్తిగత విషయం కాబట్టి నాకు ప్రాణానికి ముప్పు ఉన్నది అని పదేపదే యీ సభ దృష్టికి తెచ్చి యీ గౌరవసభ విలువైన కాలాన్ని వృధా పరచడం జరుగుతున్నది. దౌర్భాగ్య, దైన్య పరిస్థితి ఏర్పడింది అని బాధపడుతున్నాను. కాని, పరిస్థితుల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని, తమ దృష్టికి, సభాదృష్టికి తప్పనిసరిగా తేవలసిన పరిస్థితి ఏర్పడిందని మనవి చేస్తున్నాను. గతంలో తమకు వినతిపత్రాన్ని సమర్పించినప్పుడు, జీరో అవర్‌లోమెన్షన్ చేయమన్నారు. తమను కలిసినప్పుడు తమరు ప్రభుత్వాన్ని, డి.జి.పి.ని ఆదేశించడం జరిగింది. ఆ ఆదేశాలను అమలు జరపని కారణంగా ది. 8.5.91న తీవ్రమైన పరిస్థితి ఏర్పడింది. అదృష్టవశాత్తు ప్రాణాపాయం తప్పి, గౌరవ సభ్యులను, మిమ్మలిని – అందరినీ చూసే మహాభాగ్యం కలిగింది. షభాధ్యక్షులుగా తమరికు విశేషాధికారాలను ప్రశ్నించే హక్కు గౌరవ సభ్యులకు కానీ, ప్రభుత్వానికి కానీ లేవన్నది సుస్పష్టం. గత గురువారం నాడు, సరిగ్గా వారం రోజుల క్రితం నేను సభాపతిగారిని ఒక వినతి పత్రం ఇచ్చాను. ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తరువాత, జీరో అవర్‌లో 'నా ప్రాణానికి ముప్పు ఉంది' అని తగు రక్షణ ఏర్పాటు చెయ్యాలని అభ్యర్థించాను. ఆ మేరకు సభలోని గౌరవ సభ్యులందరూ ఆందోళన చెందారు. ప్రధాన ప్రతిపక్షంతో పాటు మిగతా ప్రతిపక్ష నాయకులు చెప్పిన సలహాలు, సూచనల మేరకు తమరు ఈ ప్రభుత్వాన్ని తక్షణమే తగు రక్షణ శుక్రవారంనుంచి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కానీ ఆ ఆదేశాలు ఇంతవరకూ అమలుచేయలేదని బాధగా చెబుతున్నాను. ఇవన్నీ గమనించిన తరువాత నాకు అనిపిస్తోంది. ఈ ప్రభుత్వం శాసన సభాధ్యక్షుడి యొక్క అధికారాన్ని ప్రశ్నిస్తున్నదా అనిపిస్తోంది. వారి ఉనికిని విస్మరిస్తుందా అని అడుగుతున్నాను. ఈ విధంగా ఈ సభయొక్క హుందాతనాన్ని, గౌరవాన్ని కించపరచినప్పుడు ప్రజాస్వామ్యం అపహాస్యం పాలు కాదా కాలేదా? తమరి ఆదేశాన్ని వారం రోజులయినా పాటించలేదు. ఉన్న పరిస్థితి మీకు తెలియచేస్తున్నాను. 26వ తేదీ ఉదయం నేను హైదరాబాదుకు రావాలని సిద్ధపడితే, గౌరవ మాజీ శాసనసభ్యుడు శ్రీ రఘురామరెడ్డి తన తండ్రి మృతి చెందారని ఫోన్‌ద్వారా తెలియ చేస్తే, ఆ కార్యక్రమానికి వెళ్లాలని నేను పొద్దుటూరు వెళ్ళి, అక్కడ నుంచి వేరే జీపులో హైదరాబాదుకు వచ్చాను. కానీ నా జీపును పొద్దుటూరులో చూసిన సందర్భంగా, నేను ఆ జీపులో ఉన్నాను అనుకుని, మూడు జీపులతో వెంటబడి, ఛేజ్ చేశారు. అందులో గల సర్పంచ్ అదృష్టవశాత్తూ, పొద్దుటూరు 2 టౌన్ పోలీసు స్టేషనుకు వెళ్ళి, అక్కడి సి.ఐ. రక్షణ తీసుకుని, వెళ్లడం జరిగింది. ఈ రోజు ఉదయం నాకు తెలిసిన విషయాన్ని, కళ్లారా చూసిన దానిని మీ దృష్టికి తెస్తున్నాను. హైదరాబాదుకు రావడానికి ఎవరికైనా

అభ్యంతరం ఉండదు. ఎవరయినా ప్రజాస్వామ్యంలో మంత్రులను కలవడానికి అభ్యంతరం లేదు. నా ప్రత్యర్థులు హైదరాబాదులో ఉండి, వారి మూడు జీపులూ గౌరవ హోంశాఖ మంత్రిగారి ఇంటివద్ద ఉండడం చూశాము.

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులనుండి 'షేం, షేం' అనే కేకలు)

ఈ ప్రభుత్వం రక్షణ ఏర్పాటు చేసే లోపలే నన్ను హత్య చేయాలని ప్రభుత్వానికి దుష్ట ఆలోచన ఉందని మనవి చేస్తున్నాను. కనుకనే నేను ఈ తీవ్రతను మనవి చేస్తున్నాను. తక్షణమే ఈ ప్రభుత్వం నా రక్షణకు సభాధ్యక్షుని ఆదేశాలను అమలు చేస్తుందా లేదా? రక్షణ ఏర్పాటు చెయ్యాలని అర్థిస్తున్నాను

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, ఇది కేవలం జీరో అవర్ సమస్య మాత్రమే కాదు. ఒక గౌరవ సభ్యుడు క్షణాలతో తన ప్రాణం పోయే తీవ్రస్థితిని సభ దృష్టికి తెచ్చిన తరువాత, గత వారం రోజుల నుంచీ రెండు సందర్భాలలో చర్చ అడిగిన తరువాత కూడా, ఈ స్థితి ఉందంటే – ఇదేమి సభ? వారికి రక్షణ కల్పిస్తారా, లేదా, చెప్పమనండి. జీరో అవర్ అని చెప్పడం కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సీరియస్ ఇస్యూ.

శ్రీ ఎం. ఓంకార్:– చాలా ముఖ్యమైన సమస్య. మామూలుగా వచ్చే క్వశ్చన్స్, ఆన్సర్స్ కావు. దీనికి చాలా ప్రాముఖ్యం ఇవ్వాలి. అతడు ఇంటినుంచి సభకు రాగలడా? సభ నుంచి ఇంటికి వెళ్లగలడా? ఈ రకమైన సీరియస్ స్థితి ఉన్న తరువాత ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అలర్ట్.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, వారం రోజుల క్రితం గౌరవ సభ్యుడు ఈ శాసనసభలో తమరిని రక్షణ కావాలని అభ్యర్థించడం జరిగింది. తమరు ఆదేశించడం జరిగింది. ప్రత్యేకించి, విచారించవలసిన అవసరం లేని స్థితి. అందులో ప్రాణరక్షణకు సంబంధించిన సమస్య. దీనిపై నిర్లక్ష్యాన్ని వహించడంవల్ల ప్రభుత్వ ఉద్దేశాన్ని శంకించవలసివస్తోంది. మీరు ప్రత్యేకంగా రూలింగ్ ఇవ్వాలి. రక్షణ ఏర్పాటు చేస్తారా లేదా; ఇంతకంటే సభాపతిని అగౌరవపరచడం ఉంటుందా? జీరో అవర్ అయినా, ఇది చాలా శోచ్యమైన విషయంగా మాట్లాడవలసి వచ్చింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, శివారెడ్డిగారు మంత్రిగారి మీద బ్లేమ్ ఆఫ్ ప్రివిలేజ్ పెట్టలేదు కానీ మంత్రిగారి ఆలోచనా, ప్రభుత్వ ఆలోచనా స్పష్టమైంది. వారు చాలా బాధగా రక్షణ ఇవ్వాలంటే మంత్రిగారు పరిశీలిస్తామన్నారు. అప్పుడే మాకు అనిపించింది. పరిశీలించడం కాదు వెంటనే ఇవ్వాలని మేము అంటే తప్పకుండా ఇస్తామని అన్నారు. వారు కూడా అనలేదు. స్పీకరుగారు డైరెక్ట్ చేశారు. వారు ఆదేశించారు. కాబట్టి ప్రభుత్వపరంగా శివారెడ్డిగారికి రక్షణ ఇవ్వదలచుకోలేదు. వారి ప్రాణాలు పోవడానికే సిద్ధంగా ఉన్నాము' అనే ఉద్దేశం అనిపిస్తుంది. సభలో చెబుతున్నారు. మూడు జీపులలో హంతకులు వేచి వేస్తూ స్క్వాయిట్ అవే హోంమంత్రిగారి ఇంటివద్దకు వెళ్లినట్లు, వారి వద్ద ఉన్నారు, ఎయిమ్ తప్పితే ఎప్పటికయినా చంపుతారు అంటే కూడా

ప్రభుత్వం వారికి ప్రొటెక్షన్ ఇవ్వకపోతే ఎంత దారుణమో ఆలోచించాలి. ఇది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ మాత్రమేకాక మనిషి ప్రాణానికి సంబంధించినది. ఎం.ఎల్.ఎ. అనే కాకుండా సామాన్యమానవుడి ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఇప్పటికైనా మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, ఒక సభ్యుడు తన ప్రాణానికి అపాయం ఉందని సభ దృష్టికి తెచ్చారు. ఆ రోజున మంత్రిగారు పరిశీలిస్తామని చెప్పడంపై, విద్యా సాగరరావుగారు అన్నట్లుగా అనుమానంగా ఉంది. ఈ రోజున కానీ రేపు కానీ శివారెడ్డి గారికి ఏమయినా జరిగితే దానికి బాధ్యులు పూర్తిగా హోం శాఖామంత్రిగారే ఉంటారని వారు గమనించాలి. గౌరవ సభ్యులు సభ దృష్టికి తెచ్చినప్పుడు స్పీకరుగారు ఆదేశించారు. ఎందుకు వారికి రక్షణ ఏర్పాటు చెయ్యలేదు? దాని గురించి చెప్పకుండా, జీరో అవర్ అని దాటేస్తే కాదు. ఒక సభ్యుడికే ప్రాణ రక్షణ లేకపోతే, అదీ హౌస్‌లో చెప్పిన తరువాత కూడా, స్పీకరుగారు ఆదేశించిన తరువాత కూడా, వారం రోజులయినా కానీ రక్షణ ఏర్పాట్లు కల్పించకపోతే ఎట్లా? మళ్లీ ఊరు వెళ్లి తిరిగి వస్తుంటే, ఆయనను జీపులో వెంటాడి ప్రాణం తీయడానికి ప్రయత్నం చేశారనే విషయం సభలోచెబితే, ఆ జీపులో వచ్చిన మనుషులు హోం మంత్రిగారి ఇంటివద్ద ఉన్నారు అని చెప్పిన తరువాత కూడా, ప్రభుత్వం స్పందించకపోతే లా అండ్ ఆర్డర్ ఎక్కడుంది? ఈ సభలో వారు 'నా ప్రాణానికి అపాయం ఉంది' అని మొర పెట్టిన తరువాత కూడా పట్టించుకోకపోతే ఇంక ఎక్కడ చెప్పుకోవాలి? రక్షణ ఎక్కడ దొరుకుతుంది? సభ్యుడికి కనీస రక్షణ కల్పించలేని స్థితిలో ఉండడం సిగ్గు చేటు కాదా. ఇది చాలా అగౌరవం. స్పీకరుకు కూడా ఇది అగౌరవం. తమరు ఆదేశించినా వారు పాటించకపోవడం అంటే మిమ్మలినే, అందరినీ కూడా లెక్క చెయ్యకపోవడమంటే, అగౌరవ పరచినట్లుగా ఉంది. ఇది భరించరానిది. ప్రభుత్వం ఇట్లా వ్యతిరేకిస్తే మాత్రం రాష్ట్రాన్ని పరిపాలించిన అధికారం, హక్కు వారికుండవనే విషయాన్ని గమనించాలి.

شری محمد امان اللہ خان:۔ جناب ڈپٹی اسپیکر صاحب۔ شیوا ریڈی صاحب اس سے پہلے یعنی تقریباً ایک ہفتہ پہلے اسی ایوان میں اپنی جان خطرہ میں ہے کہکر اظہار کئے تھے۔ ان پر کئی مرتبہ حملے ہوئے۔ دیکھنا یہ ہیں ہے کہ وہ کس پارٹی سے تعلق رکھتے ہیں۔ وہ اس ایوان کے ممبر ہیں۔ انکی جان کا تحفظ کرنا اس حکومت کا فرض ہے اسپیکر صاحب میں آپ سے گذارش کرتا ہوں کہ آپ فوری اس اسمبلی فلور لیڈرس کا ایک اجلاس آپکی صدارت میں طلب کریں۔ اسمیں ہم ہمارے تجاویز رکھینگے۔ اس پر غور کرکے کوئی فیصلہ صادر کریں۔ کیونکہ ایم ایل ایز کی حفاظت کرنا آپ کے ہاتھ میں ہے۔ آپ یہاں کے سپریم ہیں۔ اگر حکومت اس کام میں فیل ہوجائے تو ممبر کی جان بچانا آپکا فرض ہوجاتا ہے۔ آپ فلور لیڈرس سے بات کرکے شیوا ریڈی صاحب کی جان بچانے کے لئے کوئی حل نکالیں۔

Mr. Deputy Speaker:- The views are same and there is no difference. Let us hear the Home Minister.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- సేమ్ వ్యూ అయినా నేను కూడా చెప్పాలి కదా.

శ్రీ ఎన్. ఎండ్లబాబునాయుడు:- ఇంత నెగ్లిజన్స్ ఏమిటి సర్, హౌసులో?

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, వారం రోజుల క్రితం గౌరవ సభ్యులు శివారెడ్డిగారు కోరడం, మంత్రిగారు అప్పుడు వివరణ ఇవ్వడం స్పీకరుగారు ఛైర్ నుంచి ఆదేశం ఇవ్వడం జరిగింది. అందరికీ తెలుసు. స్పీకర్‌గారు ఇచ్చే ఆదేశాలు ఏవయినప్పటికీ కొన్నిసార్లు ప్రభుత్వం ఒప్పుకోకపోయినా సరే వారు ఆదేశించిన తరువాత హౌసు కమిటీలు వేయడం కూడా జరిగింది. ఒక ఆదేశం స్పీకర్‌గారు ఇచ్చిన తరువాత తు.చ. తప్పకుండా క్లియర్ కట్‌గా ప్రభుత్వం పాటించవలసిన అవసరం ఉంది. లేకపోతే క్లియర్ కట్‌గా బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అవుతుంది. కాబట్టి దానిని ముందు నిర్ణయించాలి. సాక్ష్యధారాలు ఉండవలసిన అవసరం లేదు. ఈ రోజు శివారెడ్డిగారికి జరిగింది. రేపు నేను కావచ్చు. లేక హోం మినిస్టరు గారే కావచ్చు. ఎవరయినా సభ్యులకు రక్షణ లేకపోతే మనరాష్ట్రానికి మనం ఏమి చేస్తాము. మనం సభ్యులకు చేస్తున్నామన్నది కాదు. దీనిమీద స్పందించాలి. స్పందించి అమలు చేసేదానికి తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఈరోజు సభ జరుపుకోవడం అనవసరమని నా తాలూకు అభిప్రాయాన్ని నేను తెలియజేస్తున్నాను.

హోం శాఖామంత్రి (డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి):- మీ ఆదేశాలు ధిక్కరించాలి అన్నది మాకు ఏ కోశానా లేదు అధ్యక్షా. కానీ వి.ఐ.పి.ల యొక్క సెక్యూరిటీ గురించి క్యాబినేట్‌లో డిస్కషన్ చేసిన తరువాత ఒక సబ్ కమిటీ వేసారు. ఎవరయినా కానీ వి.ఐ.పి.కి రక్షణ కల్పించవలసిన విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, కావలసిన విషయాల గురించి, ఆ సబ్ కమిటీ ఎసెస్ చేసి వారికి సెక్యూరిటీ అరేంజ్ చేస్తున్నారు. ఎక్స్‌ట్రీమిస్టుల వల్ల ప్రాణహాని కలిగిన ఎం.ఎల్.ఏ.లకు కూడా ఇవ్వడం జరుగుతోంది. ఇక్కడ రెండు విషయాలున్నాయి. వాటిని మనం గుర్తుంచుకోవాలి. ఒకటి. ఎక్స్‌ట్రీమిస్టుల వల్ల శాసనసభ్యులకు ప్రాణహాని. రెండవది – ఫ్యాక్షనిస్టులుగా ఉండి తగాదాల్లో ఇరుక్కుని, కక్షలూ, కార్పణ్యాలలో ఇరుక్కుని ఉండేవారికి సెక్యూరిటీ మంజూరు చేయడం జరుగుతుంది. ఈ రెండూ దృష్టిలో పెట్టుకుని కక్షలూ, కార్పణ్యాలు ఉన్న శాసనసభ్యులకు అయితేనేమీ, ఎక్స్‌ట్రీమిస్టుల వల్ల ప్రాణహానే జరిగే శాసనసభ్యుల కయితేనేమీ అందరికీ కూడా సెక్యూరిటీ అరేంజ్ చేయడం జరిగింది. ఎంత మేరకు కావాలో ఆ మేరకు ఆ ఇన్‌స్టిక్షన్ను ప్రకారం శివారెడ్డిగారికి కూడా సెక్యూరిటీ అరేంజ్ చేయడం జరిగింది. పార్లమెంటు ఎన్నికల సమయంలో కూడా వారికి ఎక్కువ కావాలని కోరితే Because of the sensitivity, we have arranged security for Sri Siva Reddy. తరువాత ఇప్పుడు మొన్న శాసనసభలో ఆయన ప్రస్తావించినప్పుడు స్పీకరుగారు మాకు డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం నుంచే నేను విన్నపం చేస్తున్నా ఆ విన్నపాన్ని వినకుండా మాకు డైరెక్షన్ ఇచ్చారు. ఇచ్చినతరువాత సభాపతిగారితో మాట్లాడడం జరిగింది. మాట్లాడిన తరువాత అధికారులతో ఈవిషయం గురించివర్చించి చర్యలు తీసుకోవడం జరిగింది. ఇది జరిగిన తరువాత I plus 4 ఇస్తున్నారని తెలిసి చాలామంది శాసనసభ్యులు ఫ్యాక్షన్స్‌లో ఇన్వాల్వ్ అయినవాళ్లు ఎందరూ మాకు కూడా వన్ ప్లస్ ఫోర్ కావాలని అన్నారు. వారు దాదాపు 20 నుంచి 30 వరకూ శాసనసభ్యులు వన్ ప్లస్ ఫోర్ కావాలని చెప్పి స్పీకర్‌గారిని కలసి అప్లికేషన్స్ ఇవ్వడం జరిగింది. స్పీకర్‌గారు వారిని కూడా నా దగ్గరకు పంపించారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఇన్‌వాల్వ్ చేసే ఆలోచన చేస్తున్నాము. ఎందుకంటే వీళ్లకందరికీ వన్ ప్లస్ ఫోర్ సెక్యూరిటీ ఇవ్వాలంటే అంత సిబ్బంది కొంత ఇబ్బందికరంగా ఉంది కాబట్టి దానిని ఆలోచన చేస్తున్నాము. ఆలోచన చేసి మీతో మీ ఆదేశాల మేరకు నిర్ణయం జరుపుతాము.

(అంతరాయం)

శ్రీ కె విద్యాధరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్

డాక్టర్ ఎం.వి మైసూరారెడ్డి.- ఒక్కరు కాదు దాదాపు 30 ఎమ్మెల్యేలు

Sri K. Vidyadhara Rao:- He has t[illegible] he has accepted the breach of privilege

Mr. Deputy Speaker:- His case is different [illegible] to the past history.....

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి - అది కూడా స్పీకరుగారి దగ్గర ఇంచుమించు పదహారు అప్లికేషన్లు అన్ని కూడా.

Sri K. Vidyadhara Rao:- He has given explanation and I should be given an opportunity. It is a clear breach of privilege.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- స్పీకరుగారితో మాట్లాడాను ఈ విషయంలో అధికారులకు ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఇన్వాల్వ్ చేసి పంచాయితీకి ఆలోచన చేస్తున్నారు. ఇందులో బ్రీచాఫ్ ప్రివిలేజ్ ఏముంది?

శ్రీ కె. విద్యాధరరావు:- దయచేసి నాకు ఒక అవకాశం ఇవ్వాలి.

(అంతరాయం)

అధ్యక్షా, ఈనాడు హోంశాఖామాత్యులు వారు సమాధానం ఇచ్చినప్పుడు ఒకటి స్పష్టంగా అర్థమవుతోంది. He has committed a clear breach of privilege. తమరు రూలింగు ఇవ్వాలి. వారం రోజుల క్రితం తమ స్థానంలో కూర్చున్న సభాపతిగారు స్పష్టంగా డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. వెంటనే శివారెడ్డిగారికి ఆయన ప్రాణ రక్షణ కలుగ చేయడానికి వన్ ప్లస్ ఫోర్ ఇచ్చేందుకు ఆదేశాలు ఇచ్చారు. గవర్నమెంటు పరంగా ఎన్నో సిస్టమ్స్ ఉన్నాయి. రూల్సు ఉన్నాయి. వారి ఇష్టానుసారం అడ్జస్టు చేసుకోవచ్చు. Once the Chair gives a direction, it has to be treated as an order. He has not implemented it. He himself clearly accepted. Is it not a clear breach of privilege? తమరు ఆదేశాలు ఇవ్వాలి. అంతే కాకుండా ఇవ్వలేదని చెప్పి మళ్లీ స్పీకరుగారి ఛాంబరులో హోంశాఖా మాత్యులను పిలిపించి స్పీకరు మాట్లాడి మళ్లీ డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. ఆయనకు వెంటనే ప్రొటెక్షన్ ఇవ్వాలని చెప్పి అంటే స్పెషల్ పోలీసు కావాలని లెటరు ఇవ్వాలని కోరితే నేను స్వయంగా స్పీకరుగారి ద్వారా మంత్రివర్యులకు పంపించడం జరిగింది. అయినా ఇంతవరకూ ఇవ్వ లేదు. అయితే వారు ఫ్యాక్షనిస్ట్ లీడర్ అన్నారు. Is he also a faction leader? Giving protection to the faction leader....

Dr. M.V. Mysoora Reddy:- I strongly object. I am not a faction leader. Will he prove that? Don't talk anything like that.

Y.. Deputy Speaker:- That sentence Faction Leader Mysoora [illegible] not go into record.

శ్రీ కె. విద్యాధరరావు:- ఎవరయితే జీపులో ఛేజ్ చేసుకుంటూ వచ్చారో వారు వారి [illegible]లోనే ఉన్నట్టు మంత్రిగారు అంగీకరించారు. Before we pass on to the next question, I want to know is it not a clear breach of privilege as to what the Hon. Home Minister has committed? I want your clear ruling.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నేను మీ ఆదేశాలు ధిక్కరిస్తే ప్రివిలేజ్ కానీ నేను మీ ఆదేశాలను ధిక్కరించలేదు.

(అంతర్గాయం)

నేను మాట్లాడినంత సేపూ నేను ఓపికగా ఉన్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఏడు రోజులయింది సభాపతిగారు ఆదేశాలిచ్చి వారి [illegible]లోకూడా మళ్ళీ ఆదేశాలు ఇచ్చారు. వెంటనే పొగ్వెండ్ చేయాలని వారు అన్నారు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నేను మీ ఆదేశాలను ధిక్కరించలేదు. It is not a breach of privilege. ఆదేశాలు ధిక్కరిస్తే ప్రివిలేజ్ అవుతుంది కానీ మీ ఆదేశాలను ధిక్కరించలేదు.

Sri K. Vidyadhara Rao:- Is it to eliminate the Member? [illegible] గురు రూలింగు ఇవ్వండి

శ్రీ ఎం. ఓంకార్.- అధ్యక్షా, ఇప్పుడు సమస్య టెక్నికల్‌గా బ్రీచాఫ్ ప్రివిలేజ్ అవునా, కాదా అన్నది కాదు. ఒక గౌరవ సభ్యుడు తన ప్రాణం పోతోందని సభ దృష్టికి [illegible]నప్పుడు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిపీట్ మోర్ ఇంపార్టెంట్.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆయన హోం మంత్రిగా ఉన్నంత కాలం ఇవ్వడు.

శ్రీ ఎం. ఓంకార్:- హోంశాఖ మంత్రిగారి యొక్క ప్రకటన బాధ్యతా రహితంగా ఉందని చెప్పక తప్పదు.

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యుల నుంచీ షేమ్, షేమ్ అన్న మాటలు)

ప్రాణాన్ ఏరియాలో ఉన్న ఒక సభ్యునికి స్పెషల్‌గా ఇవ్వాలనుకుంటే 40 మంది కానీ 40 [illegible] కానీ ఏ సభ్యుడికయినా కానీ - ఇక్కడ శివారెడ్డిగారి మాదిరి నాకు ప్రాణాపాయం [illegible]ందే అనలేదు. ఇంతమంది ముందు ఆయన తనకు ప్రాణభయం వున్నదని చెబితే స్పీకర్‌గారు శివారెడ్డిగారికి రక్షణ ఇవ్వాలని ఆదేశిస్తే మిగతా 40 మందితో ఈ సమస్యను ముడి పెట్టడం అంటే బాధ్యత కలిగిన మంత్రిగా కాదు గదా ఏ ఒక్క వ్యక్తి చేసే పని కాదు. పెద్దగా తీవ్రమైన ఆరోపణ చేశారు. దానిని మంత్రిగారు దాట వేశారు. ఏ జీపులో అయి

వెంటాడారో వారు హోమ్ మినిష్టర్‌గారి ఇంటి పరిసరాలలో వున్నారని అన్నాడు ఒకవేళ వాళ్ళతో మంత్రిగారికి సంబంధాలు ఉంటే ఉండవచ్చు దానే వాళ్ళను అదుపులో పెట్టవలసిన బాధ్యత , అవసరం మంత్రిగారి మీద వున్నది

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నోటీసు యివ్వకుండా ఆరోపణ చెయ్యడం, తమరు అలౌ చేయడం....

(అంతరాయం)

శ్రీ ఎం. ఓంకార్:- ఆరోపణలు ఏమిటీ అధ్యక్షా ఇవ్వాళ్ళ పొద్దుపోతూన్నందే ఆరోపణలు అంటారేమిటీ?

Dr. M.V. Mysoora Reddy:- They have to give notice. You know that. He also knows the rules of procedure.

(ప్రతిపక్ష సభ్యులనుంచి అధ్యంతరాలు)

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్:- ఇది ఆవేశ కావేశాల సమస్య కాదు. ఒక గౌరవ సభ్యుని ప్రాణాన్ని కాపాడవలసిన అవసరం ఉన్నది. దానికోసం రూలింగ్ కాదు గాని మొదలు రక్షణ ఏర్పాటు చేయాలి.

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- I understood. Yes.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అంగ్వయిటీతో మెంబర్ ఏమంటే అవి ఎలిగేషన్స్ చేస్తే వాటిని రికార్డులోకి పోనివ్వడం అంటే - ఇంతకంటే నేను ఏమీ చెప్పలేను. నేను కూడా ఈ సభలో ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ఉన్నది. బాధ్యతా రహితంగా ప్రకటనలు ఇస్తూ వుంటే ఆ ప్రకటనలనన్నింటిని రికార్డులలోకి వెళ్ళకుండా మూడడం సవ్యంగా కనబడదు. అది మాత్రం నేను తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను. కడప జిల్లాలో ప్రతి ఒక్కరికి నా గురించి

(అంతరాయం)

కడప జిల్లాలో ప్రతి ఒక్కరికి నా గురించి తెలుసు. కానీ తమరు ఇలా బాధ్యతారహితమైన ప్రకటనలు, బాధ్యతారహితమైన ఆరోపణలు రికార్డులలోకి వెళ్ళడం అనేది సవ్యంగా లేదు. తమరు ఈ విషయంలో మరొకసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

మీస్టర్ డెప్యూటీ స్పీకర్:- హోమ్ మినిష్టర్‌గారు ఇన్‌డివిడ్యువల్ మెంబర్‌గా మీ మీద ఆయన ఎలిగేషన్స్ కాదు, ఇది మరో దానికి సంబంధించినది కాదు, ఆయన లైఫ్ సేఫ్టీకి సంబంధించి ఎలిగేషన్స్ చేశారు. దీనిలో చేయవద్దని కానీ, అది అబద్ధం అని కానీ, తప్పు అని కానీ చెప్పే హక్కు నాకు లేదు You please resume your seat. Personal allegations are always bad. They are very bad in taste. But, when the Hon'ble Member expresses his anxiety for his safety of life...

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- వారు సత్యదూరమయిన ఆరోపణలుచేస్తే నేను ఏమి చెప్పాలి

Mr. Deputy Speaker:- You kindly resume your seat. He is asking for his safety of life.

శ్రీ పి. శివారెడ్డి:- మూడు జీపులను దుండగులు వాడారు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- శివారెడ్డిగారి గురించి అందరికి తెలుసు. వాళ్ళు చెప్పగొట్టే మాటలు మాట్లాడితే నేను కూడా మాట్లాడవలసి వస్తుంది. సభను దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలి. మైక్ వుందని చెప్పి అదే పనిగా మాట్లాడవలసిన అవసరం లేదు. నా ఇంట పగ్గర జీపులు వున్నాయని ఆయనను ప్రూవ్ చేయమనండి. ఆయన ఫ్యాక్షన్స్‌కు, ఆయన పత్రికలకు నాకు ఏవిధమైన సంబంధం వున్నదనేది ప్రూవ్ చేయమనండి. సభలో మాట్లాడి ఎలివేషన్స్ చేయడం కాదు.

శ్రీ పి. శివారెడ్డి:- వారి ఇంటిదగ్గర దుండగులు ....

డాక్టర్ ఎం.వి.మైసూరారెడ్డి:- నా దగ్గరకు అలాంటి వ్యక్తులు ఎవరు రాలేదు. వారి సంబంధం లేదు.

(అంతరాయం)

Mr. Deputy Speaker:- As an individual Member...

(Interruptions)

Mr. Deputy Speaker:- Mysoora Reddy, please hear me. As a Home Minister if you are not aware of the things and as an individual Member if you know that this is a baseless and wholly unfair you can refute it. You need not take it as a personal allegation.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నా దగ్గరకు వచ్చి నాతో రాజకీయంగా మాట్లాడే వ్యక్తి శివారెడ్డిగారు. కానీ శివారెడ్డిగారు పత్రిక్కు మాత్రం కాదని మనవి చేసుకుంటు న్నాను. నా దగ్గరకు వచ్చి నాతో రాజకీయంగా మంతనాలు ఆడుతున్నది శివారెడ్డిగారే. ఇపుడు సభలో ఈ మాదిరి మాట్లాడుతున్నారు.

(ప్రతిపక్ష గౌ. సభ్యులనుంచి అభ్యంతరం)

Mr. Deputy Speaker:- But, because of your office the allegation is made, you can refute it as a Home Minister. The question of ....

శ్రీ కె. విద్యాధరరావు:- అప్ పిటిషన్ మీద తమరు దయచేసి రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- శివారెడ్డిగారు నామీద నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు.

Mr. Deputy Speaker:- You can say so. You may say that it is a baseless one.

(Interruptions from Sri P. Siva Reddy)

That is bad.

Dr. M.V. Mysoora Reddy:- Nobody like him came to me.

Mr. Deputy Speaker:- All right.

Sri K. Vidyadhara Rao:- Sir, I asked you to give a ruling. Is it not a clear breach of privilege? You kindly give your ruling on that.

Mr. Deputy Speaker:- I come to the point.

శ్రీమతి వి. రత్నకుమారి(విజయవాడు - తూర్పు):- ఆనాటి ప్రభుత్వం నా భర్తకు రక్షణ కల్పించి ఉంటే నా పరిస్థితి ఈ విధంగా వుండేది కాదు. రక్షణ గురించి మాట్లాడే అర్హత వారికి లేదు.

(At this stage several Hon'ble Members from Opposition Benches as well as the Treasury Benches were on their legs. The House witnessed noisy scenes at this juncture).

Mr. Deputy Speaker:- All of you kindly resume your seats. No further discussion would go on the record. I have not permitted anybody to speak.

(At this stage Sri P. Siva Reddy from TDP was protecting).

Mr. Deputy Speaker:- The speech of Siva Reddy does not go into record. We have sufficiently heard of the matter and about the facts.

Sri K. Vidyadhara Rao:- It is a clear case of breach of privilege. You kindly give your ruling.

Mr. Deputy Speaker:- In so far as the personal safety of the Hon'ble Member is concerned it is of paramount importance and we need not doubt his apprehensions. We quite agree with his apprehensions. Therefore, irrespective of the rules and irrespective of the other difficulties of the Government, the Government has to provide him with sufficient security. I, therefore, direct the Hon'ble Home Minister to immediately provide sufficient security today, itself.

As far as the question of breach of privilege is concerned things have happened in my absence and therefore, further discussions will be held with the Home Minister and I will then consider the matter. It is a secondary matter. The first and primary thing is to provide security today.

(Interruptions)

Mr. Deputy Speaker:- Kindly resume your seat.

Dr. V. Sivarama Krishna Rao:- Sir, Ramamohan Rao also is an Hon'ble Member of the House. You give him also an opportunity to speak.

Mr. Deputy Speaker:- Ramamohan Rao garu, please resume your seat. The Home Minister is taking further steps to provide better security arrangements for those who are expecting security. The matter is over. Please resume your seat.s.

అధికార పక్షంనుండి కొందరు గౌ. సభ్యులు ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు).

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- విప్‌గారు ఏమి మాట్లాడుతున్నారో మాకు అర్థం కావడం లేదు. విప్‌గారిని అడుగుతున్నాను. వారు మాట్లాడేది ఏమిటి? నిన్న మీటింగ్‌లో అనుకున్న నిబంధనలకు ఇది అనుకూలమేనా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి అందరు కూర్చోవాలి. ఇప్పుడు హోమ్ మినిష్టరుగారు చెప్పినట్లు మరో 10 మంది మెంబరుు ఇలాంటి పర్‌సన్స్ నేపీు గురించి భయం వ్యక్తం చేసూు బెఐర్ సెక్యూరిటీ కావాలని రిప్రజెంటేషన్స్ ఇచ్చారు. వాటిని గురించి ఆలోచిస్తున్నాము. రూల్స్‌కూడా అమెండ్ చేశాము. అడిషనల్ ఫోర్స్‌ను సెక్యూర్ చేసుకున్నాము. ఇది కూడా త్వరగా డిస్పెడ్ చేసి వారికికూడా సెక్యూరిటీ ప్రొవైడ్ చేస్తామని I am hoping so. The Government is also at it. Other Members also need not express their anxiety. ఇతర మెంబర్స్‌ను నెగ్లెక్ట్ చేశారనో, వారి సంగతి పట్టించుకోలేదనే బాధ అవసరం లేదు. అది కూడా గవర్నమెంట్ సీరియస్ కార్యక్రమంగా తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Please all of you resume your seats. Let us proceed with the business.

Dr. V. Sivarama Krishna Rao:- Sir, the directions given by you in respect of one Member of the House may also be extended with regard to other Members of this House.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- స్పీకర్‌గారికి అప్లికేషన్స్ ఇచ్చారు. అవి నా దగ్గరకు పంపించారు. చానిమీద మరి ఏమి చెబుతారో చెప్పండి.

Mr. Deputy Speaker:- The other Members who are having anxiety and who are expressing clear apprehensions may approach me in my chambers or the Hon'ble Speaker in his chambers. I will certainly take necessary action regarding other Hon'ble Members also. The other Members who are seeking better security are at liberty to approach me in my chambers

or the Hon'ble Speaker in his chambers. వాటిని పరిశీలించి, వాటిమీద ఈ 11 20
రోజు సభ్యులకు సంబంధించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. మీయొక్క అప్లికేషన్ఉ. చూచి మీ ఫీలింగ్స్‌ను, జన్యుయన్‌నెస్‌ను డౌట్ చేయడం లేదు. ఈ రోజు వాటిమీద నిర్ణయం తీసుకుంటాము

శ్రీ ఎం. ఓంకార్:- ఒక బాధాకరమయిన విషయం. ప్రాణాపాయం వున్న ఏ సభ్యులకయినా, రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. అందులో శాసనసభ్యులకు, ఇక్కడ అలాంటి ఆవేదన వ్యక్తపరచిన సభ్యులకు ఆదేశాలు యివ్వడం అవసరం. గౌరవ హోంశాఖామాత్యులు రక్షణ కల్పించవలసిన బాధ్యత గల పదవిలో ఉన్నారు. కానీ వారు రక్షణ కల్పించే పనిచేయకుండా స్పీకర్‌గారిని హోంమంత్రి స్థాయికి దిగజార్చి మీరు చెబుతారా అని ప్రశ్నించడం సభా గౌరవాన్ని, మీ గౌరవాన్ని కించపరిచే విధంగా వుంది. ప్రాణాపాయం వున్న సభ్యులు వారం రోజుల నుండి మొరపెట్టుకుంటున్నారు. దాని తీవ్రతను తగ్గించి పరిస్థితి చక్కబెట్టకుండా ఉండడం మంచి పద్ధతి కాదు. మంత్రిగారికి ఇది తగదు చాలా సీరియస్‌గా తీసుకోవలసిన విషయం కాబట్టి దానికి రూలింగ్ యివ్వవలసి ఉంటుంది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - వారు నన్ను ప్రశ్నించడం కాదు. ఫ్యాక్ట్ చెప్పారు. నన్ను అడగడం కాదు.

(ఇంటరప్షన్)

శ్రీమతి ఎన్ రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, రక్షన కల్పించవలసిందిగా కోరుతున్న రత్నకుమారి గారికి మాట్లాడడానికి అవకాశం కల్పించండి. ఓంకార్‌గారికి అవకాశం యిచ్చినప్పుడు, రత్నకుమారి గారికి కూడా యివ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వంతులు కాదు. పంతాలు కాదు. సభా కార్యక్రమం జరిగేట్లు మాడాలి.

శ్రీమతి వి. రత్నకుమారి:- అధ్యక్షా, ఈవేళ గొంతుచించుకొని అరుస్తున్న ఈ అపోజిషన్ శాసనసభ్యులు గతంలో నాలుగు సంవత్సరాల కాలంనాడు నా భర్త శ్రీ వంగవీటి మోహనరంగారావు గారు ఇదే శాసనసభలో అప్పటి అపోజిషన్‌లో కూర్చొని తన ప్రాణానికి రక్షణ కావాలని రివాల్వర్ లైసెన్స్ కావాలని అడిగితే వీలులేదని అని, నేడు ఇదే శాసనసభలో గొంతుచించుకునే దానికి అర్థం ఏమిటి? నా భర్తను హత్యచేసి వుండకపోతే, ఈనాడు నేను ఈ శాసనసభలో నిస్సహాయంగా కూర్చొనవలసిన అవసరం నాకు వుండేది కాదుగదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది గతించిన విషయం. దాని గురించి ...

శ్రీమతి వి రత్నకుమారి:- యిచ్చిన లైసెన్స్ క్యాన్సిల్ చేశారు ఈనాడు నా పరిస్థితి ఏమిటి? నేను మాట్లాడుతుంటే వెకిలిగా మాట్లాడుతున్నారు

Sri Ch. Vidyasagara Rao:- Sir, it is a serious matter and I want to clarify one thing.

Mr. Deputy Speaker:- No more questions, in this regard. I request Mr. B. Venkateswara Rao to make his mention under Zero Hour. Let us put a stop to this.

Sri Ch. Vidyasagara Rao:- In the context of the proceedings now going on in the House it is a problem for us. I want to clarify one thing. I remember that incident also.

Mr. Deputy Speaker:- Let us put an end to it.

శ్రీమతి వి. రత్నకుమారి:- అధ్యక్షా, ఈ శాసనసభలో లెజిస్లేటివ్ క్యాన్సిల్ చేస్తే కోర్టుకు వెళ్ళి తెచ్చుకున్నాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రంగారావుగారు రివాల్వర్ లెజిస్లేటివ్‌కోసం, ఈవెపు సభ్యులుగా ఉన్నప్పుడు శాసనసభలో అడిగిన మాట వాస్తవం. రత్నకుమారిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మేము వద్దనలేదు. రంగాగారిని దారుణంగా హత్యచేస్తే దానిని ఖండించాము. దురదృష్టకరమయిన విషయం ఏమిటంటే, రాజకీయ నాయకులు మనం హింసావాదానికి పోకుండా సెక్యూరిటీకోసం ఇటువంటి చర్చ జరగడం చాలా దురదృష్టకరం. ప్రజల శాంతిభద్రతల గురించి చర్చించవలసిన మనం ధీనిమీద చర్చ అతిగా చేస్తే బాగుండదని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మేము శివారెడ్డిగారిని సపోర్ట్‌చేయడం లేదు. నేను చెప్పేది ఏమిటంటే, శివారెడ్డిగారి మీద నాకు ఎలాంటి సింపతీ లేదు. నాకున్న సింపతీ శాసన సభ్యునిగానే, అనాడు రంగాగారి పట్ల ఎంత సింపతీనో, ఈనాడు శివారెడ్డిగారి పట్ల అంతే సింపతీ. కాంగ్రెస్‌పార్టీ కానివ్వండి. తెలుగుదేశం పార్టీ కానివ్వండి శాసనసభ్యునిగానే సింపతీగాని, వారికున్న ఫాక్షన్స్‌తో మాకు సింపతీ లేదు. వారి యాక్టివిటీస్‌ను నేను బల పరచడం లేదు. శివారెడ్డి ఫాక్షన్స్‌తోనూ, ఇంకెవరి ఫాక్షన్స్‌తోనూ మాకు ఎలాంటి సంబంధం లేదు. కేవలం శాసనసభ్యుల రక్షణ విషయంలో మాత్రమే చెప్పడం జరిగింది.

(Interruptions)

Mr. Deputy Speaker:- You have to sympathise with his cause.

(Interruptions)

I have not permitted anybody.

Dr. V. Sivarama Krishnarao:- I am on a point of order.

Mr. Deputy Speaker:- Everything is in order now. Please do not disturb the order now.

Dr. V. Sivarama Krishna Rao:- Sir, when other Members are requesting and you are giving permission to them why are you not giving opportunity to us?

Mr. Deputy Speaker:- Sivarama Krishna Rao garu, please resume your seat. శివరామకృష్ణగారూ, మీకున్న యాంగ్జయిటీని పిన్నాను. ఇప్పుడు...

వి. రత్నకుమారి:- అధ్యక్షా,.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు మాట్లాడవలసిన రిలవెంట్ మ్యాటర్ మాట్లాడారు. అయిపోయింది.

(ఇంటరప్షన్)

శ్రీమతి ఎన్. రాజకుమారి:- మధ్యలో వారు వచ్చారు మధ్యలో వారికి అవకాశం ఇచ్చారు మీరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారు వారినే బలపరిచారమ్మా. ఆమాత్రం తెలుసుకోకపోతే ఎట్లా?

(అధికారపక్ష గౌరవ సభ్యులు లేచి రత్నకుమారిగారు మాట్లాడడానికి అవకాశం యివ్వవలసినదిగా సభాపతిని కోరసాగారు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇచ్చాను. ఇచ్చిన దానికి రిలవెంట్ మ్యాటర్ మాట్లాడారు. 5 నిముషాలు, అర్ధగంట అంటే ఇదేమన్నా బేరమా? పొసీజరు వుంది. రత్నకుమారిగారూ, మీ భర్తగారి హత్యపట్ల మాకు ఆవేదన, బాధ ఉంది. అందరికీ మీపట్ల సానుభూతి ఉంది. దీనిగురించి చర్చించడానికి సమయం కాదు. మీ పర్సనల్ సేఫ్టీ విషయం ఏమన్నా చెప్పవలసి వుంటే చెప్పండి.

శ్రీమతి వి. రత్నకుమారి.- అధ్యక్షా, నా భర్త హత్య 1988 డిసెంబరు 26వ తేదీన జరిగితే, తరువాత తెలుగుదేశం పార్టీవారు ఒక సంవత్సరం పాటు అధికారంలో కొనసాగారు. తరువాత నాకు సెక్యూరిటీ ఇవ్వలేదు. ఈ రోజు వరకు కూడా నేను కోర్టుద్వారా తెచ్చుకున్న సి.ఆర్.పి. సెక్యూరిటీతోనే ప్రాణరక్షణ కల్పించుకుంటున్నాను. నా భర్తను హత్యచేసిన ఈ తెలుగుదేశంవారు నాకు రక్షణ యివ్వలేకపోయారు. ఈనాడు వాళ్ళు, వాళ్ళకు రక్షణ కావాలని అడిగే అర్హత లేదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అనాడు చేయలేదు గాబట్టి యీనాడు యివ్వకూడదని అనడం సమంజసం కాదు. 11.30 ఉ.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి వి. రత్నకుమారి:- ఇవ్వకూడదని అనడం లేదు. అనాడు యిదే న్యాయం ఏమ్మెందని అడుగుతున్నాను. ఈ న్యాయం ఎందుకు పాటించలేదు. ఇక్కడవున్న శాసన

సభ్యులందరికి రక్షణ కావాలి. ఇవాళ శాసనసభ సమావేశము క్లోజ్ అయ్యేలోపల రక్షణ గురించి ఏదైనా చర్య తీసుకోవాలి. అందరికి న్యాయం చేయాలి. శాసన సభ్యుడికి రక్షణ ఇవ్వలేని దానికి మేము అనడం లేదు. వారిలాంటి నేరమ్మనటువంటి మనస్తత్వం మాకు లేదు.

శ్రీ జె. రామమోహనరావు(కడియం):- అధ్యక్షా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామమోహనరావుగారు, మీ సెక్యూరిటీ గురించి కూడ హోంమినిస్టరుగారు జాగ్రత్త తీసుకుంటారు.

(ఇంటరప్షన్స్)

ఇవాళ మనము బడ్జెటు మాద డిస్కషను క్లోజ్ చేసుకోవాలి. మినిస్టరుగారు రిప్లయి యివ్వాలి. సభను నడవనీయండి. సభ్యులకు ఏవరికైనా పర్సనల్ సెక్యూరిటీ విషయములో రిప్రిజంటు చేసుకోవాలనివుంటే ఛాంబరులో కలిసి చెప్పండి. తరువాత సభలో చెప్పవలసిన అవసరం వుంటే సభలో కూడ అవకాశం ఇస్తాను.

శ్రీ జె. రామమోహనరావు:- అధ్యక్షా, నేను చెప్పేది...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామమోహనరావుగారు, మీరు దయచేసి అర్థం చేసుకోండి నేను చెప్పింది వింటారా? లోగడ ఆ ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని గురించి ఇప్పుడు రిప్లయి చెప్పడానికి వారు ప్రభుత్వములో లేరు. వారు ఇప్పుడు రిప్లయి చెప్పే అవకాశం లేదు.

(ఇంటరప్షన్స్)

దాని గురించి వారికి ప్రజలు తీర్పు యిచ్చారు. వారే యిటువైపు వున్నంతవరకు మీరు అడగడానికి వీలు లేదు. వారు చెప్పడానికి వీలు లేదు. అది వదలి వేయండి. వారికి ఇప్పుడు చెప్పే బాధ్యత లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె. రామమోహనరావు:- నా సంగతి చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- మీ సంగతి హోంమినిస్టరుగారు చూస్తారు. ఇంకేమైనా అనుమానం ఉంటే ఛాంబరులో కలవండి. నేను తప్పకుండా చర్య తీసుకుంటాను.

(ఇంటరప్షన్స్)

మీ రక్షణ గురించి ప్రత్యేక బాధ్యత ప్రభుత్వానికి ఉంది. తప్పనిసరిగా చర్య తీసుకుంటారు. I request the Home Minister to kindly see into it in view of the anxiety of some of the Members about their safety. What steps you are taking in other cases, similar security may be given to other members. సిమిలర్ సెక్యూరిటీ తక్కిన మెంబర్సుకు కూడ కావాలంటే

(ఇంటరప్షన్స్)

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- మీరు ఏది కావాలంటే అది ఇస్తాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరందరు దయచేసి కూర్చోండి. ప్రతి విషయం గురించి మీరు వాదించవలసిన అవసరం లేదు. ఏదైనా సభలో వస్తే నార్మల్‌గా, we can take necessary action taking the view of the Members.

శ్రీ జె. రామమోహనరావు:- నా సంగతి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు కూడ అవసరమైన సెక్యూరిటీ యిస్తామని హోం మినిస్టరుగారు చెప్పారు.

Dr. M.V. Mysoora Reddy:- I will make a note of it, Sir.

Smt. Mary Ravindranath:- Sir, this is an important issue.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హోం మినిస్టరు గారు చెప్పారు. ఫర్మర్‌గా ప్రాబ్లెం వుంటే ఛాంబరులో కలవండి. మూద్దాము.

శ్రీ వి. కృష్ణమూర్తి:- అధ్యక్షా, పోలీసు ఫోర్సును తీసుకొని మీరే ఎలాట్‌మెంట్ చేయండి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మీరు చెప్పిన ఆదేశాన్ని శిరసావహిస్తాను. అందరి గురించి – మీరు అందరి గురించి చెప్పారు – అందరి గురించి ఆలోచన చేస్తాను. ఆలోచన చేసి శిరసావహిస్తాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ముఖ్యంగా ఒక విషయం స్పష్టపరచాలను కుంటున్నాను. శ్రీమతి నంగవేటి రత్నకుమారి బాధను మేము అర్థం చేసుకున్నాము.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- ఆ సబ్జెక్ట్ అయిపోయింది. మళ్లీ ఎందుకు?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మా మీద పెద్ద ఆరోపణ వచ్చింది. మేము క్వారిఫై చేసుకోవాలా? ఆనాడు మా పార్టీ రక్షణ కల్పించమని చెప్పింది. పోతే ఒక విషయం తమ నోటీసుకు తీసుకురావాలి. నేను యిందాక మాట్లాడిందల్లా – సభలో అటువైపు సభ్యులు మాట్లాడనీయకుండా ఆపుజేస్తే, మీరు ఆపుజేయండి అని విప్‌గారికి అపీల్ చేశాను. ఇక్కడ సీనియర్ మంత్రులు ఉన్నారు. బి.ఎ.సి.లో నిన్న ఏమి జరిగిందో చెప్పాలి వారు. విప్‌గారు, మీవైపు నుండి మీరు ఆపు జేయండి అంటే మీరు ఏమి చేస్తున్నారని మమ్మలను అడిగితే మేము యిటువైపు ప్రతిపక్ష సభ్యులను మాట్లాడనీయకుండా ఆపుజేయడానికి ప్రయత్నం చేశాము స్పష్టంగా కనబడింది. ఈ పద్ధతిలో విప్‌గారు వ్యవహరించి యీ హౌస్‌ను కంట్రోలు చేస్తారా? చేయండి. మాకు అభ్యంతరం లేదు. సీనియర్ మంత్రులు సమాధానం చెప్పాలి. గౌరవనీయులైన రామచంద్రారెడ్డిగారు, రోశయ్యగారు, సమరసింహారెడ్డిగారు వున్నారు. నిన్న అడిగారు. ఇటువైపు సభ్యులు మూకుమ్మడిగా లేచి మాట్లాడుతూ వుంటే మీరు ఏమీ మాట్లాడడం లేదని – అప్పుడు మేము చెప్పాము, అయ్యా, మేము కంట్రోలు

చేస్తామని, ఆ విషయాలు స్పష్టంగా చెబుతున్నాను, కనబడుతున్నది. నేను ఆ మాట అడిగితే ఛీఫ్ విప్‌గారు లేచి మామీద ఆ విధంగా మాట్లాడుతుంటే, నాకు ఆ పద్ధతి ఏమిటో అర్థం కాలేదు ఏది ఏమ్మైనా రేపు బి.ఎ.సి.లో మాట్లాడుదాము.

పోతే జీరో అవర్‌లో చెప్పదలచుకున్న అంశం ఏమంటే – నెల్లూరులో జమీన్ రైతు అనే ఒక పత్రిక ఉంది. ఈ పత్రికకు ఆనాడు జమిందారుల వ్యతిరేక రైతాంగ పోరాట కాలములో ప్రజలందరు విరాళాలు యిచ్చి ఆస్థులు సమకూర్చి, స్థలాలు యిచ్చి అనేక రకాల్సినటువంటి అవకాశాలు కల్పించారు ఇవాళ కొన్ని కోట్ల రూపాయలకు పెరిగింది ఆ పత్రిక. 1980లో ఆనాటి రెవిన్యూ మంత్రిగారు కొన్ని లక్షల రూపాయల విలువచేసే స్థలాన్ని అర ఎకరం యిచ్చారు ఆ జమీన్ రైతు పత్రికకు – ఆనాడు ఆ స్థలాన్ని పేదలు ఆక్రమించుకొని వున్నారు. అయితే ఆ తరువాత వచ్చినటువంటి తెలుగు దేశము ప్రభుత్వం హయాములో దానిని రద్దు చేసి ఆ స్థలములో ప్రభుత్వ బిల్డింగ్సు కట్టుకోడానికి అవకాశం కల్పించారు. తిరిగి అదృష్టమో, దురదృష్టమో యీ ప్రభుత్వం వచ్చిన తరువాత 30 లక్షల ఖరీదు చేస్తున్న అర ఎకరం స్థలం ఏమిటీ, ఎకరం స్థలమే యిచ్చివేస్తామని ఏకగ్రంగా యిచ్చారు నెల్లూరులో – ఇవాళ పెద్ద గందరగోళం జరుగుతున్నది. ఆనాడు ఆ పత్రిక వ్యవస్థాకులుగా వున్నటువంటి రామానాయుడుగారు యిచ్చినటువంటి వీలునామాకు విరుద్ధంగా ఒక భవనాన్ని అమ్మి సొమ్ము చేసుకున్నారు లక్షల రూపాయలు వచ్చినవి. ఆ యజమానికి యివాళ నాలుగు కార్లు, కోటి రూపాయల ఆస్థి వుంటే, నెల్లూరులో నడి బొడ్డున 30 లక్షల ఖరీదు కలిగిన స్థలాన్ని స్వంతం చేయబోతున్నారు. ఇంతకంటే ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, అవినీతి మరొకటి వుండదు. ఈ స్థలం గురించి పేదలందరు నాకు అప్లికేషన్సు పంపించుకున్నారు. గుడిశెలు వేసుకొని వున్నారు. దౌర్జన్యంగా ఆ గుడిశెల్లో వుంటున్నవారిని తొలగించడానికి పూనుకున్నారు. దానిని ఆపుజేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అర ఎకరం బదులు – ఆపు జేశాము గాబట్టి అవి ఈవాళ ఎకంగా ఎకరం భూమిని ధారాదత్తం చేయడం ఒక పత్రికా యజమానికి, అందులోను కోటి రూపాయల ఆస్థి వుండే యజమానికి – యిది చాలా అన్యాయము. రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధం. గోచిపాటి రాయుళ్లకు గోష్పాదం అంత స్థలం ఇవ్వడానికి యిష్టపడనటువంటి యీ ప్రభుత్వం కోటి రూపాయలు వున్నవాడికి 30 లక్షల ఆస్థిని కట్టబెట్టడం చాలా అన్యాయం కాబట్టి దీనిని ఆపుజేయాలి. ఈ ప్రభుత్వానికి ఏమ్మైనా చిత్తశుద్ధి వుంటే దీనిని ఆపుజేయాలి. రద్దు చేయాలని కోరుతున్నాను. ఎవర్నైనా విజ్ఞులు, మంత్రులుగా వున్నవారు దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

40 శ్రీ సిపాఇ. విరల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ సందర్భంలో కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకొని రావలసిన అవసరం ఉంది ఆనాడు విజయవాడలో మోహనరంగా గారిని ఘోరంగా హత్యచేసిన సందర్భంలో మా కమ్యూనిస్టు పార్టీ వైపునుంచి శాంతిభద్రతల విషయంలో శేషయ్యగారు చర్చ చేసాము. ఆనాడు వారికి రక్షణ ఇవ్వాలని మేము చెప్పాము. ఆనాడు ఉన్నటువంటి ప్రభుత్వం రక్షణ ఇవ్వడంలో విఫలం అయిందని మేము స్పష్టంగా చెప్పాము. ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ హత్యలకు వ్యతిరేకంగా మనమందరం సమైక్యంగా ఉండి పోరాటం చేయవలసిన అవసరం ఉంది. ఎక్కడైనా అనుమానం వస్తే, సందేహం కలిగితే రక్షణ ఇచ్చే అవకాశం ఉంది. ఆనాడు మా పార్టీ వైపునుంచి ఈ శాసనసభలో స్పష్టంగా చెప్పాము. కనుక మా పట్ల ఏ అభిప్రాయం ఉందో ఆ అభిప్రాయం సరైనది కాదని మేము

శ్రీ సి నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు నేను హెల్త్ డిపార్ట్‌మెంటుకు సంబంధించి నటువంటి విషయాల్ని లేవదీస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో గత జూలై నెలలో అతిసార వ్యాధి వ్యాపించి దాదాపు 350 మంది చనిపోయారు. దానికి ముఖ్యమైన కారణం ఏమిటి? ఈ హెల్త్ డిపార్ట్‌మెంటు పూర్తిగా విఫలం చెందింది. దానికి కారణం ఏమిటంటే – అక్కడ సగానికి సగం మంది జిల్లాలో ఉండవలసినటువంటివారు ప్రయిమరీ హెల్త్ సెంటర్స్‌లో కాని తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో కాని డాక్టర్స్ లేకపోవడంవల్ల, సరిపోయేటటువంటి మందులు లేకపోవడంవల్ల, తగిన సిబ్బంది లేకపోవడంవల్ల, ఈ గ్రామాలలో తిరిగి ఈ వ్యాధిని అరికట్టడంలో ప్రభుత్వం, ఈ హెల్త్ డిపార్ట్‌మెంటు పూర్తిగా విఫలం చెందింది. ఇక ముందు ఈవిధంగా జరగకుండా అరికట్టడానికి డాక్టర్స్ వేకెన్సీస్ భర్తీ చేసే ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఏమైనా ఉందా లేదా? సరిపోయే మందులకు కావలసిన డబ్బులు అందుబాటులో ఉంచే విధానాన్ని ప్రభుత్వం అవలంభించడానికి ఏమైనా చేస్తుందా లేదా అని తమ ద్వారా గౌరవనీయులైన మంత్రి శ్రీ రోశయ్యగారిని అడుగుతున్నాను.

శ్రీ కె రోశయ్య:– అధ్యక్షా, గౌరవనీయులైన శ్రీ నర్సిరెడ్డిగారు చెప్పినటువంటి విషయం – డాక్టర్సును వేకెంటు పేస్‌సెస్‌లో పోస్టు చేసే విషయం, ఇంక్రీజ్ చేస్తున్నాము. అధ్యక్షా, తమకు తెలుసు. ఈ హౌసులో అందరికీ తెలుసు. ఇప్పటికే ప్రయిమరీ హెల్త్ సెంటర్స్‌లో పోస్టు చేసిన డాక్టర్సు చాలామంది వెళ్లకుండా సెలవుమీద వెళ్లో లేకపోతే పట్టణాలలో ఉండడానికో ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనప్పటికీ ప్రభుత్వం పర్స్యూ చేస్తున్నది. అది కాకుండా త్వరలో రిక్రూట్‌మెంటు చేసినప్పుడు ఆ వేకెన్సీలన్నీ ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. అతిసార వ్యాధికి సంబంధించినంతవరకు వారు చెప్పింది వాస్తవం దురదృష్టవశాత్తు మే, జూన్, జూలై, ఆగస్టులో కూడా కలిపి రమారమి వెయ్యి మంది వరకు మరణించినటువంటి మాట వాస్తవమే. దీనిలో ప్రత్యేకంగా నేను ఈ శాఖకు బాధ్యత తీసుకున్న తరువాత 7వ తారీఖున ఫస్టు రెవ్యూ మీటింగు పెట్టుకున్నాను. మొన్న 23న సెకండు రెవ్యూ పెట్టుకున్నాను. నేను అధికారులతో చర్చించినప్పుడు తేలిన విషయం ఏమిటంటే హాస్పిటలుకు వచ్చిన తరువాత మరణించినటువంటి వారి సంఖ్య చాలా నెగ్లిజిబుల్. కాని మహబూబ్‌నగర్‌లో కాని అనంతపూర్‌లో కాని ఎక్కడైతే ఇన్సిడెన్సు ఎక్కువగా ఉందో అక్కడ జాగ్రత్తగా రెవ్యూచేస్తే తేలిందేమిటంటే రిమోట్ ఏరియాలలో యాక్సెసిబిలిటీ లేని గ్రామాలలో ఈ వ్యాధికి గురైన తరువాత వారు హాస్పిటలుకు వెళ్లకుండా అక్కడే ఉండి మరణించినట్లుగా వివరాలు ఉన్నాయి. ఏమైనా అతిసార వ్యాధి సోకిన ప్రాంతాలలో ప్రజల మధ్య విస్తృతమైన ప్రచారం ఎన్ని రకాలుగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నా సులభమైనటువంటి వైద్యం. మీరు రండి. వైద్యం చేసుకోండని చెబుతున్నప్పటికే ఈ ప్రచారం ప్రతి మనిషి చెవికి ఇంకా సోకకుండా ఉన్నటువంటి మాట వాస్తవం. అందువల్ల దీనిని అరికట్టడానికి సకల చర్యలు తీసుకున్నాము. అదృష్టవశాత్తు ఆగస్టులో ఇప్పటివరకు మొత్తంమీద మరణాల సంఖ్యం చాలావరకు కంట్రోలు అయింది ఇప్పటికి రమారమి 88 మాత్రము రిపోర్టు అయింది. ఇది కూడా ముందుముందు లేకుండా ఉండడానికి జాగ్రత్త తీసుకుంటున్నామని మనవి చేస్తున్నాను.

شری محمد امان اللہ خان :۔ جناب اسپیکر صاحب ۔ میں آپ کے ذریعہ ایجوکیشن منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ کوالیفائنگ ٹرینڈ ٹیچرس جو ۶ مہینہ سے سکریٹریٹ کے سامنے احتجاج کر رہے ہیں اسکے حل کے

లేక్ ప్రభుత్వం కొంత చేయలేకపోతుంది. 4 వేల ట్రెయిన్డ్ టీచర్స్ 1989 నుంచి నిరుద్యోగులుగా ఉన్నారు. 18000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ఏమి చేయాలనుకుంటున్నదో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.వి. రంగారావు:- ఈ సమస్యపై నిన్ననే మూడు గంటలు చర్చించాము. టీచర్స్ ప్రతినిధులు, డైరక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఈ సమస్యకు ఒక పరిష్కారం కనుగొనడానికి ప్రయత్నిస్తున్నాము. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ఏమి చేయాలనుకుంటున్నదో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.వి. రంగారావు:- ఈ సమస్యపై నిన్ననే మూడు గంటలు చర్చించాము. టీచర్స్ ప్రతినిధులు, డైరక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఈ సమస్యకు ఒక పరిష్కారం కనుగొనడానికి ప్రయత్నిస్తున్నాము. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ఏమి చేయాలనుకుంటున్నదో చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- అధ్యక్షా, నేను అడిగేది మునిసిపల్ ఎడ్మిని స్ట్రేషనుకు సంబంధించినటువంటిది. కంచె చేను మేయడం అనేది మన కథలలో ఉంది. ఇప్పుడు అది వాస్తవంగా జరుగుతున్నటువంటి ఉదంతం. మెదక్ జిల్లా జహీరాబాద్ మునిసిపాలిటీలోని సర్వే నెంబరు 174లో 10 ఎకరాల 30 కుంటలు ఉంది. ఆ ప్రక్కన ఆ మునిసిపల్ ఛైర్మన్‌కు సర్వే నెంబరు 173లో ఒక ఎకరం ఉంది. మొత్తం వీటన్నింటినీ ప్లాట్లుచేసి ఒక్కొక్క ప్లాటును కొన్ని వేల రూపాయలకు అమ్మడం జరిగింది. గత 4 సంవత్సరాలనుంచి ఈ తతంగం జరుగుతూనే ఉంది. ఇప్పటివరకు కనీసం 40 లక్షల నుంచి 50 లక్షల రూపాయలు విలువచేసే ప్లాట్లు అమ్మడం జరిగింది. ఇంకా 3 ఎకరాలు ఖాళీగా ఉంది. అదికూడా ప్లాట్లు చేయడం జరిగింది. అదికూడా మనం ఎటువంటి చర్య తీసుకోకపోతే, ప్రభుత్వం స్పందించకపోతే, మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషను ఎటువంటి చర్యలు తీసుకోకపోతే ఆ మూడు ఎకరాలు కూడా అమ్మడం జరుగుతుంది. అప్పటికి ఎవరెవరు పంచుకోవాలో వారు పంచుకోవడం జరుగుతుంది. ఇంతకుముందున్న మునిసిపల్ కమీషనరు దీనికి అభ్యంతరం తెలిపి దానిని ఆపుచేయడం జరిగితే ఆ మునిసిపల్ కమీషనరును ట్రాన్స్‌ఫర్ చేసి తనకు అనుకూలమైన మునిసిపల్ కమీషనరును తీసుకొని వచ్చి అతను, ఇతను కన్నయివెన్నుతో ఈనాడు ఆ మొత్తం మునిసిపల్ ఆస్తులను అమ్ముకొనడం జరుగుతున్నది. తక్షణమే ఆ 3 ఎకరాలు అమ్మకుండా ఆపుచేసి మిగిలిన 7 ఎకరాలు స్వాధీనం చేసుకునేటట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. ఎవరైతే లాండు గ్రాబర్ మునిసిపల్ చైర్మన్ ఉన్నాడో- శ్రీ బి. చంద్రయ్య అనే వ్యక్తి ఉన్నాడో ఆయన మీద లాండు గ్రాబింగు యాక్టు ఇన్‌వోక్ చేసి అతని మీద యాక్షను తీసుకోమని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మునిసిపల్ ఎడ్మిని స్ట్రేషను మినిస్టరుగారు దీనిమీద సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- ఇప్పుడే సభ్యులు ఇక్కడ సభ దృష్టికి తీసుకుని వచ్చాయి. రెండేగా నా దగ్గర సమాచారం లేదు. పరిశీలించి సమాధానం చెబుతాను.

శ్రీ ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి:– మిగిలిన మూడు ఎకరాల్నైనా అమ్మకుండా చూడండి·

Sri M. Narasimha Reddy:- I make note of it.

శ్రీ యం· ఓంకార్:– గౌరవనీయుల్నెన కార్మికశాఖామాత్యులు యిక్కడనే ఉన్నారు· ఇది లేబరుకు సంబంధించిన విషయం· బొలారం ప్రాంతములో ఫుడ్‌ఫాట్ అని ఫ్యాక్టరీ ఉంది· అందులో స్త్రీలు పనిచేస్తున్నారు· స్త్రీలు యూనియన్ పెట్టుకుని నడుపు కుంటున్నారనే కక్షతో కొంతమంది కార్మికులను తీసివేయడం జరిగింది· జీతభత్యాల పరిష్కారము కాలేదు· వారికి కష్టాలు తీసుకుని వచ్చి దెబ్బతీయడానికి ప్రయత్నం చేస్తున్నారు· నిర్బంధములో పెడుతున్నారు· అయిదారు రోజులలో అమరణనిరాహార దీక్షలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు· తొలగించిన కార్మికులను వెంటనే ఉద్యోగాలలోకి తీసుకోవడానికి మేనేజిమెంటు నిరాకరిస్తున్నది· మంత్రిగారు వెంటనే జోక్యము చేసుకుని అక్కడ ఎటువంటి అవాంఛనీయమ్నెన పరిస్థితులు జరగకుండా వారిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకునేందుకు మేనేజిమెంటును ఒప్పించి పరిష్కారం చేయాలని కోరుతున్నాను· ఈ ఫ్యాక్టరీ బొలారం ప్రాంతములో ఉంది·

(మెమోరాండము ఉపసభాపతికి అందజేశారు)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఓంకార్‌గారు చెప్పినది ఇప్పుడే విన్నాను· పరీక్షించి చర్యలు తీసుకుంటాను·

శ్రీ పి· పురుషోత్తమరావు(సిరిపూర్):– గౌరవనీయుల్నెన హోం శాఖామాత్యులు యిక్కడనే ఉన్నారు· మా నియోజకవర్గములో అవతల మండలంలో చిత్రమానపల్లి ఉప సర్పంచ్ పార్లమెంటు ఎన్నికలకు ముందు 15 రోజుల నుంచి కనపడకుండా మాయ మయ్యారు· యిప్పటికి అప్పుడే మూడు మాసాలు అవుతున్నది· ఆయన జాడ తెలియడం లేదు· ఆయన బ్రతికి ఉన్నాడో చనిపోయాడో తెలియకుండా ఉంది· వారి గురించి వెతికారు· యింతవరకు జాడ తెలియలేదు· ఉన్నారో చనిపోయారో కూడా తెలియకుండా ఉంది· జిల్లా యంత్రాంగం, యస్· పి· ఆయన గురించి వెతికించి విఫలమ్నారు· ఆయన చాలా మంచి వ్యక్తి· కాంగ్రెసు పార్టీ కార్యకర్త పార్లమెంటు ఎలక్షన్లకు ముందునుంచి కనపడకుండా పోయారు· అతను బ్రతికే ఉన్నాడో లేదో కూడా తెలియని పరిస్థితులు ఉన్నాయి· ఆయన భార్య వచ్చి "మేరు మా కాన్‌స్టిట్యూయన్సీ ఎం·ఎల్·ఎ·గారు మీరే నాకు సహాయం చేయాలని" మీ ఇంటి ముందుకు వచ్చి కూర్చున్నది· ప్రభుత్వ యంత్రాంగం వెతికించడం విఫలమ్నింది కాబట్టి సి·బి·సి·ఐ·డి· ద్వారా దర్యాప్తు చేయించండి·

డాక్టర్ యం·వీ· మైసూరారెడ్డి:– పరిశీలిస్తాను· తగు చర్యలు తీసుకుని సభ్యులకు తెలియచేస్తాను·

శ్రీ ఎం·రత్నబోసు(గన్నవరం):– 'భారత్ బంద్' అనే సినిమా గురించి కొంతమంది మిత్రులు నాతో చెప్పినప్పుడు నేను కొంతమంది తోటి శాసనసభ్యులను వెంటబెట్టుకుని వెళ్లి సినిమా చూడడం జరిగింది· ఆ సినిమాలో గౌరవనీయుల్నెన శాసనసభ్యులను, మంత్రులను, ముఖ్యమంత్రిని, స్పీకరును అందరినికూడా చాలా అసభ్యంగా చిత్రీకరించారు

స్పీకరుగారిని చెప్పులతో కొట్టినట్లు చూపించడం జరిగింది. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారి గురించి, మాజీ ముఖ్యమంత్రిగారి సంభాషణల ద్వారా చాలా అసభ్యగా చిత్రించడం జరిగింది. శాసనసభ్యులను, మహిళా మంత్రులను అగౌరవపరచడం జరిగింది. దీని గురించి ఒక హౌస్ కమిటీని వేసి సినిమా చూసి సంభాషణలను బేన్ చేయవలసిందిగా కోరుతున్నాను. సెన్సారు బోర్డు దీనికి ఏవిధముగా సెన్సారు సర్టిఫికెట్ యిచ్చారో నాకు అర్థముకావడము లేదు. ఆఖరికి అసెంబ్లీనే కాకుండా న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్సులో కూడా తేశారు ఈ సినిమా. అంతకంటే అగౌరవము శాసనసభ్యులకు ఉండదు. నిర్మయించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీనిని పరిశీలించి బేన్ చేయాలని కోరుతున్నాను. సినిమా ఆక్షేపణీయంగా ఉంది.

Mr. Deputy Speaker:- Let the cinematography department look at it first.

డా. యం.వి. మైసూరారెడ్డి:- దీనిని పరిశీలించి రేపు సభకు తెలియచేస్తాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యిక దానిని వదలి వేయండి.

శ్రీ యం. రత్నబోసు:- ఒక హౌస్ కమిటీని వేసి సినిమా చూసే ఏర్పాట్లు చేయించండి.

డా. యం.వి. మైసూరారెడ్డి:- సినిమా చూడడానికి కమిటీ వేస్తే నాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారి దగ్గరనుంచి రిపోర్టులు వచ్చినాక చూద్దాము.

శ్రీ యం.బి. చౌహాన్:- అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలంలో పులికూరు శివారు గ్రామము రామకోటిలో మొగుళ్ళ సత్యవతమ్మ అనే చేనేత కార్మికురాలు ఉంటే ఆమెను సుబ్బారెడ్డి అనే అతను రెండుసార్లు రేప్ చేయడం జరిగింది. ఆమె ఇచ్చటకు వచ్చి ముఖ్యమంత్రిగారికి దరఖాస్తు ఇచ్చింది. హోం మినిస్టరుగారు యిదంతా విని పరిశీలిస్తామని చెబుతారు. పరిశీలిస్తామని కాదు వారు చెప్పవలసింది. ఆమె భర్త ఆమెను వదలి వేశాడు. ఆమెకు ఒక కొడుకు ఉన్నాడు. ఆమె అనాధ అయింది. ఆమెకు ఆశ్రయం కల్పించాలి. ఆమె కుమారుని చదివించుకొనేందుకు హాస్టలు వసతి కల్పించాలి. ఆమెకు ఆరరము కల్పించి, ఆమెకు రక్షణ కల్పించి ఆమెకు ఆశ్రయము కల్పించాలి. ఆ విధముగా కల్పించుతామని హోం శాఖామాత్యులు ఈ హౌస్‌లో ఎస్యూరెన్సు ఇవ్వాలి. ఆమె ఇప్పుడు అనాధ పాపము...

Mr. Deputy Speaker:- Home Minister may note it.

Dr. M.V. Mysoora Reddy:- Sir, I have noted down.

శ్రీమతి ఇ. సీతారామమ్మ(కూచినపూడి):- అధ్యక్షా, వారు మహిళల గురించి చాలా వివరంగా చెప్పారు. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. చౌహాన్‌గారు మాట్లాడిన

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ సభలో మహిళల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు ప్రతిసారి అవకాశం కావాలంటే ఎట్లాగండి. జీరో అవర్‌లో పార్టీకి ఒక్కరికి అవకాశం ఇస్తాను. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఇది రెవిన్యూకు సంబంధించిన మ్యాటర్. రంగారెడ్డి జిల్లాలో 12.00 నిన్న సుమారుగా ఉదయం 4 గంటల నుండి కుదుబుల్లాపురం మండల్, సూరారం గ్రామంలో 600 గుడిసెలను రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు వచ్చి ముందు హెచ్చరికలేకుండా కిరోసిన్ పోసి అంటబెట్టారు. మానవత్వంలేని అధికారుల చర్యలకు పసి పాపలు కొందరు ఆ గుడిసెలలో కాలి చచ్చారు. రెవిన్యూ మినిస్టరుగారిని పిలిపిస్తే బాగుంటుందని కోరుతున్నాను. రెండు నిముషాల ముందు వారు ఇక్కడే ఉన్నారు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామచంద్రారెడ్డిగారూ మీరు నోట్ చేసుకొని సంబంధిత మంత్రిగారిని పాసాన్ చేయండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- గుడిసెవాసులు సర్వే నెం. 20-50 లలో 20 ఎకరాలలో 3 సంవత్సరాలనుండి గుడిసెలు వేసుకొని వుంటున్నారని జిల్లా కలెక్టరుకు రిపోర్టెడ్‌గా చెప్పాము వారు పేదవారు. కర్మాగారాల్లో పనిచేసే పేదవారు వాళ్లు. వాళ్లందరికి ఇండ్ల స్థలాలను ఇవ్వాలని చెప్పాము. మేము చెప్పిన తరువాత హడావిడిగా ఏమి జరిగిందో తెలియకుండా ఉంది. మా జిల్లాలో ముగ్గురు శాసన సభ్యులున్నారు. ఆ ముగ్గురూ క్యాబినేట్ మంత్రులయ్యారు. ఇంత దారుణమైన సంఘటన జరిగిన తరువాతకూడా మంత్రులుగాని, జిల్లా కలెక్టరుగాని సందర్శించకుండా, ఇలాంటి ప్రజా కార్మిక వ్యతిరేక చర్యలను కొనసాగిస్తూ వుండడంవల్ల 600 మంది గుడిసెవాసులు రోడ్లపాలయ్యారు. కలెక్టరుకు ఫోన్‌చేస్తే, వీళ్లు ల్యాండ్ గ్రాబర్స్. అందువల్ల తొలగించామని అన్నారు. రంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల వేలాది ఎకరాల భూములను స్థానిక వ్యాపారస్తులు భూ బకాసురులై ఇండ్లస్థలాలను ఆక్రమిస్తున్నారు. ఏమాత్రము చర్యలు ఎవరూ తీసుకోలేదు. 60 గజాల చొప్పున 600 గుడిసెలను వేసుకొని 3 సంవత్సరాల నుండి జీవిస్తూ వుంటే హెచ్చరికలేకుండా, ఆ గుడిసెలను కాల్చేవారు. వాటికి సంబంధించిన ఫోటోలను తమరికి పంపిస్తున్నాను. (ఫోటోలు పంపారు) ఇపుడు రెవిన్యూ మంత్రిగారు లేరు.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామచంద్రారెడ్డిగారు మీరు నోట్ చేసుకొని సంబంధిత మంత్రిగారికి పంపండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- తక్షణమే కలెక్టరుకు ఆదేశాలిచ్చి ఆ గుడిసెవాసులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేట్లు చూడాలి గుడిసెలు కాలిపోయినందున వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి ఆర్.డి.ఓ. సర్వేల్ ఇన్స్‌పెక్టరు వీళ్లు కలిసి వేద్ద వారి గుడిసెలను అంటుపెట్టడంవల్ల చట్ట పరంగా వాళ్లను శిక్షించాలని కోరుతున్నాను. ఇది దారుణమైన సంఘటన. వెంటనే మంత్రి రామచంద్రారెడ్డిగారు ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతున్నాను. ఫొటోలను తమరికి పంపిస్తున్నాను. (ఫొటోలను పంపారు).

Sri P. Ramachandra Reddy:- I will convey it to the concerned.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చిన విషయము: మహబూబ్‌నగర్ నివాసి శ్రీ బర్మ శంకర్ తప్పిపోవుటను గూర్చి.

శ్రీ కె. విద్యాధరరావు:- మన రాష్ట్రములో 'పరిధి' కమ్యూనిటీ అనే సెక్ట్ ఒకటుంది. అక్కడ మగవారు ఒక క్లాసు, అంటే వెనుకబడిన తరగతులకు చెందినవారు అవుతారు. స్త్రీలయితే ఎస్.సి.కి చెందినట్లుగా గుర్తింపు వస్తున్నట్లుగా చేస్తున్నారు మన రాష్ట్రములో. దయచేసి మగవారు బీ.సి.లుగా, స్త్రీలు ఎస్.సి.లుగా చిత్రించడం చాలా విచిత్రంగా ఉంది. వెంటనే వీరి విషయంలో సవరణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వారిచ్చిన రిప్రజెంటేషన్స్ తమరికి పంపిస్తున్నాను.

(రిప్రజెంటేషన్ పంపారు).

Mr. Deputy Speaker:- It is referred to the Petitions Committee.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము: మహబూబ్‌నగర్ నివాసి శ్రీ బర్మ శంకర్ తప్పిపోవుటను గూర్చి.

శ్రీ పి. వీరన్న(మహబూబ్‌నగర్):- అధ్యక్షా, మహబూబ్‌నగరు పట్టణములో లా అండ్ ఆర్డరు లేదని అంటే అతిశయోక్తి కాదు. మహబూబ్‌నగరు పట్టణంలో పది రోజుల కొకసారి ఒక మర్డరు జరుగుచున్నది. ఇలాంటి వాతావరణం సృష్టించిన పెద్ద మనుషులు వున్నారు. మొన్ననే గత నెల జూలై 28వ తేదీ 1991వ రోజున 28 సంవత్సరాల యువకుడు శంకర్ అను అబ్బాయి తన భార్య, పాలెం గ్రామంలో వుండగా వెళ్ళి, తిరిగి మోటారు స్కైకిలుపై వస్తూవుంటే, మధ్యలో అతను ఎటు పోయాడో ఈనాటివరకు ఆచూకి తెలియదు. ఆ మోటారు స్కైకిలు నెం. ఏ.పి.ఎం. 7782. మేమూ అతని అన్నలు, తండ్రి, పోలీసులకు 4వ తేదీన ఆగస్టులో కంప్లయింట్ ఇచ్చినా ఈనాటివరకు ఆ అబ్బాయి ఆచూకి లేదు. బ్రేసవుట్ చేస్తున్నారో లేదో తెలియదు. కానీ, మహబూబ్‌నగరు పట్టణం మొత్తం అట్టుడికి నట్లు ఉడికిపోతున్నది. ఖర్మకాలి ఆయన కాంగ్రెసు కార్యకర్త. మేము ఎన్నోసారులు వెళ్ళి తొందరగా బ్రేసవుట్ చేయండని అంటే, ఈనాటి వరకు జవాబు లేదు.

ఒక పద్ధతి ప్రకారం మహబూబ్‌నగరు పట్టణంలో ఈ కాంగ్రెసు కార్యకర్తలను మెల్లిగా మాయంచేసి, తీసుకొని వెళ్ళి, చంపి ఎక్కడ పారేస్తున్నారో ఏమో తెలియదు. నాలుగు సంవత్సరాల క్రిందట శత్రుఘ్నరాజు అనుతనన్ని తీసుకొనిపోయి చంపి, ఎక్కడ పారేశారో తెలియదు. ఆ విషయం గురించి హౌస్‌లో పెద్దెత్తున అల్లరి జరిగిన తరువాత, పోలీసులు వెళ్ళి ఆ బాడీని తీసుకొని వచ్చి అప్పజెప్పారు. మొన్ననే పార్లమెంటు ఎన్నికలయిన తరువాత మరుసటి రోజున గంజి సీను అనే ఆయనను దారుణంగా గొడ్డండ్లతో, కొడవండ్లతో నరికి చంపారు. ఈ రకంగా చంపుతూ అంతేకాకుండా, బస్టాండుకు వెళ్ళి, పల్లెటూరి నుండి వచ్చిన అతనిదగ్గర నాలుగు పైసలున్నాయని తెలిస్తే చాలు. గూండాలు, రౌడీ షీటర్సు వెంటబడి చంపడమో లేక లాకప్‌లో చంపబడడమో జరుగుచున్నది. ఈ విధంగా 10-15 రోజులకొక మర్డర్ జరుగుచున్నది. ఇపుడు కాల పరిస్థితులు ఏవిధంగా వున్నాయంటే, నలుగురు త్యాగు-బోతులు రాత్రి పది గంటల తరువాత ఒక సారా దుకాణ [illegible] చేసే పద్ధతి తొలగాలి అని చెప్పి, నిద్రపోతున్న అతనిని లేపి,

సారాదుకాణము వద్దకు తీసుకొనిపోయి, సారా పాకెట్లు పది తీసుకొని అక్కడ త్యాగిన తరువాత, డబ్బులు ఇవ్వకుండా వుండటం గమనించిన దుకాణదారుడు డబ్బులు అడుగగా, నీవు అడిగేవాడివా, అని చెప్పి, అతన్ని పొడిచి చంపి వెళ్లిపోవడం జరిగింది. అది జూన్‌లో జరిగింది. కేసు ఏమయిందో తెలియదు. ఆ రకంగా భారతదేశము యొక్క పరిస్థితి చాలా క్షీణించి పోవడానికి అవకాశం ఏర్పడింది. మహబూబ్‌నగర్ పట్టణం ఇంకా అధ్వాన్నమైన పరిస్థితికి వచ్చింది. దీన్ని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. సమగ్రంగా దర్యాప్తు చేసి ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, బి. శంకర్ ఎలియాస్ బర్మ శంకర్ అనే 28 సంవత్సరాల యువకుడు జూలై 28వ తేదీన తన భార్య వద్దకు వెళ్లి అంటే పాలెం గ్రామానికి వెళ్లి, అది బిజినెపల్లి మండలంలోనిది, తిరిగి మహబూబ్‌నగరుకు తన మోటారు స్కైకిలుపై వస్తుండగా అప్పటి నుండి ఈ రోజువరకు అతని ఆచూకి లేని పరిస్థితి. మహబూబ్‌నగరు జిల్లాలో చూస్తున్నాము. మహబూబునగరు జిల్లాలో అక్కడ పోలీసువారు కంప్లెయింట్ ఇచ్చినా కూడా ఇంతవరకు కూడా బర్మ శంకర్ ఆచూకీ తెలియలేదు. అతను వాడిన మోటారు స్కైకిల్ నెం. ఏ.పి.ఎం. 7782. దాని ఆచూకీ కూడా లేదు. మహబూబ్ 12.10 నగర్ పట్టణములో ఇది మొదటి హత్య కాదు. మొదటి కిడ్‌నాప్ కాదు. వీరన్నగారు చెప్పినట్లు. **విధంగా ప్రతి 15 రోజులకు ఒకసారి మర్డర్ అవుతోంది.** ఈనాడు మహబూబ్‌నగర్ ప్రజలు చాలా శాంతికాముకులు. ఈరోజు వాస్తవంగా ఆఫీసుకు పోవాలన్నా, వేరే గ్రామానికి పోవాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొనే పరిస్థితి మాస్తున్నాము. దీనికి అంతా కారణం ఆ ప్రాంతములో, ఆ పట్టణములో ఉండే పోలీసు వ్యవస్థ సరిగా లేకపోవడం వల్లనే అని మంత్రివర్యులకు, ప్రభుత్వానికి తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కడ ఉండే పోలీసు వ్యవస్థను ఇప్పటికైనా సరిచేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ మాదిరిగా కిడ్‌నాప్స్‌కు, హత్యలకు గురవుతున్నది కాంగ్రెస్ కార్యకర్తలే. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రములో ఉంది. ఈ కాంగ్రెస్ కార్యకర్తలకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉందని కూడా మనవి చేస్తూ ఈనాడు బర్మ శంకర్ ఆచూకీ విషయం, ఆ వివరాలు సభకు తెలుపవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఈ బర్మ శంకర్ మహబూబ్‌నగర్ నుంచి తన భార్యను చూడానికి 28.7.91న వెళ్లి తిరిగి 29.7.91న వస్తూ తప్పిపోయాడని పోలీసుకు సమాచారం అందించడం జరిగింది. 29 జూలై నుంచి నేటివరకు అయన ఆచూకీ కాని ఆయన ఉపయోగించినటువంటి మోటార్ స్కైకిల్ ఆచూకీ కానీ తెలియకుండా పోయింది. మరీ దీనిసిబిఐ చూస్తే ఇదే కాకుండా రాష్ట్రములో కూడా ఇదే పరిస్థితిగా మారుతూ ఉంది. దినదినానికి వారిని ఎత్తుకొని పోవడం, చంపడం, ఎక్కడ చంపినా మనము కనుక్కోకుండా పోవడం, పోలీసు వారు అప్రమత్తంగా ఉండకపోవడం వల్ల చాలా మామూలుగా జరిగిపోతూ ఉంది. ఇప్పుడు మహబూబ్‌నగర్‌లో ప్రత్యేకంగా తరుచుగా జరిగినటువంటి సంఘటనల విషయం హోమ్ మంత్రిగారికి తెలిసే ఉంటుంది. మరి ఇందులో నెలరోజులు అయినప్పటికి ఎలాంటి చర్య లేదనుకోవచ్చును. హోమ్ మంత్రిగారు ఇప్పటికైనా అతను బ్రతికే ఉన్నాడా లేక

చంపడ్డాడా అనేటటువంటి విషయాన్ని తెలుసుకొని వారు తగిన చర్య తీసుకొని ఇలాంటి దుర్ఘటనలు ముందు జరగకుండా వీటిని అరికట్టే ప్రయత్నం చేస్తారా? చేస్తే అది ఏ విధంగా చేస్తారో సెలవివ్వాలని తమరి ద్వారా అడుగుతున్నాను.

డా. ఎమ్.సి. మ్మెనూరారెడ్డి:- 4-8-91 తేదీన మహబూబ్‌నగర్ పట్టణం, సత్తెల గుండు నివాసి శ్రీ బి. శ్రీహరి కుమారుడు బి. వెంకటేశ్వర్లు, మహబూబ్‌నగర్ IIవ టౌన్ పోలీసుస్టేషనులో ఒక ఫిర్యాదును ఇచ్చారు. ఆ ఫిర్యాదులో తన సోదరుడు, సత్తెలగుండు నివాసి. శ్రీహరి కుమారుడు బి. శంకర్ ఉరఫ్ బర్ల శంకర్, కల్వకుర్తి మండలం, సిర్సవల్లె గ్రామంలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న తన రెండవ భార్యను చూడడానికి 28.7.91 తేదీన మహబూబ్‌నగర్ నుండి బిజినేపల్లి మండలం, పాలెంకు వెళ్ళారని, 29.7.91 తేదీన ఆయన పాలెం వదలి వెళ్ళారని, అప్పటినుండి ఆయన ఆచూకీ తెలియడం లేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆ ఫిర్యాదును ఆధారంగా చేసుకొని మహబూబ్‌నగర్ IIవ టౌన్ పోలీసు స్టేషనులో మనిషి కన్పించడం లేదు అనే సెక్షను క్రింద నేరం నెం. 137/91గా ఒక కేసును నమోదు చేసుకోవడం జరిగింది. దరిమిలా ఈ విషయం బిజినేపల్లి పోలీసుస్టేషను పరిధి క్రిందకు వస్తుంది కాబట్టి ఈ కేసును బిజినేపల్లి పోలీసుస్టేషనుకు బదిలీ చేయడం జరిగింది. మనిషి కన్పించడం లేదనే సెక్షను క్రింద ఆ పోలీసు స్టేషనులో 6.8.91న నేరం నెం. 84/91గా ఒక కేసును రిజిష్టరు చేసుకోవడమయింది. కేసును రిజిస్టరు చేసుకున్న తర్వాత కన్పించకుండా పోయిన మనిషి గురించి రాష్ట్రంలోని అందరు సర్కిలు ఇన్స్పెక్టర్లకు, సబ్‌డివిజనల్ పోలీసు అధికార్లకు పోలీసులు వైర్‌లెస్ మెసేజ్‌లను పంపడం జరిగింది. బర్ల శంకర్ వివరాలను వివరిస్తూ అతని ఆచూకీని తెలుసుకొనడానికి వీలుగా పొరుగు జిల్లాలలోని అన్ని పోలీసు స్టేషన్లకు నోటీసును పంపడం జరిగింది. స్థానిక పత్రికలలో కూడా ఈ విషయాన్ని ప్రచురించడమయింది. కర్నూలు, రాయచూరు మరియు ప్రక్కనున్న జిల్లాలకు సెర్చ్ పార్టీలను పంపడం జరిగింది. అతనికి ఉన్న శత్రువులను, స్నేహితులను, బంధువులను విచారించడం జరిగింది. కాని they have not thrown any light on that. కేసు దర్యాప్తులో ఉంది. అతని ఆచూకీ తెలుసుకోడానికి కావలసిన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటోందని నేను మనవి చేస్తున్నాను.

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

డాక్టర్ జి. వినోదరెడ్డి:- ఈ కేసు దర్యాప్తులో ఉందని వారు చెబుతున్నారు. నెల రోజులు అయిపోయింది. వారి ఆచూకి తెలుసుకోకుండా ఉన్నారు. ఒకవేళ రాష్ట్ర పోలీసు ఈ కేసులో ఎలాంటి ముందడుగు వేయలేకపోతే సి.బి.సి.ఐ.డి.కి ఏమైనా దీనిని అప్పగిస్తారా అది తమ ద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను.

డాక్టర్ ఎమ్.వి. మ్మెనూరారెడ్డి:- తప్పకుండా.

ప్రకటన:
సభా కార్యక్రమ సలహా సమితి నివేదిక

Mr. Speaker:- The Report on the decisions of the B.A.C. taken at its meeting held on 28th August, 1991 is deemed to have been placed on the Table of the House.

REPORT ON THE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE TAKEN AT ITS MEETING HELD ON 28th AUGUST, 1991

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 28th August, 1991 in regard to the business to be transacted in the Assembly.

6-9-1991 (Friday)	1.	XXXI -- Agriculture XXXII -- Animal Husbandry and Dairy Development. XXXIII -- Fisheries XXXIV -- Forests XXXV -- Co-operation XLVIII -- Civil Supplies Administration
	2.	Private Members Business
7-9-1991 (Saturday)		NO SITTING
8-9-1991 (Sunday)		HOLIDAY
9-9-1991 (Monday)		XXXI -- Agriculture XXXII -- Animal Husbandry and Dairy Development XXXIII -- Fisheries XXXIV -- Forests XXXV -- Co-operation XLVIII -- Civil Supplies Administration
10-9-1991 (Tuesday)		XXXVII -- Irrigation XXXVIII -- Minor Irrigation XXXIX -- Power Development XLV -- Science, Technology and Environment
11-9-1991 (Wednesday)		HOLIDAY (VINAYAKA CHATURTHI)
12-9-1991 (Thursday)		XXXVII -- Irrigation XXXVIII -- Minor Irrigation XXXIX -- Power Development XLV -- Science, Technology and Environment
13-9-1991 (Friday)	1.	XXIV -- Social Welfare XXV -- Tribal Welfare XXVI -- Tribal Sub-Plan XXVII -- Women and Child Welfare
	2.	Private Members Business
14-9-1991 (Saturday)		NO SITTING
15-9-1991 (Sunday)		HOLIDAY

16-9-1991 (Monday)	XXIV — Social Welfare XXV — Tribal Welfare XXVI — Tribal Sub-Plan XXVII — Women and Child Welfare	
17-9-1991 (Tuesday)	V — Revenue and District Administration VI — Stamps and Registration VII — Excise Administration	
18-9-1991 (Wednesday)	VIII — Commercial Taxes Administration XXVIII — Relief and Rehabilitation XXIX — Relief on Account of Natural Calamities XXX — Administration of Religious Endowments XLVI — Survey and Statistics	
19-9-1991 (Thursday)	IX — Transport Department XV — Public Works XLIII — Minor Port Development XLIV — Roads and Bridges	
20-9-1991 (Friday)	1. XVIII — General Education, Sports, Art and Culture XIX — Technical Education	
	2. Private Members Business	
21-9-1991 (Saturday)	NO SITTING	
22-9-1991 (Sunday)	HOLIDAY	
23-9-1991 (Monday)	XVIII — General Education, Sports, Art and Culture XIX — Technical Education	
24-9-1991 (Tuesday)	III — Administration of Justice X — Treasury, Accounts and other Fiscal Services	
25-9-1991 (Wednesday)	XII — Police Administration XIII — Jails Administration XIV — Stationery and Printing Department XVI — Fire Services XVII — Pensions L — Loans to Government Servants and other Miscellaneous Loans	
26-9-1991 (Thursday)	I — State Legislature II — Governor and Council of Ministers IV — Elections XI — Secretariat and other Miscellaneous Administrative Services XXII — Information and Publicity XLVII — Tourism	
27-9-1991 (Friday)	1. Appropriation Bill, 1991 2. Private Members Business	

ప్రభుత్వ బిల్లు

1991, నేర విచారణ ప్రక్రియా స్మృతి (ఆంధ్రప్రదేశ్ రెండవ సవరణ) బిల్లు

Minister for Transport (Sri P. Sambasiva Raju):- Sir, on behalf of Minister for Law and Courts, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Code of Criminal Procedure (Andhra Pradesh Second Amendment) Bill, 1991."

Mr. Speaker:- Motion moved.

The Question is:

"That leave be granted to introduce the Code of Criminal Procedure (Andhra Pradesh Second Amendment) Bill, 1991."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

సభలోని స్థానమునకు రాజీనామా: శ్రీ వై. ఎస్. వివేకానందరెడ్డి రాజీనామా

Mr. Speaker:- A letter has come from Sri Y.S. Vivekananda Reddy, M.L.A. and he wants to submit something to the House. Please give him mike.

Sri Y.S. Vivekananda Reddy:- Mr. Speaker Sir, I, Y.S. Vivekananda Reddy, representing the Pulivendala Constituency herewith resign to my position as a Member, Andhra Pradesh Legislative Assembly. I request the Hon'ble Speaker to accept my resignation with immediate effect.

I thank the Chair and the August House and all the Members for their kind co-operation extended to me during my brief tenure. Thanking you Sir.

Thanking you Sir.

Sri Ch. Vidyasagar Rao:- Mr. Speaker Sir, one important Member, when he is announcing his resignation in the Assembly that too, on the eve of the Budget Session - as a Leader of the Opposition, I apprehend - that probably he is resigning against the presentation of the Budget or....

Sri Y.S. Vivekananda Reddy:- No, Sir

Mr. Speaker:- Mr. Vidyasagar Rao, you have not curtailed your right to say that you have no objection for it. It is only half of the statement he said. For that also you want to raise doubts. How can it be? For each and everything also you raise the points.

శ్రీ ఎ మాధవరెడ్డి:- రీజన్స్ చెప్పాలి.

Mr. Speaker:- Even for every small reason, you are all raising.

(Interruptions)

(Bell)

ఒక హోమ్‌మర్‌గా వారు చెపితే "అధ్యక్ష, అది, ఇది కావాలి" అని అంటే ఎందుకు?

I have already told you. I have given much time also. He has given me a letter. I said I will announce in the House. I have already given time to him and said not to take an immediate decision, for which he said there was no force at all. He said "I am giving only as per my conscience. There is nothing else - There is no force at all, "He has already declared that and his resignation is accepted."

Now, he ceases to be a Member from this time onwards.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్ష, ఒక గౌరవ సభ్యుడు రాజీనామా చేశారు. రాజీనామా చేయడానికి వారికి సర్వ హక్కులు ఉన్నాయి. అందుకు అభ్యంతరం చెప్పడానికి వీలులేదు. కాని తోటి శాసన సభ్యుడికి ఏమి బాధ కలిగిందో, ఏమి ఇబ్బంది వచ్చిందో, ఎందుకు రాజీనామా చేశారో చెప్పే అవకాశం వారికి ఇస్తే బాగుండేది.

1991-92 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణ చర్చ.

Mr. Speaker:- I know very valuable suggestions are given for the Budget but the time is being utilised for other purposes and we are having short time. As such please keep in mind the same and try to finish it at the earliest, Mr.Vidya Sagara Rao.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:- అధ్యక్ష, గౌరవనీయులు సంతోష్‌రెడ్డిగారు ప్రతిపాదించిన బడ్జెట్ ఏవిదంగా ఉందో ఇంతవరకు చాలామంది సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. బడ్జెట్ అంటే నిజానికి ఇది ఎస్టిమేట్ కాని దీనిని బడ్జెట్ అంటున్నాం హౌస్ ఆఫ్ కామన్స్‌లో అప్పటి ఫైనాన్స్ మినిస్టరుగారు బడ్జెట్‌ను ప్రతిపాదించడానికి సభకు వచ్చేటప్పుడు బడ్జెట్ పేపర్స్‌ను ఒక లెదర్ బ్యాగ్‌లో తెచ్చేవారట. నిజానికి బడ్జెట్ అంటే లెదర్ బ్యాగ్ అని అర్థం. అయితే లెదర్ బ్యాగ్‌లో పేపర్స్ తీసుకువచ్చేవారు కాబట్టి అప్పటినుంచి బడ్జెట్ అని పిలవబడుతోంది. కాని సంతోష్‌రెడ్డిగారు బడ్జెట్‌ను లెదర్ బ్యాగ్‌లో కాకుండా పిల్లలుపడ్డ వారి పైజామా జేబులో పేపర్స్ తీసుకొని వచ్చారు.

మిస్టర్ స్పీకర్:- చేతులు పెడితే చాలా పెద్దగా పోతుంది.

(నవ్వులు)

శ్రీ సివాచ్ విద్యాసాగరరావు:- పిల్లలుపడ్డాక చేతులు పెట్టనవసరం లేదు కొంపల్లి నుంచి రాలిపోతుంటాయి. ఇక ప్రభుత్వముయొక్క పాలసీ గురించి ఏ మాత్రం ఇందులో చెప్పలేదు. ప్రభుత్వం యొక్క డైరెక్షన్, యాక్షన్ గురించి ఇందులో ఎలాంటి వివరణలూ

లేవు. ఈ బడ్జెట్‌లో కేటాయించిన ఔట్‌లే రాష్ట్రప్రజల అవసరాలకు అనుగుణంగా లేదని మనవి చేస్తున్నాను.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధికారాన్ని కోల్పోయి ఎంతో బాధతో వున్న కాంగ్రెస్‌పార్టీ అదృష్టవశాత్తూ అనుకోకుండా కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో పరోక్షమైన ఓట్లనుపొంది అధికారాన్ని హస్తగతం చేసుకొన్నారు. గత 45 సంవత్సరాలుగా ఎలాంటి కార్యక్రమాలను చేయకుండా అన్నపూర్ణగా పేరుపొందిన ఈ ఆంధ్రరాష్ట్రం భారతదేశంలోనే కాకుండా యావత్ ప్రపంచ దేశాలవద్దకు జోలె పట్టుకొనిపోయి కనీసావసరాలు తీరడానికి భిక్షమెత్తుకొనేట్టుచేసే దుస్థితిని కల్పించిన కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది. కాని ఇప్పటికైనా ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక చక్కటి బడ్జెట్‌ను ప్రతిపాదించి, బడ్జెట్‌ను రచించినప్పుడు ప్రణాళికా విధానాలను అవగాహనచేసుకొని, అన్ని రంగాలకు సరైన కేటాయింపులు చేసి, ఆంధ్రరాష్ట్రాన్ని పున: నిర్మాణంచేసే పరిస్థితి ఉంటుందని ఆశించాము. కాని ఈ ఔట్‌లే చూస్తే సుమారు 600 కోట్ల రూ.లు రెండు రూ.లకు కిలోబియ్యం పథకానికి పోతోంది. మిగతా దానిలో ఎక్కువ భాగం ఉద్యోగుల జీతభత్యాలకు పోతోంది. ఈ బడ్జెట్‌ను చూస్తే రాష్ట్రంలో భవిష్యత్తులో ఒక్క నిర్మాణాత్మక కార్యక్రమం కూడా వుండదని స్పష్టంగా తెలుస్తోంది. కోనేరు రంగారావుగారు చాలా సీనియర్ సభ్యులు. వారి ముందు మేము పిల్లలం. లోటు అనేది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఉంది. ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా ఉంది. ఇందులో ఆలోచించవలసింది ఏమిటని వారు అన్నారు. ఇదెలా వుంది అంటే ఆసుపత్రిలో కాళ్ళు విరిగిపోయిన పేషెంట్లు కొంతమంది పడుకొని ఉన్నారట. అందులో ఒక పేషెంట్ అయ్యో, నా కాలు విరిగిపోయిందని ఏడుస్తుంటే, నువ్వు ఏడవవలసిన అవసరం లేదు. నీ ఒక్కడి కాలే కాదు విరిగింది. నీలాంటివాళ్ళు చాలామంది ఇక్కడ పండుకొని వున్నారని అంటే తప్ప వాడికి ఉపశమనం ఉండదు. వీరు చెప్పేది అలా ఉంది. ప్రజల అవసరాలు ఏవిధంగా తీర్చాలో ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు మొత్తం భారత దేశంలోనే అనిశ్చిత పరిస్థితి వుండడం మనం చూస్తున్నాం. ఈ అనిశ్చిత వాతావరణంలో కార్మికులు, కర్షకులు, నిరుద్యోగులు అన్ని రంగాలలో వున్నటువంటివారు ఉన్నారు. ఈ ప్రజలు అనాగరికులు, నిరక్షరాస్యులు అని అనుకొంటున్నాం. కాని తరతరాలుగా భారతీయ సంస్కృతిలో పెంపొందించుకొనివోయిన ప్రజాస్వామ్యపు విలువలు ఇంకా వారిలో ఉన్నాయి కనుకనే ఈనాటికీ వారు వచ్చి క్యూలో నిలబడి ఓట్లు వేస్తున్నారు. ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆ ప్రభుత్వంద్వారా తమ ఆశలు నెరవేరాలని ఆశిస్తున్నారు. కాని వారి ఆశలను వమ్ముచేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్‌ను చూస్తే ఎక్కువగా ప్రపంచ బ్యాంకుయొక్క సహాయంతోనే రాష్ట్ర పరిపాలన చేద్దామన్న ఆలోచన ఉన్నట్టుగా ఉంది. ఉద్యోగుల జీతభత్యాలకు కూడా ప్రపంచబ్యాంకు ఋణ సహాయంమీదే ఆధారపడవలసి వస్తుందని మనవి చేస్తున్నాను. కొన్ని రంగాలు ఉన్నాయి. ఉదాహరణకు మహేశ్వరంలో వాటర్‌షెడ్ ప్రాజెక్టును బయటినుంచి వచ్చేసహాయంతో చేపట్టారు. దానికి ప్రపంచ బ్యాంకు నుంచి 5 కోట్ల రూపాయలు అప్పు తీసు కొంటున్నాం. అలాగే స్మెక్లోన్ రీకన్‌స్ట్రక్షన్ వర్క్‌కు డబ్బు తీసుకొంటున్నాం, అలాగే సెరికల్చర్‌కు తీసుకొంటున్నాం, కాకినాడ పోర్ట్‌కు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి అప్పు లేసుకొంటున్నాం, హైదరాబాదులో వాటర్

సప్లయి స్కీమ్స్‌కు తీసుకొంటున్నాం· టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు తీసుకొంటున్నాం· హైదరాబాదునుంచి రామగుండంవరకు ప్రతిపాదించిన రోడ్డుకు 130 కోట్లు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌నుంచి తీసుకొంటున్నాం· దానిని మినహాయించినా మొత్తం మనం తీసుకొంటున్న అప్పు····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఫ్లోర్ లీడర్స్‌కు టైం చెప్పడం నాకు ఇష్టం లేదు· కాని keeping in mind the time, please finish it at the earliest.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– నేను రిపీట్ చేయను· కేవలం పర్సంటేజ్ చెపుతాను· మన బడ్జెట్ డాట్‌లే 1724 కోట్ల రూపాయలు ఉంటే నేను ఇదివరకు చెప్పిన పథకాలకు ప్రపంచ బ్యాంకునుంచి తెచ్చుకొనే ముణసహాయం 365 కోట్లు ఉందంటే మన బడ్జెట్‌లో ఐదవ వంతు వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ అన్నమాట· మన టోటల్ డాట్‌లే 1724 కోట్లలో 600 రెండు రూపాయలకు కిలోబియ్యం పథకానికి, మిగిలినదానిలో ఎక్కువ మొత్తం ఉద్యోగుల జీతభత్యాలకు పోతున్నాయి· ప్రపంచ బ్యాంకు అప్పు తేర్చే పరిస్థితి లేదు· రాష్ట్రం వనరులను వివిధంగా పెంచుకొందాం, కేంద్ర ప్రభుత్వాన్ని వివిధంగా ఒప్పిద్దామన్న ఆలోచన మీకులేదని మనవి చేస్తున్నాను· ప్రపంచ బ్యాంకునుంచి మనం తీసుకొనే అప్పు చూస్తే రాబోయే రోజులలో ఆంధ్రరాష్ట్ర ప్రజలంతా అప్పుచేసి పప్పుకూడు తిన్నట్లే అవుతుంది కాని, రాష్ట్రంలోని నగటు మనిషి ఇది నా రాష్ట్రం· దీనిని నేను పరిపాలించుకొంటున్నాను· నా సార్వభౌమాధికారానిన ఉపయోగించి ప్రభుత్వాన్ని ఎన్నుకొన్నానని గర్వంగా ఉండే పరిస్థితి పోతున్నది· అభిమానం దెబ్బతిన్నది· అందుకు ఈ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుంది· ప్రజలకు అప్పుచేసి పప్పుకూడు తినిపించడంలో మీ గొప్పతనం ఏమీ లేదని మనవి చేస్తున్నాను· ఇక 1991-92 లో రాష్ట్రంయొక్క ఆదాయం రెవెన్యూద్వారా
30 5,940 కోట్లు అయితే, డాట్స్‌నెడ్ రెవెన్యూద్వారా వచ్చేది 1,695 కోట్లు· 7,630 కోట్లలో ప్లాన్ డాట్‌లే మనం మాసుకుంటే కేవలం 1,724 కోట్లు ఉన్నాయి· దాదాపు 9 వేల కోట్లు బీయింగ్ స్పెంటు ఆన్ ది డాట్స్‌నెడ్ బడ్జెట్ అధ్యక్షా· సేల్ టాక్సెస్ చూస్తే, 1982-83 చూస్తే 808 కోట్లు మాత్రమే· కాని, బడ్జెట్ ఎస్టిమేట్స్ 1990-91 చూస్తే 2,988 కోట్లు ఉన్నది· అంటే, మూడున్నర రెట్లు మన ఇన్‌కమ్ పెరిగినప్పటికి ఏమి చేయలేని పరిస్థితి ఉన్నది· ఇప్పుడు డు డూట్ చూస్తే 1974-75లో కేవలం 920 కోట్లు మాత్రమే· ఇప్పుడు బడ్జెట్ ఎస్టిమేట్‌లో చూస్తే మన డేట్ 1991-92లో 7156 కోట్లు ఉన్నది· ఏవిధంగా ముందుకు పోతుంది? బడ్జెట్ ఎలొకేషన్స్‌లో 1991-92 యీ బడ్జెట డాక్యుమెంట్సు తయారు చేశారు· అధికారుల మీద పడేశారు· అందరికి అడిగి ఇచ్చేది కాదు· క్యాబినేట్‌లో కోఆపరేషన్ లేదు· ఏ విధంగా బడ్జెట్ రూపొందించుకుంటున్నామనే ఆలోచన లేదు· బడ్జెట్ పేపర్లో చదివాము· బడ్జెట్ పేపర్లు మంత్రులకు ఇస్తే, ఒక చేత్తో ఇచ్చి ఇంకో చేత్తో లాక్కు పోయారని మంత్రులు అంటున్నారు· మేము నిమిత్త మాత్రులం· పూర్తిగా చదవ కుండానే లాక్కుపోయారు అంటే, బడ్జెట్ తయారు చేసే బ్యూరో క్రాట్స్‌కు మంత్రులతోగాని, ప్రణాళికా విధానంతోగాని, ఎన్నికల్లో వచ్చిన వ్యక్తులతో సంబంధం లేదు· ప్రజలకు అనుగుణంగా లేదు· వారి ఇష్టం వచ్చినట్లు చేశారు· దానికి సంతోషరెడ్డిగారు తప్పక పెత్తెంటు చేయాలి· 1991కి బడ్జెట్ తయారు చేసేప్పుడు 7వ ప్లాన్, 1991, 8వ ప్లాను ఇంకా ప్రారంభం కాలేదు· కేంద్రప్రభుత్వం తయారుచేయలేదు· మీ యొక్క గ్రౌండ్‌లెన్సు ఎట్లా, యీ ఆరిక సంవత్సరంలో మీరు కేంద్రానికి మీరు ప్రతిపాదించినటువంటి

ప్రణాళికలో వెనుదిరుగు ఉండకుండా ఉండడానికి కేంద్రప్రభుత్వం మీకుయిచ్చిన గ్రాంట్లెన్ను ఏమిటి; ఆ గ్రాంట్లెన్స్ ఆధారంగా, మీరు యీ బడ్జెట్‌ను ప్రిపేర్ చేశారా – ఆ విషయం మెన్షన్ చేయలేదు. అది లేకపోతే, అర్థం లేదు. కనీసం బడ్జెట్ డాక్యుమెంటులో యీ విషయం గురించి మెన్షన్ చేయలేదని మనవి చేస్తున్నాను దీనివల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పాలసీలలోగాని, మనం చేపట్టిన కార్యక్రమాలలోగాని కో ఆర్డినేషన్ దెబ్బతింటుందని మనవి చేస్తున్నాను. మన ప్లాన్ ఔట్‌లే 1990-91లో 1450 కోట్లు ఉంది. ఇప్పుడేమో 1724 కోట్లు. ఈ ఫైనాన్స్ షాక్ తరువాత, మిగతా మనకున్న స్కోప్స్‌నిక్ నష్టాలు చూస్తే యీ బడ్జెట్‌లో ముఖ్యంగా ఇరిగేషన్ చూస్తే, 346 45 కోట్లు క్షేటాయించారు. ఈ ఇరిగేషన్‌కు కేటాయించి, ఒక్క యీ కరెంటు ఇయర్‌లో ఇరిగేషన్ పొటెన్షియల్ ఎక్కువగా చేస్తామని, 55 లక్షల 390 వేల హెక్టార్లకు ఇరిగేషన్ చేస్తామని క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఏ విధంగా మీరు చేస్తారు? ఇరిగేషన డెవలప్ అయితే Economy can be regeneraed and it can be deployed for other Sections. ఎక్కువ ప్రాజెక్టులను నీర్మించినంత మాత్రాన కాదు, కెనాల్స్ త్వ్వాలి, అప్పుడు గాని ఇరిగేషన్ పొటెన్షియల్ కాదు. మీరు బడ్జెట్ డాక్యుమెంటులో చెప్పడం తప్పని మనవి చేస్తున్నాను. శ్రీరామసాగర్ ప్రాజెక్టులో వాస్తవానికి 16 లక్షల హెక్టార్లు ఇరిగేషన్ చేయాలి. కాని లక్షా 50 వేలకే క్రియేట్ చేశాము. కెనాల్స్ త్వ్వాలి సబ్ కెనాల్స్ త్వ్వాలి, ఫీల్డ్ ఛానెల్స్ త్వ్వాలి. చివరి పొలాలకు నీరు అందించినానాడు ఇరిగేషన్ పొటెన్షియల్ ఏర్పడుతుంది అప్పుడే బూస్ట్ అప్ చేసినట్లు. ఇది వాస్తవంగా లేదని మనవి చేస్తున్నాను. ఇండస్ట్రియల్ పాలసి చాలా-లిబరలైజ్ చేశారు. నిరుద్యోగ సమస్య తీరాలన్నా, ఎకనమిక్ డెవలప్‌మెంటు కావాలన్నా ఇది చక్కటి అవకాశమే. ఒక వైపు మొత్తం భారత దేశాన్ని యావత్ ప్రపంచ దేశాలకు మనం తాకట్టు పెట్టబడ్డాం. అయినప్పటికీ రాష్ట్రం తలమకుంటే అవకాశాలను ఉపయోగించుకునే అవకాశం ఉన్నది కాబట్టి, యీ బడ్జెట్‌లో కోఆర్డినేషన్ లేదు. గ్రాంట్లెన్ను లేవు. ఇండస్ట్రియల్ పాలసీని ఆధారంగా చెసుకుని రాష్ట్రంలో యీ పరిశ్రమలను అభివృద్ధిచేసుకోవడానికి మేరు ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేయాలి. దాని గురించి మెన్షన్ చేయలేదు ఏవిధంగా ఉత్పత్తి చేస్తున్నామో చెప్పలేదు. రెవిన్యూ- 1982-83 నుంచి 1991-92 వరకు The share of Central Taxes and duties has fallen from 73.40 per cent. దీనివల్ల కేంద్రంనుంచి మనకు రావలసిన 12.40 వాటాను తీసుకోవడంలో విఫలంఅయిందని స్పష్టంగా ఉన్నది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో మ ఉన్నపాలసీతో చూస్తే గణనీయంగా ఉన్నది. డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండివర్ రెవెన్యూ దాని పర్సెంటేజ్ చూస్తే అది పడిపోయింది. 1989 నుంచి చూసినట్లయితే-ఇది పడిపోయింది – 1989-90, 1991-92వరకు చూస్తే, 73.67 నుంచి 70.31వరకు తగ్గిపోయిందని మనవి చేస్తున్నాను. ఈ ఎక్స్‌పెండివర్, కెపామిటి ఎక్స్‌పెండివరును మేట్‌కావడానికి కష్టం అవుతుందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా పవర్ సెక్టార్‌లో 1991-92లో 419 కోట్లు ఇది ఇన్‌క్లూడ్‌చేశారు. అందులో ఆర్ఇసి ఎలక్ట్రిసిటీ వారికి రు. 149 కోట్లుకూడా ఉన్నది. మీరు దానిమీద ఆధారపడ్డారు. ఎలక్ట్రిసిటీ బడ్జెట్, మిగతా కొన్నిసంస్థలబడ్జెట్ ఆధారంగా ఇందులో కలిపివెప్పారు. ఇకపోతే, ఎనర్జీ-నాన్ కన్వెన్షనల్ మెథడ్స్‌ను ఏవిధంగా ఉపయోగించాలి? సోలార్‌ఎనర్జి ఉన్నది. ఈ ప్రోగ్రామ్స్‌ను ఆలోచించాలి కేవలం 40 లక్షలను మాత్రమే దీనికి క్షేటాయించారు. సోలార్‌ఎనర్జీని టాప్‌చేయడానికి కేవలం 6.50 లక్షలు మాత్రమే కేటాయించడంజరిగింది. అంతేకాకుండా, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌కు ఎనర్జీ ఇవ్వడానికి, స్మాల్ ఎంటర్‌ప్రెన్యూయర్స్‌ను ఎంకరేజ్ చేయడానికి ఈ ప్రోవిజన్ 345 లక్షలు 1991-92కు కూడా కంటిన్యూ చేయబడుతుంది. గతంలో ఓటి ఆన్ ఎకౌంట్‌లో ఎంత

పెట్టారో దానినే కంటిన్యూచేస్తున్నారు. ఎ.పి.స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు షేర్ క్యాపిటల్ కంట్రిబ్యూషన్ రు.617.10 లక్షలుమాత్రమే. స్మాల్ అండ్ మీడియంస్కేల్ ఇండస్ట్రీలను ఎంకరేజ్ చేయడానికి ఎటువంటి అవకాశంలేదని మనవిచేస్తున్నాను. కేర్‌తశేషులు రాజీవ్ గాంధీగారు చాలాసందర్భాలలో 21వ శతాబ్దంలోకి పోతున్నామని చెప్పారు. కానీ కేవలం మనం రు.1 కోటి కంటే ఎక్కువమొత్తం ఎ పి.ఎలక్ట్రానిక్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కేటాయించాము. ఫెర్టిలైజర్స్ గురించి ఇందులో మెన్షన్ చేయలేదు. ఫెర్టిలైజర్స్‌ద్వారా దాదాపు రు.100 కోట్లకుపైగా రాష్ట్రానికి తాంగంమీద భారంపడింది. దాని ప్రత్యామ్నాయ వర్యలు ఏమీతీసుకోలేదు. ఎక్సైచెకర్‌మీద ఎంతభారం పడుతుంది? పెంచినధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించినాకూడా, బడ్జెట్‌ప్రకారం ఇచ్చిన రాయితీలను ఇవ్వకపోగా, సన్నకారు, చిన్నకారు రైతులనుకూడా పెంచినధరలకే కొనాలని, వారిమీద భారంమోపారు.

టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయానికివస్తే, 1991-92లో ప్రోవిజన్ రు.637.1 లక్ష మాత్రమే ఉంది. ఇందులో వరల్డ్‌బ్యాంక్ అసిస్టెన్స్‌క్రింద రు.325 లక్షలుంది. మిగతా రు.312 లక్షలు మాత్రమే ఈ టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు పెట్టారు.

వైద్యశాఖ:- వైద్యవిధాన పరిషత్‌అనీ, హెల్త్ యూనివర్సిటీ, డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఇంకాచాలా ఉన్నాయి. వీటికి కేటాయింపులు లేవు. కనీసం ఉస్మానియా హాస్పిటల్‌లోకానీ, మిగతారాష్ట్రంలోని హాస్పిటల్స్‌లోకానీ కనీస్తం మార్చురీలు సక్రమంగా లేవు. చనిపోయిన తరువాత ఏడవడం కాదు. మార్చురీస్తుండి తీసుకెల్లడానికి బాధపడుతున్నారు. మురికికూపాలుగా ఉన్నాయి. అటువంటివి ఎయిర్‌కండిషన్ చెయ్యడం, పందులు, కుక్కలు శవాలను పీక్కుతినకుండా కొంతబడ్జెటును కేటాయించాలని చాలాసార్లు చెప్పాము దేనికీ సరిపోకుండా కేటాయించారు. నామినల్ బడ్జెట్.

భారతదేశంలో ఆయుర్వేదం, యునానీ, హోమియోవైద్యాన్ని ఎంకరేజ్ చెయ్యాలి. పెరుగుతున్న మందుల కల్తీవల్ల వీటిని ఎంకరేజ్ చెయ్యాలి. వీటిగురించి మెన్షన్‌లేదు. ఈ బడ్జెటులో రాష్ట్రంలో ఉన్నటువంటి హరిజనులు, గిరిజనులు, పేదవర్గాల వారికి ఉపాధి కల్పించి, సెల్ఫ్‌రిలయెంట్ చేసే ఆలోచన లేదు. హరిజనసేవా సంస్థద్వారా భూమినికొని, ఇన్ని కోట్ల కేటాయిస్తున్నాము. ఇన్ని ఇళ్లు కడుతున్నాము. రాష్ట్రంలోగల హరిజనులకి, నిరుపేదలకీ, భూమిని ఇస్తున్నాము ఇన్ని కేటాయింపులున్నాయని చెప్పలేదు. స్పష్టమత లేదు. అప్పులు ఉన్నాయి. కనుకనే మెన్షన్ చెయ్యలేదు ఈ రాష్ట్రంలో 98 లక్షలమంది రైతు కూలీలున్నారు. లక్షలాదిమంది రైతుకూలీల పరిశ్రమని ఎట్లా ఉపయోగిస్తారు? వారికి ఎటువంటి పనీ కల్పించకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థమీద అసహ్యం కలిగేట్లు చేస్తే మంచిది కాదు. భారతదేశంలో మహాత్మాగాంధీగారు ప్రబోధించిన విషయాలు ఇవి. సింగరేణి కాలరీస్‌లో జర్మనీనుంచి తెచ్చిన టెక్నాలజీ ఉంది. ప్రపంచ బ్యాంకులు మనకు 51 శాతం రాయితీలు కల్పించారు కనుక పెద్దపెద్ద ఇండస్ట్రీలు పెడుతున్నారు. పెద్దపెద్ద మెషినరీస్ ఇంపోర్ట్ చేసుకుంటున్నారు. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీలు భారతదేశంలో ఇన్‌డిజనస్ ఇండస్ట్రీ లని చెప్పవలసివుంది. ఇవి సర్వనాశనం అయ్యే పరిస్థితి ఉంది. మనవద్ద గల కోట్లాది మందిప్రజలు శ్రమను ఉపయోగిస్తే ఎన్నో కుంటలు, చెరువులు, చెక్‌డ్యాంలు కట్టవచ్చు. లక్షల ఎవరాల భూమిని అదనంగా సాగు చేయవచ్చును ఆ ఆలోచనే లేదు.

మండలాలున్నాయి. ఇప్పటికే వాటిలో బెంచీలు, కుర్చీలు లేవు. పందుకుంటున్నారు. నిధులు లేవు. మండల సమావేశాలకు పోవాలంటే అసహ్యంగా ఉంది. సిట్టింగ్ ఫీజు ఎందుకు తీసుకోవాలి అనిపిస్తుంది. పనిపాటా లేని కుండలాలుగా చేస్తున్నారు. చెరువులకు కుండలాలుగా మిగిలిపోతున్నాయి తప్ప ఏమీలేదు. చెక్‌డ్యాంలు, తెరుమలు కట్టడానికి డబ్బుకేటాయిస్తే, గ్రామీణ ఉపాధి కల్పనాపథకానికి రూపకల్పనచేసి, చట్టాన్ని తెచ్చి, రాష్ట్రంలో బలవంతంగా అమలుచేసి, మండలాలక్తు నిధులుఇస్తే, ఎన్నో నిర్మాణాత్మక కార్య క్రమాలు చేసుకునే అవకాశం ఉంది. లేకపోలేదు అటువంటి ఉపాధి కల్పన లేదు చదు

అంటే ప్రపంచబ్యాంకుమీద ఆధారపడే అవసరం లేదు· వ్యాపారస్థులమీదా లేదా ఇంకెవరి మీదనో ఆధారపడే పరిస్థితిలేదు· భారతదేశంలో కోట్లాదిమంది పేదప్రజల భుజస్కంధాలలో బొక్కసం ఉంది వారే సెల్ఫ్‌అల్మారాస్· కానీ వారిని మనం ఉపయోగించుకోవడం లేదు· ఆ రకమైన కార్యక్రమాలులేవు· వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ఇందులో మెన్షన్ లేదు·

వీవర్స్ ఉన్నారు· చేపలు పట్టేవారున్నారు· నేత, గీత కార్మికులున్నారు· వారి ఉపాధి గురించి చెప్పలేదు· గృహనిర్మాణం గురించి చెప్పలేదు· గ్రామాలలో పాఠశాలల గురించి చెప్పాలంటే మారుమూల ప్రాంతాలకు టీచర్‌పోవాలంటే కంటిన్‌జెన్సీ ఫండ్సులేవు కనుక డస్టర్, చాక్‌పీస్ కొనుక్కునిపోవాలి· ఎట్లాగూ కుర్చీ చెట్టుక్రిందే ఉంటుంది· చెట్టుక్రింద బడులు నడుస్తున్నాయి· కనీసం చాక్‌పీస్, డస్టర్ కొనుక్కోవడానికికూడా నిధులు లేవు· చాలాసార్లు చెప్పాము· గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇచ్చి, పాఠశాలల స్థాయినీ పెంచడానికి సెక్రటేరియట్ కోట్లరూపాయలు బాకీపడింది· 7వ తరగతి చదివేపిల్లవాడికి, 7వ తరగతి ఫెయిల్ అయిన టీచర్ .చదువుచెబుతాడు గతంలో రామారావుగారున్నప్పుడు చెప్పాము ఇప్పుడూ చెప్పాము· ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌నుంచి గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కి చెందిన ఫైల్స్ క్లియర్‌చేసి, భావిభారత పౌరుల విద్యావకాశాలు గురించి ఆలోచించే పరిస్థితి లేకపోతే ఎట్లా? ఎప్పటికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇస్తారు? ఎన్ని పాఠశాలలు అప్‌గ్రేడ్ చేస్తారు· ఎంతమందికి ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ క్రియేట్ చేస్తారు అనే అంశం లేదు· ఒక అవగాహన లేదు·

హ్యాబిటెక్డ్ వాటర్ సప్లయి గురించి ఒక్కమాట చెప్పలేదు· గ్రామాలలో ముఖ్యంగా కావలసింది టీచర్ మరియు వాటర్· ఈ పథకాలు ఎట్లా తీసుకుంటారు? రాష్ట్రప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయలు స్కీమ్స్ తీసుకున్నారు· తెలుగుదేశం ప్రభుత్వం ఉండగా, అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రామారావుగారు మమ్మలిని పిలిచి, సమావేశం పెట్టారు· కాంప్రిహెన్సివ్ వాటర్ సప్లయి స్కీములు ఆంధ్రప్రదేశ్‌లో కావాలి· ప్రకాశం జిల్లా, దర్శిలో ఒక నెదర్‌లాండ్స్ స్కీము ఒకటి అద్భుతమైనది ఉంది· ఆ విధంగా కేంద్రప్రభుత్వం నుంచి కాంప్రిహెన్సివ్ వాటర్ సప్లయి స్కీములు తీసుకుంటే, మారుమూల ప్రాంతాలకు కూడా మంచినీరు ఇచ్చే అవకాశం ఉంటుంది· దీనికి నిధులు బడ్జెటులో కేటాయిస్తారా? వాస్తవంగా చెప్పాలంటే బడ్జెటు ప్రసంగం పోయిన మంత్రిగారు, ఇప్పుడు మంత్రిగారూ, రాబోయే మంత్రిగారు కూడా ప్రతీసారి అదే స్టేట్‌మెంట్ ఇస్తారు· హ్యాబిటెక్డ్ వాటర్ స్కీముకు దేనికన్నా ఫౌండేషన్ వేసి ఉంటే, దానినే ఈ బడ్జెట ప్రొవిజన్‌లో కూడా చదివి వినిపిస్తారు· ఇప్పుడు కేటాయించిన బడ్జెటులో ప్రొవిజన్ కనీసం ఒక్క రీజియన్‌లో భాగంలోకి రాదు· అంత తక్కువ·

మన రాష్ట్రంలో మరొక బాధాకరమైన విషయం ఒకటి ఉంది· మంత్రులకు తెలియకుండా, ముఖ్యమంత్రిగారికి తెలియకుండా సంబంధిత అధికారులు – పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఒక నిర్ణయాన్ని తీసుకున్నారు· గ్రామాలలో ఎక్కడయితే రక్షిత మంచినీటి పథకాలు ప్రారంభించారో వాటికే నిధులు ఇస్తాము, తప్ప ప్రారంభించని వాటికి ఇవ్వము అన్నారు దీనిలో మంత్రుల ఇంటర్‌ఫియరెన్స్ లేదు· ఏ మంత్రి ఎప్పుడుంటారో తెలియదు· అధికారులకు నమ్మకం లేదు కనుక ఇటువంటి దౌర్భాగ్యమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు· గ్రామాలలో ఓవర్‌హెడ్ ట్యాంకులకు పైప్‌లైన్స్‌లేవు· బావిలేదు· ఒక ప్లాన్‌లేదు· బడ్జెట్ కేటాయింపులు లేవు· కేంద్రం నుంచికూడా తీసుకునే అవకాశం లేదు దీని గురించి బడ్జెటులో చెప్పలేదు·

పట్టాదారు పాస్‌బుక్స్ విషయం ఎప్పుడు ఇస్తారో చెప్పలేదు· గ్రామాధికారుల వ్యవస్థ ఎట్లా పునర్నిర్మాణం చేస్తారో చెప్పలేదు గ్రామాలలో ఈ వ్యవస్థ స్థంభించి

పోయింది· వ్యవసాయదారుడికి తన భూమి ఎక్కడుందో, పహాని పత్రిక తీసుకోవాలంటే, తీసుకొనే అవకాశం లేదు· పట్టాదారు పాస్‌బుక్స్ ఇచ్చే అవకాశం లేదు·

పనిపిల్లల సంక్షేమం గురించి లేదు· నిరుద్యోగం, కార్మికులు, కర్షకులు, వీరెవరి గురించీ లేదు· గిరిజనులు పథకాల గురించి మెన్షన్ చెయ్యలేదు· శాంతిభద్రతల గురించి లేదు అభివృద్ధి లేదు· సామాజిక న్యాయం లేదు· ఇందులో ఏమీ లేదు· ఇవేమీ లేక పోయినా, ఉన్న డబ్బుని ఏ విధంగా సక్రమంగా ఉపయోగించి రాష్ట్రప్రజల కనీస అవసరాలను తీర్చాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉండాలి· ఈ రోజు ఉదయం చాలా బాధగా మాట్లాడుకున్నాము· మన బడ్జెటులో ప్రతిపాదించిన డబ్బు సక్రమంగా ఉపయోగపడాలి అన్నా, అధికారులు సక్రమంగా కార్యక్రమాలు అమలుచేయాలన్నా పటిష్టమైన ప్రభుత్వం ఉండడం అవసరం· మరి మనకు ఉన్నటువంటి ప్రభుత్వం పటిష్టమైనదా? ఇదివరకు గల అసమ్మతి రాగాలతో పాటు క్రొత్తరాగం ఒకటి వచ్చింది· గౌరవ సభ్యులు శ్రీ వివేకానందరెడ్డి రిజైన్ చేశారు· వారు రిజైన్ చేస్తే క్రొత్త అసమ్మతి మొదలయింది· రాజశేఖరరెడ్డిగారు నీలబడతారట· వారు ముఖ్యమంత్రి అవుతారట· ఈ అభిప్రాయం ప్రజలలో ఉంది· కామన్‌సెన్స్ అంతే· అయితే వారు రిజైన్ చేస్తే, వీరికి టికెట్ ఇస్తారా లేదా అనేది ఒకటి వుంది టికెట్ ఇస్తే, గెలిచిన తరువాత ఎవరు ముఖ్యమంత్రి అనేది ఒకటి ఉంది·

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎస్· రాజకుమారి:- అది మా పార్టీ విషయం·

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- పార్టీ విషయం కనుక ఏమయినా చేస్తాము అంటే ప్రజలు ఊరుకోవడానికి సిద్ధంగా లేరు· ప్రజాస్వామ్య పద్ధతులలో చెయ్యమనండి· ఈ ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు ఊడిపోతుందో అనే అభిప్రాయం మంత్రులకే కాదు అధికారులకు కూడా కలిగింది· ప్రజలకు కలిగింది· కాబట్టి అధికారులు మంత్రుల మాట వినడం లేదు· కార్యక్రమాలలో అవగాహన లేదు· వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే సోధమత అధికారులలో లేదు· ఈ మంత్రి ఎప్పటివరకూ ఉంటారో, అసలు ఉంటారో ఉండరో అనే భావన కలిగింది· మొన్ననే ఎక్స్‌పాన్షన్ చేశారు· కానీ, నార్మల్‌ప్రకారం పదవ వంతు కాకుండా ఇంక్రీజ్ చేశారు· ఎందుకంటే అసమ్మతి పోచడానికి· అధ్యక్షా, ఒక్క విషయం తమ దృష్టికి తెస్తాను· చెన్నారెడ్డిగారి లాంటివారు ఈ ప్రభుత్వాన్ని అవినీతి ప్రభుత్వం అన్నారు· ఈ భారతదేశంలో ఇంతకంటే వేరే ప్రమాణం లేదు· చెన్నారెడ్డిగారే ఈ ప్రభుత్వాన్ని అవినీతి ప్రభుత్వం అన్నారు·

మంత్రులు తిడుతున్నారు· రాజశేఖరరెడ్డిగారు అంటారు· జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండడానికి వీలులేదని· మా సోదరి కుతూహలమ్మగారిని గురించి చెప్పాలని లేదు కానీ ఆమె భర్తగారు ఆమెని మంత్రిగా ఉండడానికి వీలులేదని అంటున్నారు· ఇదెక్కడి సంగతి? ఇదెక్కడి విషయం? ఇదేమి ప్రభుత్వం? మీరు ఏమి చర్య తీసుకుంటున్నారు? She is my Minister still today. I respect her. ప్రెస్-కాన్ఫరెన్సు పెడితే ఈమె అంటుంది కాంగ్రెసు వాళ్లే అయనకు మంచి డిన్నర్ ఇచ్చేసారు· ఆయనతో సేటిమెంటు ఇప్పించారు అంటుంది ఆయనమీద ఏమీ యాక్షన్ లేదు· ఎవరిమీద నమ్మకం ఉంటుంది? అధికారులు మీ మాట ఎక్కడ వింటారు? అధ్యక్షా, డిన్నర్ డిప్లమసీస్ - ఎవరు

ఎప్పుడు ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు నాకు అనుమానం ఏమంటే – రాజకుమారిగారు కాంగ్రెస్ సోదర సభ్యులకు బడ్జెటు గురించి మంచిగా మాట్లాడమని, మెచ్చుకుంటూ మాట్లాడమని కానీ చెప్పడానికి వారు భయపడుతున్నారు ఆ విధంగా చెబితే బడ్జెటుకు వ్యతిరేకంగా మాట్లాడినా మాట్లాడే పరిస్థితి ఉంది కాబట్టి అతి జాగ్రత్త వహించి వారు ఒకరికో ఇద్దరికో మాత్రం చెబుతున్నారు. ఎవరికీ ఉత్సాహం కూడా రావడం లేదు. అవకాశం తీసుకుని ఒక్క వేటు వేయాలన్న పరిస్థితులున్నాయి. ఇది మీ పార్టీ వ్యవహారం కావచ్చు. మొత్తం అన్ని పార్టీలోనూ వ్యతిరేకత ఉండవచ్చు. కానీ ఇది ప్రజలయొక్క సమస్య ప్రజల డబ్బును మీ దగ్గర పెట్టుకున్నారు. దేనిని సక్రమంగా ఖర్చు చేయలేనటువంటి పరిస్థితి ఉంది.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:– మొత్తం టెన్ అంతా అపోజిషన్ వాళ్లే తీసుకుంటున్నారు. అసలు మాకు టెన్ ఎప్పుడు వచ్చింది, మాట్లాడడానికి, 3 రోజులు చంద్రబాబునాయుడుగారు మాట్లాడారు. ఇప్పుడు విద్యాసాగరరావుగారు మాట్లాడుతున్నారు మంచి మాటలు చెప్పడానికి కూడా మాకు అవకాశం ఇవ్వడం లేదు కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ సైడు నుంచి 10 పేర్లు ఉన్నాయి. బహుశా ఇద్దరి, ముగ్గురికంటే ఎక్కువ ఛాన్సు రాకపోవచ్చని నాకూ భయంగా ఉంది.

Sri Ch. Vidyasagara Rao:– Sir, you please give opportunity to Smt. N. Rajakumari. She is anxious to speak on.

Mr. Deputy Speaker:– They are not anxious. You need not bother. They will speak later. You please resume your seat.

శ్రీ కె. రోశయ్య:– రాజకుమారిగారి పట్ల విద్యాసాగరరావుగారికి చాలా సానుభూతి ఉంది. పాపం విద్యాసాగరరావుగారికి ధన్యవాదాలు. అయితే ఆవిడ చాలా సమర్థురాలండీ అవసరం అయితే ఇక్కడి వాళ్లను సర్దుబాటు చేయడమే కాక అటు వాళ్లను కూడా సర్దుబాటు చేయగలదనటంలో ఎటువంటి అనుమానం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– కంటిన్యూ చేయండి. లీవ్ ఇట్ దేర్

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:– ప్రయత్నించి చూడమనండి. ఆమెగారిని.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– లీవ్ ఇట్ దేర్.

(అంతరాయం)

శ్రీ కె విద్యాధరరావు.– రోశయ్యగారికి కూడా ఉపయోగపడుతుంది. ఆ ప్రయత్నం ఇండిపెండెన్సు రోజున బాగానే తెలిసింది.

శ్రీ కె. రోశయ్య:– 300 రోజులూ మీరు చేసింది అదే మీ జీవితకాలం అంతా జాతీయపతాకాన్ని అగౌరవపరచడమే తప్ప రెండవది తెలియని మీరు వేదాంతం చెబితే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:- రోశయ్యగారేమీ తెలియజేయనక్కరలేదు. వారిని కూడా ఇండిపెండెన్సు రోజున అమెగారు ఇన్‌ఫ్లుయన్స్ చేయగలిగారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇటీజ్ ఓన్లీ ఏ జోక్. సీరియస్‌గా తీసుకునే ప్రస్తావన లేదు. తప్పు ఏమీ లేదు.

శ్రీ కె. రోశయ్య:- ప్రెస్ స్టేట్‌మెంటు వచ్చినప్పుడు మేము క్లారిఫికేషన్ ఇచ్చాము.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- అధ్యక్షా, వారు మాటి మాటికీ ఆ ప్రస్తావన తీసుకు వస్తే నేను ఒక్కటే మనవి చేస్తాను. రెండు సంవత్సరాల నుంచీ కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉంది. చెన్నారెడ్డిగారు గానీ, జనార్ధనరెడ్డిగారు గానీ, వందన స్వీకారం చేస్తుంటే ఫ్లాశ్‌వరయినా వచ్చారా? వారికి గౌరవం ఉందా? ఎర్రకోటపైన తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని అన్నారు. వారికి దాని గురించి తెలుసా?

(అంతరాయం)

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:- క్లారిఫికేషన్ సర్.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఎలా చేయడం లేదు. మీరు కంటిన్యూ చేయండి. రోశయ్యగారు గానీ, విద్యాసాగరరావుగారు గానీ జోక్‌గా అన్నారు. దానిని సీరియస్‌గా తీసుకోనక్కర లేదు. వదిలేయండి.

శ్రీ కె. విద్యాధరరావు.- ఎర్రకోటమీద జెండా ఎగుర వేస్తున్న పార్టీలోని వారినే సి.ఎం.గారు ఇప్పుడు ప్రక్కన కూర్చోపెట్టుకున్నారు. మరి దానికేమంటారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏభలయిండ. You need not take it seriously.

Sri P. Ramachandra Reddy:- Once in a way joke is better but not always.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:- అసమ్మతి దానిలో మాకు సంబంధం లేదు. వారు సి ఎల్.పి మీటింగులో డిస్కస్ చేసుకుంటారు. ఎవరి వ్యక్తిగతం వారిది. కానీ అసమ్మతి యొక్క ప్రభావం....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారు జోకర్‌గా మాట్లాడగలరూ, ఎమోషన్‌లోకి దించగలరు. విమర్శలు కాకుండా కాస్త జోక్‌లోకి దిగవండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- వారు మంచి లాయరూ, పండితుడూ. డెఫిసిట్ ఫైనాన్స్ మీద ఏమయినా మాట్లాడతారని నేను ఆశించాను. వారు మా డెఫిషియన్సీమీద మాట్లాడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫైనాన్సు డెఫిషియన్సీకి ఇంకా రాలేదు. ఇక వస్తారు.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:- డెఫిసిట్ ఫైనాన్సుమీద నేను మాట్లాడుతున్నాను. ఎంతుల్లను తగ్గించమని అంటున్నాను ఇటీజ్ వన్ ఆఫ్ ది ఫ్యాక్టర్స్. కేవలం మీ పార్టీలో

ఉన్న అసమ్మతిని తుడిచి పరచడానికి – మీరు నారమ్స్ ఏవయితే రూపొందించారో, కమిటీ రూపొందించారో దానికి భిన్నంగా 10 పర్సెంట్ కన్నా మించింది· ఇచ్చిన మంత్రులకు పాపం రూము లేదు· అడ్రెసు లేదు· మేము ఎన్నోసార్లు కొత్త మంత్రులకు ధన్యవాదాలు చెబుదామని, కలుసుకుందామని, టెలిఫోన్ చేస్తే టెలిఫోన్ లేదు టెలిఫోన్ ఆపరేటర్స్ కూడా ఈ మంత్రులకు టెలిఫోన్ ఇవ్వలేదనీ, రూము ఎలాట్ చేయలేదనీ కావాలంటే రోశయ్యగారికి కనెక్షను ఇస్తామనీ వారిని అడిగి తెలుసుకోండనీ అంటున్నారు· ఎందుకంటే రోశయ్యగారి రూము సెంటర్ అయిపోయింది· ఇటువంటి మంత్రులకు ఇచ్చారు· మళ్లీ వారు హోమ్ ఇచ్చారు· మళ్లీ భవిష్యత్తులో అసెంబ్లీ కార్యక్రమాలయిన తరువాత ఎక్స్‌పాన్షన్ ఉంటుందని వారు చెప్పారు· అసమ్మతి కార్యక్రమాల వల్ల పటిష్టమయిన ప్రభుత్వం కాదు కాబట్టి ఈనాడు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఉన్నటువంటి బడ్జెటును సక్రమంగా ఖర్చుపెట్టి డెఫిసిట్ పూరించడానికి అవకాశం లేదు· సమర్థత లేదు· దానిని తెలుసుకోండని మనవి చేస్తున్నాను·

ఇకపోతే ఈ శాసనసభలో సభ్యుల సెక్యూరిటీ గురించి మాట్లాడుకున్నాము ఫ్యాక్షన్స్ చాలా విపరీతంగా పెరిగిపోయినవి· తెలుగుదేశం, కాంగ్రెసు అని కాదు అన్ని చోట్లా ఫ్యాక్షన్స్ పెరిగిపోతున్నాయి· మన శాసనసభ్యుల సెక్యూరిటీ కోసం మనం మాట్లాడుతున్నాము· కానీ ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో ఉన్న ప్రజల శాంతిభద్రతల పరి రక్షణ కోసం మాట్లాడే అవకాశం చాలా తక్కువగా కలుగుతోంది శాసన సభలో· శాసనసభలో జరిగిన చర్చలను కూడా చూస్తే కేవలం కాంగ్రెసు ఫ్యాక్షన్స్· తెలుగుదేశం ఫ్యాక్షన్· సుదీర్ఘమయిన పోరాటాలు హత్యలూ, దోపిడీలు తప్ప దీనిని అరికట్టవలసిన అవసరం బడ్జెటు పరంగా ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను·

ఏ రాజకీయ పార్టీ కానీ ఇటువంటి క్యారెక్టర్స్ ఉన్న లెజిస్లేటర్స్‌ను కానీ పార్టీ కార్యకర్తలను కానీ మొదలే అడ్డుకుని, ఉన్నత పదవులు ఇవ్వకుండా వాళ్లకు రాకుండా, శాసనసభ్యులు కాకుండా, మంత్రులు కాకుండా జరుగవలసిన అవసరం అన్ని రాజకీయ పార్టీల మీద ఉంది· ఈనాడు కేవలం రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు కానీ, సింపతైజర్స్ కానీ 5 శాతం ఉంటారు· మిగతా 95 శాతం రాజకీయానికి సంబంధంలేని వారు ఉంటారు ఈ వచ్చిన ప్రభుత్వం ఏ బాగు చేస్తుందో అని చూస్తుంటారు తప్ప కేవలం మనం క్విట్ చేసుకునే శాంతిభద్రతల పెన్న చర్చలూ, మన స్వార్థంచు చేసుకునే చర్చలూ చూడరు· ఇకముందు రాజకీయ పార్టీలను అలోచించమని మనవి చేస్తున్నాను

ఇకపోతే అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ అన్నది ప్రధానమయిన విషయం· రుస్తుంజీ రిపోర్టు తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు వచ్చింది· అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ మీద రుస్తుంజీ, అడ్వకేటుగారు పెద్ద పుస్తకం వ్రాసి లక్షల ఖీజు తీసుకుని వెళ్లారు· కానీ అయన ఏమీ చెప్పలేదు· దాని తరువాత మళ్లీ ఆలోచన లేదు ఎన్·టి·రామారావుగారు ఒకసారి ఆలోచన చేసారు· మీరు వచ్చిన తరువాత ఆలోచించండి· ఒక హెలు, ఒక పేపరు ఒక జిల్లాలో ఒక వ్యక్తి ఇస్తే అది సెక్రటేరియట్‌కు వచ్చేసరికి ఇంత పెద్ద బండిల్ అయిపోతుంది మంత్రులు మారినా, ప్రభుత్వం మారినా అతీగతీ లేదు· అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ అన్నది మనం తీసుకు రాకపోతే పరిపాలనా వ్యవస్థ స్తంభించి పోయే ప్రమాదం ఉంది అతి సామాన్యునికి ప్రభుత్వం రీచ్ అయ్యే పరిస్థితి లేదు

అంతేకాదు ఏ ప్రభుత్వం వచ్చినా, ఏ మంత్రి వచ్చినా అధికారులకు ట్రాన్స్‌ఫర్స్ వుంటాయి· ఐ·ఎ·ఎస్· అధికారి, ఐ·పి·ఎస్· అధికారులు ఎవరు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి వున్నది· ప్రతి గ్రామంలో, ప్రతి నియోజక వర్గంలో వున్న దౌర్భాగ్య పరిస్థితి ఏమిటంటే ఎం·ఆర్·ఓ· ట్రాన్స్‌ఫర్ అయితే ఇన్ని వేలని, డాక్టర్ ట్రాన్స్‌ఫర్ అయితే ఇన్ని వేలనీ, సబ్ ఇన్‌స్పెక్టర్ ట్రాన్స్‌ఫర్ అయితే ఇన్ని వేలని ధర కడుతున్నారు· ఎక్సయిజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ట్రాన్స్‌ఫర్‌కు కొంచెము ధర ఎక్కువ ఉన్నది· క్యాబినేట్‌లో కూర్చుని ట్రాన్స్‌ఫర్స్ ఏ విధంగా చేయాలనే దానిమీద ఒక రూల్‌ను రూపొందించాలి· ట్రాన్స్‌ఫర్స్ విషయంలో ప్రభుత్వం యొక్క ఇంటర్‌వీన్స్ ఎక్కువ వుండదనే భావనను అభివృద్ధి చేసుకొని, ఒక సమావేశాన్ని ఏర్పరచుకొని ఒక రూల్‌ను ఎవాల్వ్ చేయాలని మనవి చేస్తున్నాను· గౌరవ రామచంద్రారెడ్డిగారు అన్నట్లు ఇది డెఫిసిట్ బడ్జెట్· అపినేతి కార్యకలాపాలను ఆపవలసిన అవసరం ఎంతయినా వున్నది· ప్రభుత్వ జి·ఓ·ల ద్వారా మెమోలద్వారా అవినీతికి పాల్పడి కోట్లాది రూపాయలు స్వాహా చేస్తూవుంటే మరి ఈనాడు ఇది డిఫిసిట్ బడ్జెట్ కాదా అని అడుగుతున్నాను· బడ్జెట్‌ను సరిగా ఖర్చు పెట్టుకోలేని పరిస్థితి ఉన్నది· అసలు ప్రజాస్వామ్యం మీదనే అసహ్యం కలిగించే విధంగా ఈ ప్రభుత్వంలో వున్న మంత్రులు పాల్పడుతున్నారు· చాలా విషయాలు ఇదివరకే చెప్పడం జరిగింది·

గతంలో సిమెంటు అవకతవకల మీద హౌస్ కమిటీ వేయడం జరిగింది· రోశయ్యగారి మీద నేను హౌస్ కమిటీలో ఎలాంటి అపవాదు వేయలేదు· అది నేను ఇక్కడ తీసుకురాను· ఏ విధంగా కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయనే అంశాన్ని మనవిచేస్తున్నాను· ఎ·సి· సిమెంట్స్‌వారు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డుకు రు·4 కోట్లు బాకీపడ్డారు· ఈ బాకీతీర్చాలని కోర్టు నిర్ణయించింది· ఈ సిమెంట్ కంపెనీవాళ్లు బాకీ తీర్చకుండా లోయర్ కోర్టునుంచి సుప్రీంకోర్టుకు వెళ్లింది· సుప్రీంకోర్టుకు పోయినప్పటికీ కూడా సుప్రీంకోర్టు స్పష్టంగా రు·4 కోట్లు ప్రభుత్వానికి కట్టమని చెబుతున్నది· అంతేగాకుండా ఈ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూట్‌లో ఇంటర్‌ఫియర్ అయిన బి·ఇ·ఎఫ్·ఆర్·లో కూడా స్పష్టంగా ఈ నిధులు కెటాయించినారు· ఆ ఫ్యాక్టరీవాళ్లు కట్టవలసిన అవసరంలేదు· స్పెషల్‌గా దీనిని ఇయర్‌మార్క్ చేసినారు· కాబట్టి రు·4 కోట్లు చెల్లించాలని సుప్రీంకోర్టు అన్నప్పటికి కూడా మన ముఖ్యమంత్రిగారు ఇన్‌స్టాల్‌మెంట్ బేసిస్‌మీద కట్టవచ్చునే అభిప్రాయం వెలిబుచ్చారు· మరి వారికి ఏమి వచ్చిందో? ఈ లిటిగేషన్‌లో ఎన్ని లక్షల రూపాయలు ఖర్చు అయింది? ప్రభుత్వ ఎలక్ట్రిసిటీ బోర్డువారు సుప్రీంకోర్టు వరకు వెళ్లినారు· గెలిచారు· గెలిచినా కూడా మన ముఖ్యమంత్రిగారి చేతిలో ఓడిపోయారు· దీనివలన లక్ష రూపాయలు స్వాహా చేసినట్లు కనపడుతున్నది· నేను స్పెషల్‌గా మెన్షన్ చేస్తున్నాను·

పంచాయతీరాజ్ వ్యవస్థలో కొండల్‌రావు చీఫ్ ఇంజనీర్ వున్నారు· ఆయనంటే మాకుకూడా చాలా గౌరవం ఉండినది· ఈ పంచాయతీ రాజ్ వాళ్లు జి·ఓ·లు తీసి వందలాది మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లను అప్పాయింట్ చేసినారు· ఇవాళ గుంటూరు నుంచి నాకు రెండు ఉత్తరాలు వచ్చాయి· అవి పంచాయతీ రాజ్ మంత్రిగారికి ఇస్తాను· వాళ్లు బాధను వ్యక్తం చేస్తూ మేము ఆత్మహత్య చేసుకుంటాము· ఎంప్లాయ్‌మెంట్ కాల్‌లెటర్ లేకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించకుండా వర్క్ ఇన్‌స్పెక్టరును, ఇంజనీర్స్‌ను అప్పాయింట్ చేసినారని చెబుతున్నాను· ఈ విషయం మంత్రిగారికి తెలుసు· పాపం మంత్రిగారు నిస్సహాయంగా వుండవచ్చు· ఆ జి·ఓ·లను కాన్సిల్ చేస్తే ఆ వచ్చిన ఉద్యోగస్థులంతా సంబంధిత అధికారులకు,

రాజకీయ నాయకులకు డబ్బులు ఇచ్చి వచ్చినారు కాబట్టి వీళ్లను ఏ విధంగా పదవినుంచి తొలగించాలనే భావన వారికి కలగవచ్చు· రెండు, మూడు సార్లు చెప్పాము· ప్రత్యేకంగా ఉత్తరాలు వ్రాసినాము· పత్రికలద్వారా చెప్పాము· విద్యార్థుల దగ్గర లక్షలాది రూపాయలు స్వాహాచేసి కొంతమందికి ఉద్యోగాలు ఇచ్చినారు· సీనియారిటీ వుండి, యోగ్యులుగా వున్న వారికి ఉద్యోగం ఇవ్వకుండా అవినీతికి పాల్పడుతున్న పంచాయతీ రాజ్ ఆ డి·ఓ·ను స్కాష్ చేయాలి· ఆ డి·ఓ·ను తీసివేయడమే గాకుండా సంబంధిత అధికారులు ఎంత పెద్ద వారయినా నిర్దాక్షిణ్యంగా శిక్షించాలి· దానికి సంబంధించిన అధికారులను సస్పెండ్ చేయాలని మనవి చేస్తున్నాను· దీనికి పంచాయతీ రాజ్ మంత్రిగారు జవాబు చెప్పాలి· ఎంతమందిని అప్పాయింట్ చేసినారో చెప్పాలి· డెల్టా ప్రాంతమైన రాజమండ్రి పరిసరాలలో దాదాపు 350 పనులు ప్రపంచ బ్యాంక్ సహాయంతో తీసుకొని అక్కడవున్న ఇంజనీర్స్ 50 శాతం ఎక్సెస్‌గా ఎస్టిమేషన్ వేసినారు· వర్క్స్ ఎగ్జిక్యూట్‌కాకముందే డబ్బులు కాజేశారు· కాజేసిన వారి పేరు అద్భుతరావు· పేరు మాత్రం చాలా విచిత్రంగా ఉన్నది· అద్భుతరావు కాబట్టి అద్భుతాన్ని సృష్టించారు· ఇంటిరిమ్ రిపోర్టు కూడా వచ్చింది· వర్క్ డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదు· అధికార పార్టీకి సంబంధించిన లోకల్ శాసనసభ్యులకు, మంత్రులకు సంబంధం ఉన్నది· ఇన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం అయినట్లు పేపర్లో కూడా వచ్చింది· ఒకసారి నేను అక్కడకు వెళ్లినప్పుడు సంబంధిత ఇంజనీర్లు అక్కడ కూర్చున్నారు· విచారణ చేస్తున్నారు· రిపోర్టులు తీసుకున్నారు కానీ డబ్బులు చెల్లించేది చెల్లించినారు· ఇది ఒక బార్‌గెయిన్‌గా అయిపోయింది· ప్రభుత్వం బలహీనంగా వున్నది కాబట్టి ఎం·ఎల్·ఎ·లను ముఖ్యమంత్రిని బ్లాక్‌మెయిల్ చేసి ఈ అవినీతి కార్యక్రమాన్ని విశృంఖలంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారు· దానికి అదుపు లేదు· వర్క్స్ అన్నిటిమీద సంతోష్‌రెడ్డిగారు రిపోర్టు ఇస్తే రామచంద్రారెడ్డిగారు అన్నట్లు లోటు బడ్జెట్ వుండదు·

సభా కార్యక్రమము

Mr. Deputy Speaker:- For the purpose of information of the House I would like to make a small announcement to the House. It appears that in the morning during heated discussions Mr. Ramachandra Reddy, the Hon'ble Minister for Major Industries, seems to have uttered the words *** with reference to opposition member. He feels that this is slip of tongue and wants to withdraw it. Therefore, it need not be taken into consideration. If it is there on record I am deleting it from the record. The Press also may take note of it.

1991-92 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణ చర్చ

శ్రీ సిపాచ్ విద్యాసాగరరావు:- ఈ అవినీతి కుంభకోణాలలో ఈ ప్రభుత్వంలో ఎవ్వరయినా మంత్రిగారు కానీ, అధికారులు కానీ, ఎ·సి·బి· వాళ్లు కానీ మందలించే పరిస్థితి లేదు· కాబట్టి ప్రతి చిన్న ఆఫీసరు కూడా అవినీతికి పాల్పడుతున్నారు· పాపం ఇన్ని రోజులు సక్రమంగా ఒక క్రమశిక్షణాయుతమైన జీవితం గడిపిన అధికారి కూడా అందరు తిన్నారు కాబట్టి మనం కూడా తిందామనే అనుకుంటున్నాము ఎన్ టి·రామారావుగారి దగ్గర సెక్రటరీగా ఉన్న ఐ ఎ·ఎస్ ఆఫీసర్ సంజీవరెడ్డిగారు సెటిల్‌మెంట్ ఇచ్చారు సర్వే సెటిల్‌మెంట్ కమీషనర్‌గా వున్నప్పుడు రెవిన్యూ డిపార్ట్‌మెంటులో ఒక పవర్ ఉండినది సప్లిమెంటరీ సెత్వారీ యిచ్చడానికి రెవిన్యూ డిపార్ట్‌మెంట్ దగ్గర అధికారాలు వుంటే వాటిని కమీషనర్ ఆఫ్

సర్వే సెటిల్‌మెంట్‌కు డెలిగేట్ చేసినారు· దాదాపు వంద ఎకరాలు From today onwards it is referred to as private land. గవర్నమెంట్ ల్యాండు అన్నారు· సర్వే సెటిల్‌మెంట్ ఎర్రర్ వున్నా రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యంవల్ల, ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల వందలాది ఎకరాలు ఈ హైదరాబాద్ చుట్టుపక్కల సప్లిమెంటరీ సెత్వారి ఇచ్చి కోట్లాది రూపాయలు ఈ రోజు కాజేస్తున్నారు· ప్రింన్స్ మొకరంజా ఆస్తులన్నీ జప్తు చేయబడ్డాయి· అయన ఇన్‌కంటాక్స్ కానీ, సేల్స్‌టాక్స్ కానీ ఇలా ఎన్నో టాక్స్‌లు కట్టాలి· అవన్నీ గవర్నమెంట్ అటాచ్‌మెంట్ వున్నప్పటికి ఎవరికి పడితే వారికి అమ్ముకుంటున్నారు· వాల్లు హోటల్‌లో బసచేసి అమ్ముకుంటున్నారయ్యా అని రంగారెడ్డిజిల్లా కలెక్టర్‌కు చెప్పాము· ఇంకా ఎంతోమందికి చెప్పాము· ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు· ఈనాడు ఇక్కడున్న కమీషనర్ భాస్కరరావుగారు ప్రింన్స్ మొకరంజా హైదాబాద్‌లో దిగుతే గార్డ్ ఆఫ్ ఆనర్ ఇవ్వడానికి వెడతారు· కమీషనర్ అలా వెళ్లడం ఇన్‌సల్ట్ కాదా? యాంటీ నేషనలిస్ట్, స్మగ్లర్‌ను మన కమీషనర్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి గార్డ్ ఆఫ్ ఆనర్ ఇచ్చి తీసుకువస్తారా? ఈయన వీరాన్‌ప్యాలెస్‌లో వుండి ఏమీ చెబుతే అది చేసే పరిస్థితి వున్నది· కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు అమ్ముతున్నారు· సంతోష్‌రెడ్డిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంత వున్నదో ఈ ఆస్తుల విలువ అంత వున్నది· చర్య తీసుకోవాలి·

స్పెషల్ ట్రిబ్యునల్ కాన్సిట్యూట్ చేసి ల్యాండుగ్రాబింగ్‌ను ఆపు చేస్తామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు· అయ్యా వారికి నేను మనవి చేసేది ఇందులో పెద్ద అవినీతి వున్నది· ఓంకార్‌గారు కంప్లెయింట్ చేసినటున్ల, ల్యాండ్ గ్రాబ్ ట్రిబ్యునల్ వచ్చిన తరువాత వందలాది ఎకరాలు, కోట్ల ఆస్తిని ప్రభుత్వం గుంజుకున్నది· మళ్లీ చెన్నారెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరువాత ట్రిబ్యునల్ మనకు వ్యతిరేకంగా పోతుంది· మన వ్యక్తులకు కూడా ఆస్తులు వున్నాయనే ఉద్దేశ్యంతో ట్రిబ్యునల్‌కు జడ్జిని అప్పాయింట్ చేయడం లేదు· ఇది ఎంత అవినీతో, ఎంత నీచాతి నీచమైన పనో అర్థం చేసుకోవాలి· ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ట్రిబ్యునల్‌ను కాన్సిట్యూట్ చేయవలసిన పని లేదు· జడ్జిని అప్పాయింట్ చేయకపోవడానికి గల కారణం ఏమిటి? పోస్ట్ ఎందుకు వెకేట్‌గా వున్నది· అది తెలుసుకోకుండా జనార్ధనరెడ్డిగారు ఏదో స్టేట్‌మెంట్ ఇచ్చారు· ఈ ల్యాండ్ గ్రాబింగ్‌లో అందరికి సంబంధం వున్నది· అందుచేత చర్యలు తీసుకోవడం లేదు· Without permission several posh buildings were constructed. ఈ జి·వోలో ఏమున్నదో అర్థం కావడం లేదు· అధికారులు ఏ డిపార్ట్‌మెంట్‌లో పడితే ఆ డిపార్ట్‌మెంటులో ఎంత దొరికితే అంత తిందామనే ఆలోచన ఉంది· ఒక చిన్న ఇన్‌స్టెన్స్ చెబుతాను· ఒక వ్యాపారస్థుడు స్వీట్ వ్యాపారం చేసేవాడు· పాఠశాలలు ఓపెన్ అయినాయి కాబట్టి విద్యార్థులు స్వీట్ క్రొంటారు· బాగా లాభాలు వస్తాయి అనే ఉద్దేశ్యంతో, ఆ రాత్రి అంతా కష్టపడి స్వీట్ తయారు చేశాడు· తెల్లవారిన తరువాత అవన్నీ తీసుకొని స్కూలు దగ్గరకు వెళ్లాడు· ఇంటర్‌వెల్‌లో పిల్లలు స్వీట్ కొనుక్కోవడం మొదలు పెట్టారు· చాలా సంతోషంగా ఆయన స్వీట్స్ ఇస్తున్నాడు· పిల్లల సంఖ్య ఎక్కువ అయింది· కొంతమంది పిల్లలు డబ్బులు యివ్వకుండానే స్వీట్స్ తింటం మొదలుపెట్టారు· ఇంకొంచెం సేపటికి డబ్బులు యివ్వకుండా స్వీట్స్ తినే పిల్లలసంఖ్య ఎక్కువ అయిపోయింది· మొత్తం స్వీట్స్ అయిపోయే ప్రమాదం కనిపించింది· అప్పుడు ఆయన కూడా తినడం మొదలుపెట్టాడు· ఎందుకంటే కనీసం తను తిన్నవయినా దక్కుతాయనే ఉద్దేశ్యంతో· మన అవినీతి పరిస్థితి ఈ విధంగా వుంది· బలహీన

ప్రభుత్వం అవినీతికి ఆస్కారం కల్పిస్తుంది కాబట్టి, అధికారులు కూడా ఈ విధంగా తయారవుతున్నారు· జి·వో నెం· 210 ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారి జీ·వో· వుంది· గ్రీన్ ప్రకారం ప్రయివేటు ల్యాండ్‌లో కూడా చెట్లను నరకడానికి అవకాశం ఉండదు· అయితే వి· శంకరరెడ్డి అనే రాజమండ్రికి చెందినవ్యక్తికి 500 ఎకరాల చెట్లు కొట్టుకోడానికి పర్మిషన్ ఇచ్చారు· G.O. 210 was challenged. The High Court upheld the contention of the Forest Department and even the Supreme Court upheld. Again, G.O. 185 was issued. సుప్రీంకోర్టుకు కూడా అప్పయి చేసినప్పటికీ కోర్టుతీర్పుకు భిన్నంగా ఆ జి·వో· ప్రకారం 500 ఎకరాలు చెట్లు కొట్టుకోడానికి ఆర్డర్ యిచ్చారు·

అధ్యక్షా, ఇదే కాదు· మన కాసు (పాన్‌లలో ఉపయోగించేది) తయారు చేయడానికి బ్లేబల్స్ కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలలో ఐ·టి·డి·ఏ· క్రింద బ్లేబల్స్ తయారు చేస్తారు· దీనిని సంద్రాచెట్లు నుండి తయారు చేస్తారు· వీటికి కూడా స్కాండల్ తయారయింది· రాజస్థాన్ స్టేట్‌నుండి కొంతమంది కంట్రాక్టర్లు వచ్చి ఇది మాకు ఇవ్వండి అంటే మంత్రిగారు నాకు అభ్యంతరం లేదని అంగీకరించడం జరిగింది· బహుశా మంత్రిగారికి కూడా తెలియకుండా వుండవచ్చు· డిపార్ట్‌మెంట్‌వారు వారియొక్క అలసత్వాన్ని చూసుకొని బ్లేబల్ వాళ్ల నోటమన్ను కొట్టి వాళ్ల అన్నం తీసుకొని రాజస్థాన్ వాల్లకు కంట్రాక్ట్ యివ్వడానికి సిద్ధంగా వున్నారు· అందులో లక్షల రూపాయల కుంభకోణం వుంది·

ఎన్నికలు జరిగిన సందర్భంలో ఎక్సయిజ్ కమీషనర్‌గారు 7·5·91న ఒక మెమో యిస్యూ చేయడం జరిగింది· ఎన్నికల నేరానికి ప్రభుత్వం పాల్పడ్డది కాబట్టి గెలిచిన మా బాల్‌రెడ్డి ఓడిపోయారు· ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివలన ఓడిపోయే పరిస్థితి ఏర్పడింది· 7·5·91 మెమో ప్రకారం 7,50,000 లీటర్ల సారాయి విశాఖపట్నం నుండి తెక్కలి, శ్రీకాకుళం, ఏలూరు, నర్సాపూర్, భీమవరం మొదలయిన ప్రదేశాలకు పంపించడం జరిగింది· ఈ నిర్ణయానికి ఫలితంగా ఒక కోటి రూపాయలు రాష్ట్రప్రభుత్వానికి నష్టం వచ్చింది· ఇప్పుడు ఎక్సయిజ్ కమీషనర్ ఆర్డర్ అంటున్నారు ప్రభుత్వం· ఒక ఆర్డర్ యివ్వడం వలన మన వనరు పోతున్నది· మన పొరబాటుద్వారా మనం ఎన్ని కోట్ల రూపాయలు నష్టపోతున్నాము· విశాఖపట్నం నుండి ఆరక్‌ను వేరే ప్రాంతాలకు మార్పించారు·

ఈ గ్యాన్నెట్ లీక్‌లో అసలు ముఖ్యమంత్రిగారి కొడుకు వున్నారు· ఆయన కోడుకు, ఆయనకు స్వాతంత్ర్యం ఉండడం సహజం· కానీ 500 ఎకరాలు ప్రకాశం జిల్లాలో ఎన్·టి·రామారావుగారు ఆయన వున్నంతవరకు అది ఎవరికీ లీజ్‌కు యివ్వలేదు· దానిమీద కలెక్టరుకు ఒక ఫైల్ సర్కులేట్ చేసి తిరిగి దానిని రీసర్కులేట్ చేసి ఇంకో జీ·వో· ఇస్యూచేసి చెట్లువున్న ప్రాంతాన్ని చెట్లు లేవనిచెప్పి 500 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది· కోట్లాది రూపాయల విలువయిన సంపద లంచాలు తీసుకొని చేశారు ఒక గ్యాన్నెట్ లీజే కాదు· స్మాల్ ఇండస్ట్రీస్‌లో కూడ ఇదేవిధంగా జరిగింది· సిమెంట్ ఇండస్ట్రీస్ రిలాక్స్‌చేసి వాలాలను ఇండస్ట్రీకి యివ్వడం జరిగింది· ఇందులో రైతులు చాలా నష్టపడ్డారు· లక్షల రూపాయలు లంచం తిన్నారు· దీనివలన కోట్ల రూపాయల రెవిన్యూ నష్టం

ప్రస్తిగ్గిద్ది ఈ కుంభకోణాలలో కేవలం చెట్లు, గుట్టలు, పుట్టలు మాత్రమే కాదు· దుమ్ము, ధూళిమీద కూడా ఉంది· ఇసుక కాంట్రాక్ట్ మీద క్రూడా ఇది వుంది·

ఇక రీఇన్స్టేట్‌మెంట్ గురించి చెప్పాలంటే, కరప్టెడ్ అఫీషియల్స్‌ను రీఇన్స్టేట్ చేయవద్దని చెన్నారెడ్డిగారి బ్లేమ్‌లో ఒక తీర్మానం పెట్టాము· హైకోర్టు, సుప్రీంకోర్టులో ఈ అధికారులు అవినీతి అధికారులు అని చెప్పిన తరువాత కూడా డబ్బులు తీసుకొని రీఇన్స్టేట్ చేయడం భారతదేశ అవినీతి చరిత్రలో చేరిపోయింది· అటువంటి చెన్నారెడ్డిగారు ఈ ప్రభుత్వాన్ని అవినీతి ప్రభుత్వం అంటున్నారు· ఆయన కూడా వినిగిపోయారు· గండర గండడు జనార్ధనరెడ్డిగారు అని చెన్నారెడ్డిగారు అని అంటే పరిస్థితి ఆలోచించండి·

ప్రధానమంత్రి రాష్ట్రానికి వస్తే రాష్ట్రప్రభుత్వ డబ్బు దుర్వినియోగం చేశారు· ఎన్నో పేపర్లలో ప్రకటనలు యిచ్చారు· ఎవరి సొమ్ము లక్షల వెలువ రూపాయలు ఖర్చుపెట్టి ప్రకటనలు యిచ్చారు· శ్రీ రాజీవ్‌గాంధీగారు వస్తే సందర్శించితే అభ్యంతరం లేదు· లక్షలాది రూపాయలు మీ పార్టీధనం నుండి ఖర్చుపెట్టండి· మన ప్రధానమంత్రి శ్రీ పి·వి· నరసింహారావుగారికి వంగర జన్మస్థలం అయితే, అక్కడ ఒక అనిశ్చిత పరిస్థితి క్రియేట్ చేశారు· సీలింగ్‌చట్టం పి·వి· నరసింహారావుగారి గ్రామంలో లేదు· అక్కడి ప్రజలు అనుకుంటున్నారు మాగ్రామంలో పి·వి· నరసింహారావుడారు ఎందుకు పుట్టారా అని అనే విధంగా వర్యలు తీసుకుంటున్నారు· అసమ్మతి వేటునుండి పి·వి·గారిని తప్పించడానికి ఈ పనులు చేశారు· పి·వి· సీతారామారావు పి·వి· నరసింహారావుగారి బ్రదర్·Only to appease the Prime Minister and to defend the Chief Minister, Sri P.V. Seetharama Rao was.....

Mr. Deputy Speaker:- You are taking the name of the Prime Minister. Making allegations directly or indirectly....

(Interruption)

Sri Ch. Vidyasagara Rao:- Sri P.V. Narasimha Rao is our beloved Prime Minister. I am not alleging anythingg again him. Sri P.V. Seetharama Rao is a dismissed employee and he is the brother of the Prime Minister of our country.

(Interruptions)

Sri A.Subhas Chandra Bose:- (Bhimavaram):- Point of Order, Sir. He is making an allegation against a person who is not in the House and who cannot defend himself. I object to taking the name of our Prime Minister....

Sri Ch. Vidyasagara Rao:- I am not alleging anything. It is not against the Prime Minister. Sri P.V. Seetharama Rao is a dismissed employee. It is in the record.

Sri A. Subhas Chandra Bose:- No Sir. He cannot talk.... He cannot allege against...

(Interruptions)

Sri Ch. Vidyasagara Rao:- Anyway he cannot become the Minister.

(Interruptions)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ఇది పి·వి· సీతారామారావుగారు డిస్‌మిస్ అయిన ఎంప్లాయీ గురించి మాట్లాడుతున్నాను· ఆయనను రీ ఇన్‌స్టేట్ చేశారు· I am telling the facts. వారు పురావస్తు పరిశోధనశాఖ, తారీనాకాలో పనిచేస్తారు· కావాలంటే ఎంక్వయిరీ చేయించండి· ఎందుకు ఈ విధంగా చేశారు? ఎ·సి·బి· కేసులో తీర్పుచెప్పినా, 2, 3 సంవత్సరాలకు ఆయన రిట్మెరవుతారు కాబట్టి అపాయింట్ చేయవలసిన అవసరం లేదని చెబుతున్నారు· ఇన్నోసెంట్ ఆఫీసర్సును అపాయింట్ చేయడం లేదు· అధ్యక్షా, ఒక్క మాట, మీకు అవినీతి కార్యక్రమాలు చెప్తాను· మీ మనస్సు కూడా వికలం అయివుండవచ్చు· ప్రభుత్వం ఈ విధంగా ఉంది·

ఇకపోతే కమర్షియల్ డిపార్ట్‌మెంట్ వారి జి·వో నెం· 376 వుంది· దీనివలన దాదాపు 150 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి భారంపడే ప్రమాదం ఉంది ఈ జి·వో· ఎన్·టి·రామారావుగారు ముఖ్యమంత్రిగా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వానికి ఏవిధంగా ఆదాయం తీసుకురావాలో ఆవిధంగా చక్కటి ఆలోచన చేశారు· 12 అప్పుడు ఒక చట్టాన్ని తీసుకువచ్చారు· ఆ చట్టం ఏమంటే - 1983లో ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్స్‌టాక్స్ యాక్ట్ ఇప్ 1951కు అమెండుమెంటు తీసుకొని వచ్చారు· The Amendment was made on 8.7.1983. ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ అనే బాటిల్స్‌లో వున్నటువంటి మధ్యంపైన, బాటిల్స్‌ను గాని, బాటిల్ ప్యాకేజెస్‌ను గాని బిరడాలను గాని ఉపయోగిస్తే, సేల్స్‌టాక్స్ ఎక్కువ అవుతుందనే ఉద్దేశముతో ఆ సవరణ తెచ్చారు దాని తరువాత 83 నుండి ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నది· ఈ ఆదాయం వస్తూ వుంటే యిబ్బంది ఏమిటీ? నాకు అర్థం కావడం లేదు· ఎవరు కూడ డిమాండు చేయలేదు· కర్షకులు గాని, కార్మికులు గాని, విద్యార్థులు గాని ఎవరు గాని డిమాండు చేయలేదు· అయ్యో, వ్యాపారస్థులు నష్టపడుతున్నారు ఏమి అవుతుందో ఏమోనని గాని లేకపోతే ప్రభుత్వం వారు అక్రమంగా ఆదాయాన్ని అర్థిస్తున్నారు· మీరు అవినీతికి పాల్పడుతున్నారని ఎవరూ చెప్పలేదు· గౌరవనీయ ఒంగోలు యం·పి· *** గారికి సహాయం చేయడానికే యీ జి·ఓ·ను యిస్తూ చేశారు· Only to help his colleague M.P.Sri M. Subbarami Reddy. ఆ జి·ఓ·ను తీసుకువచ్చి - ఆ బాటిల్స్, ప్యాకేజెస్, కార్క్‌ను బట్టి ఏదైనా టాక్స్ వేయబడుతుందో ఆ టాక్స్‌ను తిరిగి వసూలు చేయాలని - 123 ఎంటీ ఉంది···

శ్రీ సి·వి· శేషారెడ్డి (సర్వేపల్లి):- అధ్యక్షా, ఇక్కడ మాగుంట సుబ్బరామిరెడ్డిగార పేరు తీసుకురావడం ఏమిటీ?

*** Expunged as ordered by the chair.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– తీసుకువస్తే ఏమి? వీరందరు స్వర్గములో వుండే వారా? మనందరం కలిసి వుండేవార్తమే· వీరి నివాసాలు స్వర్గంలో లేవు· మనతో వున్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– యం·పి· అనండి· Name is deleted. ఆ పేరును తొలగిస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– దానికి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ యిచ్చారు· దాదాపు 150 కోట్లు వసూలు చేసినటువంటి డబ్బు ప్రభుత్వం దగ్గరవుంది· ప్రభుత్వం దగ్గర నుండి మళ్లీ వ్యాపారస్థులు తిరిగి పొందవచ్చు· ఎవరు తిరిగి తీసుకోవాలి వ్యాపారులు, డీలర్స్ పోయినారు· That was already consumer by the masses. It is only to benefit his henchmen. దాని కొరకు యీ జి·ఓ· తీశారు· ఆ జి·ఓ· గురించి పదిసార్లు చెప్పాము· పేపర్లలో వచ్చింది· ఒక్కసారి సమాధానం లేదు· అంటే మేరు ఎన్ని చేసినా, మీకు ఏమి చెప్పినా , మేము అవమానంగా భావించము, మేము పనులు చేస్తూ పోతున్నామంటే మేము కూడ ఎంతవరకు అని చెప్పాలి? ఈ జి·ఓ· యిచ్చిన రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ను స్కాప్ చేయమంటే చేయలేదు· దాని గురించి ఎంతోమందితో మాట్లాడాము· నాకు యింకొక బాధాకరమైనటువంటి విషయం ఏమంటే యీ జి·ఓ· వల్ల 150 కోట్ల రూపాయలను మళ్లీ వ్యాపారస్థులు వసూలు చేసుకుంటే ఎక్సయిజు మంత్రి బాపిరాజుగారికి సంపెంగనూనె కూడ సరిపోదు· ఆ డిపార్ట్మెంటులో నుండి 150 కోట్ల డబ్బు పోతే – ఎంతమంది స్పందించినా, కాంగ్రెస్ నాయకులుగాని, మంత్రులుగాని అసమ్మతిని గురించి మాట్లాడుతున్నారు గాని దీని గురించి అడగడం లేదు· ఈ జి·ఓ· వచ్చినప్పటినుండి మేము అన్ని పార్టీలవారము బయట పెడుతున్నాము· ఇది అన్యాయం, మీరు చెప్పండి, వారు క్లెయిమ్ చేస్తారు అంటే Our Chief Minister is not prepared to talk with the leaders of the opposition. He is prepared to talk with the Dealers. He convened a meeting with the Dealers. నాయనలారా, ఇప్పుడు క్లెయిమ్ చేయకండి, అపోజిషన్ పార్టీలవారు దీనిగురించి తీస్తున్నారు· మీరు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ క్లెయిమ్ చేయకండి, ఇప్పటినుండి ఎగ్జంప్షన్ చాలు అని నోటీసులు, మెమోలు ఇస్తున్నారు· ఇంత నీచాతినీచానికి పాల్పడుతున్నారు· వీరు రిక్వెస్ట్ చేస్తున్నారు· అయినా వారు క్లెయిమ్ చేస్తున్నారు· కొంత సద్దుమణగనీయండి అని He is talking with the Dealers. దానిని గురించి ఎందుకు మాట్లాడడం లేదని అడుగుతున్నాను· నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యపద్ధతిలో ప్రభుత్వం నడుపుకోవాలి· ప్రజాస్వామ్యములో ప్రజలకు నమ్మకం ఉండే విధంగా చేయాలంటే ఏ కాంగ్రెస్ పార్టీవారు అయినా ఎవర్నేనా యీ జి·ఓ·ను ఖచ్చితంగా తీసివేయాలని అడుగ వలసిన అవసరం ఎంతైనా ఉంది· అందరు స్పందించారు కాని – ప్రతివారికి అక్షింతలు వేస్తారు మన గజ్జల మల్లారెడ్డిగారు – ప్రతి రాజకీయ నాయకుడికి అక్షింతలు వేసే *** ఒక గజ్జె కూడ ఘల్లుమన లేదు – దానికి కారణం ఏమిటో నాకు అర్థం కావడం లేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆయన ఎవరో మనమెందుకు విమర్శించడం, వదులెండి· The Government is here.

*** Expunged as ordered by the chair.

శ్రీ సివోచ్· విద్యాసాగరరావు:– ఇవి అన్ని జి·ఓ·లు మెమోలు యిచ్చి అవినీత్ కార్యక్రమాలన్నింటికి పాల్పడి, మేము బడ్జెటును చక్కగా పంచుతాము· మేము కార్యక్రమాలు చేపడుతాము, యీ లోటును పూర్తి చేస్తాము అని చెప్పేటటువంటి మానసిక ధైర్యము ఏముంది మీకు అని అడుగుతున్నాను· మీకు చెప్పడానికి హృదయం ఎక్కడ ఉంది· ప్రజల ముందు, మేము నీతిపరులము, అవినీతి కార్యక్రమాలకు పాల్పడడము లేదని చెప్పుకునే టటువంటి అవకాశం – నాతోటి కాంగ్రెస్ శాసనసభ్యులు, యువకులు ఎంతోమంది వచ్చారు· పాపం వారికి కూడ – లేదని మనవి చేస్తున్నాను· ఇన్ని పాపాలు చేసి జనార్ధనరెడ్డిగారు పుష్కరాలకు వెళ్ళినారు· వారి కాన్స్ సర్టిఫికెటు డిస్ప్యూట్‌లో వుంది· దానిలోకి పోవడం లేదు· క్రిష్టియన్ అయినా ముస్లిం అయినా మాకు అభ్యంతరం లేదు· ఒక సంస్కృతి గాని ఒక మతం అనే దానిలో మాకు నమ్మకం లేదు· ఏడ్నెనా జనార్ధనరెడ్డిగారు గోదావరిలో మునిగినప్పుడు వారు, యీ పాపాలు అన్ని పోయినవి అని అనుకున్నారు కాని అన్ని అక్కడే వున్నవి· చెట్లమీద ఎక్కి కూర్చున్నవి· జనార్ధనరెడ్డిగారు బయటకు వచ్చిన వెంటనే మళ్ళీ ఆ పాపాలు అన్ని వారి మీదనే ఉన్నవి

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్ రాజకుమారి:– పాపలు ఏమిటి అధ్యక్షా····

శ్రీ సివోచ్· విద్యాసాగరరావు:– పాప ప్రక్షాళన కాలేదు· మళ్ళీ ఆ చెట్లమీద వుండిన పాపాలు అన్ని వచ్చి వారిమీదనే ఉన్నవి· మళ్ళీ వారి వెంటనే వచ్చినవని మనవి చేస్తున్నాను·

ఇక శాంతిభద్రతల పరిరక్షణ మనము చేసుకోకపోతే ఎటువంటి కార్యక్రమాలను కూడ మనము చేసుకోలేము· శాంతిభద్రతల విషయములో చెన్నారెడ్డిగారు త్రిముఖవ్యూహం అన్నారు నక్సల్లెట్టు సమస్య గురించి· ఆ త్రిముఖ వ్యూహాన్నే మళ్ళీ మన హోం మినిష్టరుగారు చెబుతున్నారు· అసలు ఎ·కె· 47 ఇంతవరకు మేము ఏదీ కూడ రికవర్ చేయలేదని మంత్రిగారు నిర్మొహమ్మాటంగా ఏమీ తెలియని సమాచారం ఇచ్చారు· ఎ·కె 47 అనే వాటిని మన పోలీసువారు ఎంతోమంది రికవర్‌చేశారు నక్సల్లెట్ల నుండి· పోలీసుల యొక్క అసమర్థత అనడం లేదు· వారిలో మంచి వుంటుంది· చెడు వుంటుంది· కాని ప్రభుత్వం పోలీసు వ్యవస్థను సరిగా వుపయోగించుకోలేని దుస్థితి వుంది అప్పుడు తెలుగుదేశము ప్రభుత్వం వున్నప్పుడు కూడ చాలామంది అన్నారు పోలీసు డిపార్ట్‌మెంట్‌కు చెందినవారు – మాకు ఏ ప్రభుత్వం వచ్చినా మమ్ములను సర్కారు గూండాలుగా ఉపయోగించుకుంటున్నారని ప్రభుత్వం యొక్క యింటర్‌ఫియరెన్స్ వుంది ఇందులో అనేభావన వారు వ్యక్తం చేయడం జరిగింది రంగాకేసు మొదల్నెనప్పటి నుండి ఎన్నో కేసులు జరుగుతున్నవి ఈ కేసుల్లో పోలీసుల ప్రవర్తన స్పష్టంగా కనబడుతున్నది వారిలో ఒక అసమ్మతి ఉంది· మమ్ములను ఏదో నిర్మక్ష్యం చేస్తున్నారు· యీ రాజకీయ న్యాయకులు కేవలం వారి ప్రాణంకోసం వారి కొరకు బాధపడుతున్నారు గాని మా గురించి ఆలోచించడం లేదనే భావన వారిలో వుంది వారిలో తిరుగుబాటు ధోరణి వస్తే ఎంతో ప్రమాదకరమని మనవి చేస్తున్నాను కాబట్టి ఒక ఉన్నతస్థాయి సంఘాన్ని వెంటనే రాష్ట్రప్రభుత్వం నిర్మాయించి పోలీసుల్లో వచ్చినటువంటి యీ భావనను తొలగించండి వారికి జీపులు యివ్వడమో, ఆయుధాలు యివ్వడమో, ఎక్కువ మందిని రిక్రూట్ చేయడమో చేసి వారినే అధునీకీకరణ చేసి వీరు సమర్థవంతంగా వున్నారు· శాంతిభద్రతల పరిరక్షణకు మా పోలీసు వుందని గర్వంగా చెప్పుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వము వ్యవహరించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను

J.No. 179– 2

ఇకపోతే ఎన్నో కంపెనీలు ఉన్నవి· తపోవన్ కంపెనీ అని మొన్న ఒకటి వచ్చింది· గత ఏడు సంవత్సరాల నుండి మేము చెబుతున్నాము· కోఆపరేటివ్ సొసైటీస్ యాక్టులో రిజిస్ట్రేషను యాక్టులో వున్నటువంటి కొన్ని లొపాల వల్ల కొన్ని భోగస్ సంస్థలు రిజిస్టరు అవుతున్నాయి· రిజిస్ట్రేషను అయిన తరువాత పోలీసు వారి దీవెనలతో, యిక్కడవుండే పోలీసు కమీషనరుగానీ, వారికి సంబంధించిన పోలీసు అధికారుల పోత్సాహంతో గాని వారు లక్షలు, కోట్లు వసూలు చేస్తున్నారు సామాన్య ప్రజల దగ్గరనుండి· ఒక చిన్న ఉద్యోగస్తుడు వాడి సంపాదనలో ఎక్కువ శాతము యీ కంపెనీలలో పెట్టి మోసపోయే పరిస్థితి వుంది· వారు మోసపోయిన తరువాత కోట్ల రూపాయలు ఎత్తుకొని ఆ కంపెనీవాడు పారిపోయిన తరువాత పోలీసులు వెళ్లి ఆఫీసులను సీజ్ చేస్తున్నారు అటువంటి పరిస్థితి వుంది· కాబట్టి ఒకసారి ఆలోచించి ఇటువంటి భోగస్ ఫైనాన్సింగు కంపెనీలు రాకుండా చేయడానికి ఒకసమగ్ర చట్టాన్ని రూపొందించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను·

శ్రీ కె· ప్రభాకరరావు (అమలాపురం):- అధ్యక్షా, కమీషనరు ఆఫ్ పోలీసు అని గాని లేక ఒక సుపీరియర్ ఆఫీసరు పేరు గాని ఎత్తి ఒక ఎలిగేషను వారి నెత్తిన పెడుతున్నప్పుడు అతని కన్నయివెన్స్‌తో భోగస్ కంపెనీ వచ్చిందని అనుకున్నప్పుడు ఒక స్పెసిఫిక్ యిన్‌స్టాన్స్ ఇచ్చి ఇన్‌క్వెటింగ్‌వారు స్వీకరుగారి దృష్టింకి తెచ్చి ఎలెక్ట్ చేస్తే బాగుంటుంది· కాని ఆ విధంగా గాకుండా వేగ్‌గా జనరల్‌గ్ చేసి పోలీసు ఆఫీసర్సును యిష్టం వచ్చినట్లు విమర్శ చేస్తే రేపు ఎంతవరకు పోతుందో? We are creating a precedent. విద్యాసాగరరావుగారిని తప్పు పట్టడం కాదు వారు అనుభవమున్న సీజన్డ్ పార్లమెంటేరియన్ If you want to make a specific allegation, you can make specifically you say. Say in black and white.

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, ప్రభాకరరావుగారు అర్థం చేసుకోవాలి· గత ఏడు సంవత్సరాలనుండి ఇటువంటి సంస్థల గురించి చెబుతున్నాను· తపోవన్ సంస్థ కోటి రూపాయలవరకు ఉద్యోగస్థుల నోళ్లు గొట్టి డబ్బులు ముంచివోయినారు· నేను ఒక మీటింగు కూడ పెట్టించాను· మంత్రిగారితో వారి ఛాంబరులో ఇటువంటి సంస్థల గురించి-గతములో యాక్షను తీసుకోలేదని - ఇటువంటి సందర్భాలు ఎన్నో వచ్చాయి· ఈ సభలో మాట్లాడుతూ స్వీకరుగారికి నోట్స్ కూడ వ్యాండోవరు చేయడం జరిగింది· ఇది ఒక కమీషనరుకు సంబంధించింది కాదు· వారు సువో-మోటోగా యాక్షను తీసుకోవడం లేదు· Because, taking advantage of the loop holes of the Act, several bogus companies are coming up. దీనిని కంట్రోలు చేయాలంటే మనము కూర్చుని మాట్లాడుకోవాలి అని కూర్చుని మాట్లాడడానికి నేను ప్రయత్నం చేశాను· అయినా నేను ఏమీ చేయలేను అని మంత్రిగారు అన్నారు· అశోక్‌నగర్‌లో ఒక సంస్థ వుంది· They have even deceived the A.C.B. people also. వాళ్లు ఎసిబి వారినుంచి పెన్షన్లను, పేపర్లుకు ఆర్డర్లు తీసుకొని ఎసిబి వారికి కూడా డిసీవ్ చేశారు· ఇటువంటి సంస్థలు ఉన్నాయి· వాటిమీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను· సిటీలో కమీషనరుగారు అసి ఎందుకు అంటున్నామంటే -Commissioner has to control it. ఈవెళ సినిమా గురించివచ్చింది· రేపు ఇంకేవో కార్యక్రమాలు వస్తాయి· వీరు చర్యలు తీసుకోవడంలేదు ఈనాడు రాష్ట్రవ్యాపితంగా ఉన్న వ్యవస్థను గురించి సాలా స్థంగర్భాలలోగెస్పడం జరిగింది ఈ ఫిగర్సు [illegible] శ్రీ వెంకటేశ్వరరావుగారు చెప్పారు కనుక నేను రిపీట్ చేయదలచు

కేలేదు· మర్డరున్, మానభంగాలు కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతున్నాయి· 1990లో 2,558 మర్డరున్ అయినాయి· 1991లో 1614 మర్డరున్ అయినాయి· 1990లో రేప్‌లు 576 జరిగితే 1991లో 350 అయినాయి· 1991లో డౌరీ డెత్స్ 312 అయితే 1991లో ఇంతవరకు 195 అయినాయి· హరిజనులకు సంబంధించినటువంటి అంశం మాట్లాడితే చాలా బాధాకరంగా ఉంది· 1989లో 41 మంది హరిజనులను మర్డరు చేయడం జరిగింది· 1990లో 56 మంది హరిజనులను మర్డరు చేయడం జరిగింది· అలాగే 1991 మార్చివరకు ఏడుగురు హరిజనులను మర్డరు చేయడం జరిగింది· ఇందులో ముండూరులోని హత్యలు చేరలేదు· అలాగే 1989లో 52 మంది హరిజన స్త్రీలు మానభంగాలకు గురి అయినారు· 1990లో 64 మంది హరిజన స్త్రీలు మానభంగాలకు గురి అయినారు· 1991లో మార్చి వరకు 12 మంది హరిజన స్త్రీలు మానభంగాలకు గురి అయినారు· ఈ విధంగా లెక్కలు ఉన్నాయి· నక్సల్లెటున్న సమస్య గురించి ప్రభుత్వానికి అవగాహన లేదు· దానితోబాటు హైదరాబాద్ సిటీకి వస్తే కమీషనర్ ఆఫ్ పోలీసు బాధ్యత వహించవలసినటువంటి వ్యక్తి· ఈనాడు హైదరాబాద్‌లో బార్లకు డబ్బులు తీసుకొని పర్మిషన్లు ఇస్తున్నారు· స్కూలు దగ్గర బార్ ఇస్తున్నారు, కాలేజీ దగ్గర బార్ ఇస్తున్నారు· ముఖ్యమంత్రి ఇంటిదగ్గర బార్ ఇస్తున్నారు· దేవాలయం దగ్గర బార్ ఇస్తున్నారు· బార్లు ఇచ్చి అందులో బాల్ రూం డేన్స్‌లు లేవు, క్యాబరా డేన్స్‌లు లేవు అని చెబుతూనే డబ్బులు తీసుకొని వాటిని ఎలా చేస్తున్నారు·

శ్రీమతి ఎన్· రాజకుమారి:– రామకృష్ణా స్టూడియోలోనే బార్ ఉంది·

(ఇంటరప్షన్స్)

డాక్టర్ ఎస్· వేణుగోపాలాచారి:– ముఖ్యమంత్రి కొడుకుకు లైసెన్సు ఇచ్చారు

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మీరు సమర్థిస్తున్నారా, సోదరి నన్నపనేని రాజకుమారిగారు సమర్థిస్తున్నాదా అని అడుగుతున్నాను· అటువంటివి మీరు సమర్థిస్తున్నారా? యువత చెడిపోతుంది· లక్షల రూపాయలు డబ్బు తీసుకొని మీరు బార్స్‌లో క్యాబరే డ్యాన్స్‌స్ ఎలా చేస్తున్నారు· ఎలాచేసి భరత నాట్యానికి మేము ఇస్తున్నామని ఇంటున్నారు· అంటే మీరు ఫారిన్ డ్యాన్సెస్‌ను ఎలా చేస్తున్నారు· ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్లు, ఇండియన్ మేడ్ ఫారిన్ డ్యాన్సెస్ అన్నమాట· They are under the Commissioner. కమీషనరుగారు బాధ్యులు· ఇండియన్ మేడ్ ఫారిన్ డ్యాన్సెస్ అవుతున్నాయి పిల్లలు చెడిపోతున్నారు· అక్కడ వైలెన్సు వస్తున్నది· లక్షల రూపాయలు వీరు తీసుకొంటున్నారు, కమీషనరుగారు అవినీతికి పాల్పడుతున్నారని మనవి చేస్తున్నాను· మన కాసనసభ్యులుకాని మంత్రులుకాని ఈ అవినీతి కార్యక్రమాలను ప్రక్కకు పెట్టాలి· వీరు ఎంతవరకైతే వైలెన్సు యాక్టివిటీసులో పార్టిసిపేట్ చేస్తూ ఉంటారో అంతవరకు మనం చక్కటి రాజకీయ జీవితాన్ని ఇవ్వలేమని మనవిచేస్తున్నాను· శ్రీ రాజీవ్‌గాంధీగారు చనిపోతే దురదృష్టకరమైన సంఘటనలు జరిగాయి· వీటిని మనమంతా ఖండించాము ఈనాడు రాజీవ్‌గాంధీగారు చనిపోతే ప్రత్యర్థులమీద మీరు రాష్ట్రవ్యాప్తంగా దాడులు చేశారు రామకృష్ణా 70 ఎమ్ ఎమ్ థియేటరును ధ్వంసం చేశారు· అలాగే ఇంకా వేరే థియేటర్లను కూడా ధ్వంసం చేశారు· రామకృష్ణా థియేటరు అంటే అది నేను శ్రీ ఎన్·టి· రామారావుగారిది అని నేను అనుకోను· ప్రజలకు ఒక ఆనందాన్ని ఇచ్చేదటువంటిది అది ఆ డబ్బు బ్లాక్‌మెయిల్‌చేసి విదేశాలలో

పెట్టుకునే పరిస్థితి కాదు· దానిని ఎక్సపోజ్‌చేసి ఆ ధియేటరును కనస్కేటుకు చేయడం జరిగింది· బహుశా అది చాలామంది చూసి ఉండవచ్చు· ఆనాడు ధియేటరును ధ్వంసం చేసిన వారు కూడా చూసి ఉండవచ్చు· ఆ రోజున ధ్వంసం చేసినప్పుడు సాక్షాత్తూ మీ శాసన సభ్యులే ఉన్నారని అక్కడున్నటువంటి పోలీసు అధికారులు స్పష్టంగా చెప్పారు· So and so M.L.A. has come. Sudhir has come.

Mr. Deputy Speakr:- Don't mention the names.

Sri Ch. Vidyasagara Rao:- He is already the Member. It has come openly. It is within his knowledge also. Everybody knows it. శాసనసభ్యులు ఉన్నారంటే ఒక్కరిమీదకూడా చర్య తీసుకోలేదు· రాష్ట్ర వ్యాపితంగా మీరు లక్షలాది రూపాయలు వీలువచేసే ఆస్తులు ధ్వంసం చేశారు· ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటో, వీరి ప్రవృత్తి ఏమిటో మాకు అర్థం కావడం లేదు· ఎంతోమంది రాజకీయనాయకులు చనిపోయారు· అప్పుడు భారతదేశంలో ఇటువంటి సంఘటనలు జరుగలేదే· కేవలం ఆంధ్రదేశంలో మీరే ఇటువంటి రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారు· కనుక రాష్ట్రంలో అతి దారుణంగా ఈ ఆస్తులు ధ్వంసం చేసారని మనవి చేస్తున్నాను· వీరిమీద కేసులు పెట్టలేదు· మంత్రులమీద ఎందుకు కేసులు పెట్టలేదని అడుగుతున్నాను· మంత్రులమీద అవినీతి ఆరోపణలు వచ్చాయి· ఉదాహరణకు శ్రీ దివాకర రెడ్డిగారిమీద The case has been proved that he is due Rs.65,000 to the Co-operation Bank. Case has not been filed.

(Interruptions)

Mr. Deputy Speaker:- Unless you produce the documents...

(Interruptions)

Sri Ch. Vidyasagara Rao:- Documents are with you. They are already produced. They were produced openly in the August House. అప్పుడు మీరు స్పీకర్‌గా లేరు· మీదగ్గర డాక్యుమెంట్సు ఉన్నాయి· అప్పుడు ఈసభలో మేము డాక్యుమెంట్సు దాఖలు చేశాము· ఈనాడు మేము అన్ని విషయాలు చెప్పడం లేదు· ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో డివైసెస్ సప్లయి చేయడం కోసం దానికి సంబంధించిన మంత్రిగారికి తెలుసు· ఎఫ్ అండ్ ఎఫ్ కంపెనీకి ఆ కాంట్రాక్టు ఇవ్వడానికి మంత్రిగారి పోర్ధలం ఉంది· ఎలక్ట్రిసిటీ పోతే ఆటోమాటిక్‌గా ఎలక్ట్రిసిటీ రావడానికి ఒక డివైస్ ఉంటుంది· దాని కాంట్రాక్టు లక్ష రూపాయలు వీలువ అయితే దాదాపు 75 లక్షల రూపాయలకు ఎస్కిమేటు చేసి ఎలక్ట్రిసిటీ బోర్డులో మీరు ఎడ్వాన్సుగా బిల్లు కూడా చేస్తున్నారు· దానికి ఒక మంత్రిగారు ఫోను చేశారు· నేను ఆ మంత్రిగారి పేరు చెప్పడం లేదు· If you want me to mentioin I am ready to mention the name. దివాకరరెడ్డిగారి మీద కేసులు ఉన్నాయి· ఎన్నికలలో ప్రధాన ప్రతిపక్ష పార్టీని దివాకర రెడ్డిగారు ఇబ్బంది పెట్టారు· మమ్మలను కూడా ఇబ్బందులు పెట్టారు· These are all the Ministers. When you become the excise contractor, you don't allow any other person to become excise contractor. ఎక్సయిజు ప్రభుత్వానికి పెద్ద ఆదాయం· రెక్టిఫైడ్ స్పిరిట్ పెట్టుకొనడానికి మొలాసిస్‌ను

కాంట్రాక్టర్లుకు ఇస్తారు. ఈనాడు కోట్ల రూపాయలు రాష్ట్రానికి నష్టం అయ్యేవిధంగా మీరు చేస్తున్నారు. అందులో నేను ఒక ఉదాహరణ చెబుతాను. శ్రీ దివాకరరెడ్డిగారు ఒకరు. వారి బ్రదర్ స్వయంగా కాంట్రాక్టరు. ఆయనకు ఎలా చేశారు. ఈనాడు ఈ రాష్ట్రంలో ప్రభుత్వ బొక్కసానికి కోట్లాది రూపాయలు నష్టం వచ్చేవిధంగా చేస్తున్నారు. ఈనాడు శ్రీ దివాకరరెడ్డిగారి గురించి నేను చెప్పడం కాదు, ప్రొద్దుటూరు శాసనసభ్యుడు శ్రీ వరదరాజులు రెడ్డిగారు పాతవు చెబుతూ స్టేట్‌మెంటు ఇచ్చారు.

(ఇంటర్‌ప్షన్స్)

Mr. Deputy Speaker:- You need not depend upon it. You have to prove.

Sri Ch. Vidyasagara Rao:- Let him deny it. ఇది శ్రీ దివాకర రెడ్డిగారి అవినీతి కార్యక్రమాలు అని శ్రీ వరదరాజులు రెడ్డిగారు చెప్పారు. Number of allegations are there. ఎస్.సి. కార్పొరేషనునుంచి 100 వెహికల్స్ ఇచ్చారు. ఎస్.సి. కార్పొరేషను హరిజనులకు ఇవ్వవలసిన లారీలలో మంత్రిగారు స్వయంగా 20 లారీలు తీసుకున్నారు. బినామీగా 80 లారీలు తీసుకున్నారని శ్రీ వరదరాజులు రెడ్డిగారు అన్నారు. అది నేను అనడం లేదు. అక్కడ శ్రీ దివాకరరెడ్డిగారిని తులాభారం చేయదలచుకున్నారు. అక్కడ తులాభారం చేయాలంటే ఎన్నో అవినీతి కార్యక్రమాలు ఎటు పెట్టినా కూడా వారి వెయిట్ సరిపోవడం లేదు. ఏదో తులసిదళంతో, కాయిన్స్‌తో తులాభారం కాదు. ఆయన మీద ఎన్నో ఎలిగేషన్స్ ఉన్నాయి. మీరు ఒక్క యాక్షనుకూడా తీసుకోలేదే? శాసన సభ్యులపైన యాక్షను తీసుకొని అరెస్టు చేయకపోతే ఎలాగ? ఈనాడు శ్రీ రాజీవ్‌గాంధీగారి హత్యానంతరం జరిగిన దౌర్జన్యకాండలో మీరు ఛార్జిషీటు కూడా ఫైలు చేయలేదు. న్యూ ఎమ్.ఎల్.ఏస్ క్వార్టర్స్‌లో ఈవ్ టీజింగులలో ఎమ్.ఎల్.ఏలు ఇంటర్‌ఫియర్ అవుతారు. వారు ఎక్స్యూజు. నాకు ఒక పోలీసు అధికారి చెప్పాడు, ఆయన పేరు నేను చెప్పదలచుకోలేదు. చాలా దౌర్భాగ్యంగా ఉందండి అని చెప్పాడు. ఇద్దరు శాసనసభ్యులు వచ్చి ఈవ్ టీజింగులోపాల్గొని ఈవిధంగా చేయడం జరిగింది. మిమ్మలను మేము దాదాగిరి చేయడం ఏమిటి? మేము అరెస్టు చేస్తే మాతో రాకపోవడం ఏమిటి. మేము ఏవిధంగా కేసు ఫ్రేమ్ చేయాలి అని పోలీసువారు వాపోతున్నారు. ఇంత అధికార దుర్వినియోగం చేసి అధికారులను తిడుతున్నారు. పోలీసు ఎ.సి.పి.లను, డి.సి.పి.లను తిడుతున్నారు. వారు కేసులు బుక్ చేశారు. Number of cases have been filed against them. Number of allegations are there. Number of cases have been filed against them. *** సంతోష్‌రెడ్డిగారు ప్రతిపాదించిన బడ్జెట్‌ను నేను పూర్తిగా వ్యతిరేకిస్తూ మేము ఇచ్చిన సూచనలు తీసుకుని సక్రమంగా అవినీతి కార్యక్రమాలు ఆపు చేయాలని కోరుతూ – ఆ విధముగా చేయడంద్వారా ఎక్సైజుద్వారా ఆదాయం ఎక్కువ సంపాదించుకుని, ఇరిగేషను పొటెన్షియాలిటీ పెంచుకుంటూ, ఎంప్లాయిమెంటు పొటెన్షియాలిటీ పెంచుకుంటూ, వెల్ఫేరును రెగ్యులేట్ చేయండి అని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*** Expunged as ordered by the chair.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– *** అన్నారు· ఆ మాటలు తీసివేస్తే బాగుంటుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– భయపడుతున్నాను అని అన్నాను· తీసివేయకండి·

Mr. Deputy Speaker:- It affects the dignity of the House. The word *** has to be removed.

Sri Ch. Vidyasagara Rao:- Let it be there.

Sri A. Subashchandra Bose:- The comment about *** should be deleted from the records. It is my point of order. You have no right to criticise ***.

Mr. Deputy Speaker:- It has not gone to the record.

Sri A. Subashchandra Bose:- Thank you, Sir. రాజీవ్‌గాంధీగారి హత్యానంతరం జరిగిన గొడవలు గురించి వారు మాట్లాడినారు· వారు ప్రధాని చేశారు· వారికి పార్లమెంట్‌లో తోఫోర్స్ మెజారిటీ ఉంది· మన కళ్లముందే He was murdered. It was a ghastly incident. That is true. Some incidents have come up. We have seen everything.

Mr. Deputy Speaker:- Leave it there.

Sri A. Subhashchandra Bose:- Regarding Ram Mandir..... విద్యాసాగరరావుగారికి కనిపించి వారు అట్లాగు చెప్పారేమో – – రెలిజియన్ మాటరుగా తీసుకుని వచ్చి రామమందిరంలో జరిగిన అరాచకాలతో పోల్చిచూస్తే – రాజీవ్‌గాంధీ మన కళ్లకు కనపడినట్లుగా చచ్చిపోలేదు· In the name of religion these people have murdered so many. They have created such a situation in the country. These people are responsible.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– రికార్డులో ఉంచండి· రామమందిరం విషయంలో మీరు గత 45 సంవత్సరాలుగా దేశ సమగ్రతను కాపాడలేని దానికి -- రామ మందిరాన్ని కేంద్ర బిందువుగా తీసుకున్నాము· మతానికి సంబంధం లేదు· It is not religious incident. You must know it. You must understand it. Don't compare this. You make it as an issue.

శ్రీ సి· నర్సిరెడ్డి:– 1991-92 సంవత్సరానికి ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలను····

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again at 4 P.M. today.

(The House then adjourned at 1-44 P.M. to meet again at 4 P.M. today)

[illegible] ordered by the chair.

(సభ తిరిగి సాయంకాలం 4 00 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)·

ప్రకటన:

సర్వశ్రీ గుమ్మడి నరసయ్య, ఎన్·వి కృష్ణయ్య, ఎం·ఎల్·ఏ·ల అరెస్టు

Mr. Deputy Speaker:- I am to announce to the Hon. Sarvashri Gummadi Narsaiah and N.V. Krishnaiah, M.L.A.s., were arrested at 1.50 P.M. on 28.8.1991 at Municipal Traveller's Bangalow, Guntur.

1991-92 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణ చర్చ·

Mr. Deputy Speaker:- Now, Shri C. Narsi Reddy to speak on Budget please.

శ్రీ సి· నర్సిరెడ్డి:- అధ్యక్షా, కాంగ్రెసువారు అధికారంలోకి వచ్చిన తరువాత, వారికి బడ్జెటును ప్రవేశపెట్టడంలో లేకపోతే ఈ బడ్జెటుపైన జరిగే చర్చలలో పాల్గొనే ఉత్సాహము, ఆరాటము ఇపుడున్న అటెండెన్స్‌ను చూస్తూ వుంటేనే తెలుస్తున్నది· మనము ప్రజలచేత ఎన్నుకోబడినవారము· ప్రజలకు ఏన్నెన్నో వాగ్దానాలు చేసి ఈ సభకు వచ్చాము· ప్రత్యేకంగా కాంగ్రెసువారు చేసిన వాగ్దానాలు వాటిని పుల్‌ఫిల్ చేయవలసిన బాధ్యత కాంగ్రెసు పార్టీపై· అది అధికారములో వున్నదువల్ల ఎంత ఉంటుందో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు· దాన్నిబట్టి చూస్తే, నేడు ప్రవేశపెట్టిన బడ్జెటు – ఇంతవరకు చాలామంది గౌరవసభ్యులు ఈ సందర్భంలో మనవి చేశారు కాంగ్రెసువారు కూడా ఒకరిద్దరు మాట్లాడారు· వారు కేవలం బడ్జెటును సపోర్టు చేస్తున్నామని చెప్పడమే జరిగింది గానీ, అందులో వున్న మంచివి ఏమో చెప్పలేదు· ఎంతసేపూ ప్రతిపక్షము వారు చెప్పినదాన్ని

కించారేతప్ప, బడ్జెటులో కలిగే లాభాలను గురించి ఒక మాట కూడా చెప్పలేకపోయారు 4·10
దీన్ని గమనించాలని మనవి చేస్తున్నాను· ఎంతసేపటికి ఈ ఆర్థికశాఖామాత్యులు ప్రవేశ పెట్టి సా· నటువంటి బడ్జెట్‌ను నేను చూస్తే నాకు ఇందులో మొత్తంగా కనపడింది ఈ బడ్జెట్ ఈ రాష్ట్ర అవసరాలను కాని, అభివృద్ధిని కాని, ప్రజలకుచేసిన వాగ్దానాలను కాని దృష్టినందుం చుకొని తయారుచేయనందువల్ల ప్రజలు ఆశలు అన్ని కూడా వమ్ము చేసినట్లుగా ఉంది ఇంకా చెప్పాలంటే కేవలం కాంగ్రెసువారు అధికారంలో కొనసాగాలనే ఉద్దేశంతో అధికారాన్ని అంటగట్టుకొని ఉండాలనే ఉద్దేశములో ఈ అధికారం మూలంగా తమకు, తమ పార్టీకి లాభాన్ని చేకూర్చుకోవాలనేటటువంటి కోరికతోనే ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది కాని, ప్రజలను కాని, రాష్ట్రాన్ని కాని దృష్టినందుంచుకొని, వారి అభివృద్ధి కాని, వారి మేలు కోరి కాని ఈ బడ్జెట్ తయారుచేసేందుకు ప్రయత్నం చేసినట్లు నాకు మాత్రం ఎక్కడా కనపడడం లేదు· ఎందుకంటే ఈ బడ్జెట్‌లో మనము గతములో ప్రవేశపెట్టినటు వంటి బడ్జెటులు 5 సంవత్సరాలవి తీసుకొని చూసినట్లయితే ఈ 5 సంవత్సరాలలో ఈ రెవెన్యూలోటు గురించి మనము ఆలోచించినట్లయితే, ఆదాయవ్యయాల గురించి ఆలోచించి నట్లయితే మొత్తం 5 సంవత్సరాలకు కలుపుకొని రెవెన్యూ లోటు దాదాపు రు· 690 కోట్లు

ఉంటే 5 సంవత్సరాలలో· మరి ఈ ఒక్క సంవత్సరంలోనే – 1991-92 సంవత్సరానికి ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్ ఏదయితే ఈరోజు మనముందు ఉందో దానిలో మొత్తం రెవెన్యూ లోటు కనుక మనము చూస్తే రు· 562 కోట్లు ఉంది· దాదాపు 5 సంత్సరాలకు ఉండేటటువంటి లోటు ఒక్క సంవత్సరంలోనే దాదాపు చూపించారు అంటే మరి ఈ ప్రభుత్వం యొక్క ఆర్థికపరిస్థితి మెరుగుపడిందా? రోశయ్యగారు గతములో చెప్పారు – వారు ఆర్థిక శాఖామంత్రిగా ఉన్నప్పుడు వారు వెట్ పేపర్ అన్నారు· తెలుగుదేశం దివాళా తీసింది అన్నారు· బొక్కసం అంతా ఖాళీ పడింది అన్నారు· ఇక భవిష్యత్తు లేదు ఈ రాష్ట్రానికి అన్నారు· వారు ఏవేవో చేస్తామని చెప్పారు· మరి ఎంతోనిజంగానే, చాలా అనుభవజ్ఞులు ఆర్థికశాఖామాత్యులు· ఈ కాంగ్రెస్ పట్ల అభిమానం కలిగి, ప్రజలపట్ల అభిమానం కలిగి చేసిన వాగ్దానాలను దృష్టిలో ఉంచుకొని ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా తీర్చిదిద్ది అభివృద్ధిని అందుకొనేటటువంటి అవకాశాలు ఎన్నో సమకూరుస్తారు అనుకున్నాము· కాని దురదృష్ట వశాత్తు రోశయ్యగారు ఈ విషయాన్ని గురించి ఆలోచించారో లేదో మాకు తెలియదు కాని, ఈ రాష్ట్రం యొక్క ఆర్థికపరిస్థితిని మెరుగుపరిచేది ప్రక్కకుపెట్టి, వారే ఆర్థికశాఖ మాత్యులుగా లేకుండా పోయారు· దీనినిబట్టి మనకు ఏమి కనపడుతోంది అంటే ఇప్పుడు ఉంటేటటువంటి మంత్రులు కనీసంగా ఈ బడ్జెట్‌ను ఏదయితే ప్రవేశపెట్టారో వారయినా పూర్తి కాలం ఉండి దీనిలో ఉన్నటువంటి ఏ కొద్ది విషయాలను, మరి ఈ రాష్ట్రానికి అందించి ఈ రాష్ట్రానికి లాభం చేకూర్చేటటువంటి అవకాశం వారికి ఉంటుందో ఉండదో అనేటటువంటి అనుమానం మాకు ఎప్పుడూ కలుగుతూనే ఉంటుంది· కాంగ్రెస్‌వారు మెజారిటీలో ఉన్నప్పటికి, వారు అధిక సంఖ్యలో ఈ సభలో ఉన్నప్పటికి పరిపాలన ఎలాంటి అంతరాయం లేకుండా సాగించేటటువంటి అవకాశం ఉన్నప్పటికి సంవత్సరానికి ఒకసారి ముఖ్యమంత్రి మారడం, అవసరం అయితే రెండుసార్లు మారడం జరుగుతోంది·

(ఇంటరప్షన్స్)

ఇది మరి బడ్జెట్ గురించే· మీకు కూడా అవకాశం కావాలి కదా! అది తయారు చేసేందుకే, మీకు అవకాశం లేకపోతే, ఈవేళ ఉన్నవారు రేపు లేకపోతే ఎలా తయారుచేస్తారు – అదే నేను చెపుతున్నాను· బడ్జెట్‌ను తయారు చేసేటటువంటి అవకాశం ఉండాలి అంటే 5 సంవత్సరాలు కనీసం మీరు అధికారములో ఉంటే 5 సంవత్సరాలలో ఈ రాష్ట్రాన్ని తీర్చి దిద్దుకోవాలని ఒక ఆర్థికమంత్రి అనుకుంటే ఆ మంత్రికి అవకాశం ఉండాలి కదా? అవకాశం లేకుండాపోతే మీరు ఏమి మేలు చేస్తారని మేము నమ్మాలని ప్రశ్నిస్తున్నాను·

శ్రీ టి· జీవన్‌రెడ్డి (జగిత్యాల):– ।। మాసాలే కదా సెంటర్‌లో మీకు అధికారం?

శ్రీ సి· నర్సిరెడ్డి:– మీకు వచ్చినటువంటి అధికారం, మీకు వచ్చినటువంటి మెజారిటీ మాకు రాలేదు· ఆ విధంగా మాకు వస్తే మీరు ఎప్పుడూ ఈ ప్రక్కనే ఉందురు· మీకు వచ్చినటువంటి అధికారం మాకు వస్తే మీరు ఇప్పుడు మళ్ళీ రాజకీయంలో బ్రతికి ఉండడం కష్టమనుకొంటాను· ఎందుకంటే మేము చేసినటువంటి పనులు, మంచి పనులు, ప్రజలు మెచ్చుకొని మమ్ములను····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వదిలేయండి ఇంక·

శ్రీ సి· నర్సిరెడ్డి:– ఒకరొకరే మాట్లాడగలిగితే నేను చెప్పగలను· నలుగురూ ఒకసారే మాట్లాడితే ఎలాగ? వారికి వారిలోనే అవగాహన లేదు· వారిలో వారికి ఏమి చెప్పాలి· ఏమి మాట్లాడాలో తెలియదు· ఇంక ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని ఎలా వారు సారధ్యం వహించి నడపగలుగుతారు? ఒకరొకరే మాట్లాడండి, చెప్పండి, నేను సమాధానం చెప్పడానికి సిద్ధముగా ఉన్నాను·

ఒక గౌరవ సభ్యుడు:– అయన ఒకరే ఉన్నారు సార్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంతవరకు తోడు ఉండేది వారికి· నెక్స్ట్ టైము తోడు కోసం తంటాలు పడతారు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– నేను ఒక్కడినే ఉన్నాను కాని వారందరికంటే ఎక్కువగా ప్రకాశిస్తున్నాను· నేను ఎన్నిమార్లు చెప్పినా మరచిపోతున్నారు· నేను ఏమి చేయను· నేను ఒక్కడినే అయినా సమాధానం చెప్పగలను· వారు మరిచిపోతున్నారు· నా పార్టీకాని, నేను కాని, మాకు ఉండేటటువంటి చరిత్ర కాని, మాకు ఉండేటటువంటి నీతి, నిజాయితీ మా దరిదాపులలోకి కూడా రాలేరు· మీరు ఎక్కడ, మేము ఎక్కడ? మీరు ఎక్కువగా ఉన్నంత మాత్రాన సరిపోతుందా, పెద్దలు చెప్పారు – గంగిగోవు పాలు గరిటెడైనను చాలు, కడవడైన నేమి ఖరము పాలు అని, మీతో ఒక విషయం మనవి చేసేది ఏమిటంటే···

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– టైము తక్కువగా ఉంది· సరదాగా జోక్ చేసుకుంటే సమయం అంతా అయిపోతుంది· మరి బడ్జెట్‌కు ఉన్న టైము చాలా కొద్ది· దయచేసి ఇంటరప్ట్ చేయకండి·

శ్రీ సి· నర్సిరెడ్డి:– నేను ఒక్కడినే ఉన్నాను· ఒక్కడినే చేసి ఓర్వలేకపోతే ఎట్లాగ? ప్రజాస్వామ్యములో మనము ఒకరిని ఒకరు గౌరవించాలి· ఒకరి సలహాలు ఒకరు వినాలి· ఒకరిని ఒకరు ఆలోచించాలి, సంప్రదించాలి· దానికి బదులుగా ఒకరిని ఒకరు ఎదుర్కోవడం ఏమిటి – ఇది నాకు అర్థం కావడం లేదు· నేను కొంతవరకు అర్థం చేసుకుంటాను ఇప్పుడు కాంగ్రెసువారు తెలుగుదేశం వారు – కాంగ్రెస్‌వారు అధికారములో ఉన్నప్పుడు తెలుగుదేశం వారు వచ్చి వారి అధికారాన్ని లాక్కున్నారు· అప్పుడు వారు ఓర్వలేకపోయారు· ఇప్పుడు మరల వారి అధికారాన్ని వీరు లాక్కున్నారు వారు బాధ పడుతున్నారు అంటే బాగుంది· గొడవ పెడుతున్నారు అంటే బాగుంది· మేము మీ అధికారాన్ని లాక్కోలేదే· ఎందుకు మాతో గొడవ· మేము మంచి ముక్కలు నాలుగు చెపుతాము· మీకు ఏదయినా పనికివచ్చే మాటలు నాలుగు చెపుతాము· వాటిని విని ఏమైనా బుద్ధిమంతులు కాండని చెపుతాము· మమ్ములను చెడు అభిప్రాయం, దురభిప్రాయంతో మిమ్ములను ఏదో కష్టపెట్టాలని కాని ఏమీ లేదు· నేను ఏమీ తిట్టడం లేదు· ఇప్పుడు చంద్రబాబునాయుడుగారు ఎంతో తిట్టారు· విద్యాసాగర రావుగారు ఎంతో తిట్టారు· వారిని ఎదుర్కోవడం చేతకాలేదు· కాని నేను సవ్యంగా నాలుగు మంచి మాటలు చెపుతాను అంటే ఇంత గోల ఎందుకో నాకు అర్థం కాదు· ఇప్పుడు

ముఖ్యంగా ఈ కాంగ్రెస్‌వారు అధికారంలోకి వచ్చిన తరువాత మరి కేవలం అధికారానికి వచ్చింది ప్రజలకు మరి ఏవేవో మాటలు చెప్పి అరచేతిలో బెల్లంపెట్టి స్వర్గాన్ని చూపడం ఇంతేరే, ఆ విధంగా వారు ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ మరి ప్రజలకు చేసిన వాగ్దానాలకు అనుకూలంగాగాని, రాష్ట్రాభివృద్ధికి అనుకూలంగాగాని జరిగే విధానం నాకు ఎక్కడా కనపడడంలేదు. దానికి కారణం తమరితో మనవిచేసినట్లు ఈ రెవిన్యూ లోటు – ఇంతకు ముందే మనవిచేసినట్లుగా – అయిదు సంవత్సరాలలో ఎంత లోటు ఉందో మొత్తం కలిపి రూ. 690 కోట్లు అయితే ఒక్క సంవత్సరంలోనే రూ. 562 కోట్లకు తీసుకువెళ్లారంటే మీ పరిపాలన బాగుందా అని నేను అడుగుతున్నాను. మీరు ఆర్థికంగా బలపడుతున్నారా అని నేను అడుగుతున్నాను మీరు దివాళాకోరుగా పరిపాలించడం లేదా అని నేను అడుగుతున్నాను మీ బొక్కసం ఖాళీగా లేదా అని నేను అడుగుతున్నాను. మీరు గత సంవత్సరం అంత గోలపెట్టి తెలుగుదేశం అన్యాయం చేశారు, బొక్కసం ఖాళీచేశారు, దివాళాతీసారు అని చెప్పారు మరి ఈరోజు మీ పరిస్థితి అధ్వాన్నముగా ఉందని మనవిచేస్తున్నాను. రెవెన్యూ ఖాతాలు ఖాళీపడినట్లయితే, రెవెన్యూ ఖాతాలో డబ్బులేనట్లయితే, రెవెన్యూఖాతాలో లోటు పెరిగినట్లయితే నిజంగా, వాస్తవంగా రాష్ట్రం దివాళాతీసినట్లు అవునా, కాదా అని తమరి ద్వారా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

తమకు తెలుసు, ఈ సంవత్సరం ఇదివరకు ఎన్నడూలేనంతగా 1100 కోట్ల రూపాయలు అప్పు పేస్తున్నాం. దానికి వడ్డీ క్రింద 700 కోట్ల రూపాయల పైచిలుకు చెల్లిస్తున్నాం. ఇంతచేసినా బడ్జెట్‌లో 200 కోట్ల రూపాయలు నికర లోటు ఉంది. ఈ లోటును ఎలా పూర్తిచేస్తారో ఒక్కమాటకూడా బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పలేదు. ఆర్థికశాఖ మంత్రిగారు ప్రభుత్వానికి రావలసిన బకాయిలు వసూలుచేసి లోటును పూడ్చుకొంటామని చెప్పారు. ఇది ఒక అలవాటుగా మారిపోయింది. గత సంవత్సరం ఇదే చెప్పారు, అంతకు ముందు సంవత్సరం ఇదే చెప్పారు, ఈసారీ ఇదే చెపుతున్నారు. పన్నులువేస్తే ప్రజలకు దూరమవుతాం, ప్రజలలో వ్యతిరేకత వస్తుందన్న భయం ఒకవైపు. బడ్జెట్‌ను తయారుచేసి ప్రజలకు చూపించాలి కాబట్టి ఏదోరకంగా నామమాత్రపు బడ్జెట్‌ను తయారుచేయడం ఎంతవరకు న్యాయం అని మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఇక్కడేకాదు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా రెవెన్యూ లోటు ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితిలో ద్రవ్యోల్బణం ఎంతో పెరిగిపోతున్నది మనం ఎక్కడికి పోతున్నాం, అసలు డబ్బుకు ఏమైనా విలువవుంటుందా అని ప్రశ్నిస్తున్నాను. ఈనాడు వంటనూనె ధర కిలోకు 40 రూపాయలకు పెరిగిపోయింది. సామాన్య మానవుడు వంటనూనె కూడా కొనే పరిస్థితిలేదు. 5,10 రూపాయలు సంపాదించే కూలీపనివాడు కిలోకు 40,50 రూపాయలు ధరవున్న వంటనూనెను ఎలా కొనుక్కోగలుగుతాడు, ఏం తినగలుగుతాడు? పేదవాడిగురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? కాంగ్రెస్‌వారు చెప్పారు, వంద రోజుల్లో ఈ ధరలను వెనుకటి రేటుకు తీసుకుపోతామని చెప్పారు. కాని ఈ రోజున ధరలు పెరుగుతున్నాయా, తరుగుతున్నాయా అని ప్రశ్నిస్తున్నాను. కనీసం మీరు అధికారంలోకి రాకపూర్వం ఉన్న ధరలనైనా నిలకడగా ఉంచగలిగారా అంటే అదీలేదు. ఈనాడు ఎరువుల ధరలు, పెట్రోలు ధర, ఇనుము ధర, వీరబాదనూనెల ధరలు – ఇలా ప్రతి వస్తువు ధరలూ పెరిగిపోయాయి. ధరలను తగ్గిస్తామన్న వాగ్దానాన్ని అటుపెట్టి కనీసం ధరలను నిలకడగానైనా ఉంచలేకపోయారే,

మీరు చేసిన వాగ్దానాలను ఎందుకు నిలబెట్టుకోలేకపోయారని ప్రశ్నిస్తున్నాను· ఇదంతా మూస్తుంటే అసలు ప్రజానీకం మేలుగురించి, రాష్ట్రం మేలునుగురించి ఎన్నడైనా ఆలోచించే తీరిక వీరికి దొరుకుతుందా అని నాకు అనుమానంగా ఉంది· గతంలో చెన్నారెడ్డిగారు ఉండగా మాశాం, వారు ముఖ్యమంత్రిగా ఉండగా అసమ్మతివర్గం ఏర్పడింది· మత: కలహాలు అంటారు, ఇంకేమో అంటారు, ఇలా చేయరాని పనులన్నీ కాంగ్రెస్‌వారుచేసి చెన్నారెడ్డిగారిని తొలగించి, జనార్ధనరెడ్డిగారిని తెచ్చారు· జనార్ధనరెడ్డిగారు వచ్చాక వారు మంత్రివర్గ విస్తరణకు 6,7 నెలలు తీసుకొన్నారు, మంత్రివర్గ విస్తరణకు ఇంతకాలం ఎందుకు పట్టింది; దీనివల్ల ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోలేదా? ఎక్కడి పనులు అక్కడ ఆగిపోలేదా? దాని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచించింది? మీ బాధ్యతల గురించి ఎప్పుడైనా పట్టించుకొన్నారా అని ప్రశ్నిస్తున్నాను· అంతర్గత కలహాలతో తలమునకలవు తున్న ప్రజానీకానికిగాని, దేశానికిగాని ఏవిధమైన మేలుచేస్తున్నారని ప్రశ్నించవలసిన అవసరం ఏర్పడిందని మనవిచేస్తున్నాను· జనార్ధనరెడ్డిగారు వచ్చి కొంతకాలమే అయినా వారికే అసమ్మతివర్గం ఏర్పడింది కాంగ్రెస్ పార్టీలో, అసమ్మతి ఉండడమే కాదు, ఇంకా చాలా దూరం పోతున్నారు, ఇప్పుడో అప్పుడో వీరిని దించివేయాలనే ఉబలాటంతో ఉన్నారు· ఈనాడు ఒక రెడ్డిగారు తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు· మేమేమనుకొన్నా మంటే వారికి ఏం భాధకలిగిందో, ఈ సభ వ్యవహారం వారికి నచ్చలేదేమో, అందువల్ల తరిమెల నాగిరెడ్డిగారి మాదిరిగా రాజీనామాచేసి పోతున్నారనుకొన్నాం· అసలు సంగతి అది కాదు, ఈ ముఖ్యమంత్రిగారిని తొలగించి మరొకరికి ముఖ్యమంత్రిగా పట్టాభిషేకం చేయాలన్న ఉద్దేశంతో చేసిన రాజీనామా ఇది·

(అంతరాయము)

శ్రీ ఎ· కోదండరెడ్డి (ముషీరాబాద్):– మీకు ఏమైనా అవకాశం ఉంటే పోటీ చేయండి·

శ్రీ సి· నర్సిరెడ్డి:– నాకు వీరుచేసే తప్పులను ఎత్తిచూపే అలవాటు చాలా తక్కువ, నేను సాధారణంగా ఆ ప్రయత్నం చేయను· కాంగ్రెస్‌వారు సాధారణంగా చేసేది ఏమిటంటే చంద్రబాబునాయుడుగారు అవినీతిపనులు చేశారని చెపుతుంటారు· కాంగ్రెస్‌వారు చేసిన ఉపన్యాసాలలో చంద్రబాబునాయుడుగారు అవినీతిపనులు చేశారని చెప్పారు· అదేవిధంగా విద్యాసాగర్‌రావుగారు కూడా ఈరోజు ఉదయం అనేక విషయాలు చెప్పారు· మళ్లీ నేను కూడా ఆ విషయాల గురించి చెపితే వీసుగేస్తుంది· ప్రతిపక్షాలవారు విమర్శలుచేస్తే వీరు ఇలాగే చెపుతుంటారు, అందులో నిజం ఎంతో, అబద్ధం ఎంతో అని సాధారణంగా ప్రజలు పట్టించుకోరు· కాని కాంగ్రెస్‌పార్టీవారే పత్రికలలో అనేకమైన విమర్శలుచేశారు· పార్టీలో బాధ్యత కలిగినటువంటి ఒక మాజీ మంత్రిగారు విమర్శచేశారు· 'కటారి ధ్వజం – అవినీతి పుట్ట నేదురుమల్లి' అనే హెడ్డింగ్‌తో పత్రికలో వచ్చింది· వారు చెప్పిన మాటలు ఏమిటంటే 'రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని స్థాయిలో ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు అవినీతి చర్యలకు పాల్పడుతున్నారనీ ప్రస్తుతం అవినీతి తారాస్థాయికి చేరుకొన్నదని కటారి ఈశ్వర కుమార్‌గారు చెప్పారు, ముఖ్యమంత్రిగారు స్వయంగా అవినీతి చర్యలకు పాల్పడుతుంటే సహజంగానే ఇది పాలనాయంత్రాంగంపై ప్రభావం మాపిస్తుందని ఆయన అన్నారు, అవినీతి పనులవల్ల అధికారులెవరూ ముఖ్యమంత్రిని ఖాతరుచేయడంలేదంటూ ఇష్టారాజ్యంగా

ప్రవర్తిస్తున్నారని అన్నారు· ఇది ఎవరో చెపితే ప్రజలు అంతగా పట్టించుకోరు, కాని కాంగ్రెస్ పార్టీలో ఒక బాధ్యతకలిగిన వ్యక్తి, మంత్రిగా పనిచేసిన వ్యక్తి పార్టీలో ఉంటూనే ఈ మాటలు చెబితే, మీరు కిమ్మనకుండా కూర్చుంటే ఇది నిజమేనని ప్రజలు భావిస్తారు·

(అంతరాయము)

శ్రీ పేర్ని కృష్ణమూర్తి:- మేము మాట్లాడితే తప్పు, మాట్లాడకపోతే తప్పు, మాట్లాడితే మాట్లాడారు అంటారు, మాట్లాడకపోతే మాట్లాడలేదు అంటారు·

శ్రీ సి· నర్సిరెడ్డి:- మీ తప్పులను ప్రజలు లక్షలాది కండ్లతో చూస్తున్నారు, వారందరికీ జవాబు చెప్పవలసిన బాధ్యత మీపై ఉంది· ఆ బాధ్యతను నిర్వహించే వేదిక ఇదే, ఇక్కడే మీరు మీ బాధ్యతను పూర్తిచేసుకోవాలి· ప్రజలకు జవాబు చెప్పాలి, ప్రజలకు అన్యాయం చేయడంలేదని, అవినీతికి పాల్పడలేదని నమ్మకం కలిగేలా చెప్పవలసిన బాధ్యత మీపై ఉంది· ఇటు ప్రక్కన ఉండేవారు ఆరోపణలుచేస్తే సహజంగానే ప్రతిపక్షాలవారికి అలాంటి ఆరోపణలుచేసే అలవాటువుంటుందని ప్రజలు అనుకొంటారు, కాని మీ పార్టీలో ఉన్నవారే ఆరోపణలుచేస్తే అలా అనుకోరు· అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందినవారే ఇంకొకరు చెప్పారు· 'అవినీతి మచ్చ - పార్టీకి తుప్పు' అదీ పొడ్డింగ్· ఇది చెప్పింది రాజశేఖర్ రెడ్డిగారు· యువజన కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్‌కు వారు ముఖ్య అతిథిగా హాజరై చెప్పిన మాట ఇది, నేను చెప్పిండి కాదు, పేపర్లో వచ్చింది చదివాను·

(అంతరాయము)

లోకం అంతా చదివింది, ఇక్కడ చదివితే తప్పేంటి?

శ్రీ ఎ· కోదండరెడ్డి:- యదార్థమైన మాటలు మాట్లాడాలి·

శ్రీ సి· నర్సిరెడ్డి:- యదార్థం కాదని మీరు చెప్పండి, నేను వద్దనడంలేదు·

శ్రీమతి ఎన్· రాజకుమారి:- ఇష్యూ అదనక్కా, సబ్జక్ట్ మీద మాట్లాడమనండి·

Mr Deputy Speaker:- You must allow him to speak.

Sri A. Jagadish:- Let him speak on the budget.

Mr. Deputy Speaker:- You must know the scope of the budget. He is within the scope. పత్రికలో ఉన్నది చదువుతున్నారు···

శ్రీ బి· జీవన్‌రెడ్డి:- ముఖ్యమంత్రి పదవి లోకాయుక్త పరిధిలోకి తీసుకురావడం జరిగింది· నిజంగా, ప్రతిపక్షనాయకులు అటువంటి ఆరోపణలు ఉంటే, లోకాయుక్త పరిధిలోకి తీసుకురావాలి అంతేగాని····

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- జీవన్‌రెడ్డిగారూ, కొత్త ఆరోపణలుకావు··· పత్రికల్లో వచ్చాయి; చదువుతున్నారు··· అభ్యంతరం ఎందుకు?····

శ్రీ కె· రోశయ్య:- గౌరవనీయులైనటువంటి స్నేహితులు, సీనియర్ లెజిస్లేటర్లు, వారు బడ్జెటు మీద మాట్లాడితే పరిగెత్తుకుంటూ ఎందుకు వచ్చానంటే, ఏదైనా బడ్జెట్

గురించి, కన్‌స్ట్రక్టివ్ సలహాలు చెప్పి, ఎక్కడ ఎలాట్‌మెంట్స్ తక్కువ ఉన్నాయి, 10 రూపాయలు అదనంగా యివ్వాలని రెకమండ్ చేస్తారని, వెల్‌ఫేర్ మెజర్స్‌కు ఎక్కువ యివ్వాలని చెప్పుతారేమోనని, కొత్త డబ్బురావడానికి కావలసిన మార్గాలు, ఇబ్బందిలేకుండా సలహాలు యిస్తారని తప్పకుండా వినాలని వచ్చాను· కాని, వారి మొత్తం సమయం కాంగ్రెసు రాజకీయం కోసమే ఖర్చుపెడుతూ ఉన్నారు· వారి సూచనలకు, సలహాలకు సమయం తగ్గుతుంది కాబట్టి, నా రిక్వెస్టు ఏమిటంటే, బడ్జెట్‌మీద, రాష్ట్ర ఆర్థిక పరిపుష్టిమీద సలహాలు యిస్తే అవి మోస్టు వెల్‌కమ్·

శ్రీ సి· నర్సిరెడ్డి:– స్నేహితులు, గౌరవనీయులు రోశయ్యగారు చెప్పినవి అన్నీ దృష్టిలో ఉంచుకుంటాను· తప్పకుండా ఆ విషయాలన్నిటి గురించి మాట్లాడతాను, వదిలి పెట్టను· వారికి చిత్తశుద్ధి, శీలం ఉండాల్సిన అవసరం ఉన్నది· అది ఉన్నప్పుడే మనం వారు చేసే కార్యంలోగాని, సాధించడంలోగాని ఎంతవరకు ముందుకు పోతారనే విషయాన్ని మనం అంచనా వేయగలుగుతాము· పత్రికల్లో వచ్చిన విషయాలను చదివాను· ఏమి పోయింది? నేను కొత్తగా చెప్పింది ఏమీ కాదు, ధీనికి ఇంత బాధపడవలసిన అవసరంలేదు అనవసరంగా బాధపడుతున్నారు·

(ఇంటరప్షన్)

నేను చెప్పింది తప్పు ఏమీలేదు· నేను లంచంతిన్నారని అనడంలేదు· ఎవరో చెప్పారని నేను చెప్పింది, అభ్యంతరం ఎందుకు? నేరుగా అనలేదు, మీరు అవినీతిచేశారు, ఫలానా తప్పు చేశారని చెప్పనూ లేదు· నాకు అర్థంకావడంలేదు· సరే, ఇది మానుకుంటాను·

ఈ సంర్భంలో నేను అవినీతి గురించి నాలుగుమాటలు తప్పకుండా చెప్పాలి గంటల తరబడి మాట్లాడారు· నేను రెండు నిముషాలు కూడా చెప్పకపోతే ఎట్లా? ఈ అధికారానికి, అవినీతికి పడిన ముడి ఏది అయితే ఉందో అది సాంఘిక న్యాయం కానట్లుగా కనిపిస్తున్నది· ఎందుకంటే అధ్యక్షా, అధికారంలోకి రావాలంటే, ఎన్నికలలో గెలవాలి·· గెలవడమే కాకుండా, మెజారిటీ సీట్లురావాలి· మెజారిటీ సీట్లు గెలవాలంటే డబ్బుకావాలి· డబ్బు కావాలంటే అవినీతికి పాల్పడాలి· ఎన్నికల్లో గెలుస్తాము; అధికారాన్ని చేపడతాము; అధికారానికి, అవినీతికి మధ్యవున్న ముడిని ఎట్లా విడదీస్తాము?····

శ్రీ పేర్ని కృష్ణమూర్తి:– బడ్జెట్‌కు పరిమితమైతే చాలా సంతోషం· పర్సనల్‌గా అవినీతి యీ విధంగా ఉంది, ఆయన మేము గెలిచినప్పుడు ప్రభుత్వములో అధికారానికి అవినీతికి ముడిపెట్టి ఏలలేదు· మేము గెలిచినప్పుడు ఆయన కూడా ఎం·ఎల్·ఏ·గా గెలిచాడు ఏ అధికారం, అవినీతితో గెలిచాడో అర్థంకావడంలేదు, అది కూడా సవినయంగా చెప్పుతున్నాను·

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– ఎందుకు భయపడతారు····

శ్రీ సి· నర్సిరెడ్డి:– మేము ఢిల్లీలో అధికారంలో ఉన్నమాట వాస్తవమే మేల్‌గా డబ్బుపెట్టి అధికారంలో ఉండలేదు· ఏదో నలుగురి సహాయంతో చేశాము· అధికారం

పోతేపోనీ···· దాని కోసం ప్రాకులాడము మీ మాదిరిగా· దానికి నీతి నిజాయితీకి సంబంధంలేదు· ఎక్కడా పోలికలేదు·

(ఇంటరప్షన్)

నాకు బడ్జెట్‌పై మాట్లాడేటప్పుడు ఇవన్నీ మాట్లాడే హక్కు నాకు ఉన్నది· జనరల్ డిస్కషన్ అనేది బడ్జెట్· ఇటువంటప్పుడు, మనం లోటుపాట్లను ఎత్తిచూపవలసిన బాధ్యత మాది· మీలో ఏమైనా లోటుపాట్లు ఉంటే వాటిని సవరించుకోవాలని మనవిచేస్తున్నాను· ఫలానా వారు డబ్బులు తిన్నారు – లంచం తిన్నారని అనలేదు· జనరలైజేషన్‌చేసి చెప్పుతున్నాను· అధికారానికి, అవినీతికి ఉన్న ముడిని విప్పడం సాధ్యంకాదని చెప్పుతున్నాను· అధికారంలో ఉన్నవారికి వర్తిస్తుంది· గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు ప్రవర్తిస్తున్నారని చెప్పడానికి నాకు చాలా విచారంగా ఉన్నది·

(ఇంటరప్షన్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ మీద యాస్పర్షన్స్‌లేవు· ఆయన మాట్లాడేది బడ్జెట్ మీద· అయాం సారి టుదిస్···

+0 శ్రీ సి· నర్సిరెడ్డి:– ఈరోజున బడ్జెట్ కేటాయింపులనుచూస్తే, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయాన్నీ, పవర్‌ను, డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌ను దృష్టిలో ఉంచుకునిచూస్తే, గతానికీ, ఇప్పటికీ పోల్చిచూస్తే ఒక్క విషయం చెప్పాలి· రెవెన్యూ ఎక్స్‌పెండిచర్, గవర్నమెంట్‌వారు ఇచ్చిన డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్, అభివృద్ధి కార్యక్రమాలపై పెట్టిన ఖర్చు గత సంవత్సరాలతో ఈ సంవత్సరానిది పోల్చిచూస్తే డబ్బు కోట్లాది రూపాయలని ఎక్కువగా కనిపించవచ్చును కానీ మొత్తం మీద ఖర్చుచేసిన పర్సంటేజి ఎంత అన్నది లెక్కవేస్తే – 1986-87 సంవత్సరంలో 78 శాతం డెవలప్‌మెంట్ కోసం ఖర్చుచేశారు· అదే విధంగా 1987-88లో 73 శాతం ఖర్చుచేశారు· 1988-89లో 73·67 శాతం ఖర్చుచేశారు· ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లెక్కచూస్తే 70 శాతం మాత్రమే ఉందని మనవిచేస్తున్నాను· ఈ ప్రభుత్వం ఏమయినా అభివృద్ధి వెనుపు ప్రయాణం చేస్తున్నదా? అభివృద్ధికి అడ్డంగా నిలుస్తున్నది· ఇప్పటికైనా కనీసం ఒక్కటి గమనించాలి· ఈ పొరపాటును గమనించి, సవరించుకునే ప్రయత్నం చెయ్యాలి·

(ఇంటరప్షన్)

అర్థంచేసుకునే ప్రయత్నం చెయ్యకపోతే, చెప్పి మాత్రం ప్రయోజనం ఏమిటి? డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కు కాకుండా, నాన్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కు ఖర్చుచేసే డబ్బు, దినదినానికీ తగ్గాలి· పెరగకూడదు· కానీ ఆ సూచనలేదు· 1986-87లో ఈ డబ్బు-మొత్తం-మీద 27·98 శాతం ఉంది· 1987-88లో 26·86 శాతం ఉంది· ఈనాడు చూస్తే 29·69 శాతానికి పెరిగింది· వృధాగా పోయే డబ్బు పెరిగింది· డెవలప్ అయ్యే డబ్బు తగ్గింది· అంటే మనం ఎటు పోతున్నాము అన్నది గౌరవ సభ్యులు గమనించాలని మనవిచేస్తున్నాను· అభివృద్ధి కార్యక్రమాలను పెంచి, నాన్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను తగ్గించి, డబ్బును సక్రమంగా ఉపయోగించి, రాష్ట్రాన్ని అభివృద్ధికి తెచ్చే ఆర్థిక సోపానాన్ని పెంచే ప్రయత్నం చెయ్యడంలేదు· ఇది ఏమాత్రం ఉపయోగంకాదు· ప్రజానీకానికీ, రాష్ట్రానికీ ఏవిధంగానూ

ఉపయోగించదు· గ్రామీణ ప్రాంతాలకు చేసిన సహాయం ఏమిటి అని ప్రశ్నిస్తున్నాను· వ్యవసాయం కోసం ఏంచేశారు? గత సంవత్సరాలతో ఈ సంవత్సరం బడ్జెటును పోలిస్తే, వ్యవసాయానికి అధికంగా, ప్రత్యేకంగా కేటాయింపులుచేసి, వ్యవసాయాన్ని అభివృద్ధిచేసే విధానాలు ఏమి అవలంభిస్తున్నారో తెలియదు· ఎరువుల ధరలు బాగా పెరిగాయి 40 శాతం పెంచారు· రైతు ఆర్థిక పరిస్థితి దిగజారింది· పంటలువండించే శక్తిసన్నగిల్లుతొంది· దేశంలో, రాష్ట్రంలో కూడా తక్కువగా పంటలుపండే అవకాశం ఏర్పడింది· దీనివల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతినడమే కాక రైతు పెర్ క్యాపిటా ఇన్‌కం తగ్గిపోయే పరిస్థితి ఏర్పడింది· ఇది గమనించాలి, దీని కోసం చేసిన సహాయం ఏమిటి? ఏ విధంగా పంటలు పెంచాలి, నూతన పద్ధతులలో వ్యవసాయంచేసే మార్గాలేమిటి అనేది ఆలోచించాలి వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులో చేయాలి· వాటిపై సబ్సిడీలిచ్చే ప్రయత్నం చేయాలి ఈరోజున రైతుకు పెట్టుబడికి కూడా డబ్బులేకుండా పోయింది గ్రామాలలో రైతులు డబ్బుకోసం నానా ఇబ్బందులూ పడుతున్నారు· మా ప్రభుత్వం కేంద్రంలో ఉండగా, ఒక్కొక్క రైతుకు రూ· 10 వేలు అప్పును మాఫీచేసింది· ఆ విధంగా ప్రభుత్వం రైతులకు సహాయంచేసే ఉద్దేశంతో ముందుకు వచ్చింది· ఇప్పుడు రైతులను క్రుంగదీసే విధంగా, రైతు ఆర్థికపరిస్థితిని దిగజార్చే విధంగా చేస్తున్నారు· ఒక్కసారి ఆలోచించాలి· కోఆపరేటివ్ సొసైటీలు ఈరోజు పనిచెయ్యడం లేదని మనవిచేస్తున్నాను· గ్రామీణ ప్రాంతాలలో రైతుకు అందించే వ్యవసాయ పరపతికి ముందుకు రావడంలేదు· ఈ ప్రభుత్వం ఏవిధంగా కూడా రైతులను ఆదుకునే ప్రయత్నం చెయ్యడంలేదు· ఇక ఇరిగేషన్ విషయం తీసుకుంటే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉంది· దీనిని 10 సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టారు ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే పది లక్షల ఎకరాలకు నీరు అంది, సాగులోకి వస్తుందని, పథకం చేపట్టారు· కానీ ఈనాడు కేవలం మూడు లక్షలకు మించి సాగులోకి రావడంలేదే ఈ ప్రాజెక్టును త్వరితంగా అభివృద్ధిచేసి, సాగులోకి రావలసిన భూమిని ఎక్కువచేసే ప్రయత్నం ఏ మాత్రం చెయ్యడంలేదే· ఇది వెనుకబడిన ప్రాంతాలలో గల ప్రాజెక్టు, పీడిత ప్రజానీకానికి సహాయంచేసే ప్రాజెక్టు· దీని ప్రాముఖ్యతను గమనించడంలేదు· ప్రపంచ బ్యాంక్ సహాయం కూడా ఉంది· ఆ సహాయాన్ని అందుకుని, సకాలంలో పనులుచేసి, రైతులకు నీరు అందించే ప్రయత్నం ఏమాత్రం చెయ్యడంలేదే ఎందుకు వెనక్కిపోతున్నారు? వారి తగాదాలతో, ఇటువంటి కార్యక్రమాల మీద శ్రద్ధవహించక, సమయం ఇవ్వకపోవడమే కాదా? జూరాల ప్రాజెక్టు ఉంది· 1981లో దీనిని ప్రారంభించారు· 4 సంవత్సరాలలో పూర్తిచేస్తామని వాగ్దానంచేశారు· ఇప్పటికి 10 సంవత్సరాలయింది· ఇంకా నిర్మాణంలోనే ఉంది· ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది· కేటాయింపులులేవు· గత సంవత్సరం రూ· 24 కోట్లు బడ్జెటులో పెట్టారు· కానీ కేటాయించిన డబ్బు మొత్తంలో సగం కంటే ఖర్చుకాలేదు· వెనుకబడిన ప్రాంతాలకు కేటాయించిన డబ్బు· అదనంగా అవసరం అయితే ఇంకా ఎక్కడ నుంచయినా తెచ్చి, ఖర్చుచేసి, పూర్తిచేసి, వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది· ఇది గమనించడంలేదే? అర్థంచేసుకోవడం లేదే? ఎన్నిసార్లు చెప్పినా వీటి కోసం ప్రత్యేకమైన కేటాయింపులు చెయ్యడంలేదు ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టండి అని పదేపదే చెప్పడం జరిగింది కానీ దీని గురించి మచ్చుకయినా ఒక్కమాట ఆర్థికమంత్రిగారు – వారు వెనుకబడిన ప్రాంతం వారు అయినప్పటికీ చెప్పలేదు· వెనుకబడిన ప్రాంతాలను ముందుకు తెస్తాము, అభివృద్ధిచేస్తాము, సహాయం

చేస్తామనే ఒక్కమాట చెప్పలేదు· మహబూబ్‌నగర్ జిల్లాలో భీమా, దాని క్రింద సంగంబండ రిజర్వాయరు ఉంది వీటిపై చాలాసార్లు అడిగాను· అతిత్వరలో ప్రాజెక్టు నిర్మాణంచేపట్టి, పూర్తిచేస్తామనే, ఆ ప్రాంతానికి సహాయం చేస్తామనే గత ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి అందరూ చెప్పారు· కానీ దురదృష్టవశాత్తు ఈ ప్రాజెక్టులకు ఎటువంటి కేటాయింపులూ లేవు· వాటి గురించి పరిచించలేదు· చేస్తామనే మాటలేదు· మంత్రిగారు ఏమీ చెప్పలేదు· ఆర్·డి·ఎస్· కెనాల్ ఉంది మహబూబ్‌నగర్‌లో· దీని క్రింద 80 వేల ఎకరాల ఆయకట్టు ఉంది· సాగయ్యేది 50 వేల ఎకరాలు మాత్రమే· 30 వేల ఎకరాలకు నీరు అందడంలేదు· ఈ పరిస్థితులు ఈ విధంగా ఉంటే, హెడ్‌వర్క్సును కొందరు తెంచి, ఆ వచ్చే 50 వేల ఎకరాలకు కూడా నీరు రానివ్వకుండా చేశారు· అప్పుడు ఈ సభలో చెబితే కమిటీ వేశారు· కమిటీని పిలవరు, సమస్య పరిష్కారంకాదు· నీరు అందడంలేదు· ఇబ్బందిగా ఉంది· రైతులకు దినదినగండంగా ఉంది· ఎప్పుడు పంటలు ఎండిపోతాయే అనే పరిస్థితిని ఎదుర్కుంటున్నారు·

దయచేసి కనికరం ఉంచి ఇప్పటికయినా వెనుకబడిన బీదప్రజానీకానికి సహాయం చేయడానికి చర్యలుతీసుకుంటారా? తగిన డబ్బుకేటాయిస్తారా? భీమా ప్రాజెక్టు, సంగం బండ రిజర్వాయరు, ఆర్·డి·ఎస్· చేస్తారా? అని నేను ప్రశ్నిస్తున్నాను· అదేవిధంగా ఈ చిన్న చెరువుల విషయానికి వస్తే, మైనర్ ఇరిగేషన్ క్రిందకు వస్తే ఆ చెరువులను పంచాయతీరాజ్‌కు అప్పచెప్పడం జరిగింది· ఆ చెరువులు తెగిపోయి రెండు, మూడు సంవత్సరాలు అయినా కానీ వీటిని రిపేర్‌చేసే నాధుడులేకుండా పోతున్నాడు· మండలాలకు, జిల్లా పరిషత్తులకూ వీటికి సరిపోయేంత డబ్బులేదు· ప్రభుత్వం కేటాయించడంలేదు· అందువల్ల తెగిపోయిన చెరువులను కనీసం రిపేర్ చేయకపోవడంవల్ల ఆ ప్రాంతంలో ఉన్న రైతులు నానా బాధలూపడుతున్నారు· వాటి గురించి ఏమయినా చేస్తారా? రిపేర్స్‌కు తగిన కేటాయింపులు పంచాయతీరాజ్‌కు చేస్తారా?

విద్య విషయానికివస్తే – మన రాష్ట్రంలో ప్రైమరీ ఎడ్యుకేషన్ ముఖ్యంగా ఈ తెలంగాణా ప్రాంతంలో – ఆంధ్రప్రాంతం గురించి నాకు అంత తెలియదు కానీ తెలంగాణా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పాఠశాలలో ఉపాధ్యాయుల గురించి మాత్రం చెప్పాలి· వీరిలో 70 శాతం ఉపాధ్యాయులు పాఠశాలలకు రావడంలేదు· పాఠశాలలు అటెండ్ చేయడం లేదు· మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు పరిస్థితికి, ఇక్కడి పరిస్థితికే చాలా పెద్ద తేడా ఉంది· ఉపాధ్యాయుల కమిట్‌మెంట్ అన్నదిలేదు· ఈ టీచర్లను పంచాయతీరాజ్ డిపార్టుమెంటు అధీనంలో ఇవ్వడంవల్ల దినదినం చెడిపోయే పరిస్థితి· ఈ ఉపాధ్యాయులంతా గ్రామాలలో రాజకీయ కార్యకర్తలుగా ఉంటూ అక్కడుండే మండలాధ్యక్షులతో, ఎం·ఎల్·ఏ·లతో రాజకీయవేత్తలను పట్టుకుని షెరవీలు చేసుకుంటూ ఆఫీసులమట్టూ తిరుగుతున్నారు· పాఠశాలలో చదువుచెప్పే పాపానపోవడంలేదు· దీనిని ప్రభుత్వం గుర్తించాలి· ప్రాథమిక పాఠశాలలూ, లేక సెకండరీ ఎడ్యుకేషన్ వీటిని పంచాయతీరాజ్ అధీనంలో నుంచి తొలగించి ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు అధీనంలో ఉంచితే కొంతయినా పాఠశాలలు బాగుపడుతాయి· లేకపోతే తెలంగాణా ప్రాంతంలోని పాఠశాలలు బాగుపడవు· గ్రామాలలో ఉండే పిల్లలకు చదువురాదు· ఎలాంటి సహాయం కూడా వాళ్ల విషయంలో చేయనివారంగా ఉంటామని గమనించవలసిందిగా కోరుతున్నాను·

మిషన్ర్ డెప్యూటీ స్పీకర్.- డిమాండ్సు మీద మాట్లాడుదురు కానీ. కంప్లీట్ చేయండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అదేలా అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ ఉంది, పవర్, ఇండస్ట్రీస్ ఉన్నాయి.

మిషన్ర్ డెప్యూటీ స్పీకర్:- మిగతా ఫ్లోర్ లీడర్స్ వాటి గురించి చెప్పారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- పవర్ విషయంలో కొంచెం చెబుతాను. పవర్ కట్ ఎప్పుడు లేకుండా చేస్తారు? ఈ సంవత్సరమే చేయాలని నేను అనను కానీ రెండా, మూడా, లేక వచ్చే 5 సంవత్సరాలలోనా, లేక మళ్ళీ ఎన్నికయిన తరువాతా ఎప్పుడు ఈ రాష్ట్రంలో పవర్ కట్ మీద ఖచ్చితంగా చెప్పవలసింది. మీరు చెప్పేగలుగుతారా? అగ్రికల్చర్, ఇండస్ట్రీస్పైన ప్రతి సంవత్సరం కట్ పెరిగిపోతోంది కానీ తగ్గడంలేదు. ఈ సమస్య గురించి ఆలోచించి పరిష్కారంచేసే ప్రయత్నం చేస్తారా? చేస్తే ఏవిధంగా చేస్తారో ఒక మాట చెప్పలేదే?

లా అండ్ ఆర్డర్ - దీని గురించి ప్రతిరోజూ ఈ హౌసులో మాస్తున్నాం. హత్యలు, మానభంగాలు, దొంగతనాలూ, బస్ దోపిడీలు రకరకాల విధంగా జరుగుతున్న వాటి మీద వర్సిస్తున్నాం. వాటిని గురించి ప్రత్యేకంగా వర్సించడానికి నాకు మీరు అవకాశం ఇవ్వడం లేదు. చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నాయి.

మిషన్ర్ డెప్యూటీ స్పీకర్:- డిమాండ్సులో మాట్లాడుదురు లెండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మీరు ఇచ్చిన ఈ కొద్దిపాటి సమయానికే, వారు పెట్టిన అభ్యంతరానికే నా అభ్యంతరం తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఇమ్రాన్ అల్లా ఖాన్ (చంద్రాయణగుట్ట):- జనాబ్ డిప్టీ స్పీకర్ సాహబ్. హమారే ఫినాన్స మినిస్టర్ సాహబ్ నే జో బజట్ పేష్ కియా హై. ఉస్ కా హమ్ సపోర్ట్ కర్తే హైం. రెడ్డి సాహబ్ నే జో బజట్ పేష్ కియా హై -

సంతోష్ రెడ్డి صاحب اور چیف منسٹر مسٹر ابن جنار دھن ریڈی صاحب تو شہر حیدرآباد میں رہنا چاہتے ہیں لیکن شہر کی ترقی کے لئے کچھ کرنا نہیں چاہتے ہیں۔ انھوں نے تو شہر میں ۵۰، ۵۰ لاکھ روپیوں کے بنگلے بنالئے ہیں لیکن شہر کی ترقی کے لئے کچھ کرنا نہیں چاہتے ہیں۔ اسوقت میونسپل کارپوریشن کی مدت ختم ہوگئی ہے اور اب اسپیشل آفیسر کا تقرر کردیئے ہیں۔ ٹھیک ہے۔ اگر کارپوریشن کے اندر کچھ بدعنوانیاں تھیں تو ہم اسکا مقابلہ کرنے کیلئے تیار تھے۔ آپ کمی کو جج بناکر انکوائری کراسکتے تھے۔ لیکن آپ ایسا نہیں کیا۔ آپ بلدیہ کے الیکشن نہیں کروا رہے ہیں۔ کیونکہ جب بھی بلدیہ کا الیکشن ہوگا اس پر مجلس اتحاد المسلمین کا قبضہ ہوگا۔ آپ کو مجلس اتحاد المسلمین کا پاور منظور نہیں ہے اسلئے آپ نے ایک اسپیشل آفیسر کی حیثیت سے ایک آفیسر کا تقرر کردیئے ہیں اور بلدیہ کو تحلیل کردیئے ہیں۔ آپ کو ہم سے دشمنی تو رہی لیکن شہر حیدرآباد کے لوگوں سے آپ کو دشمنی نہیں تھی۔ آپ کو ان لوگوں سے محبت ہونا چاہئے تھا۔ کیونکہ ان لوگوں نے آپ کی پارٹی کے لوگوں کو ووٹ دیا ہے۔ میں سمجھتا ہوں کہ کانگریس پارٹی کے شہر حیدرآباد سے ۷ یا ۸ ایم ایل اے منتخب ہوئے ہیں۔ اسکے باوجود بلدیہ کو آج تک ایک پیسہ بھی گرانٹ نہیں دیا ہے۔ بلدیہ کو تحلیل کرکے بھی ۲ سال کا عرصہ ہوچکا۔ اسمیں ایک روپیہ کا کام بھی نہیں ہورہا ہے۔ آج سٹی کے ایم ایل اے مجبور ہیں۔ ہم بہت ہی محنت کرنے کے بعد ڈاکٹر ایم چنار یڈی صاحب نے کچھ بجٹ بلدیہ کو دیا تھا۔ لیکن اب وہ حکومت ختم ہوگئی ہے۔ اب نئے چیف منسٹر مسٹر ابن جنار دھن ریڈی صاحب بنے ہیں۔ گذشتہ چار مہینوں سے ہم مسلسل دباؤ ڈال رہے ہیں کہ سٹی ایم ایل اے کی ایک میٹنگ رکھیں۔ چیف منسٹر صاحب نے ایک میٹنگ طلب کی اور اسمیں اعلان کیا کہ ہر ایم ایل اے حلقہ کیلئے ۲۰ : ۲ لاکھ روپئے دیئے جائینگے۔ ایسا معلوم ہوتا ہے کہ پہاڑ کھود کے نکالے چوہا۔ ایک گلی میں سڑک اور ڈرینیج کی لائن ڈالیں تو ۲۰ لاکھ روپیہ ہوجاتے ہیں۔ یہ شہریان حیدرآباد کے ساتھ مذاق کیا جارہا ہے۔ سیوریج بورڈ اور واٹر ورکس کو بلدیہ سے حاصل کرلیا۔ اسلئے کہ عالمی بنک نے بلدیہ کو گرانٹ دینے کا وعدہ کیا تھا۔ اور کہا تھا کہ سیوریج بورڈ اور واٹر ورکس کو ایک جگہ ملادیں۔ ان دونوں کو ملا کر بھی کافی عرصہ ہوچکا ہے۔ لیکن آج تک ایک روپیہ گرانٹ نہیں ملا۔ اس بورڈ کے تحت شہر میں کتنا کام ہوا بتائیے کب یہ بجٹ ملنے والا ہے بتائیے۔ آپ اس تعلق سے بالکل خاموش ہیں۔ اسکے سوا آپ کے پاس کوئی جواب نہیں ہے شہر حیدرآباد کے لئے کچھ کرنا نہیں چاہتے۔ صرف ہمارے ساتھ دھوکا اور فراڈ کیا جارہا ہے۔ ہم ۱۴ سال سے اسی اسمبلی کے اندر مطالبہ کررہے ہیں کہ شہر حیدرآباد کو پینے کا پانی برابر میسر نہیں ہورہا ہے۔ محض آپ کے لوگ یہاں پر آنے کی وجہ سے۔ حیدرآباد میں لوگ دیہاتوں اور گاؤں وغیرہ سے آکر بس گئے ہیں۔ آپ ہمارا پانی پی رہے ہیں۔ ہمارا حق

پی رہے ہیں ۔ ھمیں پینے کا پانی نہیں دیا جارہا ہے ۔ اسمبلی کے اندر وعدہ کیا گیا تھا کہ پانی کرشنا سے شہر حیدرآباد کیلئے لایا جائیگا۔

(خلل اندازی)

کرشنا سے پانی لانے کیلئے ۱۹۷۸ء سے ھم مطالبہ کر رہے ہیں ۔ میں ۱۹۷۸ء سے اس اسمبلی کا ممبر ہوں ۔ میں مطالبہ کرتا ہوں کہ چاھے پانی کرشنا سے لائیں ۔ چاھے گوداوری سے لائیں ۔ لیکن پانی ضرور لائیے ۔ ڈاکٹر ایم ۔ چنا ریڈی صاحب، جب چیف منسٹر تھے اس وقت انھوں نے ایک اپوزیشن لیڈرس کی میٹنگ بلوائی تھی اسوقت ھمیں آپس میں لڑانے کی کوشش کی ۔ اسوقت کسی نے کہا کہ پانی کرشنا سے لانا چاھیئے ۔ کسی نے کہا کہ گوداوری سے لانا چاھیئے ۔ کسی نے کہا کہ ماہیر ڈیام سے لانا چاھیئے ۔ خیر یہ لڑائی ختم ھوگئی ۔ میں یہ کہونگا کہ تلگو دیشم حکومت میں بہت کچھ خرابیاں تھی ہونگی لیکن تلگو دیشم حکومت اس اسمبلی میں شہر حیدرآباد کو پانی لانے کیلئے اعلان کیا تھا کہ ھم ضرور پانی کرشنا سے لائینگے ۔ لیکن بدقسمتی سے تلگو دیشم حکومت ختم ھوگئی ۔ اب یہاں پر آپ کی حکومت آگئی ۔ ھم سمجھ رہے تھے کہ ھماری حکومت آئی ھے ۔ ھمارے لئے کچھ کام کریگی لیکن وھی پرانی پالیسی اختیار کی ۔ چنا ریڈی صاحب نے پھر وھی کام کیا کہ ایک ایکسپرٹ کمیٹی بنائی ۔ انھوں نے بھی وھی تجویز پیش کردی کہ پانی صرف کرشنا ھی سے لانا چاھیئے ۔ سٹی کے ایم ایل ایز کی بھی ایک میٹنگ رکھی تھی اسمیں بھی ھم نے یہی مطالبہ کیا تھا کہ پانی کرشنا سے لانا چاھیئے ۔ لیکن بدقسمتی سے ڈاکٹر ایم ۔ چنا ریڈی صاحب چیف منسٹری سے ھٹ گئے ۔ اب مسٹر این ۔ جناردھن ریڈی صاحب آگئے ھیں ۔ اب وہ خاموش بیٹھے ھوئے ھیں ۔ پانی کا مسئلہ ایک سنگین بنا ھوا ھے ۔ میں حکومت کو وارننگ دیتا ھوں کہ اس اسمبلی سیشن کے ختم ھونے تک کرشنا سے پانی لانے کا اعلان کرنا چاھیئے ۔ ورنہ نہیں تو ھم اسمبلی میں دھرنا دینگے اور اسمبلی چلنے نہیں دینگے ۔ ھم پیاسے رھنے کیلئے خاموش نہیں رہ سکتے ۔ حکومت کو چاھیئے کہ جلد سے جلد پانی کرشنا سے لانے کا اعلان کریں ۔ آنجہانی مسٹر انجیا صاحب کے زمانے میں شہر حیدرآباد کی ترقی کیلئے انھوں نے ایک قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی قائم کئے تھے ۔ وہ ایک اچھے آدمی تھے ۔ وہ اپنے دور میں کچھ کرنے کی ضرور کوشش کئے تھے لیکن نہیں کرسکے ۔ تلگو دیشم حکومت اس اتھارٹی کو ۱۹۸۶ء ۔ ۱۹۸۷ء میں ۷ کروڑ روپئے دی تھی ۔ اسکے بعد ۱۹۸۹ء میں کانگریس حکومت نے اس اتھارٹی کو ۵۰ کروڑ روپئے دیئے ھیں ۔ آپ بتلائیے کیا یہ شہری عوام کے ساتھ مذاق نہیں ھو رھا ھے ۔ کیا ۵۰ کروڑ روپیے بس ھو سکتے ھیں ۔ تلگو دیشم حکومت ۸۷ ۔ ۱۹۸۶ء میں ۷ کروڑ روپئے دیئے تھے ۔ آج سارے ھندوستان میں پیسے کی قدر کس حد تک گھٹ گئی ھے ۔ اب پیسے کی کوئی قدر نہیں ھے ۔ اس لحاظ سے حکومت کو چاھیئے تھا کہ کم سے کم ۱۴ کروڑ روپیہ اس اتھارٹی کو دیتے ۔ ۵۰ کروڑ روپیہ اس اتھارٹی کو دیئے ھیں اسکا اس بجٹ میں کوئی تذکرہ نہیں ھے ۔ فائنانشیل ایر شروع ھوکر بھی اتنے مہینہ ھو چکے ابھی تک اس اتھارٹی کو کوئی بجٹ نہیں جاری کیا گیا ۔ مدینہ بلڈنگ سے چندرائن گٹہ ایکس روڈ تک سڑک کی توسیع کا کام گذشتہ ۶ سال سے چل رہا ھے ۔ اس کام کیلئے صرف ۲۰ لاکھ ، ۲۵ لاکھ روپئے خیرات کے طور پر دے رھے ھیں ۔ آخر یہ روڈ وائڈننگ کب پوری ھوگی ۔ دوکانات کو توڑ دیا جارھا ھے ، گھر والوں کو بے گھر کردیا جارھا ھے ۔ لیکن ابھی سڑکوں کی کشادگی کا کام ختم نہیں ھوا ۔ ارجن راؤ صاحب کو اسپیشل آفیسر مقرر کیا تھا ۔ انھوں نے اسمبلی کے سامنے کی روڈ کو توسیع

کردی۔ انھوں نے من مانی کام کرتے گئے۔ بمبئی بیکری کو راتوں رات توڑ دیئے۔ سڑکوں کی توسیع کا کام نہیں ہو رہا ہے۔ پرانے شہر میں ڈرینیج کا کیا انتظام ہے۔ سڑکوں کا کیا انتظام ہے۔ پانی کا کیا انتظام ہے۔ لائیٹ کا کیا انتظام ہے۔ میئر سنتوشر ریڈی صاحب اور چیف منسٹر مسٹر این۔ جنار دھن ریڈی صاحب کے بنگلہ کا ایک کتا لاکر پرانے شہر کے سلم علاقوں میں لاکر باندھ دیا جائے تو وہ صبح تک مر جائیگا۔ ایسی زندگی ہم گذار رہے ہیں۔ جب کبھی بھی ہم کہتے ہیں تو آپ لوگوں کو غصہ آجاتا ہے۔ سٹی کی کیا حالت ہے۔ پرانے شہر میں ہم کس طریقہ سے رہ رہے ہیں۔ اردو کا مسئلہ بھی بڑا ہی پڑا ہوا ہے۔ ایمرجنسی کے زمانے میں کانگریس پارٹی کے لوگ اردو میں تقاریر کرتے ہیں اور کہتے ہیں کہ اردو ہماری زبان ہے۔ اردو ایک پیاری زبان ہے اردو ہندوستان کی زبان ہے اردو ہماری بھاشا ہے۔ یہ کہکر ہمیں ہم سال سے بیوقوف بنا رہے ہیں۔ عدالت میں اردو حلف نامہ بھی نہیں دے سکتے۔ کوئی پولیس اسٹیشن میں سب انسپکٹر کو اردو میں درخواست نہیں دے سکتے۔ کئی محکموں میں اردو داں عملہ نہیں ہے۔ اردو مدارس میں ٹیچرس نہیں ہیں۔ ۱۸۰۰۰ ٹیچرس کی جائیدادیں خالی پڑی ہوئی ہیں۔ ان خالی جائیدادوں کو پر نہیں کیا جا رہا ہے۔ اردو کی ترقی کیلئے ۱۹۹۱ بجٹ میں کوئی گنجائش نہیں رکھی گئی ہے۔ اردو کی ترقی کیلئے ۱۰ کروڑ، ۱۵ کروڑ روپیے سے اردو اکیڈیمی بنا دیئے اور ایک ٹوپی والے کو اسکا صدر بنا دیئے۔ چند لوگوں کو اردو اکیڈیمی کے بورڈ کے ممبرس بنا دیئے۔ انھیں ۱۰ ہزار، ۱۵ ہزار روپیے خیرات دے دیئے۔ ان لوگوں سے اخبارات میں جھوٹے بیانات دلا دیئے کہ اردو کیلئے بہت اچھا کام ہو رہا ہے۔ کانگریس کے زمانے میں ہی ایک جی او ۶۷۳ نکالا گیا تھا۔ لیکن اسکو روبعمل نہیں لایا گیا۔ یہ جی او آپ ہی کی حکومت کے زمانے میں ہی نکالا گیا تھا۔ آپ اس تعلق سے بالکل خاموش بیٹھے ہوئے ہیں۔ مائناریٹیز کے مسائل ہیں۔ بالخصوص مسلمانوں کے مسائل ہیں آپ انصاف کرنا چاہیئے۔ ہمکو آپ کے ساتھ لیکر چلنا چاہیئے۔ ہمارے مسائل کو سننا چاہیئے۔ اور ہمارے ساتھ سوتیلا برتاؤ کرنا ہوگا۔ ہم آپکی مخالفت کرنا نہیں چاہتے۔ ہم آپکے ساتھ ملکر چلنا چاہتے ہیں۔ آپ ہمیں چھوٹے بھائیوں کی حیثیت سے گلے لگانا چاہیئے۔ مدارس کا کیا حال ہے۔ ابھی ہمارے نرسا ریڈی صاحب نے جنرل ایجوکیشن کے تعلق سے کہا ہے کہ تلنگانہ پردیش میں مدارس کا کیا حال ہے۔ سرکاری مدارس میں بچوں کو جھاڑوں کے نیچے بٹھا کر پڑھایا جا رہا ہے۔ مدارس میں فرنیچر نہیں ہے۔ میں سنتوش ریڈی صاحب سے کہنا چاہتا ہوں کہ ابھی ایوان سے نکل کر میرے ساتھ حیدرآباد کے سرکاری مدارس کا دورہ کریں۔ میں بتاؤں گا کہ مدارس کا کیا حال ہے۔ خود ہیڈ ماسٹر اپنے گھر سے ایک کرسی ساتھ لاتا ہے اور جب گھر جاتے وقت اپنی کرسی ساتھ لے جاتا ہے۔ بچے جھاڑوں کے نیچے بیٹھ کر تعلیم حاصل کر رہے ہیں۔ موسم گرما اور بارش کے موسم میں بھی بچوں کو بیٹھنے کیلئے کوئی سہارا نہیں ہے۔ منسٹر صاحب تو بڑے بڑے بنگلوں میں بیٹھ کر جاب کتاب کا الٹ پھیر کرنے میں مصروف رہتے ہیں کہ کب منسٹری ختم ہونے والی ہے معلوم نہیں۔ جلد سے جلد جو کچھ کام ہیں وہ ختم کرنے میں مصروف رہتے ہیں۔ مدارس کو جاکر دیکھیں تو معلوم ہوگا کتنے معصوم بچوں کا کیا حال ہے۔ ان بچوں کو اپنے بچے سمجھیں۔ مدارس کے لئے کوئی سرکاری بلڈنگ نہیں ہے۔ سب کرایہ کے مکانات میں اسکول چل رہے ہیں۔ ۳۰، ۴۰ سال پرانے ہوگئے ہیں۔ خود یونیورسٹی کے بازو ایک ہائی اسکول ہے۔ جسکی دیواریں اور چھت گر گئے ہیں۔

لیکن اسکول برابر چل رہا ہے۔ اسکولس کیلئے بھی ایک ہاؤسنگ کارپوریشن قائم کرنا چاہیئے۔ میں نے اس تعلق سے ہمیشہ میری تقریر میں کہتے آرہا ہوں کہ مدارس کے بلڈنگ کیلئے ایک ہاؤسنگ کارپوریشن بنایا جائے۔ لوگوں کی جہالت کی وجہ سے بعض لوگ انکو استعمال کر رہے ہیں۔ جسکی وجہ سے فرقہ وارانہ فسادات ہو رہے ہیں جب لوگ پڑھے لکھے ہو جائینگے انھیں ملازمتیں مل جائینگی۔ انکے بچے پڑھ جائینگے تو لوگ خود بخود سیاسی شعبدے بازی میں نہیں آئینگے۔ فرقہ وارانہ فسادات ختم ہو جائینگے۔ لیکن آپ ایسا کرنا نہیں چاہتے۔ مدارس کے بلڈنگ کیلئے کم سے کم ۲۰ کروڑ روپئے اپنے بجٹ میں مختص کرنا چاہیئے تھا۔ اس لحاظ سے آندھرا پردیش ماٹاریٹیز نیاشی کارپوریشن ہے۔ آپ ہمارے دوست ہیں۔ مسلمانوں کے دوست ہیں۔ غریبوں کے دوست ہیں۔ ہم توقع کر رہے تھے کہ ہماری حکومت آگئی ہے ہم مانگ کر رہے تھے۔ آپ نے ماٹاریٹیز فینانس کارپوریشن کیلئے سو کروڑ کمیٹی بنائی جسمیں جوجانی ڈپٹی اسپیکر اور ماننڈرا ریڈی صاحب رکن تھے۔ انھوں نے حکومت سے سفارش کی تھی کہ ۵ کروڑ روپیہ سالانہ اس کارپوریشن کو دیا جائے۔ سفارش کو روبہ عمل نہیں لایا گیا۔ اس کارپوریشن سے قرضہ لینے کیلئے غریب غریب لوگ بچے اور مدرسے جاتے ہیں۔ یہ آفس خیریت آباد میں واقع ہے۔ وہاں پر لوگ جہاں تہاں کی بی کا چشمہ اور الا بستھر سے شہر کے کونے کونے سے لوگ جاتے ہیں۔ بعض چھوٹے انٹرسٹرنز ڈالنے قرضہ حاصل کرنیکی غرض سے کارپوریشن جاتے ہیں۔ وہاں ہر کارپوریشن والے صرف مارجن منی منظور کرکے بنکوں کو بھیج دیتے ہیں۔ بنکوں پر آپ کا کوئی کنٹرول نہیں ہے۔ ماٹاریٹیز فینانس کارپوریشن ایک گورنمنٹ ادارہ ہے۔ یہ کوئی بنیہ کا کھاتہ نہیں ہے یا کوئی مارواڑی کی دوکان نہیں ہے۔ آفیسرس سفارش کرکے کیسی بنک کو بھیج دیتے ہیں۔ بنک والے یہ کاروائی اٹھا کر پھینک دیتے ہیں جو اپنے روزگار ہو جاتا ہے۔ اگر جو ہوا ہو انہیں اپل ایز اور کونسلرس کو اس اسکیم کے تحت قرضہ دلانے کی سفارش کرنے کے لئے فارمس دیئے گئے۔ جسمیں دکانداں اور ٹھیلہ بنڈیوں کو ۶ ہزار روپئے سے ۱۰ ہزار روپئے قرضہ دینے کا وعدہ کیا گیا۔ بلدیہ سے یہ کاروائیاں بنکوں کو بھیج دیئے گئے جسمیں سے صرف ۵ فیصد لوگوں کو قرض اجرا کیا گیا۔ باقی ۹۵ فیصد لوگوں کو نامنظور کیا گیا۔ غریب لوگ ۷ ہزار روپئے کی لالچ میں ایک ہزار روپیہ بارہ سو روپیہ آٹو کے کرایہ وغیرہ میں خرچ کر لئے ہیں۔ اس پوٹ میں ماٹاریٹیز فینانس کارپوریشن کے تعلق سے کوئی ذکر نہیں ہے۔ ماٹاریٹیز کمیشن کی رپورٹس تقریباً ۷ سال سے تعطل میں پڑی ہوئی ہیں۔ اس کمیشن کے چیرمن تلگو دیشم کے زمانے میں مسٹر النصر بیگ صاحب تھے۔ آپ کے زمانے میں جسٹس انصاری صاحب تھے۔ انھوں نے کتنے ماٹاریٹیز کے لئے اپنی رپورٹس میں کتنے سفارشات کئے ہیں۔ آپ ۷ سال سے ان رپورٹس کو اٹھا کر بھی نہیں دیکھا۔ تلگو دیشم حکومت اس طرف توجہ کی بلکہ آپ کی حکومت کوئی توجہ نہیں دے رہی ہے۔ ہمارے ساتھ ناانصافی ہو رہی ہے۔ کتنے رپورٹس حکومت کو پیش کئے گئے۔ لیکن کوئی بھی حکومت ان رپورٹس کو پڑھ کر دیکھنا بھی گوارہ نہیں کیا۔ اقلیتوں بالخصوص مسلمانوں کے ساتھ اتنی بھی دلچسپی نہیں ہے کہ اقلیتوں کے کیا مسائل ہیں انکے مسائل کو پورا کرنیکی فرصت نہیں ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ یہ سیشن ختم ہونے سے پہلے یہ رپورٹس اسمبلی میں پیش کرنا چاہیئے۔ دوسرا مسئلہ یہ ہیکہ وقف بورڈ کا مسئلہ ہے۔ اردو کا مسئلہ ہے۔ ہمارے

ساتھ انصاف نہیں ہو رہا ہے ۔ ہمارے ساتھ ظلم کیا جا رہا ہے ۔ مسلم وقف بورڈ کو (Statutory powers) نہیں ہے ۔ اس بورڈ کو اسٹاچوٹری پاور (Statutory powers) دینا چاہیئے ۔ جس طریقہ سے ہندو وقف بورڈ کو حاصل ہے ۔ جب مندر کی زمین کوئی بھی لینڈ گرابنگ کرتا ہے ۔ اس کے خلاف انکا چیف ایکزیکیٹیو آفیسر قانونی کارروائی کرتا ہے ۔ لیکن یہ اختیارات مسلم وقف بورڈ کو حاصل نہیں ہیں ۔ وقف بورڈ میں ایک اسپیشل آفیسر بنا دیئے ہیں ۔ اسمیں ایک چیرمن اور ممبرس جو اپنے پسندیدہ غلاموں کو بنا دیئے ہیں ۔ لوگ قبرستانوں کو مسمار کر رہے ہیں ۔ وقف بورڈ کی جائدادوں پر قبضہ کر رہے ہیں ۔ کوئی دیکھنے والا نہیں ہے ۔ یہ لوگ جائیداد کو لاکھوں روپیوں میں فروخت کر رہے ہیں ۔ سنتوش ریڈی صاحب آپ کو میں یہ بتانا چاہتا ہوں کہ آج سے ۱۲ سال پہلے ایک سروے ہوا تھا ۔ اس وقت تلنگانہ کے اندر وقف بورڈ کی جائیداد ۴۸ کروڑ روپئے تھی ۔ آندھرا میں میں سمجھتا ہوں کہ تین گنا سے بھی زیادہ ہونگی ۔ اس طریقہ سے جملہ جائیداد ۲۰۰ کروڑ روپیہ کی ہے ۔ ہندو وقف بورڈ کو گورنمنٹ چلاتی ہے اسی طریقہ سے مسلم وقف بورڈ کو بھی گورنمنٹ چلانا چاہیئے ۔ مسلم وقف بورڈ کو (Statutory powers) دیا جائے ۔ وقف بورڈ کی زمین جو بھی لینڈ گرابنگ کر رہے ہیں چاہے وہ مسلمان ہو یا ہندو ہو اسکے خلاف سخت سے سخت قانونی کارروائی کرنا چاہیئے ۔ اور اس جائداد کی حفاظت کرنا چاہیئے ۔ ۲۰۰ کروڑ روپیے کی جائداد ہے ۔ اس سے کئی انڈسٹریز کھولے جا سکتے ہیں ۔ وقف بورڈ کی جائداد کو تباہ و برباد کرنا چاہتے ہیں ۔ مسلمانوں کی جائداد کو کوئی فائدہ نہیں پہنچانا چاہتے ہیں ۔ بورڈ میں کسی کو چیرمن اور کسی کو ممبرس بنا دیئے ہیں ۔ اسکے سوا کچھ کرنا نہیں چاہتے ۔ ہندو وقف بورڈ کو حکومت جس طریقہ سے چلا رہی ہے اسی طریقہ سے مسلم وقف بورڈ کو چلانا چاہیئے ۔ مسلم وقف بورڈ کی راست نگرانی حکومت کرنا چاہیئے ۔ چیف منسٹر کو چاہیئے کہ وہ چیف پیٹرن (Chief Patron) کی حیثیت سے مسلمانوں کی جائداد کی نگہبانی کرنا چاہیئے ۔

میڈیکل اینڈ ہیلت کو دیکھیں تو معلوم ہوگا کہ جتنے بھی سرکاری دواخانہ ہیں اسمیں دوائیاں نہیں مل رہی ہیں ۔ شہر حیدرآباد کا سب سے بڑا دواخانہ عثمانیہ ہاسپٹل ہے ۔ سنتوش ریڈی صاحب آپ میرے ساتھ چلیئے میں بتلاؤنگا کہ وہاں پر کیا کیا دوائیں ہیں ۔ ہر مریض کو اکثر باہر سے لالینا پڑتا ہے ۔ یہاں تک کہ روئی بھی باہر سے خرید کر لالینا پڑتا ہے ۔ غریب لوگوں کی صحت کے لئے آپ پیسہ خرچ کرنا نہیں چاہتے ۔ دوائیوں کے لئے بجٹ میں کوئی گنجائش نہیں رکھے ہیں بارکس میں ایک ۳۰ بڈ کا ہاسپٹل ہے ۔ اسکا نام خود ۳۰ بڈ ہاسپٹل ہے ۔ یہ ہاسپٹل قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی والوں نے بنایا تھا ۔ اس دواخانہ کو میڈیکل اینڈ ہیلت کے حوالہ کر دیا گیا ۔ وہاں ایک بڈ بھی نہیں ہے ۔ وہاں پر کوئی ڈاکٹر نہیں ہے ۔ کمپونڈر دو دن اور تین دن میں ایک مرتبہ آتا ہے ۔ کیونکہ وہاں پر بھی کوئی دوائیاں نہیں ہے ۔ بارکس دواخانہ کو کوتاپیٹ تیگل کنٹہ وغیرہ سے آتے ہیں ۔ سوا ضعات سے لوگ علاج کے لئے عثمانیہ ہاسپٹل آنے کیلئے غریب لوگوں کو ۲۵ کیلو میٹر کا فاصلہ طئے کر کے آنا پڑتا ہے ۔ اسلئے لوگ بارکس ہاسپٹل کو آجاتے ہیں ۔ میڈیکل اینڈ ہیلت کے لئے کوئی بجٹ نہیں رکھا گیا ہے ۔ غریب [illegible] ہیں ان کو رعایت دینے کا وعدہ کرتے ہیں ۔ میرے

ساتھ چلیئے میں بتاؤنگا کہ گرین کارڈ رکھنے والوں کے ساتھ کیا مذاق کیا جارہا ہے۔ جب غریب آدمی علاج کے لئے نظام آرتھوپیڈک ہاسپٹل آتا ہے وہ علاج کے بعد مرجاتا ہے تو اسکی نعش روک لی جاتی ہے۔ ایک چشم دید واقعہ ہے ایک غریب آدمی علاج کے لئے آیا تھا۔ علاج کے دوران وہ مرگیا۔ اسکا بل ۲۸۰۰۰ ہزار روپیہ ہوا تھا۔ لیکن گرین کارڈ رکھنے کی وجہ سے اسے ۱۴ ہزار روپیہ دینا پڑرہا تھا لیکن وہ اس موقف میں بھی نہیں تھا کہ وہ ۱۴ ہزار روپیہ دے سکے تو وہ نعش روک لی گئی اور آفس کی طرف سے کہا گیا کہ ۱۴ ہزار روپیہ دینے کے بعد نعش لے جاسکتے ہیں۔ بتایئے غریب لوگوں کے ساتھ مذاق نہیں تو اور کیا ہورہا ہے۔ چیف منسٹر اور وزیر بلدیہ سے گذارش کرتا ہوں کہ ایک ایک اڈوائزری کمیٹی بنائی جائے جیسی سٹی کے ایم ایل ایز اس کمیٹی کے ممبر ہونگے اور چیرمن وزیر بلدی ہونگے۔ ضلع وار بھی ایک کمیٹی ہو۔ اس طریقہ سے شہر حیدرآباد میں بھی ایک ضلعی کمیٹی بنائی جائے۔ جسمیں شہر حیدرآباد کے ایم ایل ایز اسکے ممبرس اور چیرمن ضلع کلکٹر ہو۔ اسکی میٹنگ کلکٹر آفس میں ہو۔ کلکٹر آفس میں ہماری سننے والا کوئی نہیں ہے۔ حیدرآباد ضلع کی ترقی کے لئے ایک اڈوائزری کمیٹی جلد سے جلد بنائی جائے۔ آخر میں میں یہ کہونگا کہ کانگریس پارٹی مسلمانوں سے دوستی کا دم بھرتی ہے۔ نرسمہاریڈی صاحب، سنتوش ریڈی صاحب اور بھوجانی صاحب جانتے ہیں کہ تلگودیشم کے زمانے میں کم سے کم ۴ مسلمان منسٹر ہوتے تھے۔ آپ کم سے کم ۴ مسلمان منسٹر بناکر مسلمانوں کو بتلا دینا چاہیئے تھا کہ ہم مسلمانوں کے مسائل حل کرنا چاہتے ہیں۔ پہلے مسٹر شبیر علی منسٹر تھا اسے بھی رات مار کر باہر نکال دیئے۔ آپ کے پاس کتنا زور ہے، ریڈی کا زور ہے، برہمن کا زور ہے، کاپو کا زور ہے لیکن آپکے پاس صرف مسلمان بیدم ہے اسلئے آپکی کابینہ میں صرف ایک ہی مسلمان منسٹر ہے۔ بڑی افسوس کی بات ہے وہ بھی بیچارہ آدھا ادھر آدھا ادھر کدھر ہے معلوم نہیں۔ آپکی کابینہ میں صرف ایک نمک کے کنکر کو رکھے ہیں۔ وہ اکیلا کیبنیٹ میں کتنا چیخے گا کتنا چلائیگا آپ اپنی کابینہ میں ۴ منسٹرس مسلمان رکھنا چاہیئے تھا۔ کیا مسلمان آپکے پاس اتنے کمزور ہوگئے ہیں۔ کیا آپکو مسلمان ووٹ نہیں دیئے۔ کیا آپ کو ووٹ دینا غلطی تھا۔ بتایئے آخر مسلمانوں کی کیا غلطی تھی۔ آپ اپنی منسٹری میں ۴ مسلمان رکھنا چاہیئے تھا۔ اور مسلمانوں کو بتادینا چاہئے تھا کہ ہم مسلمانوں کے کتنے اچھے دوست ہیں۔ ان کو عزت دینا چاہتے ہیں۔ آپ نے مسلمانوں کی بڑی بے عزتی کی ہے۔ اتنا گرادیئے ہیں کہ مسلمانوں کو اپنی کابینہ میں رکھنا نہیں چاہتے۔ لا اینڈ آرڈر کے تعلق سے بجٹ میں کچھ نہیں کہا گیا۔ میں ۱۹۷۸ء سے اس اسمبلی کا ممبر ہوں۔ اس وقت آندھرا پردیش کیلئے ایک آئی جی رہتا تھا اسکے بعد ایک ڈی جی پی ہوتا تھا لیکن آجکل لاکھوں آفیسرس ہوگئے ہیں۔ گلی گلی ڈی جی پی اور ڈی آئی جی ہوگئے ہیں۔ میں یہ بتلانا چاہتا ہوں کہ تلگودیشم کے زمانے میں لا اینڈ آرڈر کا مسئلہ تو اچھا تھا۔ اسمیں کئی برائیاں تھی ہونگی لیکن لا اینڈ آرڈر اچھا ہونیکی وجہ سے تلگودیشم حکومت کے زمانے میں کم سے کم فسادات نہیں ہورہے تھے۔ یہاں پر کانگریس کا قدم آیا۔ کانگریس پارٹی کو اقتدار ملا فسادات شروع ہوئے۔ آپ بھی پاور حاصل کرنے کیلئے یہاں پر فساد کرادیئے ہم لوگ فساد میں برباد ہوگئے کتنے غریب مسلمانوں کو نقصان ہوا کتنے غریب ہندوؤں کو نقصان ہوا۔ آپ پاور حاصل کرنے کیلئے ہمیں آلہ کار بنادیا۔ آج تک بھی کتنے معصوم مسلمانوں کو پولیس گرفتار کررہی ہے کتنے معصوم ہندوؤں کو بھی گرفتار کررہی ہے۔ آج بھی ایک چھوٹے واقعہ پر پولیس ان لوگوں پر دس دس دفعات ڈال رہی ہے اور انکو جیلوں میں بھیج رہی ہے۔ یہاں پر لا اینڈ آرڈر کا مسئلہ ہے۔ ٹرافک کا مسئلہ ہے۔ بہرحال میں یہ کہنا چاہتا ہوں کہ ان سب باتوں پر غور کریں۔ مسٹر سنتوش ریڈی صاحب میرے ایک قدیم ساتھی ہیں۔ ان سے درخواست کرتا ہوں کہ کیبنیٹ میں بیٹھ کر ہمارے مسائل حل کروائیں۔

శ్రీ వి· జగపతిరావు (కరీంనగర్):– అధ్యక్షా, ఆలస్యంగా అయినా దాదాపు అయిదు రోజుల చర్చ తరువాత పదిమంది సంఖ్యాబలం కలిగినటువంటి, అధికారి పార్టీకి మిత్ర పక్షము అయినటువంటి మాకు అవకాశం యిచ్చినందుకు మొదట మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను· సంతోషరెడ్డిగారు చాలా కాలము నుండి నాకు మిత్రులు, దగ్గరి స్నేహితులు కూడ· అయితే నేను వారు ప్రవేశపెట్టిన బడ్జెటును కొన్ని కండిషన్స్‌తో మాత్రము సపోర్టు చేస్తున్నాను తప్ప పూర్తి ఆమోదం తెలుపడానికి సిద్ధంగాలేనని మనవి చేస్తున్నాను· ఈ బడ్జెటులో మొదట్లో ఏమి చెప్పారంటే, పేదప్రజానీకం యొక్క ఆశలను, ఆకాంక్షలను ప్రతిబింబించే బడ్జెటు యిది అని· ముఖ్యమంత్రిగారు ఒకసారి చెప్పారు, సంతోషరెడ్డిగారు మరొకసారి చెప్పారు· దానిని నేను అంగీకరించడంలేదు· ఎందుకంటే ఎన్నో సమస్యలన్నన – నిరుద్యోగ సమస్యగాని, మంచినీటి సమస్యగాని,· విద్యకు సంబంధించిన విషయాలన్నగాని, వేటిమీద కూడ – సరైన న్యాయం జరిగిందని నేను అనుకోవడంలేదు· దానిని అంకెలతో నిరూపించగలను· ఇప్పుడు ఏడవ పంచవర్ష ప్రణాళిక ముగిసింది· 1990–91 సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళిక క్రింద గుర్తించారు ఎందుకంటే ఏడవ ప్రణాళిక ముగిసినా, ఎనిమిదవ ప్రణాళికకు సంబంధించి మార్గదర్శక సూత్రాలుగాని ఇతర గైడ్‌లైన్సుగాని ఖ్రేంకాలేదు గాబట్టి 90–91, 91–92 సంవత్సరాలకు సంబంధించి వార్షిక ప్రణాళికలుగా గుర్తించమని చెప్పడం జరిగింది· నేను ప్రభుత్వముతో, ఆర్థికమంత్రిగారితో మనవిచేసేదేమంటే – ఏడవ ప్రణాళికలో ఏవైతే లోటుపాట్లు జరిగాయో ఏ సెక్టరుకు అయితే అన్యాయం జరిగిందో, ఏ వెనుకబడిన ప్రాంతాలకు అయితే అన్యాయం జరిగిందో, వాటికి న్యాయం సమకూర్చడానికి ప్రత్యేక శ్రద్ధను యీ వార్షిక ప్రణాళికలలో తీసుకోవాలని మనవిచేస్తున్నాను· ప్రతి సెక్టారుకు సంబంధించి డీటెయిల్డ్‌గా చెప్పగలను· ఉదాహరణకు ఇరిగేషను విషయం చూస్తే, శ్రీరాంసాగర్ ప్రాజక్టుమీద ఏడవ పంచవర్ష ప్రణాళికలో 350 కోట్లుపెడితే 177 కోట్లు మాత్రము ఖర్చుచేశారు· ఆ రకంగా సెక్టారు వైజ్ లెక్కలు చూచినప్పుడు ఏడవ ప్రణాళికలో అన్ని రంగాలలోను కూడ అభివృద్ధి కుంటు పడిపోయింది·

1985–90 మధ్యలో విద్యకాని, వైద్యంకాని, సేద్యపునీరుకాని, మంచినీరు పథకాలు కాని – వీటన్నింటి డిటెయిల్సు ప్రభుత్వం కావాలని అంటే సేకరించుకోగలరు, కావాలని అంటే మేము కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము· ఇప్పుడు 1992–93లో 8వ పంచవర్ష ప్రణాళిక ఏద్దైతే రూపొందించబడుతుందో దానికి సంబంధించినటువంటి రాష్ట్ర దృక్పథం, జాతీయ దృక్పథంలో ఆలోచించేదిగా ఉండాలి· వెనుకబడిన ప్రాంతాలు, అట్టడుగున ఉన్న ప్రాంతాలు, బాగా అభివృద్ధికాని ప్రాంతాల అభిప్రాయాలు, వారి దృక్పథం దృష్టిలో ఉంచుకొని 8వ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన చర్చలో అందరూ పాల్గొనేట్లు వేయాలని ఆర్థికమంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను· ఎందుకంటే 6వ పంచవర్ష ప్రణాళిక సమీక్ష చేసినప్పుడు, 7వ పంచవర్ష ప్రణాళిక సమీక్ష చేసినప్పుడు ఎన్నో లోటు పాట్లు మాకు కనిపించాయి· ఆ లోటుపాట్లలో లెవెల్సు ఆఫ్ డెవలప్‌మెంటు ఉంది, అంచల్ డెవలప్‌మెంటు వివిధ ప్రాంతాలలో ఉంది· దానిని పూర్తిచేయడానికి ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేయలేదని కనిపిస్తున్నది· కనుక ప్రణాళికలలో గైడ్‌లైన్సు పెట్టకపోతే వెనుకబడిన ప్రాంతాలు చిరకాలంగా వెనుకబడి ఉండడానికి అవకాశం ఉంది తప్ప భవిష్యత్తులో ముందుకు పోయేటటువంటి అవకాశంలేదు· కనుక ఈ మార్గదర్శక

సూత్రాలుకాని, జాతీయ దృక్పథంకాని వెనుకబడిన ప్రాంతాల దృక్పథంకాని దృష్టిలో ఉంచుకోవాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· ఇప్పుడు ముఖ్యంగా 3 విషయాలు ఉన్నాయి· ఇప్పుడు అన్నీ గ్రెడ్‌లెన్సు మాత్రమే మనవిచేస్తాను· తరువాత వివరంగా చెబుతాను· మేము ఇదివరకు కూడా చెప్పడం జరిగింది· నేము పదేపదే చెబుతున్నాము ఈ రాష్ట్రంలో లెవెల్సు ఆఫ్ డెవలప్‌మెంటు సమానంగాలేదు· ఈ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి· కోస్తాల్ ఆంధ్రాలో వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి, రాయలసీమలో వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి· తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి ఈ వెనుకబడిన ప్రాంతాలకు రాష్ట్రంలోనేకాదు కేంద్ర ప్రభుత్వంలో కూడా ప్రత్యేకంగా నిధులు సమకూర్చాలి ప్లాన్‌లో వాటికి సేపరేటుగా ప్రొవిజన్సుపెట్టాలని, వాటిని సంరక్షించాలని, లెవెల్సు ఆఫ్ డెవలప్‌మెంటును ఇంప్రూవ్‌చేయడానికి కొంత ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని చెప్పడం జరిగింది ఎందుకో గత 2,3 ప్రణాళికలలో మన రాష్ట్రంలో ఈ అండర్·డెవలప్డ్ ఏరియాలకు ప్రత్యేక శ్రద్ధచూపాలనే ఆకాంక్ష ప్రభుత్వానికి ఎక్కడా కనిపించడంలేదు· గత 3 ప్రణాళికలలో కుంటుపడిపోయిన ఆర్థిక పురోగతిని ఒకసారి అంచనా వేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఇది పదేపదే చెప్పడం జరిగింది· మీరు రాష్ట్ర ప్రణాళికా సంఘ సభ్యులతో వేస్తారా లేకపోతే ఆర్థికవేత్తలతో చేయిస్తారా లేకపోతే అసెంబ్లీ కమిటీద్వారా చేయిస్తారా లేకపోతే ఎక్స్‌పర్ట్సుతో చేయిస్తారో నాకు తెలియదు· 30 సంవత్సరాలలో ఈ ప్రాంతం ఇతర ప్రాంతాల స్థాయికి – సమానంగా ఎదుగుతున్నదా లేదా, ఎదగకపోవడానికి కారణాలేమిటి, ప్రభుత్వంలో కేటాయింపులు తక్కువ ఉండడమా లేకపోతే కేటాయింపులు చేసినవి ఖర్చుచేయకపోవడమా లేకపోతే ఇతర ప్రాంతాలకు మళ్ళించామా – వీటన్నింటిపై సుదీర్ఘంగా ఆలోచించమని మేము అంటున్నాము· ఈ లెవెల్స్ ఆఫ్ డెవలప్‌మెంటు సరిగాలేదు· అండర్ డెవలప్డ్ ఏరియాలు ఇంకా అండర్ డెవలప్డ్‌గానే పోతున్నాయి· దానికి వివిధ కారణాలు ఉన్నాయి ఆ కారణాలు ఏమిటంటే – ఫండ్సు డైవర్టుచేయడం, నిధులు సరిగా సమకూర్చుకోకపోవడం· కనుక దీనిని సమీక్షించాలని అంటున్నాము· రెండవది – స్వాట్యూటరీ కమిటీలు ఉన్నప్పుడు మేము డెవలప్‌మెంటు ఎప్పుడు రెవ్యూచేసేవాళ్ళం కాని ఈనాడు ఆ స్వాట్యూటరీ [illegible]లు లేనటువంటి పరిస్థితులలో ఈ డెవలప్‌మెంటు సక్రమంగా నడుస్తున్నదా లేదా మేరు కేటాయించిన నిధులు సక్రమంగా వాడుతున్నారా లేదా అనేది సమీక్షచేసే అవకాశం లేకుండా పోయింది· మేము ఈనాడు ఇన్‌సిస్టు చేస్తున్నాము· ఈనాడు స్వాట్యూటరీ కమిటీలు కావాలి· ఒకవేళ మీరు ఆ స్వాట్యూటరీ కమిటీలు పెట్టలేకపోతే వాటి స్థానంలో ఒక ప్రాంతంలో జరిగినటువంటి డెవలప్‌మెంటును, కేటాయింపులను – సక్రమమైన పద్ధతులలో జరిగే విధానాన్ని మీరు కొత్తగా ఏర్పాటు చేయండని మేము పదే పదే చెప్పడం జరుగుతున్నది· ఎందుకంటే ఒకసారి లెక్కలు చూసినప్పుడు చాలా గందరగోళ పరిస్థితి ఉంది· ఆ వివరాలు తరువాత చెబుతాను· ఇప్పుడు ఇరిగేషను ప్రాజక్టు విషయంగా ఒకమాట చెప్పదలచుకున్నాను· కొంత హిస్టారికల్ బ్యాక్‌గ్రౌండు కూడా చెప్పాలి· ఆంధ్ర రాష్ట్రావతరణవల్ల కొన్ని జిల్లాలకు పూర్తి నష్టం జరిగింది· ఉదాహరణకు నేను మహబూబ్ నగర్ జిల్లా గురించి చెబుతున్నాను· ఒకవేళ ఆంధ్రరాష్ట్రావతరణ జరుగకుండా ఉంటే వారికి తుంగభద్ర కాలువ వచ్చేది భీమా ప్రాజక్టు వచ్చేది; అప్పర్ కృష్ణా ప్రాజక్టు వచ్చేది ఇవన్నీ కూడా అన్‌గోయింగు ప్రాజక్టుగా ట్రీట్‌చేయబడుతున్నాయి· తుంగభద్ర కాలువ ద్వారా ఒక లక్ష 20 వేల ఎకరాలు సాగుబాటు అదివరకే జరుగుతూ ఉండేది· ఆంధ్ర

రాష్ట్రావతరణ తరువాత లక్షా 20 వేల ఎకరాలకు నీరుఆపివేయబడింది. అదేవిధంగా అప్పర్ కృష్ణా ప్రాజక్టు ఆల్మోస్టు రెడీ అయిపోయిన పరిస్థితులలో దానిని కూడా ఆపివేయడం జరిగింది. భీమా ప్రాజక్టుకు పునాదులు వేయడం జరిగింది. ప్రాజక్టు కూడా ఈపాటికి అయిపోయే దశలో ఉన్నటువంటి సమయంలో ఆంధ్రారాష్ట్రావతరణ జరిగిన తరువాత దాదాపు 6,7 లక్షల ఎకరాలు సేద్యంపోగొట్టుకున్న మహబూబ్‌నగర్ జిల్లాకు ఈ రోజుకు కూడా మనం ఒక ప్రాజక్టు – కనీసం ఒక్క లిఫ్ట్ ఇరిగేషన్ కూడా ఇవ్వలేని పరిస్థితులలో ఉన్నాము. కనుక ఆకలిచావులకు గురి అయినటువంటి మహబూబ్‌నగర్ జిల్లాకు, మెదక్ జిల్లాకు – ఇటువంటి ఎన్నో వెనుకబడిన జిల్లాలలో ఉన్నటువంటి ప్రాజక్టులు ఏవైతే ఉన్నాయో వాటిని 40 సంవత్సరాలుగా – 7 ప్రణాళికలలో ప్రతి సంవత్సరం ఆ ప్రాజక్టుల విషయాలు మనం ప్రస్తావిస్తూనే వాటిని వెనుకకునెట్టడం జరుగుతున్నది. కనుక నేను ప్రత్యేకంగా ఆర్థికశాఖ మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే – ఏ ప్రాంతాల్నైతే ఆంధ్రా రాష్ట్రావతరణ తరువాత బాగా నష్టపోయాయో, ఎక్కడ్నైతే కరువుకాటకాలు ఎక్కువ ఉన్నాయో, ఎక్కడ్నైతే ఆకలిచావులు ఉన్నాయో అక్కడ ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో నేను 2,3 ఇతర ప్రాజక్టుల విషయం గురించి చెప్పాలి. మంత్రిగారి స్వంత జిల్లాలో నిజాంసాగర్ ప్రాజక్టు ఉంది. దాదాపు 1964-70 కాలంలో దాని డెవలప్‌మెంటు అండ్ ఇంప్రూవ్‌మెంటు కోసం 5 కోట్ల రూపాయల ప్రావిజను పెట్టడం జరిగింది. ఆ రోజునుంచి 5 కోట్లుపోయి 10 కోట్లు, 10 కోట్లు పోయి 20 కోట్లు, 20 కోట్లు పోయి 30 కోట్లు అయింది. కాని ఈ 30 సంవత్సరాల కాలంలో ప్రతిఏటా మేజర్ ప్రాజక్టు ఇంప్రూవ్‌మెంటు ప్రోగ్రాంలో నిజాంసాగర్ ఒక ఫిగర్‌గా, ఒక ఐటంగా ఉంటున్నది తప్ప ఒక స్మాల్ సింపుల్‌గా ఇంప్రూవ్‌మెంటు ప్రోగ్రాం కూడా అమలుజరుగలేదు. దాదాపు 58 టి.ఎమ్.సి. నీటితో 2 లక్షల 50 వేల ఎకరాలు సాగుబాటు అయ్యే నిజాంసాగర్ ప్రాజక్టు ఈనాడు 35 టి.ఎమ్.సి. కన్నా ఎక్కువ కెపాసిటీ లేదు. దానిలో లక్షా 50 వేల ఎకరాలు సిల్టింగు అయిపోయి – సాగుకావడంలేదు. కెనాల్సు ఇంప్రూవ్‌మెంటు, ప్రాజక్టులలో ఉన్నటువంటి డెవలప్‌మెంటు కార్యక్రమాలు కూడా 30 సంవత్సరాలుగా 30 కోట్లకోసం నోచుకోలేదని అంటే డెవలప్‌మెంటు ఎలాగ జరుగుతుందో ఆలోచించాలని కోరుతున్నాను. అదేవిధంగా మీరు ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజక్టు ఒకసారి చూస్తే ఇది 1959లో దాదాపు 32 సంవత్సరాల క్రితం శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారి చేతులతో శంఖుస్థాపన జరిగింది. ఆ రోజునుంచి ఈ రోజువరకు దీనిమీద 32 సంవత్సరాలలో మీరు చేసిన కేటాయింపులు చూసినా, ఈ ప్రాజక్టు ప్రోగ్రెస్ చూసినా చాలా ఘోరమైన విషయాలు కనిపిస్తున్నాయి. మేము తెలంగాణా నాయకులు కావడంవల్ల సిగ్గుతో తలవంచుకోవే పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాను. 16 లక్షల ఎకరాలు సాగుబాటు కావలసినటువంటి ప్రాజక్టు 3 లక్షల ఎకరాలకన్నా ఎక్కువ సాగుబాటు కావడంలేదు. 32 సంవత్సరాలలో దీనిమీద 44 శాతం మాత్రమే ఖర్చుచేసారు, ఇంకా 56 శాతం డబ్బు ఖర్చు చేయవలసిన అవసరం ఉంది. ప్రపంచబ్యాంకు దగ్గరకు వెళ్ళి డబ్బు శాంక్షను చేయించారు. 1983లో వెళ్ళి డబ్బు శాంక్షను చేయించారు. 1987లో మళ్ళీ వెళ్ళారు. వారి దగ్గర తీసుకొని వచ్చిన అప్పుకూడా పూర్తిగా ఖర్చుచేయలేదు. ఈరోజు కూడా అదే పరిస్థితి. ఒకసారి వెళ్ళి 1990 నాటికి ఈ ప్రాజక్టు పూర్తిచేస్తామని అగ్రిమెంటు చేసి వచ్చారు. మళ్ళీ ఒకసారి వెళ్ళినప్పుడు 1993కు పూర్తిచేస్తామని అగ్రిమెంటుచేసి వచ్చారు. మళ్ళీ

ఇప్పుడు దానిని పొడిగిస్తున్నారు 1994-95 వరకు అంటున్నారు· 44 శాతం డబ్బు ఖర్చు చేసారు· ప్రాజెక్టులో 20,30 శాతం పేరియాకు కూడా నీరురావడంలేదు· 10 సంవత్సరాల క్రింద పూర్తిఅయిన ప్రాజెక్టులమీద మోడరన్నైజేషన్ జరిగింది; ఇంప్రూవ్‌మెంటు జరిగింది· ఇక్కడ బేలెండ్ లాండ్‌లో ఉండేటటువంటి ప్రాబ్లమ్సు ఉన్నాయి· ఎన్నో స్కూయిస్‌లు పోయాయి· ఇక్కడ విచారకరమైన విషయం ఏమిటంటే దాదాపు 100 షట్టర్సు గేట్సు కొట్టుకొనిపోతే ఆ విషయం ఇంతవరకు అసెంబ్లీ దృష్టికికానీ ప్రభుత్వం దృష్టికికాని రాలేదు· అవి మార్కెట్లో తుక్కు ఇనుము క్రింద అమ్ముకున్న విషయంగా అక్కడి చీఫ్ ఇంజనీరు నాకు చెప్పడం జరిగింది· 100 గేట్సు క్రిందకు కొట్టుకొనిపోతే వాటిని బ్రోకర్సు కలెక్టుచేసుకొని షాపులలో అమ్ముకున్న విషయం కూడా మా దృష్టికి వచ్చింది· ఈ విధంగా చాలా సమస్యలు ఉన్నాయి· నేను 5,6 విషయాలు చెబుతాను· 30 సంవత్సరాల క్రిందట లోకలైజేషను జరిగింది· అక్కడ వెట్ అండ్ డ్రయి అనేటటువంటి సమస్యమీద ఒక కమిటీ కానిస్టిట్యూట్ అయింది· దానిమీద ఇంతవరకు నిర్ణయం జరుగలేదు· 200 టి·ఎమ్·సి నీరు దానికి రావలసివుంది· దానిమీద ఒక ఎక్స్‌పర్ట్సు కమిటీ కానిస్టిట్యూట్ అయింది· ఆ నిర్ణయం ఇంతవరకు ప్రభుత్వం చేయలేదు· దానికి సంబంధించిన గేట్సు వాష్‌అవుట్ అయిపోయాయని మీ దృష్టికి ఇప్పుడే తీసుకొని వచ్చాను· దీనిలో దాదాపు 80 పోస్టులు ఖాళీగా ఉన్నాయి· లాస్ట్‌వీక్ కూడా నేను ఈ విషయం చెప్పడం జరిగింది· ఐదుగురు ఎస్·ఇ·లు, 17 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు, 20,25 మంది అసిస్టెంటు ఇంజనీర్సు, 20 మంది డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి· ఈ పోస్టులన్నీ సంవత్సరాల తరబడి ఖాళీగాపెట్టి ప్రపంచ బ్యాంకు ఎయిడ్ ఖర్చుచేయకుండా అపడం జరుగుతున్నది·

ఇరిగేషను ప్రాజెక్టులు గురించి చెబుతున్నప్పుడు ప్రత్యేకంగా తెలంగాణా ప్రాజెక్టుల 5·40
కేటాయింపుల విషయం మీదనే తమ దృష్టికి తీసుకుని వచ్చాను, మొత్తం ఆంధ్రప్రదేశ్ సా తీసుకున్నట్లయితే – సంతోష్‌రెడ్డిగారు వినాలి – 1985 నాటినుంచి ఈనాటికి ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు 3200 కోట్ల రూపాయలు ఖర్చుచేయవలసిన ప్రాజెక్టులు ఉన్నాయి· మనం 1985-90 వరకు 11,000 కోట్ల రూపాయలు ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది ప్రభుత్వము సప్లయిచేసిన రాయలసీమ, తెలంగాణా, ఆంధ్రకు సంబంధించి యిచ్చినటు వంటి సెట్సునుంచి సేకరించిన సమాచారమే మీకు అందచేస్తున్నాను· ఈ ప్రాజెక్టులు కొన్ని రాజకీయ ఒత్తిడుల వలన, కొన్ని కేర్ట్ కాంక్షతో, కొన్ని ఎలక్షన్సు ప్రచారం గురించి ప్రారంభించినటువంటి ప్రాజెక్టులు· వీటికి శంకుస్థాపనలు చేశారు, రాళ్ళువేశారు· కొన్ని ఒత్తిడులకులోన్నై ప్రారంభించిన ప్రాజెక్టులు యివి డబ్బులు వీటికి కేటాయించలేదు ఇరిగేషను డిపార్టుమెంటుకు సంబంధము లేకుండా ఫౌండేషను నోట్సువేశారు· యిందులో సి·డబ్ల్యూ·సి·కి గాని, కేంద్ర ప్రభుత్వమునకు పంపిన ప్రాజెక్టులేదు· టెక్నికల్ శాంక్షను లేకుండానే ప్రారంభించారు· పర్మిషను లేకుండా చాలా ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయు; అక్కడ పెండింగులో ఉన్నాయని చెబుతూ ఉంటారు కేంద్ర ప్రభుత్వానికిగాని, సి·డబ్ల్యూ·సి·కి గాని, ఫారెస్ట్ డిపార్టుమెంటుకుగాని, ఇరిగేషను డిపార్టుమెంటుకుగాని నాలెడ్జిలేకుండా ప్రారంభించిన ప్రాజెక్టులు యివి· 11,000 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ చేపట్టినదని మనవిచేస్తున్నాను· వీటిని ఎప్పటికి పూర్తి చేస్తారు? వీటిని పూర్తిచేయడానికి ఎన్ని సంవత్సరాలు కావాలి· 10 పర్సెంటు ఎస్కలేషను –

వేసుకుంటూ పోతే 11,000 కోట్ల రూపాయలు మీద వేసుకుంటూ పోతే ఎంత అవుతుంది· ఆ విధంగా చూస్తే మొత్తం ప్రాజెక్టులకు ఎంత ఖర్చు అవుతుంది? మీరు వీటికి యిచ్చే ప్రయారిటీ ఏమిటి? ఎప్పటికి పూర్తిచేస్తారు? మూడు దశాబ్దాల క్రితము ప్రారంభించిన ప్రాజెక్టులు యిప్పటికి పూర్తికాలేదు· నాల్గవ, ఐదవ, ఆరవ పంచవర్ష ప్రణాళికలలో మొదలుపెట్టిన ప్రాజెక్టులు పూర్తిచేయడానికి మీరు ఉత్సాహము చూపించడములేదు· శ్రీరాంసాగరు ప్రాజెక్టు – తెలంగాణాలోకల్లా పెద్ద ప్రాజెక్టు – 32 సంవత్సరాలు అయినది· 44 పర్సంటు డబ్బు ఖర్చుపెట్టారు· ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చారు దీని గురించి వరల్డ్ బ్యాంకు టీమువచ్చి 1983 సంవత్సరములోను, 1985 సంవత్సరములోను రెండుసార్లు రెవ్యూచేశారు· సెకండు స్టేజ్ 1990, 92 నాటికి పూర్తిచేయాలి· మీ ప్రభుత్వము మీద నమ్మకములేదు· 7వ పంచవర్ష ప్రణాళికలోగా పూర్తిచేయాలి· అప్పు యివ్వము అని చెప్పి వెళ్ళారు· తిరిగి ప్రపంచ బ్యాంకును ఒప్పించి డబ్బుతీసుకుని రావడం జరిగింది· ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు ఏవి అనేవి ఒకసారి ఈ రాష్ట్ర ప్రభుత్వము అధ్యయనం చేయించాలి· ఏవి రాజకీయ ప్రాజెక్టులు, ఏవి ఎకనమిక్ ప్రాజెక్టులు, ఏవి సోషల్ ప్రాజెక్టులు అనే విషయాలు ఎక్స్‌పర్ట్స్‌తోగాని, శాసనసభ్యులతోగాని ఒక కమిటీని ఏర్పాటుచేసి అధ్యయనం చేయించాలి· సంవత్సరానికి 300 కోట్ల రూపాయలు ఇరిగేషను ప్రాజెక్టులకు కేటాయించితే ఆంధ్రప్రదేశ్ ఎట్లాగు అభివృద్ధి చెందుతుందనే విషయం అర్థముకావడంలేదు· 1·90 పైసల బియ్యము పథకం గురించి లెక్కలువేయడం జరిగింది· తయారుచేసినాను· యిప్పటివరకు 1984 నుంచి 1991 సంవత్సరము వరకు 2·00 రూ·లు గాని, 1·90 రూ·లు బియ్యము గురించికాని 2024 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది· ఇరిగేషను విషయంలో 1984 సంవత్సరం నుంచి 1991 సంవత్సరము వరకు 2300 కోట్ల రూపాయలు ఖర్చుపెడితే 1·90 పైసల బియ్యం పథకంమీద 2100 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది· ప్రాజెక్టుల మీద ఖర్చుపెడుతున్నారు, 2·00 రూపాయల బియ్యంమీద ఖర్చుపెడుతున్నారు· ఈ విషయంలో నేను రెండు మాటలు చెప్పదలచుకున్నాను· రెండు రూపాయల బియ్యానికి నేను వ్యతిరేకిని కాను· నేను యిక్కడ కాంపీటిటివ్‌గా చెబుతున్నాను· ఆంధ్రప్రదేశ్‌లో 6,63,00,000 జనాభా ఉంటే అందులో 4,58,00,000 జనాభాకు రెండు రూపాయల రేషను కార్డులు యివ్వడం జరిగింది· పర్సంటేజ్ తీసుకున్నట్లయితే నెల్లూరులో 82 పర్సంటు, కడపలో 81 పర్సంటు, విజయనగరంలో 79 పర్సంటు, వరంగల్‌లో 75 పర్సంటు, శ్రీకాకుళంలో 75 పర్సంటు, విజయవాడలో 75, వెస్ట్ గోదావరిలో 74, కరీంనగరులో 74 పర్సంటు ఉన్నాయి· యివి కరువుకాటకాలకు గురి అయ్యే జిల్లాలుకావు· ఏ మహబూబునగరో, రంగారెడ్డి, మెదక్‌జిల్లాలో అయితే అర్థము ఉంది· అవి కరువు కాటకాలకు గురి అయ్యే జిల్లాలు· అంటే ఉన్న ప్రజానీకములో 85 పర్సంటు వరకు యిచ్చారన్న మాట· అంటే వీరు ఆరువేల రూపాయల ఇన్‌కంలోపు గ్రూపువారని మీరు ఎక్స్‌ప్ట చేస్తున్నారు· యింతవరకు 2100 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు· యీ సంవత్సరం 415 కోట్ల రూపాయలు కేటాయించారు· యఫ్·సి·ఐ· వారు రేట్లు ఎక్కువచేస్తే యింకో 50 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది· అంటే సంవత్సరానికి 465 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది· మన రాష్ట్రములో ధాన్యము ఉత్పత్తి చూసినట్లయితే భారతదేశములో అధిక వరిపండించే రాష్ట్రము మనది· 117 లక్షల టన్నుల వరి ధాన్యము ఉత్పత్తి అవుతున్నది· రాష్ట్రములో

యింత ఉత్పత్తి జరుగుతూ ఉంటే మార్కెట్‌లో నాలుగ్గైదు రూపాయలకుకొనే పరిస్థితి ఉంది. యిదివరలో కూడా కరువుకాటకాలకు నిలయమ్మైన జిల్లాలకు 1973లోను, 1979లోను రేషనుకార్డుని ఇస్యూ చేసినాము· కొత్తగా చేసినది ఏమీకాదు· మేము చేసినాము అని చెప్పుకుంటూ రాజకీయంగా దుమారం లేపుకుంటున్నారు· ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తిని రెగ్యులేట్ చేస్తున్నారా? 117 లక్షల టన్నుల ఉత్పత్తి ఉంటే ఆంధ్ర దేశములో ఉన్న జనాభాకు ప్రతి పౌరునికి సంవత్సరానికి 175 కిలోలు యివ్వవచ్చును· ప్రతి పౌరుడు అంటే ఆడ, మగ, పిల్లలు అందరూ వస్తారు· బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ స్టాటిస్టిక్సు సిఫారసు చెబుతున్నాను· ప్రతి సంవత్సరము ప్రతి పౌరునికి 120 కిలోలు బియ్యం సరిపోతాయి· అంటే 55 కిలోలు ఎక్సెస్ అవుతాయన్నమాట· మన రాష్ట్రములోనే కాక, కేరళలో సగటున 30 కెజీలు ఉత్పత్తి అవుతుంది· 175 కెజీలు ఆంధ్రప్రదేశ్‌లో సగటున ఉత్పత్తి అవుతుంది· మహారాష్ట్రలో ఉత్పత్తి సగటున 53 కెజీలు· తమిళనాడులో సగటున ఉత్పత్తి 89 కెజీలు· కర్నాటకలో 92 కెజీలు· మన రాష్ట్రములో సగటున 175 కెజీలు యిచ్చే పరిస్థితి ఉంది· కేరళలో 30 కెజీలు, మహారాష్ట్రలో 53 కెజీలు తమిళనాడులో 89 కెజీలు ఉంది· కేరళలో 3·72 కిలోలు పెద్దవారికి, 3·3 కిలోలు యంగస్టర్సుకు యిస్తున్నారు· సబ్సిడీ యిస్తున్నారు· యఫ్·సి·ఐ· యిచ్చిన ప్రయిస్, కాస్ట్ ఏడ్‌చేసి అమ్ముతున్నారు· మహారాష్ట్రలో అమ్ముతున్నారు· కేరళలో 3·72 పైసలకు, కర్నాటకలో నాలుగు రూపాయలకు, తమిళనాడులో రూ· 2·50 లు, మహారాష్ట్రలో రూ· 4·30 పైసలకు యఫ్·సి·ఐ· ప్రయిస్ కాస్ట్ వర్క్ అవుట్‌చేసి డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతున్నది· తమిళనాడులో రెండు రూపాయల బియ్యం విషయంలో సివిల్ సప్లయిస్‌కు పేమెంట్ యిస్తూ వారు సప్లయిచేయడం జరుగుతున్నది· ఈ స్కీమును ఇంప్లిమెంటు చేయడానికి రైస్ మిల్స్‌ను రెగ్యులేట్ చేసినట్లయితే అదే ధరకు మార్కెట్‌లో యిచ్చే అవకాశం ఉంది· 2601 రైస్ మిల్లు కోఆపరేటివ్, ప్రయివేటు 9,920 రైస్ మిల్స్ నాన్ కోఆపరేటివ్ రైస్ మిల్స్ 150 కలుపుకుంటే మొత్తం ఆంధ్రదేశములో 12,699 రైస్‌మిల్స్ ఉన్నాయి· 13,000 మిల్లులు 33 లక్షల టన్నులు యఫ్·సి·ఐ·కి యిస్తున్నారు· 22 లక్షల టన్నులు బయటకు యిస్తున్నారు· ఇక 62 లక్షల టన్నులు మిగులు ఉంటాయి· యివన్నీ మార్కెట్‌లో వలామణి అవుతున్నాయి· రెగ్యులేట్ చేయడానికి అవకాశాలున్నాయని మనవిచేస్తున్నాను· 2·00 రూపాయల స్కీము గురించి ఎప్పుడైనా ఎవరు అయినా అధ్యయనం చేస్తున్నారా? మీరు రెండువేల కోట్ల రూపాయలు ఖర్చుపెడితే 5 50 ఎకౌంట్సు ఇంతవరకు ఆడిట్‌కాలేదు· ఈ స్కీములు ఎలా నడుస్తున్నాయి? లంచగొండితనం సా ఉందా? ఓవర్‌హెడ్స్ ఉన్నాయా? దేని కాస్ట్‌ని ఎందుకు ఎక్కువ అవుతున్నాయి? ఇంత ఖర్చు పెట్టవలసిన అవసరం ఉందా లేదా? రూ· 4·50 కోట్ల రూపాయలు ఖర్చుచేయవలసిన అవకాశం ఉందా లేదా? దీన్ని 200 కోట్లకు చేయవచ్చేనేది ఈరోజు వరకు ఎక్స్‌పెక్ట్ చేసిన వారు ఆడిట్ అధ్యయనం చేయలేదు· ఎకౌంట్స్ ఆడిట్‌కాలేదు· 1984-85 వరకు 236 కోట్లు, 1985-86 వరకు 141 కోట్లు, 1986-87 వరకు 176 కోట్లు, 1987-88 వరకు 178 కోట్లు, 1988-89 వరకు 192 కోట్లు, 1989-90 వరకు 317 కోట్లు, 1990-91లో 369 కోట్లు, 1991-92లో 460·కోట్లు ఇన్ని వందల కోట్లు ఖర్చుపెట్టి ఈ డిపార్టుమెంటు అది ఎసెన్షియల్ కమ్మొడిటీస్ కానివ్వండి, లేదా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కానివ్వండి—రైస్ ఫెడ్ కానివ్వండి, ఈరోజు ఆ స్థానాలలో 6-7-8 సంస్థలున్నాయి· ఈ విధంగా సంస్థలను పెట్టడం, తేసివేయడం, పునరుద్ధరించడం, ఇందుకుగాను కొన్ని

కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నాము ఇంత పెద్ద ప్రొడక్షన్ ఉన్న ఆంధ్ర రాష్ట్రములో ఈ స్కీము కంటిన్యూ చేయడానికి ఎక్స్‌పర్ట్స్ యొక్క ఒపీనియన్ తీసుకొమ్మని అడుగుతున్నాను మీరు హౌస్ కమిటీని వేస్తారా లేక స్పాటిస్టీసియన్‌ను పట్టుకువస్తారా మాకు అవసరం. మా కోరిక అంతా ప్రజాధనాన్ని సరియైన పద్ధతిలో ఖర్చుచేయండని మనవి చేస్తున్నాను... దీని మీద మీరు ఖర్చుచేసింది 3 5 శాతం. ఈ ప్రాజెక్టులను ఎవరు కంప్లీట్ చేస్తారు? మూడు జనరేషన్స్‌లో కూడా 11 వేల కోట్లను ఖర్చుచేయలేరు. ఎందుకు ప్రాజెక్టులు చేస్తున్నారు? ఏది మొదలు చేయాలో ఏది తదుపరి చేయాలో తెలియని పరిస్థితి ఉంది. అనాలోచితంగా చాలా ఖర్చుచేస్తున్నాము. ఎక్కడో ఒక చిన్నపిల్లల పుస్తకములో పడివిన్నుగా జ్ఞాపకం. దానిలో ఒక చిన్నపిల్ల పిచిత్రమైన దేశానికి వెళ్లుతుంది. అక్కడ పురుషులు బాగా పురుకుతూ ఉంటారు. ఎందుకంటే వాళ్లు అలాగే పురికి పురికి ఒక గమ్యానికి చేరుకుంటారు. కాని మనమిక్కడ ఎక్కడికి పోతున్నామో తెలియని పరిస్థితి ఉంది.

మనము విద్యపై 1200 కోట్ల రూపాయలు జనరల్ ఎడ్యుకేషన్‌పై 75 శాతం ఖర్చు చేస్తున్నాము. అయితే సాంకేతిక విద్యపై ఏమీలేదు. డెవలప్‌మెంట్ విద్యపై ఏమీలేదు. స్వయం ఉపాధి విద్యపై ఏమీలేదు. తన కాళ్లమీద తాను నిలబడి సమాజానికి బరువు కాకుండా అభ్యసించే స్వయం ఉపాధి వాణిజ్యపరమైన విద్యపై ఇతర దేశాలలో ఖర్చు చేసినట్లుగా బాగా ఖర్చుపెట్టండి. నిరుద్యోగ సమస్య కొంతవరకు తీరుతుంది. అమెరికాలో 1881లో మొదట బిజినెస్ రూల్స్ క్రింద పబ్లిక్ ధనంతోపెట్టారు 1990 సంవత్సరంలో ప్రభుత్వము ప్రత్యేకంగా వాణిజ్య సంస్థల సహకారంతో అక్కడ బిజినెస్ స్కూళ్లు, బిజినెస్ కాలేజీలను స్టార్ట్‌చేశారు. 1960లో ఫస్ట్ బిజినెస్ స్కూళ్లను నాలుగు చిన్న సంస్థల ద్వారా ఓపెన్‌చేయడం జరిగింది. 1960లో బిజినెస్ మానేజిమెంట్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, కమ్మర్షియల్, సెల్ఫ్ ఎంప్లాయిడు పాలిటెక్నిక్స్ అనేవి ఏవయితే ఓపెన్‌చేశామో, అదివరకు 20 లక్షల మంది గ్రాడ్యుయేట్స్‌ను, దాదాపు 10 లక్షల మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్స్‌ను – వాణిజ్యపరమైన, వ్యయపరమైన, స్వయం ఉపాధికలిగించే స్వప్రయోజనానికి ఉపయోగపడేది, కుటుంబానికి ఉపయోగపడేది అటువంటి విద్యపై మీరు ఎంత ఖర్చుచేసినా, దానికి ఎవరూ అడ్డుపెట్టేవారుండరు. కానీ, నిరుపయోగమైన విద్యపై 1200 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఒక విద్యార్థి చదువుకోడానికి దాదాపు 20 సంవత్సరాలుపైన తన శక్తిని, శ్రమను ఉపయోగించాలి. ప్రభుత్వము వెచ్చించిన ధనంతోపాటు, తన కుటుంబములో నుండి కూడా కొంత ధనాన్ని తీసుకోవలసి ఉంటుంది దేనికి, ఎవరికీ ఉపయోగములేని విద్యపై ఖర్చుచేసినప్పుడు, మేము దాన్ని అధ్యయనము చేయమని అంటున్నాను. డెవలప్‌మెంటు కొరకు ఖర్చుచేయడంలేదు. జీతభత్యాలమీద ఖర్చుచేస్తున్నారు. నేను ముఖ్యమంత్రిగారి దగ్గరకు పోయి ఒక ఉమెన్ కాలేజీలో ఒక సెక్షన్‌ను ఓపెన్‌చేయమని అన్నాను. వాస్తవంగా ఆ కాలేజీలో 12 సంవత్సరాల క్రిందట తెరిచినప్పుడే ఎం.ఫి.సి. కోర్సు ఓపెన్ చేయడానికి పోయాను. ఎంత సిగ్గుచేటు అంటే, అక్కడ ఎం.పి.సి కోర్సులేదు. ఉమెన్స్ కాలేజీలో ఒక ఎం పి.సి. కోర్సు ఇమ్మని అంటే, ముఖ్యమంత్రిగారు దానిమీద ఎండార్స్‌చేశారు. ఒకటిన్నర నెలల తరువాత, మరల వెళ్లాను. మరల ఎండార్స్‌చేశారు. సెక్రటరీ శ్రీనివాస రావుగారి దగ్గరకు, శర్మగారి దగ్గరకు వెళ్లాను. హయ్యర్ ఎడ్యుకేషన్ వారి దగ్గరకు వెళ్లాను వారు ఏమన్నారంటే దీనికి బడ్జెటు కేటాయింపులు లేవని అన్నారు. ఆ కాలేజీలో

ఈ రోజువరకూ అడ్మిషన్స్‌లేవు· We are moving like beggars and asking for sections. సెక్షన్స్‌లేవు· ఇక్కడ ఫిగర్స్ ఎందుకు చెబుతున్నానంటే 1986లో ఆ పెద్ద మనిషి అప్పటి ముఖ్యమంత్రిగారికి ఎందుకో ఆలోచన వచ్చింది· ఏమని అంటే ఇక ప్రభుత్వపరంగా కాలేజీలను పెట్టమని అన్నారు· అది చాలా రెట్రోగ్రేడ్ స్టెప్స్ అని చెబుతున్నాను· ఎందుకంటే, అనాలోచితంగా మూడండి· ఎక్కడయినా కాలేజీలున్నాయా? లేవు· డెవలప్‌మెంట్ యూనిఫారంగా ఉందా? లేదు· ఇవి తెలుసుకోకుండానే, ఇక ముందు అన్ని ప్రయివేటు కాలేజీలేనని, కోఆపరేటివ్ కాలేజీలేనని దాని అనెగ్జరులో మాపారు· ప్రాథమిక పాఠశాలలు 44,299 మొత్తం ఆంధ్రదేశములో ఉంటే, తెలంగాణాలో కేవలం 12,882 మాత్రమే ఉన్నాయి· ఈరోజు డెవలప్‌మెంట్ కొరకు సఫిసియెంట్ ఫండ్సు పెట్టకపోతే ప్రాథమిక పాఠశాలలను ఏవిధంగా పెట్టడానికి అవకాశముంటుంది? You are spending only for salaries of establishment and other things - but how about these schools? ఈరోజు ఎంత డెఫిసియెన్సీ ఉంది? 45 వేల స్కూళ్ళు రాష్ట్రములో ఉంటే తెలంగాణాలో మొత్తం 8 జిల్లాలు కలిపితే 12000 మాత్రమే ఉన్నాయి· దీన్ని గమనించాలని కోరుతున్నాను· ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీని పెట్టాలని పాలసీగా నిర్ణయించడం జరిగింది· నేను ఆ ప్రాంతము, ఈ ప్రాంతమని లేకుండా, తెలంగాణా విషయంలో ఒకటి చెబుతున్నాను· తెలంగాణాలో 444 మండలాలుంటే, ప్రభుత్వ పాలసీగా 444 జూనియర్ కాలేజీలు రావలెను· అయితే 174 మండలాలలో మాత్రమే కాలేజీలు వచ్చాయి· ఇతర అభివృద్ధిచెందిన ప్రాంతాలలో దాదాపు 400 మండలాలప్పుడే జూనియర్ కాలేజీలను పెట్టడం జరిగింది· 61 శాతం వచ్చాయి· ఇక్కడ 39 శాతం మాత్రమే జూనియర్ కాలేజీలు వచ్చాయి· బడ్జెటులో ప్రొవిజన్‌లేదు· అలాంటప్పుడు జూనియర్ కాలేజీలు ఎట్లా వస్తాయి? సహకార డిగ్రీకాలేజీలను పెట్టమని అంటున్నారు· 1986-87 లెక్కలు చెబుతున్నాను· తరువాత ఏమీ జరగలేదు· ఆంధ్ర ఏరియాలో 180 అవసరం ఉంటే 147, కోస్తా ఏరియాలో 78 అవసరంవుంటే, 68 కాలేజీలను ఇచ్చారు· కరీంనగరులో అడ్మిషన్స్ వందకు మాత్రమే ఉన్నాయి· ఒక అడిషనల్ సెక్షన్ పెట్టడంలేదు· అక్కడ సిబ్బంది, అవసరం, ఎక్విప్‌మెంట్ అవసరం చాలా ఉంది· కొత్తగా అడ్మిషన్స్ జరుగుతున్నప్పుడు సెక్షన్స్‌ను ఎక్కువ చేయరు లేదా కొత్తగా కాలేజీలను ఓపెన్ చేయడమూలేదు· ఆ రకంగా కుంటుపడి 6·00 పోయిన అభివృద్ధిని మీరు సరయిన మార్గములో మూపకపోయినట్లయితే దీనిమీద రివోల్టేసా వస్తుందని చెప్పి మీకు మనవిచేస్తున్నాను· కాబట్టి మీరు ఈరోజు డెవలప్‌మెంట్ ఏదయినా నిర్ణయం చేస్తారో అక్కడ ఏ రకంగా డెవలప్‌మెంట్ ఉందో అదేరకంగా సాంకేతిక విద్య - నేను ఏదీ ఫిగర్స్‌లేకుండా మాట్లాడను· సాంకేతిక విద్య విషయంలో కూడా నా దగ్గర లిస్టు ఉంది· ఎక్కడ ఎన్ని సాంకేతిక పాఠశాలలు ఉన్నాయి· ఎక్కడ ఎన్ని సీట్స్ ఉన్నాయి అని చూసినట్లయితే మొత్తం 5470 సీట్లలో 3610 సీట్స్ ప్రైవేటులో అయితే 27 శాతం మాత్రమే తెలంగాణా ప్రాంతములో ఉన్నాయి, కాలేజీలు లేవు, ఐ·టి·ఐ·లు లేవు, పాలిటెక్నిక్స్ లేవు, సీట్స్ లేవు, అడ్మిషన్స్ లేవు· ప్రభుత్వం ఇవ్వకపోతే పాలిటెక్నిక్స్ ఎలా వస్తాయి?· నేను ఈ సమాచారాన్ని అంతా ఎందుకు చెపుతున్నాను అంటే నా దగ్గర 1972 ఏన్యుయల్ ప్లాన్ బడ్జెట్ ఒకటి ఉంది, తీసుకువచ్చాను ఫైనాన్స్ మినిస్టర్‌గారి కొరకు, ఇక్కడ క్లియరెన్సుగా ఏమి చెప్పారు అంటే The following table covers the targets and achievements under the general education programme. కోస్తాలో ఆంధ్రలో 42, రాయలసీమలో 16, తెలంగాణాలో 42 - మొత్తం

100 స్కూల్స్ ఓపెన్డ్ మిడిల్, అప్పర్ ప్రయిమరీ – కోస్టల్ ఆంధ్రలో 78, రాయల సీమలో 171, తెలంగాణాలో 155 – టీచర్స్ అప్పాయింటెడ్ 78, 171, 155, బీ.ఇ.డి అసిస్టెంట్స్ కేటగిరీ వెకెడీ, లాంగ్వేజి పండిట్స్, టీచర్స్, స్కూల్స్ ప్రయిమరీ, డిగ్రీ – ఇక్కడ క్లియర్‌కట్‌గా మనకు తెలిసించే మాకు ఎన్ని కాలేజీలు ఆ సంవత్సరం పెట్టారు, ఎంత మంది టీచర్స్ అప్పాయింట్ అయ్యారు, ఎన్ని బీ.ఇ.డి కాలేజీలు ఉన్నాయి – ఈ రకంగా స్కూల్స్ ఓపెన్డ్ – అప్పుడు వారు గమనించారు ఈ ప్రాంతము చాలా బేక్‌వర్డ్ అని చెప్పి. ఫర్ ఎగ్జాంపుల్ – టీచర్స్ జాయిన్డ్‌లో 1100 మంది టీచర్స్ అప్పాయింట్ అయితే 900 మందికి తెలంగాణాలో అప్పాయింట్‌మెంట్ ఇచ్చారు. అది మేము డిస్మెడ్ చేసేవారము మాకు 900 మంది టీచర్స్ అవసరమని. ఈరోజు మాకు ఆ పరిస్థితి లేదు. మాకు ఒక టీచర్ కావాలంటే సి.ఎమ్. దగ్గరకు పోవాలి, ఒక సెక్షన్ కావాలంటే ఎడ్యుకేషన్ మినిస్టర్ దగ్గరకు పోవాలి. అరోజు మాకు ఉండేటటువంటి పరిమితులలో బడ్జెట్‌లో మాకు ఉండేటటు వంటి లిమిటేషన్స్‌తో ఇన్ని స్కూల్స్ పెట్టాలి, ఇన్ని కాలేజీలు పెట్టాలి, ఇంతమంది టచర్స్, బీ.ఇ.డీ.లు కావాలి, ప్రయారిటీ మీద సాంకేతిక విద్య మీద ఇంత ఖర్చుపెట్టాలి అని అ రోజు మాకు అటువంటి అధికారం ఉండేది. ఈరోజు ఆ అధికారం లేదు. B.Ed., Assistants are needed. ఇది మాకు అవసరమైనటువంటి టీచర్స్ లిస్టు. నేను నా కాన్‌స్టిట్యుయన్సీలో ఎంతమంది టీచర్స్ అవసరం ఉన్నారో అని ప్రభుత్వానికి నేను రిప్రజెంట్ చేస్తాను అంటే జీల్లా పరిషత్తు, డి.ఇ.వో. ఆఫీసువారు మొత్తం జిల్లాది పంపించారు ఎందుకంటే నేను రిప్రజెంట్ చేస్తానన్న ఆశతో. రు. 1.25 కోట్ల బడ్జెట్‌తో కరీంనగర్ జిల్లాలో 1988 నుంచి వేకెంట్‌గా ఉన్నాయి. ఎవరిని అడగమంటారు? టీచర్స్ పోస్టులు ఇవ్వరు. 1985 నుంచి కాలేజీ వారికి ఎలీజిబిలిటీ ఉంది గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కి. ప్రపోజల్స్ పంపిస్తున్నారు. దాదాపు రు. 1.50 కోట్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్ రావలసి ఉంది. Nobody is interested. మీరు రు. 56 కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద ఖర్చు పెడుతున్నారు. దానిలో ఒకటి రెండు కోట్ల రూపాయలు కూడా తెలంగాణాలో లేదు. No college or no school has been opened. ప్రైవేటు స్కూల్స్ పెట్టినా వాటి మీద కూడా ఈ రకంగా లక్షలు పెట్టుకొని తిరగడం జరుగుతోంది. నా అటువంటి ఎమ్.ఎల్.ఎ. ఒక ప్రభుత్వ ఉమన్స్ కాలేజీలో ఒక ఎమ్.పి.సి. కోర్సుకి ఆరు నెలలు తిరుగుతూ ఉంటే సాంక్షన్ కాకపోతే, ఒక జూనియర్ కాలేజీలో ఒక కామర్స్ సెక్షన్ ఓపెన్ చేయించడానికి ఏళ్ళ తరబడి గవర్నమెంట్ చుట్టూ తిరుగుతూ ఉంటే ఇంక బడ్జెట్ ప్రావిజన్ ఏమిటి, డెవలప్‌మెంట్ ఏమిటి. కాబట్టి మీరు మమ్ములను డ్రైవ్ చేస్తున్నారు. మీరు పదేపదే ఈ రోజు ఎక్కడ టీచర్స్ ఎంత అని చెప్పినా, స్కూల్స్ ఎన్ని అని చెప్పినా, ప్రతి కేటగిరీతో 1972లో కోస్టల్ ఆంధ్రలో, రాయలసీమలో, తెలంగాణాలో ఇంతమంది అప్పాయింట్ అయ్యారని కేటగిరీ వెకెడీ లిస్టు ఉంటే, అట్లాగే ఇరిగేషన్ మీద కూడా ఉంది. 1972 కంటె ముందు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒక డిపార్ట్‌మెంట్ మీరు ఎనలైజ్ చేసి చెప్పారు – ఇక కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ వి. జగపతిరావు:– ఈ రకంగా మరి అభివృద్ధి అన్ని రంగాలలో – మంచినీళ్లు జంటనగరాలకే సమస్య కాదు. మీరు మంచినీళ్ళికి హా ప్రయారిటీ ఇస్తామని చెప్పడం

జరిగింది· ఇందులో చాలా కాంట్రడిక్షన్స్ ఉన్నాయి· మరి మీ కాంగ్రెస్ ప్రభుత్వం చెన్నారెడ్డిగారి ప్రభుత్వం అయితేనేమి, జనార్దనరెడ్డిగారి ప్రభుత్వం అయితే ఏమిటి కంటిన్యుటిగా నేను ఫీల్ చేస్తున్నాను· వ్హా ప్రయారిటీ ఇస్తామని చెప్పారు· రు 100 కోట్లు రు· 150 కోట్లు అనే ఇక్కడ రోశయ్యగారు చెప్పారు, చెన్నారెడ్డిగారు కూడా చెప్పారు· పెద్ద స్కీములు పెశామస చెప్పారు· ఈరోజు అనెంప్లాయిడ్ పెరసన్స్‌కి ఏవయితే స్కీములు తయారు చేసిందో, తయారుచేస్తూ ఉందో అవి కంప్లీట్‌గా ఫిజిల్ అవుట్ అయ్యాయని నేను అనుకుంటున్నాను· కాబట్టి ఒక ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఇంకో ప్రభుత్వం రాగానే దానిని నీరుకార్చడం మంచి పద్ధతి కాదు· కాబట్టి ఈ అనెంప్లాయిమెంట్ ప్రాబ్లమ్ విషయం కూడా – నిరుద్యోగులు 18 లక్షలు, 20 లక్షల మంది వరకు ఉన్నారు వారి కొరకు ఏవయితే స్కీములు తయారుచేశారో ఆ స్కీములు కంటిన్యూ చేయాలని ఈ సందర్భముగా కోరుతున్నాను·

మంచినీటి సమస్య విషయంగా చాలా తక్కువ మెట్టారు· మీరు ఏమైతే ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టారో దాని ప్రకారంగా మీరు పథకాలను చేపట్టవలసి ఉంటుంది· జంట నగరాల మంచినీటి సమస్య విషయములో, ఎప్పుడో రావలిసినటువంటి దీనిని రాజకీయం కొరకు 4 ఎక్స్‌పర్ట్స్ కమిటీలకు పోయాయి· ఫైనల్‌గా అటు తెలుగుదేశం, ఇటు కాంగ్రెస్-ప్రభుత్వం ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు ఏక్సెప్ట్ చేసి దానిద్వారా సర్కిల్స్ ఏర్పాటుచేసి, సి·ఇని ఏర్పాటు చేసి దీనిని ఎందుకు డిలే చేస్తున్నారు? ఇక్కడ కూడా, బడ్జెట్‌లో ఒక్క మాట కూడా చెప్పలేదు· ఈరోజు హైదరాబాదుకు వచ్చే నీరు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, సింగూర్ ఫేజ్ 1, 2, మంజీరా ఫేజ్ 1, 2 ద్వారా మొత్తం అంత నీరు ఈ పట్టణానికి వస్తోంది· ఇది తెలంగాణా రైతుల నోరుకొట్టి ఇచ్చిన నీరు మాత్రమే అని చెప్పి నేను ఇక్కడ చెపుతున్నాను· కాబట్టి మీరు ఈరోజు కృష్ణా నుంచి తేసుకోవాలి, గోదావరి నుంచి తేసుకోవాలి అన్నారు· అవి కామన్ ప్రాజక్ట్స్· కామన్ ప్రాజక్ట్స్ కాబట్టి ఇవి జాయింట్ ప్రాజక్ట్స్· జాయింటే కాదు జయింట్ ప్రాజక్ట్స్· కాబట్టి అక్కడి నుంచి తేసుకువచ్చేటటు వంటివి ఇది కామన్ కేపిటల్ కాబట్టి దాని కొరకు మీరు ఇన్నాళ్ళు తాత్సారము చేయవలసిన అవసరం లేదు· ఈరోజు 5 ప్రాజక్ట్స్‌ల నుండి నీళ్ళు తేసుకు వస్తున్నాము· అవి అన్నీ తెలంగాణా ప్రాజక్ట్సులే· ఇవి కాకుండా ఎన్·టి·పి·సి·కి పోచంపాడు నుంచి 10 టి ఎమ్·సి నీళ్ళు ఇవ్వడం జరిగింది· హైదరాబాదులోని గార్డెన్స్ అన్నిటికి హిమాయత్‌సాగర్ నీరు వాడుకుంటున్నాము కాబట్టి మీరు కమర్షియల్ యూజ్ కొరకు మంచినీరు తీసుకోడానికి రైతుల నోరుకొట్టి నీరు ఇచ్చినప్పుడు మీరు ఒక ప్రాజక్ట్‌ను ఏళ్ళ తరబడి కుంటుపెట్టడం మంచి పద్ధతి కాదని మనవిచేస్తూ మంచినీటి పథకాన్ని, నిరుద్యోగ సమస్య, కుంటుపడిపోయిన తెలంగాణా ప్రాజక్ట్సులు ఏవయితే ఉన్నాయో, ముఖ్యంగా ఎస్·ఆర్·ఎస్ పి· పైన నేను ఏమి చెపుతున్నాను అంటే ఒకవేళ మీరు అక్కడ వరల్డ్ బ్యాంకు ఎయిడ్ ఎన్ని సంవత్సరాలలో ఖర్చు పెడతారో దానిని 1994 వరకు ఖర్చు పెడతామని మీరు అగ్రిమెంట్ చేయడం జరిగింది· ఒకవేళ మీరు 1994 వరకు ఖర్చు పెడతామని చెప్పి మీ ఇవ్వకపోయినట్టయితే నేను తప్పకుండా పోడియమ్ దగ్గర నిరాహార దీక్ష చేస్తానని ఫైనాన్స్ మినిస్టర్‌గారికి చెపుతున్నాను· ఎందుకంటే మీరు ఈ ప్రాజక్ట్‌ను ఇప్పటికే 30 సంవత్సరాలుగా ఇది కంప్లీట్ కాకుండా ముందు దానిని ఓల్డ్ ప్రాజక్ట్ క్రింద చేశారు· దానికి ఈవేళ ఇంప్రూవ్‌మెంట్ అవసరం ఉంది· దానికి డెవలప్‌మెంట్ అవసరం ఉంది· దానిలో మోడరన్నైజేషన్

అవసరం ఉంది. కాబట్టి మీరు దీనికి ఇంప్రూవ్‌మెంట్ చేయండి. దానికి ఇప్పుడు 30 సంవత్సరాల ఓల్డ్ ప్రాజక్టుగా మోడరనైజేషన్ స్కీమ్ కావాలి. అక్కడి డిఫెక్ట్స్ రెక్టిఫై చేయండి. టెయిల్ ఎండ్ ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయండి. కొట్టుకుపోయిన గేట్ల నిర్మాణం చేయండి వరల్డ్ బ్యాంకు వారిని పిలిపించి ఎందుకు ఖర్చు కావడం లేదో మీరు వారిని కూర్చోపెట్టి మాట్లాడండి. మీరు హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలి. ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఏర్పాటు చేయాలి. మా అందరికి డిస్కషన్‌కి అవకాశం ఇవ్వాలి. ఇవ్వకపోతే మాత్రం ఎస్.ఆర్.ఎస్.పి. ఇంక ఎన్నటికి కంప్లీట్ చేయలేరని చెప్పి నేను అనుకుంటున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు, ఫైనాన్స్ మినిస్టర్‌గారికి ధన్యవాదాలు.

10 Mr. Deputy Speaker:- The greatness of a legislator lies in adjusting his speech according to the time.

శ్రీ కె. రామచంద్రారావు (కొల్లాపూర్):- అధ్యక్షా, ఇప్పటికే పన్నుల భారంతో ఆర్థికంగా కృంగిపోయిన సామాన్యుడు అదనపు పన్నులువేస్తే భరించలేడనే సదుద్దేశంతో టాక్స్-ఫ్రీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ఆర్థిక శాఖామాత్యులు సంతోష్‌రెడ్డిగారిని అభినందిస్తూ, ఈ బడ్జెట్‌ను సమర్థిస్తున్నాను. ఆర్థిక శాఖామాత్యులు తెలంగాణా ప్రాంతానికి చెందినవారు. ఈ మాదిరిగానైనా రీజనల్-ఇంబేలెన్సెస్‌ను తొలగించే విధంగా బడ్జెట్ వుంటుందని మేమంతా ఎంతో ఆకాంక్షతో ఎదురుచూశాం. కాని దురదృష్టవశాత్తూ ఈ బడ్జెట్ కూడా రీజనల్-ఇంబేలెన్సెస్‌ను బేలెన్స్‌చేసే విధంగా లేదని మనవి చేస్తున్నాను. టాక్స్-ఫ్రీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినంత మాత్రాన, పన్నులు వేయడంలేదని చెప్పినంత మాత్రాన వందలాది కోట్ల రూపాయల లోటును ఏవిధంగా భర్తీ చేస్తారని ప్రశ్నిస్తున్నాను. లోటును పూరించడానికి ఏవిధమైన వనరులను సమీకరించుకొంటారో ఇందులో ఏమాత్రం విశదీకరించకపోవడంతో మాకు అనుమానంగా వుందని మనవిచేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ఈ బడ్జెట్ ప్రయోగాలు మనం చేస్తూనే ఉన్నాం. ఒకసారి కొన్ని శాఖలకు ఎక్కువ కేటాయింపులు చేస్తున్నాం, మరికొన్ని శాఖలకు తక్కువ కేటాయింపులు చేస్తున్నాం ఏమిచేసినా ఏ సామాన్య మానవుడి బాగోగుల కొరకు మనం చేస్తున్నామో, ఆ సామాన్యుడి స్థితిగతులలో ఏమాత్రం మార్పులేదని మీకు మనవిచేస్తున్నాను. It is like running on a conveyor belt. We keep on running without reaching anywhere. What is budget after all? It is an instrument to deliver the goods. కాని ఆవిధంగా లేదు. మనం ఎన్ని సంవత్సరాలు ఇలా బడ్జెట్ ప్రయోగాలు చేసినా, కేటాయింపులు ఈవిధంగా చేశామని ఎన్ని లెక్కలు చూపించినా ప్రతిఫలం మాత్రం మనకు అందడంలేదని మనవి చేస్తున్నాను.

ఈనాడు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి బాగ్గా ఉంది. శాంతియుత వాతావరణ మనేది లేకపోతే ప్రోగ్రెస్ ఉండదు. Peace and progress are indivisable. Without peace you cannot expect any progress. అని మనవిచేస్తున్నాను కాని ఈరోజు దేశవ్యాపితంగా తీవ్రవాదులు పెరిగిపోతున్నారు; అంత:కలహాలు పెరిగిపోతున్నాయి; సంఘంలో అశాంతి, అరాచకత్వం ప్రబలిపోతోందని మనవిచేస్తున్నాను. 'టిక్‌కే లాభే, ఉస్‌కే బహాస్' అన్న ధోరణిలో ఈనాడు సంఘం నడుస్తున్నది. దీనిని సరైన [illegible] చేయడానికి [illegible] ఏమి ఎత్తుకి మెజార్టీ తెచ్చుకొంటుందని చూడకు

తున్నాను· దేశంలో కుల ఘర్షణలు, మత ఘర్షణలు పెరిగిపోయాయి· ఈనాడు చండూరులో జరిగిన సంఘటనను మననం చేసుకుంటే – It makes us to hang our head in shame. రాష్ట్రంలో ఇలాంటి ఘర్షణలకు బీజంవేసింది ఎవరని ఆలోచిస్తే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే అందుకు కారణమని మనవిచేస్తున్నాను· పదిరికుప్పం నుంచి మొదలు పెడితే కారంచేడు మొదల్నైన గ్రామాలలో జరిగిన ఘర్షణలు తెలుగుదేశం ప్రభుత్వం వున్నప్పుడు వారి ప్రోత్సాహంతోనే జరిగాయని అంటే అందులో ఎంతమాత్రం అతిశయోక్తి లేదని మనవిచేస్తున్నాను· ఏది ఏమైనా, ఇలాంటివి ఎవరుచేసినా శాంతిభద్రతలను కాపాడ వలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది· But our police today is ineffective to tackle the situation because the police does not have any commitment, అని మనవిచేస్తున్నాను· ఎంతవరకు పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను రివాంప్ చేయమో, ఎంతవరకు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో వీల్ అండ్ కమిట్‌మెంట్ తీసుకురాలేమో అంతవరకు మనం ఎన్ని చర్చలు జరిపినా వ్యర్థమేనని మనవిచేస్తున్నాను· Situation is quite alarming. దీనిని ప్రభుత్వంవారు గమనించాలని మనవి చేస్తున్నాను· If we are not able to tackle the situation, I don't think we can make this democracy survive here, అని మనవిచేస్తున్నాను·

ఇక విద్యారంగానికి వస్తే ఏనాడో మెకాలే ప్రవేశపెట్టిన విద్యావిధానాన్నే ఆచరిస్తూ కాలం గడుపుతున్నాం· స్వర్గీయ రాజీవ్‌గాంధీగారు దేశంలోని స్త్రీ, పురుషులకు సమానంగా విద్య గరపాలనే ఉద్దేశంతో, సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యను విస్తరింపజేయాలనే ఉద్దేశంతో, ఒకేషనల్ ఎడ్యుకేషన్ వుండాలన్న ఉద్దేశంతో, దేశంలో సెకండరీ మరియు ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను విస్తరింపజేయాలన్న ఉద్దేశంతో ఒక నూతన విద్యావిధానానికి రూపకల్పన చేయడం జరిగింది· ఈ సంవత్సరం 'అక్షర జ్యోతి' కార్యక్రమం మొదల్నైంది· ఈ కార్యక్రమ నిర్వహణకు పాఠశాలల నుంచి డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులను తీసుకొన్నారు· 'అక్షర జ్యోతి' కార్యక్రమం అవసరమే, నేను వద్దనడంలేదు, కాని అసలే ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బందిపడుతున్న పాఠశాలల నుంచి ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులను తీసుకొంటే అటు పాఠశాలల విద్యార్థులకుగాని, ఇటు 'అక్షర జ్యోతి' కార్యక్రమానికిగాని మీరు న్యాయం చేయలేరని మనవిచేస్తున్నాను· ఇక టీచర్, పీపుల్ రేషియో గురించి అసెంబ్లీలో చర్చలు జరుగుతూనే ఉన్నాయి·పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా, ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు· 1.50 వుండవలసిన రేషియో ఈనాడు 1:200 వుందని చెప్పినా అవాస్తవంకాదని మనవిచేస్తున్నాను· కనుక ప్రభుత్వంవారు దీనిని గమనించి ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీచేయడమే కాకుండా, కొత్త పోస్టులను కూడా క్రియేట్ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను·

విద్యావిధానం ఆ రకంగా వుంటే ఇక ముఖ్యమైన మెడికల్ అండ్ హెల్త్ సమస్య కూడా అలాగే ఉంది· రోశయ్యగారిని ఎవర్నైనా అడిగితే రాష్ట్రంలో హాస్పిటల్స్ చాలా ఆరోగ్యంగా ఉన్నాయని అనుకొంటారు· హాస్పిటల్స్ ఆర్ వెరీ సిక్· రోశయ్యగారు బాధపడవలసిన అవసరం లేదు, వారిని చూస్తే హాస్పిటల్స్ బాగున్నాయని అనుకొంటారు, కాని చివరికి భ్రమే మిగులుతుందని మనవి చేస్తున్నాను· ఎక్కడ చూసినా హాస్పిటల్స్‌లో డాక్టర్లు లేరు· పోస్టులు లేవు, పోస్టులు వుంటే డాక్టర్లు లేరు, నర్సులు లేరు, మందులు లేవని మనవి

చేస్తున్నాను· ఈ పరిస్థితిని ప్రభుత్వం చక్కదిద్దాలి, మందులు కొనుగోలుచేయడానికి కావలసిన ఫండ్స్ ఇవ్వాలని మనవిచేస్తున్నాను· అలాగే హాస్పిటల్స్‌లో బెడ్స్‌లేవు· నా నియోజక వర్గంలోని తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో ఒక దశాబ్దంగా వున్న హాస్పిటల్‌లో బెడ్స్ లేకపోవడం చాలా బాధగా వుందని మనవిచేస్తున్నాను·

ఇక హైదరాబాద్-సికింద్రాబాద్‌లో వున్న పొల్యూషన్ గురించి ఒక్కమాట చెప్పాలి· రూరల్ ఏరియాలనుంచి అర్బన్ ఏరియాలకు జనం మైగ్రేట్ కావడం గత 15, 20 సంవత్సరాలనుంచి జరుగుతున్నది· ఇలా జనం మైగ్రేట్ కావడంతో నగరం ప్లాన్డ్‌లెస్‌గా పెరిగిపోతున్నది; ఫలితంగా స్లమ్స్ పెరిగిపోతున్నాయి· దానిమూలంగా పరిశుభ్రత ఎంతమాత్రం ఉండడంలేదు· మునిసిపల్ యాక్టివిటీస్ బ్రేక్‌డౌన్ అయ్యాయి; ఈ సిస్టమే బ్రేక్‌డౌన్ అయిందని మనవిచేస్తున్నాను· విపరీతంగా పొల్యూషన్ పెరిగిపోయింది· ఇక్కడ కార్బన్ మోనాక్సైడ్ టాలరెన్స్ లెవల్‌ను దాటిపోయిందని, ఇంటినగరాలలో మనం ఈనాడు డేంజర్ లెవల్లో ఉన్నామని నిపుణులు చెపుతున్నారు· అందువల్ల ప్రభుత్వం ఇప్పటికైనా విషమిస్తున్న ఈ సమస్యను గుర్తించి సెటిలైట్ టౌన్స్ ఏర్పాటుచేయడానికి, ఒక ప్లాన్‌ను ప్రకటించవలసిందిగా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను· ఇకపోతే బడ్జెట్ లోటును భర్తీచేసుకొనేందుకు ఏమి వనరులు సమీకరించుకోబోతున్నారని అడిగితే పొదుపును పాటిస్తామంటున్నారు· దాని వల్ల వందలాది కోట్ల రూపాయల లోటును భర్తీ చేయలేము· లోటును భర్తీ చేయలేకపోతే ఈమరు బడ్జెట్‌లో చూపించిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేయలేరు, మీకు చిత్తశుద్ధి లేదని భావించవలసి వస్తుందని మనవిచేస్తున్నాను· అందువల్ల బేరర్ బాండ్స్‌ను ప్రవేశపెట్టి, ఎన్·ఐ·ఆర్‌ను ఉపయోగించుకొని వనులను సమీకరించుకొమ్మని మనవి చేస్తున్నాను· ఇంతకుముందు ఒకసారి రోడ్ బాండ్స్ అని ప్రవేశపెట్టారు· రోడ్స్ రిపేర్ కొరకు వారు ఆ ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం అనుమతి కొరకు పంపడం జరిగింది· కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందో లేదో వారికి తెలియాలి· అంతేకాకుండా, యూ కార్పొరేషన్స్ ఉన్నాయి· ఆర్·టి·సి·, ఐ·డి·సి· ఇది అన్నీ ఉన్నాయి· ఇవన్ని నష్టాల ఊబిలో ఉన్నాయి· ఈ నష్టాలను ప్రజలు భరించవలసి ఉంటుంది· కనుక వీటి బదులుగా ఎంతో కాలం నుంచి ప్రయోగాలు చేస్తున్నాము· వాటిని లాభాలలోకి తీసుకురాలేక పోతున్నాము· శ్రీమతి థావర్, మాజీ ప్రధాని, బ్రిటన్‌లో ప్రైవేటైజ్ చేసి కార్పొరేషన్లను మెరుగుపరచడం జరిగింది· ఆ రకమైన ఏక్షన్‌ను తీసుకుని యీ కార్పొరేషన్లను ప్రైవేటైజ్ చేస్తే మనం చాలావాటికి లాభాలు తెచ్చినవారమవుతాము· మీరు కొద్దిగొప్ప సమయం ఇచ్చిమాపై కనికరించి ఇక్కడ మాట్లాడే అవకాశం కల్పించి, ఒక గౌరవాన్ని ఆపాదించినందుకు మీకు దన్యవాదాలు చెప్పుతూ, మిత్రులు సంతోషరెడ్డిగారు తెలంగాణా కోసం ఒక ప్రాంతం ఉంది, రీజినల్ ఇంబాలెన్సును తొలగించే కార్యక్రమం మీరు తీసుకోక పోతే ఇక్కడ విప్లవ సంకేతాలు – విప్లవ సంగీతం ఝుం ఝుం మారుతంలా రానున్నాయి; ఇవి గమనించాలని హెచ్చరిక చేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ కె· చంద్రశేఖర్ రావు (పాయకరావుపేట):– గౌరవనీయులైన ఆర్థిక శాఖామాత్యులు, సంతోషరెడ్డిగారు 1991-92 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా సంతోషంగా సభలో వారు చదివి వినిపించారు; కాని, యీ రాష్ట్ర ప్రజలకు అంత సంతోషకరంగా కనిపించడం లేదు· ఇప్పటికే వారికి అర్థమై ఉంటుంది· ఆంధ్రప్రదేశ్‌లో వివిధ పక్షాల శాసనసభ్యుల

నుంది కార్యకర్తల నుంచి, ప్రజల నుంచి సంఘాల నుంచి ఏ విధమైన ప్రతిస్పందన వస్తుందో వారు గమనించడం మంచిది ఎందుకంటే, ఇప్పుడే మన ముందు మాట్లాడిన గౌరవసభ్యులు చెప్పారు· స్టాట్యుటరీ బాడీస్ – కమిటీని ఒక దానిని నియమించి బడ్జెట్‌ను రూపొందించేటప్పుడు, నిపుణుల తాలూకు సలహాలు తీసుకోవడం మంచిదని సభ్యులు అభిప్రాయపడ్డారు· అది చాలా హర్షించదగిన విషయం ఎందుకంటే, రోటీన్‌గా బడ్జెట్‌ను అధికారులు తయారు చేస్తున్నారు· ఆఫీసర్ల సలహాలు తీసుకొని రూపకల్పన చేస్తున్నారు తప్ప యీ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకుని మీరు బడ్జెట్‌ను రూపొందించడం లేదు· ముఖ్యంగా యీ బడ్జెట్‌లో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన ఎలొకేషన్స్ చాలా అన్యాయం జరిగిందని చెప్పుతున్నారు ముఖ్యంగా వ్యవసాయ రంగంలోనూ, గ్రామీణ ప్రాంత అభివృద్ధికి కూడా బడ్జెట్‌లో కనీసం 50 శాతం కేటాయింపులు ఉంటే తప్ప న్యాయం జరగదు; అది దృష్టిలో పెట్టుకుని కేటాయింపులు జరగాలని కోరుతున్నాను అందుకని, వివిధ రంగాలలో ప్రాధాన్యతనుబట్టి కేటాయించాలి· అలాకాకుండా, రోటీన్‌గా అధికారుల తాలూకు బడ్జెట్ సమర్పించారు ముఖ్యంగా, ఇరిగేషన్ విషయానికి వస్తే గ్రామ ప్రాంతాలలో చిన్ననీటివనరులపై ఆధారపడి ఉంది· ఉత్తరాంధ్ర జిల్లాలు, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలలో చిన్ననీటివనరులపై ఆధారపడిన భూములు ఎక్కువగా ఉన్నాయి వాటికి ఎక్కువ ప్రాధాన్యం కనిపించడంలేదు· అయితే, భారీ ప్రాజెక్టుల విషయము ఎట్లా ఉన్నా, కనీసం ఇరిగేషన్ సోర్సెస్‌ను యుటిలైజ్ చేయడానికి తగిన బడ్జెట్‌ను కేటాయించాలని గౌరవ మంత్రివర్యులతో మనవిచేస్తున్నాను· తరువాత, మనకు మీద ఉన్న కేంద్రప్రభుత్వం – కాంగ్రెసు ఉన్నది· ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వానికి మీరు ఉన్నారు – ఇదివరకు మా గవర్నమెంటులో – తెలుగుదేశం ఇక్కడ అయితే, కేంద్రంలో కాంగ్రెసు ఉండేది, కొన్ని ఇబ్బందికరమైన విధానాలు ఉండేవి పెండింగు ప్రాజెక్టుల విషయంలో మేము ఎన్నో పొరపాట్లు జరిగినా, వారు చేయలేదు· రామారావుగారి సారధ్యంలో పెండింగు ప్రాజెక్టుల విషయం ఉత్తరాంధ్ర జిల్లాలకు కావలసిన గోదావరి జిల్లాలను, పోలవరం ప్రాజెక్టు ద్వారా తీసుకుని చేపట్టడం జరిగితే మూడు జిల్లాలకు, రైతాంగానికి వచ్చే పరిస్థితి ఉంటుందని చెప్పడం కూడా జరిగింది మీరు సెంట్రల్ గవర్నమెంటును కన్‌విన్సుచేసి పోలవరం ప్రాజెక్టును శాంక్షన్‌చేస్తారా అని అడుగుతున్నాను ఎన్ టి· రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తుఫాను, వరదలు వచ్చినప్పుడు విస్తృతంగా పర్యటించి ఎక్కడ సమస్యలు వచ్చినా, ఏ జిల్లాలో ఏ విధంగా సమస్యలు వచ్చినా అక్కడికక్కడే, నిర్ణయాలు తీసుకోవడం, కేటాయింపులు చేయడం, ప్రజా సంక్షేమానికి, రైతుల సంక్షేమానికి ఎంతో తోడ్పడ్డాడని కృషిచేశారు· ముఖ్యంగా, ఇరిగేషన సోర్సెస్ ఎక్కడ అయితే ఉన్నాయో అక్కడ రిజర్వాయర్, చెక్‌డామ్ మొదలైనవి 1986-87లో అక్కడికక్కడే ఎన్నో శాంక్షన్ చేయడం జరిగింది విశాఖపట్నం జిల్లాలో, పాయకరావుపేట నియోజక వర్గంలో తాండవ నది ప్రవహిస్తున్నది ।18 వేల ఆయకట్టు భూమి సాగుకావలసి ఉంది 1991 మే నెలలో తుఫానులకు అక్కడ విస్తృతంగా పంటలు దెబ్బతిన్నాయి· భూములు మేట వేశాయి, పంట భూములు దెబ్బతిన్నాయి· అప్పుడు తుఫాను గ్రాంటు, వరల్డ్ బ్యాంకు నిధుల నుంచి సహాయం చేయడం జరిగింది మరమ్మత్తులు వేస్తున్నామన్నారు, సక్రమంగా జరగడంలేదు· ఇసుక మేటలు వేశాయి, కూరుకుపోయిన భూములకు ఎలాంటి కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు· ఒక్కొక్కచోట, 25-30 ఫీట్లు భూమి కూరుకుపోయింది·

ఎం.ఆర్.ఓ. కలెక్టరుగారు ఏ విధమైన ఆదేశాలు రాలేదని చెప్పారు. దానివల్ల సన్నకారు రైతులు దెబ్బతిన్నారు. ఆ విషయంలో మీరు పున:పరిశీలించాలి. బడ్జెట్‌లో అటువంటి కేటాయింపులు చేయాలని మనవిచేస్తున్నాను. టుబ్బో వెరస్‌వల్ల వారి పంటలు బాగా దెబ్బ తిన్నాయి. మా ఏరియా, సత్యవరం ప్రాంతంలో తమలపాకు తోటలు ఉన్నాయి; ఎకరానికి సెంటుకు 55 రూపాయలు సబ్సిడీ ఇవ్వలేదు. కౌలుదారులకు నేరుగా చెల్లించడంలేదు; రైతులు, భూస్వాములు తీసుకున్నారు. పంటను సాగుచేసే రైతులకు కౌలుదారులకు చెల్లించలేదు. డిస్ట్రిక్టు ప్లానింగు బోర్డుద్వారా, కలెక్టరు ద్వారా గవర్నమెంటుకు రిప్రజెంటేషన్ చేయడం జరిగింది. అయినా కౌలుదారులకు న్యాయం జరగలేదు. పాయకరావుపేట నియోజవర్గం, ఎస్. రాయవరం మండలంలో తాండవనది కింద ఉన్న ఆయకట్టు 18 వేల ఎకరాలు. అవుతుంది; 6 గోయ్యర్స్ ఉన్నాయి. పూర్తిగా మరమ్మత్తులు ఎప్పటికప్పుడు అవసరం అవుతున్నాయి. ఫ్లడ్స్‌లో డామేజ్ అయినప్పుడు ప్రతి సంవత్సరం రిపేర్ గ్రాంటు రూ. 2 లక్షలు, 3 లక్షలు ఖర్చుచేస్తున్నారు. అది వృధాగా పోతున్నది. అందుచేత దానిపై రైతులు ధర్నాచేయడం జరిగింది. ఇరిగేషన్ సెక్షన్ ఆఫీసర్ కూడా తాళాలువేసి, కలెక్టరు దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. అయినా కూడా మరమ్మత్తులు చేపట్టడం జరగలేదు. రైతాంగం చాలా ఆందోళనగా ఉన్నారు. సత్వర చర్యలుతీసుకోవాలని కోరుతున్నాను.

రాయవరం మండలంలో రిజర్వాయర్ అవసరం చాలా ఉన్నది. 3 మండలాలలో 55 వేల ఎకరాలు ఆయకట్టు ఫ్లడ్‌వల్ల డామేజ్ అయింది. ఇళ్లు కొట్టుకుపోయాయి. నూటికి నూరుపాళ్లు ధ్వంసం అయిపోయి, పొలాలు మేటలు పడుతున్నాయి. జంతువులు, మనుషులు నష్టం కూడా జరిగింది. ఆ రిజర్వాయరు అయితే, 3 మండలాల రైతాంగం చాలా అనుకూలమైన పంటలు పండించడానికి అవకాశం ఉంటుంది.

ఇక, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ విషయానికి వస్తే, చుండూరు విషయం ముందుగా ప్రస్తావించవలసి ఉంటుంది. చుండూరులో దళితులపై జరిగిన కిరాతక చర్యని అన్ని పక్షాల వారూ కూడా ఖండిస్తున్నారు. సంతోషమే, నామమాత్రంగా జనార్ధనరెడ్డిగారు అక్కడకు వెళ్లి చూసి, వచ్చినంత మాత్రాన సరిపోదు. అక్కడకు వెళ్లిన తరువాత, అక్కడి హరిజనులు చెప్పారు. 'అయ్యా, కాంగ్రెస్‌కు ఓటు వేశామనా, ఇంత అన్యాయం చేశారు?' అన్నారు. జనార్ధనరెడ్డిగారు మొసలికన్నీరు కార్చారు. ఆయన మొహంమీదే అన్నారు. ఇంతవరకూ కూడా వారికి ఎటువంటి సదుపాయాలు చెయ్యలేదు. దోషులను శిక్షించలేదు. పోలీసు అధికారులను శిక్షించలేదు. ఈనాటి వరకూ ఆర్థిక సదుపాయాలు చేయలేదు. కాంగ్రెస్ నాయకులు తమను కరివేపాకులాగా వాడుకుంటున్నారని వారే చెబుతున్నారు. 'అయ్యా, మేము కాంగ్రెస్‌కు ఓటువేశామని, ఈ విధంగా చేస్తున్నారా' అంటున్నారు. ఓట్లు వేయించుకోడానికే అవసరమా వాళ్లు? కరివేపాకులాగా వారిని తరువాత విస్మరిస్తున్నారే? దళితులపట్ల న్యాయం చెయ్యాలని సభాముఖంగా కోరుతున్నాను. తప్పుచేసిన ఎం.ఎల్.ఏ. లను అరెస్టు చేస్తున్నారే, అటువంటి పోలీసు ఆఫీసర్లను ఎందుకు అరెస్టు చెయ్యరు? అరెస్టుచెయ్యండి. వారికి న్యాయం చెయ్యండి. రాష్ట్రంలో చాలా అరాచకాలు జరుగుతున్నాయి. చెలకుర్తి, ఇంకా ఎన్నోచోట్ల మానభంగాలు, దోపిడీలు జరుగుతున్నాయి.

ధార్జన్యాలు జరుగుతున్నాయి· ప్రభుత్వం లా అండ్ ఆర్డరును కంట్రోల్ చేయ్యలేని పరిస్థితి ఉంది· స్వతికంగా పరిపాలనలో కొనసాగే హక్కుకూడా ఈ ప్రభుత్వానికి లేదని అనుకోవలసి వస్తుంది· 2,344 కేసులను చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో రద్దుచేశారు· రామారావుగారు ఒక్కకేసును కూడా రద్దుచేయలేదే? మునిసిపల్ కార్పొరేషన్‌లో శివారెడ్డిగారి మీదా, నా మీదా ఏవో తప్పుడు కేసులు పోలీస్ స్టేషన్‌లోవస్తే, మమ్మలినే మందలించారు చెయ్యకపోయినా, ఎందుకు ఆ విధంగా చేశారని అన్నారు· హత్యలు ఎక్కువ అవుతున్నాయి· దళితులకు న్యాయం చెయ్యాలి· ఆ పరిస్థితి కల్పించాలి·

సివెల్ సప్లయిస్ విషయానికివస్తే కిలో బియ్యం రూ· 2ని రూ· 1·90కే ఇస్తామన్నారు· కానీ అసలు ఇస్తారా, లేదా అనేది నిర్దిష్టంగా చెప్పరు· అవగాహనలేదు· ఈ విషయంలో స్పష్టంగా ప్రకటించాలి· ప్రజలు ఎదురుచూస్తున్నారు· కనుక సభాముఖ్యంగా వెల్లడించాలని కోరుతున్నాను·

హౌసింగ్ విషయంలో సక్రమమైన విధానాన్ని అవలంభించాలి· ఇంటికి రూ· 8 వేలు ఇచ్చేది, రూ· 12 వేలకు పెంచాలి· రూపాయి విలువపడిపోయింది· తెలుగుదేశం ప్రభుత్వం ఉండగా 1989లో శాంక్షన్ అయిన ఇళ్లకు నిధులు ఆపేశారు· కొన్ని క్యాన్సిల్ చేశారు· నిధులు ఆపడంవల్ల ఆ ఇళ్లు డిస్‌మేంబిల్ అయి వసతిలేకుండా పోయింది· వాటిని కూడా పూర్తిచేయాలి· హౌసింగ్ విషయం ప్రస్తావించలేదు·

మెడికల్: ఈ విషయంలో ఒక పాలసీ ప్రకారం వ్యవహరించాలి· ఎవరో ఎం·ఎల్·ఎ· అయితే లేదా మంత్రి అయితే వారి వారి నియోజకవర్గాలలో కావలసినవి చేసుకుంటారనే పద్ధతి కాకుండా అన్ని నియోజకవర్గాలను సమానంగా చూసి, అడిగిన వారికే కాకుండా, అడగని వారికి కూడా అవసరమైనవి కల్పించాలి· ఒక పాలసీపెట్టండి· గౌరవమంత్రి రోశయ్యగారు చెప్పారు· అతిసార వ్యాధితో మెడికల్ ఫెసిలిటీస్ లేక చనిపోయారని అన్నారు· పెద్దలు కోనేరు రంగారావుగారు అన్నారు· రామారావుగారి పీరియడ్‌లో మండలానికి ఒక హాస్పటల్‌పెట్టారని చెప్పారు· వారే చెప్పారు· మండల హాస్పటల్స్‌లో సరైన సదుపాయాలు లేకపోతే, వాటిని స్ట్రెంగెన్ చెయ్యండి· అప్‌గ్రేడ్ చెయ్యండి· అభివృద్ధి చెయ్యండి· ఫుల్‌ఫ్లెడ్జ్ చెయ్యండి· ఎవరు అడిగారు అని కాకుండా ప్రతి నియోజకవర్గానికి 30 బెడెడ్ హాస్పటల్ ఇవ్వాలి ఒక జూనియర్ కాలేజీకానీ లేదా డిగ్రీకాలేజీ, టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్ ఇవ్వాలి· ధర్మారావుగారు డెప్యూటీ స్పీకరు కనుక వారి నియోజకవర్గంలో డిగ్రీకాలేజీ ఇద్దాము, జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రి కనుక వారి నియోజకవర్గంలో బడ్జెటు డబ్బంతా ఖర్చుచేద్దాము అంటే ప్రజలు క్షమించరు· దీనిని విస్మరించరాదు· ఈ బడ్జెటును నేను వ్యతిరేకిస్తున్నాను·

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– సమయంలేదు· కూర్చోండి· రఘువీరారెడ్డిగారూ మాట్లాడండి·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి (మడకసిర):– అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటుకో కల్పబొల్లి కథలు చెప్పకుండా, దేశంలోని, రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, వాస్తవానికి దగ్గరగా రూపొందించిన బడ్జెటు ఇది

పెబుతున్నాను కేంద్రంలో కేవలం ఒక్కనెల క్రితం ప్రవేశపెట్టబడిన 1991-92 బడ్జెటు, పరిణితిచెందిన శ్రీ పి.వి. నరసింహారావుగారి నాయకత్వంలో, శ్రీ మన్‌మోహన్‌సింగ్ స్ఫూర్తి, నిజంగా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగారి మీద పనిచేసిందని చెప్పాలి. ఇది వాస్త వానికు దగ్గరగా ఉండే బడ్జెటు ఈ బడ్జెటును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఇంతికుముందు చాల మంది పెద్దలు మాట్లాడారు. ఈ బడ్జెటును ప్రవేశపెట్టిన రోజునే వాకపుట్‌చేశారు ప్రతిపక్షాలవారు. చక్కటి ప్రణాళికకు రూపకల్పన చేస్తారనే, చక్కటి మార్గాలను చూపిస్తారనే, ఎంతో ఆసక్తికరమైన అంశాలను తెలియచేస్తారని నేను ఆశించాను కానీ కేవలం రాజకీయ వేదికగా మాత్రమే తయారయింది. కేవలం విమర్శలకే పరిమితమైపోవాలనుకున్నారు కానీ రాష్ట్రంలో ఆర్థికపరిస్థితిని ఎట్టా మెరుగుపరచాలి, ఎట్లా ఆర్థిక వనరులను పెంచుకోవాలి, వివిధ రంగాలలో ఎట్లా పురోగతి సాధించాలి అనే వాటిలో సూచనలు ఇవ్వడంలో విఫలం అయినాయి అనడానికి నాకు చాలా బాధగా ఉంది వారు పెద్దలు కనుక నేను సినుర్మలకు పోను. రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలను అమలుచేసి, వాటి ఫలితాలు ప్రతి సామాన్య వ్యక్తికీ అందేటట్లుగా కృషిచెయ్యడంలో ఏ మాత్రం తగ్గలేదనే విషయాన్ని చెబుతున్నాను. ఇందుకు అభినందిస్తున్నాను. విద్యార్థుల పరిస్థితి చూస్తే, వారికి ఇచ్చే స్కాలర్‌షిప్స్ డబ్బు గత 7,8 సంవత్సరాలుగా రూ. 120 ఇస్తుంటే, ఇప్పుడు రూ. 150కి పెంచడం జరిగింది. ఇది చాలా సంతోషించే విషయం. వ్యవసాయ కార్మికులైన గర్భిణీ స్త్రీలకు సంబంధించి ఈ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా విప్లవాత్మకమైన నిర్ణయాన్ని తీసుకుంది. ప్రసవ సమయంలో, తరువాత కూడా ఆమెకు, ఆర్థికంగా ఆదుకోవడానికిగాను డబ్బు కేటాయించడం జరిగింది. ఈ బడ్జెటులో రూ 10 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగాలలో ఉండే స్త్రీ గర్భవతి అయితే ఆమెకు మెటర్నిటీ లీవ్, జీతంతోపాటు ఇచ్చే పరిస్థితి ఉన్నప్పుడు, కూలీ మీద ఆధారపడి పనిచేసుకునే వ్యవసాయ కార్మిక కుటుంబాలకు చెందిన స్త్రీని గర్భిణీగా ఉన్న సమయంలో ఆదుకునే నిమిత్తం ఒక చక్కటి పథకం ప్రభుత్వం చేపట్టింది. రూ. 900/- ఆమెకు ఆ సమయంలో ఇవ్వి ఆదుకోవడం నిజంగా చాలా గొప్ప నిర్ణయం అని నేను భావిస్తున్నాను

-ం ఈరోజు దాదాపు రూ. 10 కోట్లు కేటాయించడం జరిగింది. లక్షా పదివేల మంది ప్రతి సంవత్సరం మహిళలు గర్భవతులుగా ఉన్నప్పుడు ఒక్కొక్కరికీ రూ. 900లు ఇవ్వడం అన్నది చాలా గొప్ప సంగతి. ఈ నిర్ణయం చాలా గొప్పదని ఈ ప్రభుత్వాన్ని, ఆర్థిక శాఖామాత్యులనూ హర్షిస్తున్నాను.

వెన్నువిరగిన రైతాంగానికి ఊరటకలిగించే విధంగా 3 హార్స్‌పవర్ మోటారుకు, 5 హార్స్‌పవర్ మోటారుకు రాయితీ ఇవ్వడం కూడా గొప్ప సహాయంగా అభివర్ణిస్తున్నాను ఈ సంవత్సరం దాదాపు రూ. 64 కోట్లు గృహనిర్మాణం కోసం కేటాయిస్తే ఒక లక్ష ఇళ్లు 1991-92 సంవత్సరంలో పేదలకోసం నిర్మాణంచేసే పథకాన్ని కూడా ఇక్కడ హర్షిస్తున్నాను. వీకర్ సెక్షన్స్‌కోసం బృహత్ పథకాన్ని ఏర్పాటు చేయడం కోసం రూ. 750 కోట్లు కేటాయించడం అట్టడుగున ఉన్నటువంటి ప్రజానీకానికి ఒక ఆశ కల్పించిందని చెప్పడం తప్పు కాదు. బి.సి. విద్యార్థులకు 30 హాస్టల్సు 1991-92లో స్థాపిస్తామని చెప్పడం కూడా చాలా హర్షించదగిన విషయం. దాదాపు ఒక దశాబ్దంగా ఈ ఓల్డేజ్ పెన్షన్స్ పెంచడం

జరగలేదు· దానిని ఈ ప్రభుత్వం గమనించి వాళ్లకు జీవనం జరగదని వారి పరిస్థితులను అర్థంచేసుకుని ఒక లక్షా 15 వేల మందికి ఈ సంవత్సరం ఓల్డేజ్ పెన్షన్ పెంచడం చాలా గొప్ప విషయం· ఈరోజు ప్రభుత్వ భూములులేవు కాబట్టి గ్రామాలలో ప్రైవేటు భూములను కొని ఇళ్ల పట్టాలు ఇచ్చే పరిస్థితి ఉంది· దాని కోసం రూ· 35 కోట్లు కేటాయించడం కూడా మంచి డెసిషన్ అని మనవిచేస్తున్నాను· వివిధ సంక్షేమ కార్యక్రమాలతోబాటు డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో నీళ్లులేని రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో ఈ తోటలపెంపకం కోసం ఇన్‌సెంటివ్ ఇవ్వడం డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఒక హెక్టారుకు రూ· 7 వేలు చొప్పున సబ్సిడీ రూపేణా ఇవ్వడం కూడా రైతుకు ఊరట కలిగించింది·

రూరల్ రోడ్లకోసం ఈ సంవత్సరం గంపెడు మట్టికి కూడా నోచుకోని రోడ్ల పరిస్థితి చూస్తున్నాము· 10 సంవత్సరాల నుంచీ హీనస్థితిలో ఉన్న రోడ్లకు రూ· 100 కోట్లు కేటాయించి ప్రతి కాన్‌స్టిట్యుయన్సీలో రోడ్ల పనులు ప్రారంభించిన విషయాన్ని హర్షిస్తున్నాను· ఎలక్ట్రిసిటీ ప్రయారిటీస్‌కు రూ· 419 కోట్లూ, ఇరిగేషన్‌కు రూ· 391 కోట్లు ఇవ్వడం కూడా చాలా మంచి నిర్ణయం· మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం రూ· 117 కోట్లు, చేనేతకు రూ· 13 నుంచీ పెంచి 17 కోట్లు ఇవ్వడం, అదేవిధంగా క్రీడాకారులకు రూ· 2 1/2 కోట్లు హెచ్చించి ఇవ్వడం కూడా హర్షించదగిన విషయం·

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– కన్‌క్లూడ్ చేయండి·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– నేను రాజకీయం మాట్లాడడంలేదు· సబ్జెక్టు మీదనే మాట్లాడుతున్నాను· ఒకవేళ తప్పులు మాట్లాడినా అనుభవంలేదు కాబట్టి క్షమించాలి·

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– తప్పులు మాట్లడుతున్నారని కాదు· త్వరగా ముగించండి·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– వెటర్నరీ ఇన్‌స్టిట్యూషన్స్ శాంక్షన్‌చేసి దశాబ్దం అయింది· ఈ సంవత్సరం 200 వెటర్నరీ హాస్పిటల్స్ ఇవ్వడం అన్నది అసలు మనం ఎక్కడున్నాం, మన అభివృద్ధి ఏమిట అన్నదానికి ఇది ఒక స్కేల్‌గా తీసుకోవడంలో తప్పు లేదు· స్కెల్కోన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం ఈ సంవత్సరం రూ· 60 కోట్లు కేటాయించడం, డెవలప్‌మెంట్ ఆఫ్ ట్రైబల్స్ వెల్‌ఫేర్‌కు ట్రైబల్ ఏరియాలకు రూ· 200 కేటాయించడం చాలా హర్షించదగిన విషయం· ఈ హైదరాబాదు సిటీలో మేము కొత్తగా ఎం·ఎల్·ఏ·గా వచ్చినప్పుడు మా వెహికల్స్ రోడ్డుమీద నడపాలంటే మూడు, నాలుగు అడుగుల గుంతలు ఉండేవి· ఈరోజు ఆర్థికంగా ఎన్ని చిక్కులున్నప్పటికే రూ· 11 కోట్లు కేటాయించి పనులు కూడా పూర్తయినటువంటి నిర్మాణాత్మక కార్యక్రమాలు చేస్తున్నది ఈ ప్రభుత్వం అని మనవిచేస్తున్నాను· ఎంతో ధైర్యసాహసాలతో, చిక్కులున్నప్పటికే ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నా కూడా నాకు ఇంకా కొంత అసంతృప్తిగా ఉంది· ప్రైవేటు సెక్టార్, ఇంకా అభివృద్ధి చెందవలసిన రంగాలకూ సరయిన కేటాయింపులు జరగలేదు· మీ దగ్గరున్న దానిలో కొంత పంచారు కానీ ఆర్థిక పుష్టిని పెంచుకోవడం ఎట్లా అన్నది ఆలోచన చేసి నప్పుడు మనం అనుత్పాదకమయిన కార్యక్రమాలపైన కోటానుకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము· ఈరోజు రాజకీయాలకు అతీతంగా ఆలోచించవలసిన అవసరం ఉంది·

ఈరోజు ఈ పదవి ఉంటుందీ, రేపు ఊడుతుందీ అదికాదు సమస్య ఈ ప్రజాధనం నూటికి నూరుపాళ్లూ సద్వినియోగం అవుతున్నదా, లేదా, సక్రమంగా ఉపయోగిస్తున్నామా లేదా అన్న వాస్తవాన్ని ప్రజలకు చెప్పకపోతే చరిత్ర మాత్రం క్షమించదు· ఈ అధికారాలు చాలా తాత్కాలికం· శాశ్వతంకాదని మనవిచేస్తున్నాను· ముఖ్యంగా ఈ సబ్సిడీ బియ్యం విషయం గురించి మాట్లాడదలచుకున్నాను· సబ్సిడీ బియ్యం 1982లో ప్రారంభమయింది· కేవలం రూ· 50 కోట్ల సబ్సిడీతో ప్రారంభమయిన పథకం ఈరోజు దాదాపు రూ· 600 కోట్లు ఈ ప్రభుత్వం మీద పడుతోంది· ఈ విధంగా ఆ రేటుతో ప్రకటించారు కాబట్టి విజయభాస్కర రెడ్డిగారు రూ· 1·90 పైసలకు ఇస్తే తెలుగుదేశం గవర్నమెంటు వచ్చిన తరువాత రూ· 2 00 లకు ఇచ్చారు· మరలా ఈరోజు కాంగ్రెసు వచ్చిన తరువాత రూ· 1·90లు చేస్తే ఇది కేవలం ఇలాగే పెరుగుతూ పెరుగుతూ పోతుంది తప్ప ఇంకేమీ కాదు· చివరకు వచ్చే డబ్బులన్ని దీనికే పెట్టే సాంక్షయరీ పాయింట్‌కు వచ్చే ప్రమాదం ఉంది· మొత్తం డబ్బు బియ్యానికే వోయే పరిస్థితి ఉంది· కేవలం ఇది నేను మాట్లాడుతున్నాను అంటే నా వ్యక్తిగతంగా మాట్లాడుతున్నాను· పార్టీపరంగా మాట్లాడేదికాదు· ప్రభుత్వపరంగా మాట్లాడుతున్నాను· పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయానికి నూటికి నూరుపాళ్లూ కట్టుబడి ఉంటాను· కేవలం నా వ్యక్తిగత అభిప్రాయంగా చెబుతున్నాను· నిజంగా ఈరోజు భిక్షమాదిరిగా ఇస్తున్నాము అన్నది ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉంది· నా ఏజ్ గ్రూపువారితో ఇక్కడున్న శాసనసభ్యులతో అన్ని పార్టీల సభ్యులతో, బయట వాళ్లతో మాట్లాడాను· నిజంగా ప్రతిఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడాను· అదేవిధంగా ఈ బరువు నుంచి తప్పుకోవాలని చూస్తున్నారు· కానీ రాజకీయంగా మా స్థానాలను నిలుపుకోవాలని మాట్లాడుతున్నారు·

(అంతరాయం)

నాతో మాట్లాడిన వారి గురించి చెబుతున్నాను·

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:- ఈ బియ్యం మనం ఈరోజు ఇస్తున్నామూ అన్నా ఈరోజు ఇంత ఆర్భాటవనరులు చేసుకుంటున్నామూ అన్నా ఇంతకుముందు జగపతిరావుగారు చెప్పినట్లు ఇన్ని కోట్ల లక్షల టన్నుల బియ్యం సమకూర్చుకుందామూ అన్నా ఆరోజు మహాత్మాగాంధీగారూ, జవహర్‌లాల్ నెహ్రూగారూ, ఇందిరాగాంధీగారూ పెద్దపెద్ద ప్రాజెక్టులు నిర్మాణాత్మకమయిన ప్రాజెక్టులు నిర్మించి చేసారు కనుక మనం ఇవన్నీ అనుభవిస్తున్నాము· కేవలం వాళ్లు సంపాదించి పెట్టిన వనరులను నిర్వీర్యంచేస్తే మళ్లీ భవిష్యత్తులో సూన్యం అని అర్థంచేసుకోవాలి· కేవలం ఒక కుటుంబానికి ఇచ్చే ముష్టి రూ· 30లు మాత్రమే· ఆ రూ· 30ల సబ్సిడీ పెద్ద విషయం కాదు· కానీ ఈరోజు ప్రభుత్వానికి చాలా పెద్దభారం· ఈరోజు ఈ బియ్యం తీసివేసి అమాంతంగా ఇక్కడే నిర్ణయం తీసుకోండని చెప్పడంలేదు· ఈరోజు చర్చావేదికకాదు· ఈరోజు ఇక్కడనే కాదు ప్రతి ఒక్క గ్రామంలో ప్రతి రంగంలో కూడా ప్రతి ఒక్కరి దగ్గరా మాట్లాడవలసిన అవసరం ఉంది· ఈ బియ్యం గురించి ఇంతకు ముందు ఓంకార్‌గారు మాట్లాడారు· ఏవిధంగా, ఎంత వరకూ కొనసాగించగలరో ఆలోచించాలి· దీనికి ఫెర్టలతో ఒక కమిటీనివేయాలి· పూర్తిగా

లోతుగా ఆలోచించవలసిన విషయం నేను మీతో ఒక్కటే మనవిచేయదలచుకున్నాను. కేవలం ఈ బియ్యంతో వర్కౌకాదు. 1982లో విజయభాస్కరరెడ్డిగారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ 1.90 లకు బియ్యం ఇస్తామన్నా ఆ రోజు కాంగ్రెసు పార్టీ గెలవలేదు. ఓడిపోయింది 1989లో టి డి పి. వచ్చాక రామారావుగారు రూ 2.00 లకు ఇస్తాను అన్నప్పటికీ కూడా 89లో ఓడిపోవడం జరిగింది ఈరోజు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామా; 6 50 లేదా, ప్రజాసమస్యల గురించి స్పందిస్తున్నామా, లేదా అనే విషయంపైన ఈ ఎన్నికలు రాకానీ, ఇంకోకటికానీ ఆధారపడివున్నది. ఈరోజు 1947-48 సంవత్సరంతో పోల్చి చూసుకొటే ఆర్థికంగాకానీ, సామాజికంగాకానీ, ప్రతి ఒక్కమనిషి స్థాయి పెరిగిందనడంలో అతిశయోక్తిలేదు ఇక్కడ ఈరోజు పేదవారి ఆర్థిక సోపానత పెంచడానికికానీ, అందరితో సమానంగా విద్యను అభ్యసించడానికికానీ, లేక రాజకీయంగా పరిణతచెందడానికికానీ ఎన్నో వందలు, వేలు, కోట్లు ఖర్చుపెట్టినా కూడా తప్పులేదు. కేవలం ఇక్కడ సమస్యల గురించి అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడుతారనుకున్నాను. నేను ఈ శాసనసభలోనే గాకుండా మండలి సమావేశాలకు, జిల్లాపరిషత్ సమావేశాలకు అటెండ్ అయినాను. చివరకు గ్రామ పంచాయతీలో ఉన్న ఆ గ్రామ సర్పంచులు వ్యవహరించే సభలకు కూడా అటెండ్ అయినాను. నాకు నిజంగా ఈరోజు చాలా బాధగావున్నది. అక్కడున్న గ్రామ పంచాయతీ మెంబర్‌లే మన కంటే చాలా బాధ్యతతో వ్యవహరిస్తున్నారేమో, నిజంగా వాళ్లు ఒక్క నిమిషం కూడా అనవసరమైన నిందారోపణలకు పోకుండా పనిచేస్తున్నారు. ఈరోజు ఇక్కడ అవినీతి గురించి చాలా చక్కగా మాట్లాడారు. చాలా సంతోషం. హైకోర్టులో 7 కేసులు రుజువు అయితే వీళ్లకుట్టినట్లుగాలేని వాళ్లు ఈరోజు కోర్టుకు పడగలెత్తి *** ఈరోజు అతను మాట్లాడుతున్నారంటే ఇంతకంటే

(చప్పట్లు)

దురాక్రమణ ఇంక ఏమి ఉన్నది.

(Interruptions)

Mr. Deputy Speaker:- I withdraw mike to Mr. Raghuveera Reedy.

Sri N. Rabhuveera Reddy:- Sir, I am concluding. ఈరోజు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రతిపక్షనేతలు ప్రయత్నం చేస్తున్నారు. అంతేగాకుండా ఈరోజు జిల్లాలకు పోయి అల్లకల్లోలం సృష్టిస్తున్నారు ఈరోజు తెలుగు దేశం అధినేత రామారావుగారు అయితే ఏమి, చంద్రబాబునాయుడుగారు అయితే ఏమి, అనంతపురం వచ్చినప్పుడు జిల్లా కలెక్టర్లను, ఎస్.పి.లను బ్లాక్‌మెయిల్ చేయడం కూడా జరిగింది. ఇది సరైనది కాదు. ప్రజలు గమనిస్తున్నారు.

చివరగా ఒక సూచన ప్రభుత్వానికి చేయదలచుకున్నాను ఈరోజు డీ సెంట్రలైజ్ చేయవలసిన అవసరం ఉన్నది. ఈరోజు సియోజకవర్గాలలో ఏమేమిపనులు జరుగుతున్నాయో

*** Expunged as ordered by the chair.

తెలుసుకోవడం సాధ్యంకాదు అందుకోసం నేను ఒక శాసనసభ్యుడిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రాధేయపడుతున్నాను. దయచేసి ప్రతిఒక్క నియోజకవర్గంలో కూడా ఒక డెవలప్‌మెంట్ కమిటీని వేయాలి. దాని ద్వారా ప్రతిఒక్క కార్యక్రమం జరిగే విధంగా చూడాలి.

(బెల్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- చాలా సమయం అయిపోయింది 15 నిముషముల సమయం ఇచ్చాను. ఇక గుమ్మడి నరసయ్యగారు తమరు మాట్లాడండి

శ్రీ గుమ్మడి నరసయ్య (ఎల్లండు):- ఏమి మాట్లాడమంటారు అధ్యక్షా. ఇతరులు మాట్లాడినప్పుడు 20 నిముషాలు, అర్ధగంట అలా సమయం ఇస్తున్నారు. ఇప్పుడు వారు మాట్లాడుతున్నారు మాట్లాడనివ్వండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- పద్ధతులు తెలుసుకోవాలి. సరే అలా అయితే మీరు వదిలెయ్యండి సుబ్బారాయుడుగారూ మాట్లాడండి

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపూరు):- ఈరోజు శాసనసభలో ప్రవేశపెట్టే బడ్జెట్‌కు ముందు ముఖ్యమంత్రిగారు రాష్ట్రమంత్రివర్గాన్ని విస్తరిస్తూ పూర్వం మంత్రివర్గంలో ఆర్. అండ్ బి. శాఖమంత్రిగా ఉన్న సంతోష్‌రెడ్డిగారిని ఈరోజున ఆర్థిక మంత్రిగాచేసి ఆర్థికశాఖ ఇచ్చినప్పుడు నేను ఒక్కటే అనుకున్నాను. ఈ బడ్జెట్ మొత్తం రాష్ట్రప్రజలందరికి కూడా ఎంతో సంతోషంగా ఉండాలని, ముఖ్యమంత్రిగారు ఈ పోర్టు ఫోలియే సంతోష్‌రెడ్డిగారికి ఇచ్చి ఉంటారనుకున్నాను. కానీ ఈ రోజున ఈ బడ్జెట్‌చూస్తే కేవలం రాష్ట్రంలో ఏ ఒక్కవర్గానికి కూడా కనీసం ర్నెతకుకానీ, చేనేత కార్మికులకుకానీ ఎవరికి కూడా ఎందులోను ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రయోజనం కోరిందిగా లేదని, ఇది చాలా హీనంగాను, రాష్ట్ర అభివృద్ధిని తిరోగమనాభివృద్ధిచేసే విధంగా ఉందని నేను చాలా దుఃఖపడుతున్నాను

ముఖ్యంగా ఈరోజున ఆంధ్రారాష్ట్రంలో నిరుద్యోగ యువకుల సమస్య చాలా ప్రధానమైన సమస్య. మరి ఈ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన రాజీవ్‌గాంధీగారు అనాడు పార్లమెంటులోఎలక్షన్ మ్యానిఫెస్టో రిలీజ్‌చేసే ముందు ప్రత్యేకంగా యువకులకు మా పార్టీ ప్రాధాన్యత ఇస్తుంది. మరి భారతదేశంలో ప్రతి సంవత్సరం కోటి మంది యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాటలు ఆధారంగా తీసుకుంటే మన ఆంధ్రారాష్ట్రంలో కనీసం ఈ సంవత్సరంలో పదిలక్షల మందికి ఉద్యోగాలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి ఉండాల్సింది. కానీ 10 లక్షల మంది విడిచిపెట్టి కనీసం 10 మందికి ఉద్యోగం కల్పించే విధంగా ఈ బడ్జెట్‌లో ఎక్కడా పొందుపరచలేదు. ముఖ్యంగా వారు, వారి నాయకుల మాటలు పట్టించుకోరు. ప్రతిపక్ష నాయకుల మాటలు పట్టించుకోరు. ఈ ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుల పరిస్థితి ఎలా ఉందంటే కుర్చీల కుమ్ములాటలు, వారి పదవుల గురించి తాపత్రయం తప్ప ఇంక వేరే ఏమీలేదు. ముఖ్యంగా ఈనాడు మన నాయకుడిని మండూరు పంపించామంటే ఆంధ్రారాష్ట్రంలో మనకు జరిగిన గౌరవం మాడాలి. ఈ విధంగా ఆంధ్రా రాష్ట్రం అంతా కూడా ఇటు పట్టణాలలో కానీ, ;అటు మారుమూల ప్రాంతాలలో కానీ ఏదో

ఒక అరాచకం, ఏదో ఒక పరిస్థితులు తాండవిస్తున్నాయి· ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రం భారతదేశంలోనే అన్నపూర్ణగా పేరుపొందిన రాష్ట్రం· ఆ విధంగా చూస్తే మా పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్రరాష్ట్రంలో ఉన్న జిల్లాలన్నిటిలోకెల్లా వ్యవసాయపరంగా అభివృద్ధి చెందియున్నది· ఇవాళ మన రాష్ట్రంయొక్క ఆర్థిక పరిస్థితి పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడివున్నది· 100కి 80 శాతం మంది మన రాష్ట్రంలో వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తున్న సందర్భంలో వ్యవసాయపరంగా వ్యవసాయాభివృద్ధికి బడ్జెట్‌లో ఏమి చూపెట్టారని ఏ విధంగా వ్యవసాయాభివృద్ధికి దోహదం చేయడానికి ఈ బడ్జెట్‌వుందని మంత్రివర్గాన్ని ప్రశ్నిస్తున్నాను· ముఖ్యంగా ఈరోజున మనం చూసినట్లయితే గత ప్రభుత్వంలో పరిపాలనా కాలంలో ఏదో రెండుసార్లు అనాడు ఆగస్టునెలలో వరదలు సంభవించినప్పుడు ఈ తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతసేపు ఈ విధంగా వస్తాయని ఈ కాంగ్రెస్ నాయకులు చెప్పారు· ఈ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే మరి భారతదేశ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా మే నెలలో సైక్లోన్ వచ్చి వేలాది మంది రైతులు ఏ విధంగా నష్టపోయిందీ ఆ నష్టపోయిన రైతులకు అనాడు ఒక్కపైసా రుణ సహాయంకానీ, ఆర్థిక సహాయంకానీ ఇచ్చారా అని ఈ సందర్భంగా నిలదీసి అడుగుతున్నాను· ముఖ్యంగా 7·00 1986 సంవత్సరంలో అనాడు వరదలు వచ్చినప్పుడు మా తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోరా· ఉండగా, ఉప్పు కయ్యల్లోంచి ఉప్పుకొట్టుకుపోతే ఎకరానికి 500 రూపాయల చొప్పున అలాగే రైతులకు ఎరువులు, విత్తనాలు యిచ్చి కనీసం ఎంతో కొంతమందికి ఈ సబ్సిడీలతో ఊరట కలిగించాము· ఈరోజున సైక్లోన్ వచ్చినా కూడా ఒక్కపైసా కూడా ఉప్పుమళ్ల రైతులకు గానీ, వ్యవసాయ రైతులకు యిచ్చిందా అని అడుగుతున్నాను· మా పశ్చిమ గోదావరి జిల్లాలో ఉప్పుటేరుమీద వంతెన నిర్మాణానికి వరల్డ్‌బ్యాంక్ నుండి సహాయంపొంది కడుతున్నారు అంటే చాలా సంతోషం· దీనివల్ల రెండవ పంటకు దోహదంకలుగుతుంది· కానీ ఈరోజు వరకు టెండర్లు ఖరారుకాలేదు· ఎస్టిమేట్స్ తయారుకాలేదు· పశ్చిమగోదావరి జిల్లా అంటే వ్యవసాయానికి అధునాతనమయిన జిల్లా అని పేరుపొందింది· అయితే నేను మంత్రిగారికి ఒక రిక్వెస్టు చేస్తున్నాను· ఫిబ్రవరి 15వ తేదీవరకు మాత్రమే నీరు యిస్తామంటున్నారు· కానీ ఫిబ్రవరి 20 వరకు నీరుయిచ్చి తరువాత ప్రపంచ బ్యాంకు పనులు చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను· అదేవిధంగా చేనేత కార్మికుల విషయంలో కూడా ఈ ప్రభుత్వం చాలా ఆలసత్వంతో ఉన్నది· ఈరోజు వాళ్లు నేసిన బట్టలకు మే నెలనుండి ఈరోజు వరకు సబ్సిడీ యివ్వలేదు· వారికి యివ్వవలసిన మజూరీకూడా ఈనాడు యివ్వలేని హీన పరిస్థితిలో ఈ రాష్ట్రం ఉందని తెలియజేస్తున్నాను· తెలుగుదేశం ప్రభుత్వం అయితే ఎన్నో రాయితీలు, అవకాశాలు కల్పించింది· అదేవిధంగా మా ప్రాంతంలో అనేక మంది అగ్నికుల క్షత్రియులు ఉన్నారు· వారికి మెకాయిట్ బోట్స్ యిప్పించాలని కోరుతున్నాను· చాలా బీద పరిస్థితిలో ఉండి వాళ్లు జీవనం గడవడంకోసం చేపలవేట చేసుకుంటారు· వారి పరిస్థితి మెరుగుపడడానికి మెకాయిట్ బోట్లు యిప్పించాలని కోరుతున్నాను· అదేవిధంగా ·····

(ఇంటరప్షన్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– పాయింట్స్ అన్నీ చెప్పారు· ఏమన్నా మిగిలివుంటే సీతారాంగారికి చెప్పండి· వారు మాట్లాడుతారు·

శ్రీ మాతంగి నరసయ్య (మెుదారం):– అధ్యక్షా, మా ప్రభుత్వం ఏదైతే బీదల కోసం హరిజనుల, బడుగువర్గాల అభ్యున్నతి కోసం ఉన్నదో, ఆ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను మనసారా అభినందిస్తున్నాను· రామగుండం నీజాంకాలం నుండి ప్రత్యేకతను సంతరించుకున్న ప్రాంతం· నిజాంగారు అప్పుడు దీనిని మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా తీర్చిదిద్దాలని అనుకొనేవారు· అలాంటి ప్రాంతం ఇప్పుడు పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందినప్పటికీ, ఏదైతే నిజాం కలగన్నారో అలాంటి అభివృద్ధి మాత్రం లోపించింది· నా ప్రాంతం అయిన రామగుండం ఇప్పుడు ఏదైతే పారిశ్రామిక అభివృద్ధిచెందిన ప్రాంతంగా ఉన్నదో – ఒకసారి గౌరవ మాజీ ముఖ్యమంత్రి వచ్చినప్పుడు ఇక్కడ లక్షలాది మంది ప్రజలున్నారని మాసి "అవో, లక్షలాదిమంది ఉన్న ఈ ప్రాంతానికి 100 పడకల ఆస్పత్రి లేకపోవుటయా, యిచ్చితి పో" అని అన్నారు· యమధర్మరాజు సావిత్రికి వరం యిచ్చినట్లుగా యిచ్చారని అప్పటి ఎం·ఎల్·ఏ·గారు దానికి ఫౌండేషన్ స్టోన్ కూడా వేశారు· అదే విధంగా 'అవో కాలేజ్ లేకపోవుటయా కాలేజ్ కూడా యిచ్చితిని పో" అని చెప్పారు· అవో ఇస్సి పరిశ్రమలున్నచోట ఐ·టి·ఐ·, ఇంజనీరింగ్ కాలేజ్ లేకపోవుటయా ఇచ్చితిని పో అని అన్నారు కానీ ఇంతవరకు వాటి గురించి పట్టించుకున్న వారు లేరు· 1987లో నేను ఎం ఎల్·ఏ·ను అయిన తరువాత పారిశ్రామికంగా అభివృద్ధి చెందినటువంటి అక్కడ గ్రామాలన్నీ పొల్యూట్ అయినాయి· బొగ్గుగనుల నుండి, సిమెంట్ నుండి పొల్యూట్ అవుతున్నాయి· ఇటువంటి పొల్యూషన్ ఉన్న ప్రాంతాలలో ఒక్క హాస్పిటల్ కూడా లేకపోవడం – మూడు లక్షల మంది ఉంటున్న ప్రాంతంలో హాస్పిటల్ కావాలని నేను 1983 నుండి రిప్రజెంట్ చేస్తున్నాను· హాస్పిటల్ కావాలని నేను మన మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కలిసి రిప్రజెంటేషన్ యిస్తే, మన మెడికల్ అండ్ హెల్త్ మంత్రి అయిన కుతూహలమ్మగారు 15 రోజులలో శాంక్షన్ లెటరు యిస్తామన్నారు· మరునాడు ఆవిడ మారిపోయారు· ఇప్పుడు గౌరవమంత్రి రోశయ్యగారు వచ్చారు· వారిని అడిగితే ఫ్లెల్ కొత్తగా పుటప్‌చేయాలి· అప్లికేషన్ యివ్వమంటున్నారు· అక్కడి ప్రజల అవసరాలు గుర్తించి గోదావరిఖనిలో 100 పడకల హాస్పిటల్ శాంక్షన చేయాలని కోరుతున్నాను· 3 లక్షల మంది జనాభా ఉంటున్న ఈ ప్రాంతంలో కాలేజ్ అనేది లేదు· ఇంజనీరింగ్ కాలేజ్ యిస్తామన్నారు· ఐ·టి·ఐ·, యిస్తానన్నారు· అవి ఎప్పుడు యిస్తారోగానీ, ఐ·టి·ఐ·, మాత్రం ఎస్సెన్షియల్· ఆ ప్రాంతంలో ఉండే ఫ్యాక్టరీలలో పనిచేయడం కోసం వేరే చోట్లనుండి రావడం జరుగుతున్నది· నేను తమ ద్వారా కోరుతున్నాను· ఐ·టి·ఐ·, కడితే బాగుంటుంది· రామగుండం రెల్వేబ్రిడ్జి దగ్గరు గూడ్సుబండికి యాక్సిడెంట్ జరిగితే, చాలా మందికి కాళ్లుచేతులు తేసివేయడం జరిగింది· చాలా ట్రాఫిక్ ఉంది అది పారిశ్రామికంగా డెవలప్ అయిన ప్రాంతం కాబట్టి ఓవర్‌బ్రిడ్జి కట్టడానికి స్టేట్ గవర్నమెంట్‌కానీ, సెంట్రల్ గవర్నమెంట్‌కానీ కట్టించాలని తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

ఇక్కడ గోదావరిఖనిలో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లు కలిపే గోదావరి మీద బ్రిడ్జి 1980 కడతామని చెప్పడం జరిగింది· అది యిప్పటివరకు కూడా ఏమీ కాలేదు· గౌరవమంత్రి ఆర్·అండ·బి· మొన్న 3 నెలల క్రింతిజ వచ్చినప్పుడు అక్టోబర్ వరకు పూర్తిచేస్తామని మాట యిచ్చారు· అయితే అక్టోబరులో వెళ్లి కొడిగితే మళ్లీనవచ్చే అక్టోబరు వరకు పూర్తి అవుతుంది· మొత్తం మీద మీ ప్రభుత్వం ఉన్నప్పుడే పూర్తి అవుతుంది అన్నారు· తొందరలో పూర్తిచేసే ఆలోచన చేయాలని కోరుతున్నాను·

ఇంకో ముఖ్యమయిన అంశం రిజర్వేషన్స్. నేను రిజర్వుడ్ నియజకవర్గం రిజర్వేషను మీద ఎం.ఎల్.ఏ.గా ఎన్నిక అయాను. అధ్యక్షా, మనకు స్వతంత్రం వచ్చి నప్పటినుండీ హరిజనులు మరియు గిరిజనులు సామాజికంగా, ఆర్థికంగా చాలా అణగద్రొక్క బడ్డారు. వారిని ఉద్ధరించడానికి, వారిని పైకి తీసుకురావడానికి మహనీయుడు అంబేద్కర్‌గారు రాసిన రిజర్వేషన్స్‌మీద మా అందరికీ రిజర్వేషన్లు యిస్తూ, చదువుచెప్పించి నాకు ఒక శాసనసభ్యునిగా ఒక స్థానంలో ఉండడానికి అవకాశం కల్పించినారు.

(శ్రీ కె. ప్రభాకర్‌రావు అధ్యక్ష స్థానములో ఉన్నారు)

చాలా సంతోషం. నేను యీ సమాజానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. కాని యీ 7.10 ఎస్ సి.లకు దళితులకు అని ఏద్నెతే రిజర్వేషను చేయబడిందో, యిప్పటికీ యీ శాసనసభ రా మొదల్నెనప్పటి నుండి యీ శాసనసభలో కేవలం మాల, మాదిగ అనే రెండు కులాలు తప్ప ఆ కోవకుచెందిన మిగతా వారు రాలేదు. దెక్కలి, సిండి, దొమ్మలి యింకా అనేక జాతులవారు యిందులో చేరివున్నారు. ఈ సమాజము మనలను క్షమించదు. ఇంకా చాలా జాతులు యీ ఎస్.సి.లు అనబడే వారిలో ఉండి, యింకా చాలా వెనుకబడివున్నారు. ఇంకా గోపే కూడా నోచుకోలేని వారు ఉన్నారు, ఇంకా గంజికూడా దొరకని వారు ఉన్నారు. ఈ సమాజములో రిజర్వేషన్సు యిచ్చి హరిజనులను ఉద్ధరించామని భావిస్తే – నేను యీ గౌరవసభను ప్రార్థిస్తున్నాను చెప్పడానికి అనుమతించమని – యింకా ఏమీ జరుగలేదు అని మనవి చేస్తున్నాను; కేవలం మాల, మాదిగ అనే రెండే రెండు కులాలు తప్ప యింకా ఎస్.సి.లలో ఒకే కుండలోపోసి పెట్టబడిన కులాలు అనేకము యింకా అడుగునే ఉన్నవి ఆ రెండే రెండు కులాలు పైకివచ్చి యీ రిజర్వేషన్సును అనుభవిస్తున్నాయి. కాబట్టి యీ సమాజము, యీ గౌరవ సభ్యులందరు మళ్లీ ఒకసారి వెనక్కి తిరిగి చూడవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అసలు రిజర్వేషన్సు అనేవి అన్ని కులాల వారికి అందుతున్నాయా లేదా అనేది ఆలోచించకపోతే యింకా రెండువేల సంవత్సరాలు దాటినా యీ రిజర్వేషన్సు యిలాగే ఉండ వలసిన పరిస్థితి ఉంటుంది. ఈ రిజర్వేషన్సు ద్వారా మాల, మాదిగవైకి వస్తే, మళ్లీ దెక్కలి, సిండి, దొమ్మరిలాంటి వారికి మళ్లీ రిజర్వేషన్సుకావాలి, వారికి మళ్లీ ఎస్.సి.లు అని మరో విధమైన రిజర్వేషను కల్పించవలసి వస్తుంది. ఎప్పుడు కూడ ఎవరికి వారుగా ఏ కులానికి ఆ కులం ఉద్ధరింపుకోవాలనే ఆలోచనే యీ సమాజములో, యీ వ్యవస్థలో ఉంది తప్ప యింకొక కులం గురించిగాని యింకొక జాతిగురించిగాని ఆలోచించే విషయంలేదు అందుకని నేను, నా మనస్సులో ఉన్నది, అనుభవిస్తున్నది చెబుతున్నాను. ఏద్నెతే సమాజంలో ఎస్.సి.ల కొరకు రిజర్వేషను అని నిర్ణయించబడిందో, మా కొరకు, మేము పైకి రావాలని ఉద్దేశించబడిందో, దానిని దృష్టిలో పెట్టుకొని ఏ కులానికి ఆ కులంపైకి రావాలని ఆలోచిస్తున్నది తప్ప రెండవ కులం విషయం ఆలోచించడంలేదు. ఎస్.సి కులాలు అనబడే వారికి స్వార్థం ఏమో – రిజర్వేషన్సుపోయి సమాజములో అందరం ఒకే విధంగా ఉండాలని అనుకునే ఉన్నత కులాలవారు దీని గురించి ఆలోచించాలి. అసలు యీనాడు యీ రిజర్వేషన్సు సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా అనేది ఆలోచించకపోతే మళ్లీ మనము రెండు వేల సంవత్సరాలు వెనక్కుపోయిన వారము అవుతాము అందుకని నేను కోరేది – సమాజములో అణగారిపోయిన కొన్ని కులాలను బి.సి. లిస్టులో చేర్చారు అయితే ఆయా కులాల సామాజిక పరిస్థితులనుబట్టి ఎ.బి.సి.డి. అని వాటిని గ్రూప్స్‌గా విభజించారు.

అవిధంగా ఎస్.సి.లలో ఉండే సామాజిక పరిస్థితులను, పాపులేషనును, ఆర్థిక పరిస్థితులను దృష్టిలోపెట్టుకుని ఎ.బి.సి.డి. అని గ్రూప్స్‌గా విభజించి అందరు ఎస్.సి.లను ఆదుకోవలసిన అవసరముందని యీ గౌరవసభకు మనవిచేస్తున్నాను. ఈ గౌరవసభను మరొకసారి ప్రార్థిస్తున్నాను. ఈ రిజర్వేషన్సుపైన మరొకసారి బాగా ఆలోచించి దయచేసి అన్నికులాలవారు పైకివచ్చే రీతిలో–ఎడ్యుకేషన్‌లోగాని–ఇంజనీర్లు, డాక్టర్లుకావడానికి లేకపోతే మరోఉద్యోగం సంపాదించడానికి గాని ఎక్కువ చదువుకోడానికి అవకాశం కల్పించి – అలాగే యం.ఎల్.ఎ.లు కావడానికిగాని మరొకటి కావడానికిగాని – సర్వేన నిర్ణయము చేయాలని మనవిచేస్తున్నాను. ఎక్కడైనా ఒక దెక్కలివాడు బాగా చదువుకొని ఇంజనీరు అయినాడనేది లేదు, ఒక దొమ్మరివాడు అయినాడనేది లేదు. వాడు యింకా డోలు కొట్టుకుంటూనే బ్రతుకుతున్నాడు. అలాంటి వారందరికి కంపల్సరీగా చదువులు చెప్పించి వారికి పైకి తీసుకురావడానికి యీ సభ ఆలోచించే ఏదైనా ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. అలాంటి వారందరిని ఉద్ధరించే బాధ్యత ప్రభుత్వంమీద ఉందని చెబుతూ తమరు నాకు యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. సీతారం (ఆముదాలవలస):– అధ్యక్షా, ఈనాడు గౌరవమంత్రి సంతోష రెడ్డిగారు యీ బడ్జెటును ప్రవేశపెట్టారు. సంతోషరెడ్డిగారు 83లో మాతోపాటు సభ్యులుగా ఉన్నారు. వారు సీనియర్ సభ్యులు. వారి అనుభవం మీదగాని, వారి మేధాశక్తిమీద గాని, వారి ఆలోచనాశక్తి మీదగాని మాకేమి తక్కువ అంచనాలేదు. మేము ఎంతగానో యీ బడ్జెటు గురించి అంచనా వేసుకున్నాము, ఊహించాము. కాని దురదృష్టము, ఇది ప్రజాసంక్షేమ బడ్జెటుగా గాని యీ రాష్ట్రాన్ని సత్వర సమగ్రాభివృద్ధివైపు నడిపించగల బడ్జెటుగా గాని అభివృద్ధిని కాంక్షించినటువంటి బడ్జెటుగాగాని కన్పించడంలేదు. కేవలం అధికారులు యిచ్చినటువంటి ఫిగర్సును యీ బడ్జెటులో పొందుపరిచారు తప్ప యీ రాష్ట్రములో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నటువంటి తాడిత, పీడిత హరిజన, గిరిజన, బలహీన, బడుగువర్గాలను, చిన్న, సన్నకారు రైతాంగాన్ని అలాంటి మిగతా వర్గాల వారిని యీ బడ్జెటు కవర్ చేసుకొని వెళ్ళలేకపోయిందని మనవిచేస్తున్నాను. కేవలం బ్యూరోక్రాట్స్ యిచ్చినటువంటి అంకెలను పుస్తకరూపములో పొందుపరచి మాకు యిక్కడ యివ్వడం జరిగింది. కాబట్టి యిది ప్రజాస్వామ్యయుతమైన ప్రజాసంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని కోరే బడ్జెటు ఎంత మాత్రము కాదు. ఇది బ్యూరోక్రాటిక్ బడ్జెటు, యిది గుత్త పెట్టుబడిదారులకు వత్తాసుపలికే బడ్జెటుగా దీనిని నేను అభివర్ణిస్తున్నాను.

ఇక బడ్జెటు వివరాల్లోకి వెడితే, అనేక విషయాలు విస్మరించారు. అది పొరపాటున జరిగిందా లేకపోతే పూర్తిగా లోతుగా వెళ్ళి పరిశీలించలేదా అనేది నాకు అర్థంకావడంలేదు. ఈ రాష్ట్రములో మేజర్ వెల్పేరు యాక్టివిటి అయినటువంటి పేదవాడి సంక్షేమం కొరకు ఉద్దేశించబడినటువంటి, తెలుగుదేశము ప్రభుత్వం కమిటెడ్‌గా తీసుకున్నటువంటి రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం గురించి ఎక్కడ కూడ మచ్చుకైనా యిందులో పొందుపరచలేదు. నేను అడుగుతున్నాను. గౌరవసభ్యులు సోదరులు రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ, మనం బిక్షం వేస్తున్నట్లుగా వేస్తున్నాం అన్నారు. ఈ సభలో అది వారి అభిప్రాయం అయితే పర్వాలేదు. కాని ముఖ్యమంత్రిగారు నిన్నగాక మొన్న ఒక ప్రకటన యిచ్చారు, మేము కూడ దీనికి కమిటెడ్‌గా ఉన్నామని, దీనిని కొనసాగిస్తాము అన్నారు.

సివిల్ సప్లయిస్ మంత్రిగారు కూడ ప్రకటన యిచ్చారు, మేము కూడ యీ పథకాన్ని కొనసాగిస్తాము అని చెప్పారు సభ్యులు ఏమో యిక్కడ యీ అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. ఇవాళ ముఖ్యమంత్రిగారు సభానాయకుడిగా, సభలోపలగాని బయటగాని యిచ్చి నటువంటి స్టేటుమెంటుకు యిది కాంట్రడిక్షన్ అవుతుంది మేము అడుగుతున్నాము అసలు మీరు యీ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ఉంచదలచుకున్నారా ఊడదీయదలచుకున్నారా? ఇప్పుడు ధైర్యంగా యిక్కడ సభ్యులు చెప్పారు. ముఖ్య మంత్రిగారిని గాని సివిల్ సప్లయిస్ మంత్రిగారిని గాని చెప్పమంటున్నాను యావత్ ప్రజానీకానికి – ఈ పథకాన్ని మీరు ఉంచుతారా, ఊడదీస్తారా అనేది చెప్పమని తమ ద్వారా అడుగుతున్నాను

ఒక గౌరవ సభ్యుడు – మీ అభిప్రాయం చెప్పండి

శ్రీ టి సీతారం – మేము మా అభిప్రాయం చెబుతున్నాము ఇటీజ్ అవర్ కమిటెడ్ పాలసీ రేపు తెలుగుదేశము పార్టీ అధికారములోకి వచ్చిన తరువాత తెలుగుదేశము ప్రభుత్వం అధికారములో ఉన్నంతకాలము రెండు రూపాయలకు కిలో బియ్యము పథకాన్ని కొనసాగించి తీరుతుంది, అందులో ఎలాంటి డీవియేషను కూడ మా ప్రభుత్వం తరపున ఉండబోదని మనవిచేస్తున్నాను

ఇకపోతే డ్రింకింగ్ వాటరు విషయము. మీ అందరకు తెలుసు ఈరోజు గ్రామాల్లో ప్రజలు కొన్ని మైళ్ళ దూరము నడిచి వెళ్ళి సోర్స్‌వున్న దగ్గర నుండి వాటరు తెచ్చుకోవడం జరుగుతోంది డ్రింకింగ్ వాటరు గురించి యిందులో ఎక్కడా పొందుపరచలేదు ఇట్ యీజ్ యాన్ ఎమర్జన్సీ యిస్యూ యుద్ధప్రాతిపదిక మీద చేపట్టవలసిన యిస్యూ సమ్మర్‌వస్తే బోర్స్ సాంక్షన్‌చేస్తూ ఉంటాము కాని యివాళ మీరు అలాంటి దాని కొరకు యిందులో ఏ కోశాన వ్రాయలేదు మా ప్రభుత్వం అధికారములో ఉన్నప్పుడు యివాళ మంత్రిగా ఉన్నటువంటి జనార్ధనరెడ్డిగారు – వారు నాకు చాలా మంచి స్నేహితులు కూడ – ఆనాడు నగరములో ఖాళీబిందెల ఊరేగింపు చేశారు, బిందెలప్రదర్శన చేశారు ఎమ్మెల్యేస్ మెక్ మచ్ నాయస్ అన్నట్లుగా ఆనాడు ఎన్నో శపథాలు చేశారు యీ మహానగరము ప్రతిధ్వనించేట్లుగా మరి యివాళ వారి వాయస్ ఏమ్నిందని అడుగుతున్నాను?

వారితోబాటు ముస్లిం సోదరులు కూడా అడిగారు హైదరాబాద్ నగరానికి - 20
డ్రింకింగు వాటరు గురించి మీరు ఎస్యూరెన్సు ఏమి ఇచ్చారు? మీరు ఏమ్నా ఇవ్వగలరా? అలాగే మీరు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ఈ ప్రాజక్టు నుంచి ఎస్యూర్డు వాటరు ఇస్తామని చెప్పారా, చెప్పలేదు విశాఖపట్టనానికి భవిష్యత్తులో త్రాగే మంచినీటికి ఇంతకన్నా ఎక్కువ సమస్య ఎదురు అవుతుంది దానిని గురించి మీరు ఎక్కడా మెన్షను చెయలేదు దానిని గురించి మీరు ఎక్కడా పొందుపరచలేదు గ్రామ స్థాయిలో – ఈనాడు మారుమూల గ్రామాలకు డ్రింకింగు వాటరు సమస్య పరిష్కరించడానికి ఇటువంటి పథకాలు చేబడుతున్నాము, ఇందుకోసం మేము ఇంత డబ్బు కేటాయిస్తున్నాము అని మీరు కేటగారికల్‌గా ఎక్కడా పొందుపరచలేకపోయారు నేను ఆర్థికశాఖామాత్యులకు మనవిచెస్తుకొంటున్నాను ఈ అంశాన్ని పరిగణనలోకి తేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను

J.No. 179-18

నేను హౌసింగ్ గురించి మనవిచేస్తాను· 1960-61 నుంచి 1982-83 వరకు గత 23 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపకానికి ఖర్చుచేసిన డబ్బు 44·65 కోట్లు· అదే మేము 6,7 సంవత్సరాలలో 76·61 కోట్లు ఖర్చుపెట్టాము· ఈ 23 సంవత్సరాలలో 15,63,889 మంది లబ్ధిదారులు ఉంటే కేవలం మా ప్రభుత్వం హయాములో – 6,7 సంవత్సరాలలో 11,06,654 మంది లబ్ధిదారులు లబ్ధిపొందారు· అలాగే సగటున సంవత్సరానికి పంపిణీ అయినటువంటి ఇళ్ల స్థలాలు 23 సంవత్సరాలలో 67,999 అయితే 6 సంవత్సరాలలో 1,54,442· ఈ సందర్భంగా నేను ఒక విషయం మనవిచేసుకొంటున్నాను· మీరు హౌసింగు గురించి బడ్జెటులో ప్రస్తావన చేయలేదు· మా ప్రభుత్వం హయాములో 6 సంవత్సరాలలో 11 లక్షల పక్కా గృహాలను నిర్మించింది· అప్పుడు మీరు కూడా చెప్పారు· మేము కూడా సంవత్సరానికి 80 వేలు కట్టిస్తామని అనాటి ముఖ్యమంత్రిగారు సభలో ఎస్యూరెన్సు ఇచ్చారు· మీరు ఇచ్చిన 80 వేలు ఎక్కడో చెప్పండి· ఏ జిల్లాకు ఎన్నెన్ని ఇచ్చారు, మీరు కేటగారికల్‌గా ఈ జిల్లాకు ఇన్నిన్ని ఇచ్చామని చెప్పండి· మాకు కాదు, ఇళ్లులేకుండా పరితపిస్తున్నటువంటి, నీడలేకుండా, గూడు లేకుండా పరితపిస్తున్నటువంటి పేదప్రజానీకానికి చెప్పండి· మేము ప్రతిపక్ష నాయకులుగా, ప్రతిపక్ష పార్టీలుగా అడుగుతాము· అయితే మేము ఈవేల కొండను తెమ్మని అంటే తెస్తారని చెప్పము· కనీసం అందులో ఉన్నటువంటి కొన్ని సద్విమర్శలను అయినా సూచనలుగా పరిగణించాలి· వారికి ఈవేళ మన రాజ్యాంగములో ఇచ్చింది· తినడానికి తిండి, కట్టుకొనడానికి బట్ట, ఉండడానికి గూడు కల్పించింది· ఆ సూత్రాలకు అనుగుణంగా మనం ఈవేళ కట్టి ఇవ్వవలసిన అవసరాన్ని కర్మికశాఖామాత్యులకు నేను తెమద్వారా మనవి చేసుకొంటున్నాను·

అలాగే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి వచ్చినప్పుడు స్వర్గీయ రాజీవ్‌గాంధీగారు తమ ఎన్నికల మానిఫెస్టోలో తెలియజేసారు· సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు మేము ప్రొవైడ్ చేస్తామని చెప్పారు· ఆ రేషియోలో మన రాష్ట్ర జనాభాన్నిబట్టి మన రాష్ట్రంలో 8 లక్షల పైచిలుకు ఉద్యోగాలు మనం ప్రొవైడ్ చేయవలసిన అవసరం ఉంది· మీరు దానిని ఎక్కడ పొందుపరచలేదు· ఈవేళ పార్టీలు ఏవైనప్పటికీ, సిద్ధాంతాలు ఏవైనప్పటికీ రాజీవ్‌గాంధీగారిలాంటి ఒక మంచి వ్యక్తి, ఒక మహానేయుడు తన ఎన్నికల మానిఫెస్టోలో, పబ్లిక్‌గా ప్రజలముందు ఒక ప్రకటన చేశారు· ఆ ఇచ్చినటువంటి ప్రకటనను మీరు పరిగణనలోకి తీసుకోండి· దానికి మీరు ఏ ప్రయత్నం చేయబోతున్నారు; ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయడానికి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు అని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను·

అలాగే పెరుగుతున్నటువంటి ధరలమీద మీరు ఎక్కడ పెదవి మెదపలేదు· ఈ రాష్ట్రాన్నే కాదు, ఈ దేశాన్నే ఒక కుదుపు కుదుపుతున్నది, ఒక ఊపు ఊపుతున్నది· పెరుగుతున్నటువంటి ధరలను ఈవేళ అరికట్టవలసిన బాధ్యత ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు, అటు కేంద్ర ప్రభుత్వం – రెండూ కూడా తమ భుజస్కంధాల మీద స్వీకరించవలసినటువంటి అవసరం ఉంది· మీరు ఎటువంటి రెమిడీస్ తీసుకొని పెరుగుతున్నటువంటి ధరలను అరికట్టాలని అనుకొంటున్నారు? దానిని గురించి మీరు ఎక్కడ చెప్పలేదు·

రైతు సమస్యల గురించి ఆలోచిస్తే – వారి గోడుపట్టించుకునే పాపాన్నేపోలేదు· వారి గురించి ఈ బడ్జెటు ప్రసంగంలో ఎక్కడా చెప్పలేదు· ఈవేళ చిన్నకారు రైతు, సన్నకారు రైతు, మధ్యతరగతి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మీరు ఎక్కడా పొందు పరచలేదు· ఎరువుల ధరల గురించి కాని పురుగుమందుల ధరల గురించి కాని వారు అనుభవిస్తున్నటువంటి ఇబ్బందుల గురించి కాని సమస్యల గురించి కాని ఎక్కడా పొందు పరచలేదు· దానిని కూడా మీరు పరిగణనలోకి తీసుకోండి· ఇటీవల పెరిగినటువంటి ఎరువుల ధరలుమాస్తే మీకు తెలుసు, మీకందరికీ తెలుసు· ఎరువులు, గుళికలు కావాలని వెళితే తుపాకీ గుండ్లువారికి ఇచ్చారు· ఇంతకన్నా సిగ్గుచేటైన విషయం ఇంకొకటి ఉంటుందా? అవార్నిశలు రాత్రనక, పగలనక రైతేపని చేసుకొంటూ, వాడే పండించుకొంటూ, ఆ వచ్చి నటువంటి ఆహారధాన్యాలతో తన జీవనాన్ని గడుపుకునే ఆ రైతు గురించి ఆలోచించండి· ఇండస్ట్రియలిస్టుల కోసంకాదు· వారు ఆదేశాలు ఇచ్చి, వారు శాసనాలు ఇచ్చి కూలివాని చేత ఎట్టిపని చేయించుకొంటున్న లేబరు గురించి కాని చిన్నకారు, సన్నకారు రైతుల గురించి కాని ఎక్కడా ప్రస్తావన చేయలేదు· కాబట్టి దయచేసి అది కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను·

పెంచిన బస్‌ఛార్జీల గురించి మీరు చెప్పనేలేదు· ఒకనాడు కిలో మీటరుకు ఒక నయాపైసా చొప్పున పెంచాలని అందరి ప్రతిపక్ష నాయకులతో, హోంగార్ లీడర్సుతో ఆనాటి ముఖ్యమంత్రిగారు శ్రీ ఎన్·టి· రామారావుగారు సమావేశమై చర్చించారు· అధ్యాన్న పరిస్థితులలో ఉన్నటువంటి ఆర్·టి·సి· పరిస్థితిని మెరుగుచేయాలనే ఆలోచనతో రాజకీయ పార్టీల నాయకులందరి తాలూకు కాన్ఫిడెన్సును తీసుకొని కిలో మీటరుకు ఒక నయాపైసా పెంచితే ఆనాడు ఈ మహానాయకులంతా – ఒక్కమాటలో చెప్పాలంటే – గొడ్డు, గోదా, పిల్లా, జెల్లా, బంధుమిత్ర సపరివారసమేతంగా అర్ధరాత్రి దగ్గరనుంచి ఎ·పి·ఎస్·ఆర్·టి·సి బస్ డిపోలలో కూర్చొని ధర్నాలు నిర్వహించారే· ఆరోజు అంత సిగ్గులేకుండా ధర్నాలు చేసినటువంటి మీరు ఈనాడు ఎందుకు పెంచారని అడుగుతున్నాను· ఈవేళ మీరు పెంచినటువంటి దానికి ఎమినిటీస్ ఏమైనా ప్రొవైడ్‌చేసారా అని మనవిచేస్తున్నాను· మీరు ఒకవేళ ప్రొవైడ్‌చేస్తే ఆ ప్రొవైడ్ చేసిన ఎమినిటీస్ ఏమిటో ఈ సభకు దయచేసి మనవిచేయాలని కోరుతున్నాను·

తీవ్రవాద సమస్యల గురించి ఒక విషయం మనవిచేస్తాను· ఈ విషయం మీకందరికీ తెలుసు· ఆనాడు అడిగితేనే 5 ఊళ్లు ఇవ్వలేదు· కాని ఈనాడు అడగకుండానే వారికి అర్ధ రాజ్యాన్ని సమర్పించినటువంటి ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది, కాదంటారా? ఈ సమస్యను మేము ఎదుర్కోగలమని చెప్పగలుగుతున్నారా? అది చెప్పమనండి· మీరు ఏమి యాక్షను తీసుకొంటున్నారు? అత్యాధునికమైన ఆయుధాలతో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నడుపుతూ ఉంటే గుడ్లు అప్పగించి చూస్తూ ఉంటే సామాన్యునికి రక్షణ కరువు అవుతూ ఉంటే మందలూడ్చుకున్నలను కిడ్నాప్‌చేస్తూ ఉంటే, శాసనసభ్యులను కిడ్నాప్‌చేస్తూ ఉంటే – హైదరాబాద్ మహానగరంలో నడిబొడ్డున ఉన్న గౌరవసభ్యులు శ్రీ పి· సుధీర్‌కుమార్ ఇంటిలో ప్రవేశించి వారిని కిడ్నాప్‌చేస్తే నిర్వీర్యమై, నిస్తేజమై ఏమీ చేయలేనటువంటి పరిస్థితులలో ఉంది ఈవేళ మేము తీవ్రవాదాన్ని ఎదుర్కొంటామని మీరు ఏమోరల్ బ్యాక్ గ్రౌండులో చెప్పగలుగుతున్నారని అడుగుతున్నాను, చెప్పమని అంటున్నాను· గౌరవనీయు లైన పెద్దలు శ్రీ విద్యాధరరావుగారు చెబుతున్నారు – శ్రీ సంతోషరెడ్డిగారి ఇంటినే

పేల్చారట. ఈవేళ మందుపాతరలుపెట్టి పోలీసులను కాల్చితే, పోలీసు అధికారులను కిడ్నాప్ చేస్తూ ఉంటే, పోలీసు అధికారులను కాలుస్తూ ఉంటే, ఐ.ఎ.ఎస్. అధికారులను కిడ్నాప్ చేస్తూ ఉంటే, మీ ప్రభుత్వాన్ని ప్రతిష్ఠంభన చేస్తామని సవాళ్లు విసురుతూ ఉంటే కనీసం వాటిని పట్టించుకోలేని పరిస్థితులలో ఉన్నారు. అందుచేత నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దీని గురించి మీరు అని కాదు – నిర్మొహమాటంగా, మెర్సినరీస్‌గా ఏ పార్టీ అని కాదు అన్ని పార్టీలవారు బాధ్యతవహించవలసి ఉంటుంది. మనం ఆ విధముగా ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. సామాన్య మానవుడికి రక్షణ యివ్వవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది. కాబట్టి యివాళ మమ్మల్ని అడగండి. మా తాలూకు సలహాలు అడగండి. ఈ విషయంలో మా తాలూకు నిర్మాణాత్మకమైన సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఇవాళ ప్రభుత్వము నక్సల్స్‌ట్ల అణచివేతకు సంబంధించి చేపడుతున్న కార్యక్రమాల విషయంలో ప్రభుత్వములో మీరు ఏమి చర్యలు తీసుకున్నా దానికి మేము సమర్థించడానికి సిద్ధముగా ఉన్నామని మనవిచేస్తున్నాను. మీరు చేయండి. భూగర్భంలో వాళ్లు దాక్కుంటే ఈవాళ వారిని బుల్‌డోజర్సుతో పెకికేసుకుని వచ్చి కొట్టండి. ఆకాశంలో ఉంటే హెలికాప్టర్సుతో కొట్టండి. భూమ్యాకాశాలలో ఆపరేషన్సు ప్రారంభించండి. ఈ సందర్భంగా ఎప్పుడూ లేనంతటి పరిస్థితులలో వెనుదీయవలసిన అవసరంలేదు. సామాన్య మానవుడికి రక్షణ యివ్వవలసిన తక్షణ కర్తవ్యం ఈ ప్రభుత్వముపైన ఉంది. శాసనసభ్యులకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. రాష్ట్రపతిపాలనలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దీనంగా ఉంది. నిన్న తోటి సోదరీమణి శ్రీమతి ఈటి విజయలక్ష్మి తన ఆవేదనను వ్యక్తపరిచారు. మన అందరికి తెలుసు. వారి యింటిలోకి ఒక వ్యక్తి ప్రవేశించి అక్కడున్నటువంటి సెక్యూరిటీ గార్డును థ్రెటెన్‌చేసి ఎమ్యునిషన్ పట్టుకుని పారిపోయారు. ఒక వ్యక్తివచ్చి అక్కడున్నటువంటి వారిని బెదిరించి వెళ్లాడు అంటే యిదేనా ప్రభుత్వము పోలీసులకు యిచ్చిన అత్యవసరాధికారము అని అడుగుతున్నాను.

(శ్రీ కె. చిత్తరంజన్‌దాసు మాట్లాడడానికి లేచారు)

చిత్తరంజన్‌దాసుగారు కొందరపడకండి. చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ ఒక విషయాన్ని చెప్పారు.....

(ఇంటరప్షన్స్)

వ్యవసాయానికి సంబంధించి టుంబ్రో వెరస్‌గాని, గాలిమబ్బుగాని – యిది అంటువ్యాధి. అంత వేగంగా పోయేదికాదు. లాంగ్‌రన్‌లో ఎగ్రికల్చరల్ రీసెర్చి ఆర్గనైజేషన్సు వారు, స్టడీచేసిన తరువాత, అన్వేషణచేసిన తరువాత యిది జరుగుతుందని చెప్పారు. వారి అభిప్రాయంతో నేను నూటికి నూరుపాళ్లు ఏకీభవిస్తున్నాను. గతములో ఎంతోమందికి యిటువంటి వ్యూస్ ఉండేవి. ఆ ఆర్గనైజేషన్సుకు పుష్కలమైన ఆర్థికవనరుల్ను సమకూర్చండి. అధికారులు చెప్పేది ఏమిటంటే యివాళ రీసెర్చి ఆర్గనైజేషన్సుకు సంబంధించి మాకు సరియైన ఫండ్సు గవర్నమెంటు నుంచి ఎలాట్ కావడంలేదని చెబుతున్నారు. ఈ విషయం అధికారులు మీ దగ్గర చెప్పలేకపోవచ్చు. మీదగ్గర ప్రభుత్వము అనే కొరడా ఝుళిపిస్తారని

భయపడి చెప్పలేకపోవచ్చు· కాని మాకు చెబుతారు – యిది యిట్లాగు జరుగుతూంది అని వారు చెబుతారు· వారు యిచ్చిన అభిప్రాయాలను మీ నోటీసులో పెడుతున్నాము· కాబట్టి ప్రభుత్వము వీటికి ఫైనాన్షియల్ సోర్సెస్ డెవలప్‌చేసి యివ్వవలసిందిగా కోరుతున్నాను·

ఎలక్ట్రిసిటీకి వచ్చేటప్పటికి వారు ఒక విషయం చెప్పారు· సుస్థిరమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరాపై రాష్ట్రాభివృద్ధి ఆధారపడివుంది గనుక విద్యుచ్ఛక్తి రంగానికి ఎప్పటిలాగ ప్రాధాన్యం లభిస్తూనేవుంది, అని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు· సుస్థిరమైన లోవోల్టేజి, విశ్వసనీయమైన పవరుకట్ చేయడంలో మీకు మీరే అగ్రగణ్యులని మేము కాదు, బయట ప్రజానీకం ఖచ్చితంగా చెప్పుకుంటున్నది· మీరు తెలుసుకోవలసింది – మీరు మీ అధికారులు వ్రాసి యిచ్చినది యిక్కడ చదవడంకాదు· ఏక్చుయల్‌గా విషయాలు తెలుసుకుంటే బాగుంటుంది· ఎగ్జామినేషన్ను టెముల్లో లోవోల్టేజి వలన స్టూడెంట్స్ యిబ్బంది పడుతున్నారు· లోవోల్టేజి పరిస్థితిని ఇంప్రూవ్ చేయండి మీరు టెక్నికల్ ఎక్స్‌పర్ట్సులోను, బోర్డు అధికారులతోను సంప్రతించి చేయవలసిన అవసరం ఉంది· యిప్పటి వరకు మీరు ఈ సంవత్సరము ఎన్ని కనెక్షన్లు యిచ్చారు? వ్యవసాయమే ప్రధానంగా అని నమ్ముకుని బ్రతుకుతున్న మన రాష్ట్రము ఎన్ని ఎగ్రికల్చరల్ పంపుసెట్స్ కనక్షన్లు యిచ్చారు? దీని మీద సభలో ప్రకటన చేయవలసిన అవసరం ఉంది· బడ్జెట్ గురించి వచ్చేటప్పటికి లోటుతో ఈ బడ్జెట్‌ను సమర్పించారు· 247-46 కోట్ల రూపాయలు లోటు బడ్జెట్‌ను సమర్పించినా రూపాయి డీవెల్యూయేషను, పెరుగుతున్న ఇన్‌ఫ్లేషను, ప్రపంచ మార్కెట్‌లో రూపాయి అల్లాడిపోయిన పరిస్థితిని వీటన్నింటిని చూస్తూ ఉన్నప్పుడు పెరుగుతున్న ధరలుగాని, కాస్ట్ ఆఫ్ ఎక్స్‌కన్షమేషనుకాని దృష్టిలో పెట్టుకుని చూసినట్లయితే సుమారు 400 కోట్ల రూపాయలు పెచ్చిల్లర లోటు బడ్జెట్‌గా మిగులుతుంది ఈ లోటును మీరు ఏవిధముగా పూడ్చాలని అనుకుంటున్నారు· డైరక్టుగాగాని, ఇన్‌డైరక్టుగాగాని మీరు రాష్ట్ర ప్రజానీకము మీరు పన్నులు వడ్డిస్తారనేది స్పష్టముగా చెబుతున్నది· నాలుగు వందల కోట్లకాదు 500 కోట్లకు లోపుపెరుగుతుంది ఈ పెరుగుతున్న ధరలతో మీరు ఏవిధంగాను ఈ లోటును పూడ్చలేరు· తప్పనిసరిగా లోటుపెరిగి తీరుతుంది దీనిని మీరు ఏ విధముగా పూడ్చుతారని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను మీకు పూడ్చడం సమస్యకాదు· కాకుంటే కొన్ని జి·ఒ·లు ఎగ్జంప్ట్‌చేస్తూ – కోట్ల రూపాయలు విచ్చలవిడిగా అవినీతి జరుగుతున్నది· దానిని మీరు అరికట్టగలిగితే ఈ లోటును తీర్చగలరు దానికి మీకు ఈ సందర్భంగా ఒక విషయం మనవిచేస్తున్నాను ఏ కోణం నుంచి చూసినా కోణకోణాలోంచి

చూసినా కుంభకోణాలు లంబకోణాలు స్కేజులో ఉన్నాయి. అవి కొలవడానికి టేప్‌లుచాలవు. అట్లాంటి పరిస్థితి యిక్కడ ఉంది. ఆ అవినీతి కుంభకోణాలు అవినీతిని పోషించుకుంటూ పోతున్నాయి. దీనికి కారకులు ఎవరో కాదు – ఈ ప్రభుత్వములో బాధ్యతకలిగిన మంత్రులు, మంత్రుల అండదండలు ఉన్నవారు, వారి తాబూకా అశ్రితపక్షపాతులు, అనుయాయులు, అస్మదీయులు, అసమ్మతివాదులు అందరిని సంతృప్తిపరచడం కోసము అనేకమైన జీ.ఓ.లు విడుదల అయ్యాయి. ఎప్పుడు విడుదల అయ్యాయో తెలుసా? ఎన్నికల మధ్యలో; ఎన్నికల ముందు. ఎన్నికల నిధుల కలెక్షన్ను కోసము. జీ.ఓ.యం.యస్. నెంబర్సుతో సహా ప్రకటించుతాను. ఆ జీ.ఓ.లు. రద్దుచేస్తే ఖజానాలోనికి ఆదాయం వస్తుంది. మీ ప్రభుత్వము దానికి కొన్ని టెక్నిక్స్ అప్లయి చేస్తున్నారు. ఎక్స్‌పెండిచరు రిలీజ్ చేస్తున్నారు. మంత్రులు, మంత్రుల అన్నలు, మంత్రుల బావమరుదులు బయట వలవేస్తున్నారు. వలవేసి టెండరు రూపములో వారికే తీసుకుంటున్నారు. కాబట్టి ఈ ఘోరమైన చిత్ర-విచిత్రం-భళారే-విచిత్రం నేను ఎప్పుడూ కనుగొనలేదు.

(నవ్వులు)

(ఇంటరప్షన్స్)

తొందరపడకండి బ్రదర్. జీ.ఓ.యం.యస్. నెంబర్సుతో సహా యిస్తాను.

(శ్రీ ఎ. రాంబాబు మాట్లాడడానికి లేచారు)

రాంబాబుగారు నాకు తెలియదు. కాని ఈ సభలో నేను 83 నుంచి ఉన్నాను. అప్పట్లో కుర్రవాడిని, కేకలువేసేవాడిని. రాను, రాను తలకాయ బొప్పికట్టి అనుభవంతో వాల్లు ఏమి గేలిచేసినా టెంప్ట్‌కానటువంటి పరిస్థితిలో చెప్పదలచుకున్నది ఖచ్చితంగా చెబుతున్నాము. దీనిని సోర్టివ్‌గా రిసీవ్‌చేసుకుంటే – సంతోషం. లేకపోతే మీ యిష్టం. ప్రజలు ప్రభుత్వాన్ని అభిశంసించే పరిస్థితులకు దారితీస్తున్నది. వారు శాసనసభ్యులుగా ఫర్‌ఫార్మెన్స్ యిస్తే సంతోషిస్తామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఛైర్మన్:– నో ఇంటరప్షన్స్ ప్లీజ్.

శ్రీ టి. సీతారాం:– ఈ జీ.ఓ.ల వలన ఎక్సైజు డిపార్టుమెంటుకు సంబంధించి – ముఖ్యమంత్రిగారు నిర్వహిస్తున్నటువంటి శాఖలో 400 కోట్ల రూపాయలు చేతులు మారాయి. ముడుపులు ముట్టాయి. కిక్‌బ్యాక్స్ ముట్టాయి. జీ.ఓ.లతో సహా కోట్ చేయబోతున్నాను.

ఛైర్మన్:– జీ.ఓ.లలో కిక్‌బ్యాక్స్ ఉండవు.

శ్రీ టి. సీతారం:– జీ.ఓ.లలో ఉండవు. జీ.ఓ.లు ముట్టిన వారి దగ్గర నుంచి కిక్‌బ్యాక్స్ వస్తాయి. జీ.ఓ.లలో ఉండవు సార్.

చైర్మన్:— దయచేసి వినండి· మీ దగ్గర ఏదైనా బోండ్‌ఱిల్ ఎవిడెన్సు ఉంటే — ఆ జి·ఓ·లు స్పీకరుకు పాసు ఆన్ చేయండి· జి·ఓ·లలో కిక్‌బ్యాక్స్ ఉండవు·

శ్రీ టి· సీతారాం:— నాదగ్గర జి·ఓ·లు ఉన్నాయి·

చైర్మన్:— వెల్డ్ ఎలిగేషన్సు చేయకండి· ఏవైనా ఉంటే యివ్వండి·

శ్రీ టి· సీతారాం:— నేను చెబుతాను సార్· జి·ఓ· యం·యస్·నెం· 376 ఏదైతే ఉందో రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో ఇచ్చినారు· 1983 సంవత్సరము నుంచి యిచ్చివారు దాని వలన సుమారు 120 కోట్ల రూపాయలు ప్రభుత్వమునకు నష్టము వాటిల్లినది· యివాళ మీరు డిస్టిలరీస్ అధిపతులకు తిరిగి సమర్పించబోతున్నారు· ఈ విధంగా జరుగుతున్నాయి· అది కాదాయని అడుగుతున్నాను? ఈ సందర్భంగా ఒకటి మనవి చేస్తున్నాను· కాదని చెప్పి, మంత్రిగారు తమ రిప్లయిలో చెప్పమనండి· మేము సోర్టీవ్‌గా తీసుకొంటాము· ఇది కాదని ఒప్పుకొనేదానికి ప్రభుత్వమునకు హుందాతనము కావలెను· 120కోట్ల రూపాయలు దిగమింగడం జరిగిందని మనవి చేస్తున్నాను· 7·40 రా·

జి·ఒ·ఎం·ఎస్· నెం· 96 తేది 8-2-91లో ఎలెక్షన్ ముందు ఒక జి·ఒ· ఇస్యూ చేశారు· ఇపుడు ఆ వ్యక్తి ఐ·ఎం·ఎఫ్·లో డీలరుగా వున్న ఈ రూలింగ్ పార్టీలో కేంద్రములోని అధికార పార్టీలో పార్లమెంటు సభ్యుడుగా ఉన్నారు· ఇవాళ ఆ ఎక్సయిజు డ్యూటీని, రు· 45 ల నుండి రు· 75 లకు పెంచబోతున్నట్లు — ఈ మంత్రి వర్గమునుండి యివాళ ఎక్స్‌పాన్షన్ చేసినప్పుడు వాళ్లు ప్రమాణము చేశారు· ఏమనంటే, ఈ ప్రభుత్వములో వున్న సీక్రెట్స్‌ను గాని, దేన్ని గానీ బయటకు విడుదల చేయనని, రాగ ద్వేషాలకుగానీ, బంధుప్రీతికి గాని, అశ్రిత పక్షపాతానికి గాని మేము తలవోగ్గమని, రాజ్యాంగము పట్ల డ్వేవసాక్షిగా ప్రమాణము చేసిన ఈ మంత్రివర్గము నుండి యివాళ ఒక డెసిషన్ తీసుకొని దాన్ని పెంచుతున్నామని చెప్పిన విషయం ఈ అసెంబ్లీకి ఎలా తెలిసిందని నేను అడుగుతున్నాను· కనుకనే ఎప్పుడయితే రు· 75లకు పెంచుతున్నామని తెలిసిందో వందలాది, వేలాది సంచులతోటి, ఈ సంబంధించిన దానికి కిక్‌బ్యాక్స్ సమర్పించుకొని, ఎక్సయిజ్ డ్యూటీని చెల్లించడం జరిగింది· ఎవరూ చెప్పకపోతే ఆ డీలరుకు ఎలా తెలిసింది? ఇది రాజ్యాంగ బద్ధంగా ఉల్లంఘన కాదా? ఒకసారి ఆత్మపరిశీలన చేసుకొమ్మని అడుగుతున్నాను· రు· 75ల ఎక్సయిజ్ డ్యూటీని కన్‌స్యూమర్ మీద థ్రిక్స్ చేశారని, ఈ రోజు నుండి వచ్చే లాభాన్ని ముట్ట చెప్పడానికి ఈ ఒక పథకము ప్రకారము-Sizable, plotted conspiracy-యివాళ ఈ డబ్బును వసూలు చేసుకొనడానికి, తేది· 2·5·1991 జి·ఓ·నెం· 378లో జనరల్ సేల్స్‌టాక్స్ ఎగ్జెంప్షన్ ఇచ్చారు· మిని సిమెంట్ ఫ్యాక్టరీకి ఎగ్జెంప్షన్ ఇచ్చారు ఈ మినీ సిమెంటు ఫ్యాక్టరీలో రు·100ల నుండి రు· 50 లకు తగ్గిస్తూ, మూడు సంవత్సరములు ఎగ్జెంప్షన్ ఇచ్చారు· దీనికి కూడా సుమారు వారి దగ్గరనుండి రు· 150 కోట్ల రూపాయలు ముట్టిందని మనవి చేస్తున్నాను·

అట్లాగే, ఇటీవల ఇంకో జి·ఓ·ఎం·ఎస్·నెం· 416, తేది 13·5·1991 ఇస్యూ చేశారు· అందులో ఐ·బి·సి· వారికి ఎగ్జెంప్షన్ ఇచ్చారు· మల్టీ నేషనల్ కంపెనీ వారికి ఎగ్జెంప్షన్ ఇచ్చారు· 23·5·1990లో ఈ కంపెనీవారు సేల్స్‌టాక్స్ గ్రాంట్ అయిల్ మీద తగ్గించమని దరఖాస్తు పెట్టుకుంటే, సంవత్సరముదాకా నిరీక్షించి ఎలెక్షన్ మధ్యలో

ఈవాళ ఎగ్జెంప్షన్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఎన్నికల సందర్భంలో కిక్‌బ్యాక్స్ ఆశించకపోతే, ఈ రాష్ట్ర ఖజానా దివాలా తీయకూడదనే ఆలోచన ప్రభుత్వానికి వుండివుంటే మీరు ఈ పని ఎందుకు చేస్తారు? ఖచ్చితంగా చేతులు మారాయని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వము కోటీశ్వరుల చేతుల్లో కీలు బొమ్మగా వుంది. ఈ ప్రభుత్వాన్ని పరోక్షంగా నడిపించే వారు గుత్త పెట్టుబడిదారి వర్గము కాదాయని అడుగుతున్నాను? నక్సల్స్, యాంటీ సోషియల్ ఎలిమెంట్సు కూడా ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయి. ఇది వాస్తవము కాదాయని అంటున్నాను. స్వతసిద్ధంగా నడవడం లేదు ఈ ప్రభుత్వము. మీ తమ్ముళ్లే మీకు ఎదురు తిరిగే పరిస్థితి వచ్చింది. మీరు పరిపాలన చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రక్కకు పెట్టి – యివాళ మీకున్న కుంభకోణాలలో మీకు తెలుసు. దీని ఫలితంగా ఈ ప్రభుత్వము ఇంక ఎంతకాలము వుంటుందో అందరికి తెలుసు. ఈ ఒక పాట గుర్తుకు వస్తున్నది.

"భళే మంచి తరుణము, మించినన్ దొరుకదు" అన్నట్లుగా, 'కానివ్వండి, కొట్టండి, లూట్ చేయండి. మీకు ఎవరూ అడ్డు లేరు. మేము ఎంతవరకు చెప్పగలము అంటే అయ్యా మీరు ఇది చేస్తున్నారు. ఇది మంచిది కాదు. సరిదిద్దుకోండి అని చెబుతాము. ఈ ప్రభుత్వానికి స్వతహాగా ఆలోచనచేసే ధోరణి లేదు. ఈ ధోరణి చూస్తూ ఉంటే అది ఎక్కడకు వెళ్లుతుందో, ఎక్కడ పల్టీ కొడుతుందో, అది ఎటు వెళ్లుతుందో క్షణానికి ఒక రూపంతో క్షణాకికి ఒక రంగుతో ఒక రూపము అనేది లేకుండా, నిర్వహింప బడే ఈ ప్రభుత్వమును ప్రజాప్రభుత్వముగా ప్రజల సంక్షేమం కొరకు ఉద్దేశించిన బడ్జెటుగా మమ్మలను ఎలా సరిపెట్టుకొమ్మని సహకరించమని మీరు అర్థిస్తున్నారో నాకు అర్థము కావడం లేదు. ఈవాళ స్కెడ్యూల్ ఎఫెక్ట్ అని చెప్పి, విజయవాడలో కొన్ని సినియా థియేటర్లకు ఎగ్జెంప్షన్ ఇస్తూ, నోటిఫికేషన్ ఇచ్చారు. అది కూడా 10-5-91లో విజయవాడలో రాజ్ యువరాజ్ అనే థియేటరుకు ఎగ్జెంప్షన్ ఇస్తూ, అలాగే వినోద్ థియేటరుకు కూడా ఇచ్చారు. ఆరోజు షోలు నడవలేదని ఎగ్జెంప్షన్ ఇచ్చారు. స్కెడ్యూల్ ఈ రెండు థియేటర్లకే వచ్చిందా అందులో రాజ్ యువరాజ్ థియేటర్‌కే వచ్చిందా? *** తాలూకు బంధువులది ఆ థియేటరు...

(ఇంటరప్షన్స్)

చైర్మన్:- మీరు ఒక సీనియర్ లెజిస్లేటర్‌ను గురించి ఇందాకా చెప్పారు. ఒక జూనియర్ మెంబరుతో సీనియరు మెంబరును పోల్చుకుంటూ నాకు అనుభవం వచ్చింది. నేను అంతా తెలుసుకొన్నాను అని అన్నారు. తెలుసుకొన్నవారయితే, ఈ సభలో లేని వ్యక్తి గురించి ఆయన రెలిటివ్స్ గురించి ఎందుకు చెబుతారు?

శ్రీ టి. సీతారాం:- ఆ హోలు ఆయన బంధువులది. ఈ ప్రభుత్వము జి.ఓ. రిలీజ్ చేసింది.

Chairman:- It is a command from the Chair. Please hear me. స్కెడ్యూల్ వచ్చి, నాచురల్ కెలామిటీస్ వచ్చినా, ఆ సంబంధించిన ఏరియా పోలీసు

*** Expunged as ordered by the chair.

కమీషనర్ బాధ్యతగల ఆఫీసరుగానీ, సర్టిఫయి చేస్తే, ఎగ్జెంప్షన్ ఇవ్వవచ్చునని జి·ఓ· ఏనాటినుంచో వుంది· ఆ రకంగానే గత ప్రభుత్వకాలములో కూడా మన ట్విన్ సిటీస్‌లో కూడా ఎగ్జెంప్షన్ ఇచ్చారు· పేర్లు ఎందుకు? అలాగే జి·ఓ· ఆధారంగా If the critirea is satisfied.....

(Interruptions)

Please hear me first. తప్పుచేసివుంటే కంప్లెయింట్ చేయండి· కానీ సినిమా థియేటరు ఎవరి పేరుమీద వుందో ఆ వ్యక్తిపేరు చెప్పండి· కానీ వారి బంధువులు, తాత ముత్తాతల పేర్లు ఎందుకు? Please maintain the decency and decorum of the House.

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao:- If there is anything unparliamentary....

చైర్మన్:- థియేటరు ఓనరు పేరుగానీ, థియేటరు పేరు గాని చెప్పండి· పలాని వారి బంధువులదని చెప్పకూడదు ముఖ్యంగా ఆ వ్యక్తి ఈ సభలో లేనప్పుడు·

Sri T. Seetharam:- He is the owner. అలాగే వినోద్ థియేటరు కృష్ణ సినీ యాక్టర్‌ది· ఈ రెండు థియేటర్లకు ఎందుకు ఇచ్చారు ఎగ్జెంప్షన్?

Sri K. Vidyadhara Rao:- He is. You cannot misuse.

Chairman:- I am very well aware of the rules and regulations which the Member is contending.

(Interruptions)

(Sri K. Vidyadhara Rao and some other TDP Legislators on their legs)

It is a ruling from the Chair. Do not question the ruling. నేను నిలిచినప్పుడు మీరు కూర్చోవాలి· దయచేసి వినండి· నేను చెప్పదలచింది విన్నతరువాత చెప్పండి· విద్యాధరరావుగారూ ఎలా మాట్లాడాలో నేర్చుకోండి

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao:- You cannot misuse the Chair.

Chairman:- Please resume your seat. I will give you an opportunity. When I am on my legs, you cannot speak. Please resume your seats. I will give you an opportunity.

Sri K. Vidyadhara Rao:- You can spoiled the atmosphere.

Chairman:- I am not going to allow you unless you hear me.

Sri K. Vidyadhara Rao:- This is the way you are going to conduct the House.

Chairman:- I am not going to allow the decency of the House to be flouted. అతను *** బంధువు అన్నారు అందుకని పేరు వద్దంటున్నాను. ఎవెనేస్సి పేరు చెప్పడములో తప్పులేదు. అది నేను కాదనడం లేదు.

Sri K. Vidyadhara Rao:- I am on a point of order.

Chairman:- What is the point of order?

Sri K. Vidyadhara Rao:- You have inherent powers to allow or disallow any matter stated by the Member. At the same time, you are not here to dictate terms. That should be understood. The Hon. Member, referring to a particular G.O. with its number, is saying that in a specific area a specific theatre is conpensated and that belonged to the people who are in position. He only stated that. If there is anything objectionable, there are ruling party members here who can quote the rule and say what is unparliamentary and what is against the norms. Without any provocation from the Treasury Benches or any Member of the House, I don't see any reason in the Chairman inherently getting up, giving a five munute's lecture and saying somebody is wrong. This is against the decency and conventions of the House. I have been a Member for the last eight years and during the last eight years never before the Speaker go on record dictating terms. This is not the way to conduct the House. The Treasury Benches have made lot of allegations. They quoted the names. Did you have the courtesy and decency to question the Member. Without giving notice how did he name a Member? It is just because you belong to a particular political party. Just because you occupy the Chair, you cannot misuse your position. Don't spoil the atmosphere of the House. If the House has to be conducted properly, please give an impartial ruling.

ఛైర్మన్:- నేను చెప్పేది వినండి. Please hear me. దయచేసి వినండి విద్యాధర రావుగారు. ఒక విషయం చెబుతాను. ఇక్కడ నేను ఒకపార్టీ సభ్యుడిగా కూర్చున్నట్లో విద్యాధరరావుగారు చెపుతున్నారు.

(ఇంటరప్షన్స్)

మీరు చెప్పారు, నేను విన్నాను. నేను చెప్పేది వినండి.

Sri K. Vidyadhara Rao:- Your behaviour is like that.

ఛైర్మన్:- నేను ఇక్కడ కూర్చున్నంతసేపు - I forget myself that I belonging to a particular party. నేను ఇంపార్షియల్‌గా ఉండడానికి

*** Expunged as ordered by the chair.

ప్రయత్నం చేస్తానేతప్ప Not as Prabhakar Rao or somebody sitting here. ఈ ఛెయిర్ గౌరవాన్ని కాపాడడం కోసం ప్రయత్నం చేస్తాను తప్ప వారు వీరు అనేటటువంటి వివక్షత లేకుండా····

(ఇంటరప్షన్స్)

నేను చెప్పేది వినండి· నేను తప్పు అభిప్రాయముతో చెప్పలేదు·

శ్రీ కె విద్యాధరరావు:- *** చంద్రబాబునాయుడు అంటే వారికి ఇష్టం···

Chairman:- Don't address directly. Whatever you want to talk, talk through the Chair. Please hear me. You must co-operate with the Chair. If you don't want to co-operate....

Sri K. Vidyadhara Rao:- You have spoiled the atmosphere of the House. You have brought disgrace.

ఛైర్మన్:- నేను ఎటువంటి పరిస్థితులలో కూడా ఇక్కడ ఉన్నటువంటి ప్రొసీజర్‌ను ఫాలో చేయాలనే అభిప్రాయం లేదు - Within the framework of rules and regulations. నేను ఈ హౌస్‌ని కండక్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తాను తప్ప ఎట్టి పరిస్థితులలోను పెర్సనల్ ప్రెస్టేజి కాదు, ఏమీ కాదు My behaviour should not be derogatory or defamatory to the prestige of this August House. That is my ambition. నేను తప్పుడు దృష్టితో అనడం లేదు సీతారామ్‌గారు అన్నది ఏమిటంటే ఒక థియేటర్ ఓనర్ ఉన్నారు, *** గారి బంధువు అన్నట్లుగా నాకు వినిపించింది· నేను పొరపాటు పడితే పడి ఉండవచ్చును అది బంధువు అని మాత్రం ధ్వని ల్రెసెన్సు ఎవరిదో వారి పేరు చెప్పవచ్చు· వ్యక్తులు - ఇప్పుడు వ్యక్తుల పేరు చెప్పడం·

(ఇంటరప్షన్స్)

ఈ సభలో బంధువులతో నిమిత్తం ఎందుకు? ఎవరైతే లబ్ధి పొందారో ఆ వ్యక్తిపేరు చెప్ప వచ్చు తప్పులేదు దానికి ఒక ప్రొసీజర్ ఉంది·

(ఇంటరప్షన్స్)

శ్రీ డి శివరామరాజు - ముఖ్యమంత్రి అల్లుడు అని ···

శ్రీ కె విద్యాధరరావు - రు· 247 కోట్ల లోటు బడ్జెట్ ఒక ప్రక్కన ఉంటే ఈ నష్టాన్ని తిరిగి ఎట్లా పూర్తి చేయాలి అన్నప్పుడు మీరు ఈ విధమైన రాయితీలు ఇచ్చి బంధుప్రీతితో మీ ఎమ్మెల్యేలకు అవసరాలకొద్దీ ఈ రాష్ట్రాన్ని కొల్లగొడుతూ లోటు బడ్జెట్‌కి మీరు దోహదం చేస్తున్నారని చెప్పడానికి పాయింట్ వచ్చి అయన విన్ పాయింట్ చేసి సభ దృష్టికి తీసుకువస్తే అది తప్పా?

Chairman:- You have every right to say. Opposition is meant for that.

*** Expunged as ordered by the chair.

శ్రీ కె· విద్యాధరరావు:- ఆయన బంధుప్రీతితోచేశాడు· ఫలానా ఆయన బంధువులకు ఫేవర్‌చేశారు అంటే – అని చెబితే అన్‌పార్లమెంటరీ అంటే అది ఎక్కడ అన్‌పార్లమెంటరీ···

Chairman:- Within the framework of rules and regulations you are supposed to behave here. I am here to see that the House is conducted properly. అంతే తప్ప I am not here to insult anybody. I am not concerned with 'x' party or 'y' party. Why do you misunderstand me?

Minister for Law and Courts (Sri D.K. Samarasimha Reddy):- Sir, really it is unfortunate. Actually, the point which Mr. Sitaram wanted to put forward, he would have put forward the very same point in a different tone and in a different way altogether.

(Interruptions by TDP Members).

Please have patience.

Chairman:- Let him say. మీరు చెప్పినది వారు విన్నారు· వారు చెప్పేది మీరు వినండి·

Sri D.K. Samarasimha Reddy:- I want only wiser counsel to prevail. These things cannot be settled by exchanges. He could have put in inproper form and according to the Rules. Any way, one thing is clear. Matters which should not have gone into the record, have crept into the record. Such things should have expunged at that time itself.

Sri K. Vidyadhara Rao:- One submission.

Sri D.K. Samarasimha Reddy:- am speaking with your permission. Let me complete.

ఛైర్మన్:- హౌస్ ఫరిగేటట్లు చూడండి· Please cooperate with me.

Sri D.K. Samarasimha Reddy:- Sir, you have very rightly said, the moment you occupied that Chair, you have to conduct the House according to the Rules, there is no question of party or anything and you have been doing the same thing.

When you have pointed out a particular thing which is going contrary to the Rules. The Hon. Member would have corrected and gone according to the Rules. He is a best friend of mine. He is a senior legislator from that side. I did not expect it from Mr. Vidyadhara Rao. Out of emotion or out of compulsion he must have said.

(Interruptions)

I am paying a compliment and he does not want to receive.

శ్రీ కె· విద్యాధరరావు:- ఈ తెలివితేటలు నాకూ ఉన్నాయి·

శ్రీ డి· కె· సమరసింహారెడ్డి:- అంత తెలివితేటలు నాకు లేవు· సార్· ఎందుకో ఆయన అంత ఎమోషనల్‌గా·····

Sri K. Vidyadhara Rao:- It can cut both ways.

Sri D.K. Samarasimha Reddy:- Sir, it should have been in proper and same thinking and I am sure he should have never said it. Some compulsion must have made him to say. We take it but let wiser counsel should prevail. Let him go ahead with his winding. 8·00 గ·

శ్రీ కె· విద్యాధరరావు:- మంత్రిగారి స్పోర్టివ్‌స్పాండ్‌ను నేను అప్రిషియేట్ చేస్తున్నాను రాజశేఖర్‌రెడ్డిగారి బంధువులు అని అనకూడదు· ఇంకోరకంగా చెప్పవచ్చునని తమరు అన్నారు· అయితే ఈ సలహా రెండువైపులా ఉంటే బాగుంటుంది· *** చంద్రబాబు అంటే ఆ ప్రక్క కూర్చుని పకాపకా నవ్వుతున్నారు అలా డైరెక్టుగా చెపితే దానిని సమర్థించిన వారికి, ఇటువైపునుంచి మేము *** గారి బంధువులు అని చెపితే అలా చెప్పకూడదని మాకు సలహా ఇచ్చే అర్హత ఎక్కడుంది?

ఛైర్మన్.- *** అనే మాట ఎక్కడైనా ఉంటే ఎక్స్‌పంజ్ చేయాలని చెపుతున్నాను· అట్లాగే ఇంతకుముందు ఈ ఇస్యూమీద వచ్చిన కన్వర్షేషన్ అంతా ఎక్స్‌పంజ్ చేస్తున్నాను·

శ్రీ డి·కె సమరసింహారెడ్డి:- మావైపునుంచి ఒకరు *** అని వారిని విమర్శించినప్పుడు నేను చంద్రబాబునాయుడుగారి ప్రక్కనే కూర్చున్నాను Then I thought somebody would get up to hold the brief on his behalf. I will tell you - you did not expect me to hold the brief on your behalf. On the contrary, they were keeping quiet.

*** Expunged as ordered by the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:- నువ్వు ఆరోపణ చేసినంత మాత్రాన కాదు. ప్రజలు ఉన్నారు గమనించడానికి.

Sri D.K. Samarasimha Reddy:- Sir, let us go ahead with the business. Let us go ahead with the winding up.

Chairman:- You are a responsible senior Minister - that too, the Law Minister. Irrespective of the party you should have objected sportively. Not that whether a person belongs to a particular party. Sorry. Even if a person belongs to treasury benches wiser counsel should prevail over younger Members.

Sri D.K. Samarasimha Reddy:- I agree. Unfortunately..

(అంతరాయము)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఐ నో హౌ టు టాకిల్. *** మీకు, *** మాట్లాడుతున్నారు.

ఛైర్మన్ - టైం అవుతోంది. ఫైనాన్స్ మినిస్టరుగారు రిప్లయి ఇవ్వాలి. మీరు కోఆపరేట్ చేయకపోతే ఎట్లా? Mr. Naidu, you please resume your seat.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీవాళ్లు చెప్పారు. 250 కోట్లు ఇక్కడికి వచ్చి మాట్లాడుతున్నారు. *** నా పేరు మెన్షన్ చేశారు కాబట్టి ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి నాకు అవకాశం ఇవ్వండి. సమరసింహారెడ్డిగారు మెన్షన్ చేశారు.

ఛైర్మన్:- మీమీద ఎవర్నైనా అలాంటి పద ప్రయోగం చేసినట్లయితే అది ఎక్స్‌పంజ్ చేయమన్నాను. ప్లీజ్ కోఆపరేట్. Please resume your seat.

శ్రీ బి. సీతారాం:- అధ్యక్షా, అట్లాగే గత ప్రభుత్వం ఏ.పి.మైనింగ్ కార్పొరేషన్ రైట్స్‌ను కార్పొరేషన్‌కు దఖలుపరచడం జరిగింది. కాని ఈవేళ ఆ రైట్స్‌ను ప్రైవేటు వ్యక్తులకు దఖలుపరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాని తాలూకు ఫలితాలను ఈవేళ కాంగ్రెసు పార్టీలోని అగ్రనాయకులు పొందుతున్నారు. ఈ రైట్స్‌ను మళ్ళీ ప్రైవేటైజేషన్ చేయడం మూలంగా రాష్ట్రానికి 500 కోట్ల రూపాయలమేరకు నష్టం వాటిల్లుతున్నది. ఉన్నతస్థానాలలో ఉన్నటువంటి మంత్రులకుగాని, ముఖ్యమంత్రులకుగాని, అధికారులకుగాని ఈవేళ కిక్‌బ్యాక్స్ అవుతున్నాయి కనుకనే వాళ్ల దిత్వానుసారం ప్రభుత్వ నిర్ణయాలు అర్ధరాత్రి పూట మారుతున్నాయి. కరప్షన్ గురించి ఈవేళ నడిబజారులో చెప్పుకొంటున్నారు. ఒక మెనూలాగా - ఇడ్లీ, ఎడ, సాంబారు, పూరీ, ఉప్మాలాగా ట్రాన్స్‌ఫర్‌కు ఇంత, ప్రమోషన్‌కు ఇంత, సస్పెన్షన్ రివోక్‌కు ఇంత, నోట్ అప్రూవల్‌కు

*** Expunged as ordered by the Chair.

ఇంత, సాట్ అప్రూవల్‌కు ఇంత అని ఒక కేటలాగ్‌లాగా పెట్టి డబ్బు వసూలు చేస్తున్నారని సామాన్య జనం చెప్పుకుంటున్నారు. డైరెక్టుగా డబ్బు తీసుకువెళ్లి ఇస్తే పనులు అవుతాయి ఎవరూ రికమెండేషన్ చేయనక్కరలేదు అన్న అభిప్రాయం ఈవేళ రాష్ట్రంలో వున్న సామాన్య జనానికి ఉంది. ఇలా ఈ ప్రభుత్వం అవినీతిని పెంచి పోషిస్తున్నది అంచెలంచెలుగా, దశలవారీగా, ఒక పంచవర్ష ప్రణాళికలా అవినీతి ఉంది, అవినీతి అంచులలో ఈ ప్రభుత్వం పయనిస్తున్నది. ఊడల మర్రిలా ఈ అవినీతి వ్యాపించి, దానికి తల్లివేళ్లు, పిల్లవేళ్లు తయారై, బ్యాంచ్ ఆఫీసులు పెట్టి కిక్‌బ్యాక్స్ కలక్ట్ చేస్తున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కాని ఈ ప్రభుత్వానికి గాలి మాత్రం చిక్కలేదు. గాలి గనక చిక్కివుంటే పాకెట్లలో బంధించి లీటరుకు ఇంత అని అమ్ముకొనేందుకు కూడా ఈ ప్రభుత్వము వెనుకాడదు. గాలికి కూడా డీలర్‌షిప్ ప్రొవైడ్‌చేసే ఘనతవహించిన సిద్ధహస్తాలు ఉన్నాయి ఈ మంత్రివర్గంలో, ఆ ఊడలమర్రి నీడలో ఈవేళ ముఖ్యమంత్రి జనార్ధన్ రెడ్డిగారు విశ్రాంతిగా నిద్రపోతున్నారు. ఈవేళ రాష్ట్రంలో హరిజనులు, గిరిజనులమీద జరుగుతున్న దౌర్జన్యాలగురించి, ఊచకోతగురించి, మారణకాండ గురించి చెప్పనవసరం లేదు. నక్సల్లెట్లు పేరలల్ గవర్నమెంట్ నడపుతామని సవాలుచేస్తే దానిని ఎదుర్కొనే పరిస్థితి లేక మర్రిచెట్టు నీడలో విశ్రాంతి పొందుతూ సేద తీర్చుకుంటున్నారు. అనాడు నీరుకొండలో ఒక సంఘటన జరిగితే ఆనాటి ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీగారిని రప్పించారే, ఈనాడు తెలుగునేల నలుచెరగులా నెత్తురు ప్రవహిస్తుంటే ఏం చేస్తున్నారు? సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకొనేలా ముండూరులో సంఘటన జరిగితే తన రాష్ట్రమైన తెలుగు రాష్ట్రానికి ప్రధానమంత్రి ఒక్కసారి వచ్చి పరామర్శించి వెళ్లడానికి ఆయనకు తీరికలేక పోయిందా? మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంనుంచి ప్రధానమంత్రి అయ్యారని అందరం సంతోషించాం. కాని ఈరోజున ఇక్కడికి ప్రధానమంత్రి రాలేదు. ఆనాడు జరిగిన సంఘటనను మీరు పొలిటికలైజ్ చేసి ఒక ఇస్యూ చేశారు కారంచేడుకు గాని, నీరుకొండకు గాని ప్రధానమంత్రిగారిని రప్పించారు. కేంద్ర హోంమంత్రిని రప్పించారు ఆనాడు రాందులారే సిన్హాగారు చేసిన అన్‌వారెంటెడ్ కామెంట్స్, సహించలేని వ్యాఖ్యలు ఈనాటికి నాకు బాగా గుర్తు ఉన్నాయి కులంపేరుతో ప్రస్థావించి వెళ్లారు ఈనాడు ప్రధానమంత్రి గారు ఎందుకు రాలేదని అడుగుతున్నాను ఇప్పుడు జరుగుతున్న సంఘటనలతో ప్రత్యక్ష సాక్షిగా మిగిలిపోవడానికి ఆయన ఇష్టపడలేదా? లేక రక్తాక్షరాలతో లిఖించబడిన తన కాంగ్రెస్‌ప్రభుత్వ చరిత్రను మూసి సిగ్గుపడి రాలేదా? దీనికి సమాధానం చెప్పవలసిన నైతిక బాధ్యత ప్రభుత్వంపై ఉంది

(అంతరాయము)

అధ్యక్షా, ఎవర్నైనా ఏమైనా చెప్పదలచుకుంటే వారి ప్రసంగంలో చెప్పమనండి గౌరవ సభ్యులు చాలామంది ప్రసంగించారు అప్పుడు మేము అడ్డుచెప్పలేదు. నా అభిప్రాయాలను చెపుతున్నాను. నా వే ఆఫ్ ఎక్స్‌ప్రెషన్స్ అది సమరసింహారెడ్డిగారి టోన్‌లో నేను చెప్పలేదు. నాకు పరకాయ ప్రవేశం రాదు. నా ఎక్స్‌ప్రెషన్ అది, నన్ను తప్పుగా భావిస్తే నేను చేసేది లేదు ఈనాడు జరుగుతున్నదెమిటో మీకు తెలుసు. 8 00 చోరఘూరు సంఘటనకు కనీసం పరామర్శించడానికి ప్రైమ్‌మినిస్టరు రాలేదు ఆలస్యంగా నైనాసరే వచ్చి అక్కడ జరుగుతున్నటువంటి నరమేధాన్ని దృష్టిలో ఉంచుకుని, దాన్ని

నిర్వహించడానికి బాధ్యత కలిగినటువంటి ప్రధానమంత్రిగా యీ రాష్ట్రాన్ని సందర్శించాలని కోరుతున్నాను. ఇక్కడ వారి మాటను ఎవరు కాదంటారు, నేను అయితే, అనుకోవడం లేదు, బహుశ: అసమ్మతి, కోట్లాటలు ఉండవచ్చు కాని, వారు రావలసిన అవసరాన్ని నేను ఇక్కడ నొక్కి వక్కాణిస్తున్నాను. వారు వచ్చి ఇక్కడ ఉన్న శాంతిభద్రతలను ప్రధానమంత్రి హోదాలో ఒక్కసారి తాను రెవ్యూ చేయవలసిన అవసరం ఉన్నది. ఇవాళ ప్రభుత్వానికి తగు సూచనలు ఇవ్వవలసిన అవసరం ఉన్నదని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే, లా అండ్ ఆర్డర్ గురించి యీ బడ్జెట్‌లో చెప్పలేదు. నాకు అర్థం కావడం లేదు. ఔను నిజమే! లా అండ్ ఆర్డర్ ఎలాగూ లేదు కాబట్టి బడ్జెట్‌లో పెట్టవలసిన అవసరం లేదని ఒక నిర్ణయానికి వచ్చి పెట్టలేదు. అక్కడ జరుగుతున్నది ఏమిటి? ప్రభుత్వం ఒక ప్రభుత్వంగా లేదు. ఇవాళ ఆ ఖచ్చితమైన ఫలితాలు సామాన్యజనానికి కావాలంటే శాంతిభద్రతలు ప్రధానంగా పకడ్బందీగా ఉండవలసిన అవసరం ఉన్నది. లేకుంటే, మీ ఎడ్మినిస్ట్రేషన్‌నడవదు. ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు నడుపుతున్నారని చెప్పి, ఎంటో ఫోర్సెస్ డెవలప్ అవుతున్నాయని మీకు యీ శాంతిభద్రతలను పరిరక్షించవలసిందిగా కోరుతున్నాను. కనుక మీరు శాంతిభద్రతల విషయం మనవి చేయలేదు. ఇక్కడ మనవి చేయాలనేటటువంటి పరిస్థితి – 19 నెలల్లో, యీ రాష్ట్రంలో క్రైమ్ రేటు ఎలా పెరిగిందో మనవి చేస్తున్నాను. మర్డర్ తీసుకున్నప్పుడు 4172 జరిగాయి. రేప్స్ 933, కిడ్నాప్స్ 1220, తెఫ్ట్స్ 30310, రాబరీస్ 1,771, బీటింగ్స్ 256, పోలీసు ఫైరింగ్స్ 8344, స్మగ్లింగ్స్ 405, డౌరీ డెత్స్ 507 ఉన్నాయి. యీ విధంగా క్రైమ్ రేటుపెరిగింది.

(ఇంటరప్షన్)

ఛైర్మన్:– గతంలో చాలామంది మెంబర్స్ చెప్పారు.

శ్రీ టి. సీతారామ్:– నా యొక్క కాలాన్ని హరించవద్దు. నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వండి. బుద్ధవిగ్రహానికి సంబంధించి ఆనాటి ఆంతర్యం ఏమిటంటే, ఇక్కడ ఆసియా ఖండంలో మెజారిటీ రెలీజియన్ తీసుకున్నప్పుడు బుద్ధిజం ఎక్కువగా ఉన్నది కాబట్టి, ప్రపంచంలో కూడా ఒక మాన్యుయల్, కళాఖండంగా తీర్చిదిద్దాలని, తద్వారా టూరిజమ్ సెంటరుగా మార్చాలని, ప్రపంచంలోని మంచి స్థానంలో ఉన్న హైదరాబాదు నగరానికి తరలించడం జరిగింది. దానిద్వారా ప్రభుత్వానికి ఆదాయం రావాలన్నారు అవునన్నా. కాని, దాన్ని ఇవాళ నీటముంచారు. మీరు ఎప్పుడు తేస్తారు; అసలు తేస్తారా, లేదా అని మనవి చేస్తున్నాను. ఇవాళ సత్యానికి, ధర్మానికి, శాంతికి, అహింసకకు ప్రతీకగా ఉన్న ఆ బుద్ధుని విగ్రహాన్ని నీటముంచి, మీరు అశాంతికి, అన్యాయం, అధర్మానికి ఒడిగట్టి చేకటి రాజ్యాన్ని ఇవాళ చేస్తున్నారని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈ సందర్భంగా ఒకటి మనవి చేస్తున్నాను. గతంలో, ఇక్కడ కడపలో ఇండిపెండెంటు సభ్యులు వెంకటసుబ్బయ్యగారిని చంపడం మీకు తెలుసు. అందులో దానికి సంబంధించిన మేరకు, చాలామంది ఓపెన్‌గా కాంగ్రెస్ నాయకులు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇవాళ, దాన్ని కౌంటర్‌మాండు చేయాలనే ఉద్దేశ్యంతో వారిలో ఉన్న రెండు వర్గాలు వెంకట సుబ్బయ్య, ఇండిపెండెంటు సభ్యుణ్ణి హత్యచేశారని ఒకరినొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు

చేసిన సంగతి మీకు తెలుసు· అందులో శవాన్ని ఐడెంటిఫై చేయలేని అత్యంతనీచమైన యాక్ట్ ***, ఆయన మనుష్యులు దాన్ని పూర్తిగా డిస్‌ఫిగర్ చేయడానికి ప్రయత్నం చేసిన సంఘటన ఇక్కడ జరిగింది· కాబట్టి, వెంటనే ముఖ్యమంత్రిగారు ఇంటర్‌ఫేయర్ అయి ఆయన ఎంబసీ ఫోన్‌చేసి, ఆ తాలూకు విషయాన్ని – ఎంక్వయిరీ జరిపించాలని ఆ సందర్భంగా కూడా చెప్పడం జరిగింది·

Chairman:- I am expunging the words 'Rajasekhara Reddy'. The matter is under enquiry. దయచేసి మీరు వ్యక్తులపేర్లు ఎత్తవద్దు ఇట్ యూజ్ అండర్ ఎంక్వయిరీ·

శ్రీ టి· సీతారామ్.– స్పష్టంగా వారి మనుషులు చెప్పారు· ఇందులో ముఖ్యమంత్రిగారి హస్తం ఉందని వారే చెప్పారు అధ్యక్షా, అప్పటికే ఎన్నికల కౌంటర్‌మాండ్ అయిన తరువాత, సార్· ఇవాళ, సభలో ఉన్నటువంటి ఈశ్వరకుమార్, ఎం ఎల్·ఏ గారు చెప్పారు· దీనిని సంబంధించి పబ్లిక్ స్టేటుమెంటు ఇచ్చారు· అప్పటికే తెల్లవారుజామున 4 గంటలకు ఎలక్షన్ కౌంటర్‌మాండ్ అని ప్రకటిస్తే, అప్పటికే ఆ ఓట్లు వేసి ఉన్నాయి బాక్సుల్లో· ప్రజాస్వామ్యం ఎంత చక్కగా పరిరక్షింపబడుతున్నదో ఒక్కసారి గమనించాలని కోరుతున్నాను· ఇవాళ్టికి ఆ బాక్సులు ఉన్నాయి – అంటే, లా అండ్ ఆర్డర్ ఎలా ఉందో, ప్రజాస్వామ్యం ఎంత చక్కగా ఇక్కడ వర్ధిల్లుతుందో యీ సందర్భంగా మీకు ఒక్కసారి మనవి చేస్తున్నాను· అక్కడ అట్లా జరిగితే యీ సి·రామచంద్రయ్య, తుంగా రెడ్డి అయిన మా పార్టీవారిమీద కేసులను బనాయించి ప్రజల తాలూకు ఆలోచన, తీర్పును, అటెన్షన్‌ను, డైవర్ట్ చేయడంకోసం తప్పుడు కేసులు పెట్టి, కక్షసాధింపుచర్యగా మీరు చేస్తున్నటువంటి చర్యలు యీ ప్రజానీకానికి తెలియనివి కావు అని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను·

అలాగే రాజీవ్‌గాంధీగారి హత్యానంతరం అందరికి తెలుసు అధ్యక్షా · వారు మా నాయకులు· కాంగ్రెస్ పార్టీకి సంబంధించినవారు· పార్టీ అధ్యక్షులు, ఒకనాడు యీ భారతదేశానికి ప్రధానమంత్రి· అంతటివారు చనిపోయినప్పుడు బాధాతప్త హృదయంతో అందరం కూడా బాధపడ్డాము· అధ్యక్షా, ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను· ఎన్నికల ప్రచారం మేము కూడా నిలిపివేశాము· వారంరోజులు కార్యాలయాలు మూసివేశాము· జండాలను అవనతం చేశాము మేము కూడా మౌనంగా సంతాపాన్ని కాంగ్రెస్‌పార్టీలతో సహా శ్రీకాకుళం జిల్లాలో పార్టిసిపేట్ చేశాము· పార్టీలు వేరైనా, సిద్ధాంతాలు వేరైనా, ఎవరైనా, మంచి నాయకులను కోల్పోతే దేశం నష్టపోయిందనే దృక్పథంతో మేముకూడా ఆనాడు సంతాప తీర్మానం చేశాము· అయితే, ఆ సందర్భంగా ఎన్నడూ దేశంలో కనీవినీ ఎరుగని రీతిలో భాగ్యనగరం యావత్తూ ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛందంగా ప్రజాప్రతినిధులు యీరోజు ముందుకు వచ్చి వారు చేసినటువంటి చర్యలకు సభ్యసమాజం సిగ్గుతో తలవంచుకోవలసిన అవసరం ఉన్నది· ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు బాధితులకు· మీరు ఇవ్వరలచారా అని అడుగుతున్నాను· శాసనసభ్యులు ముందు నిలిచి తగులపెట్టడం యీ రాష్ట్రచరిత్రలో ఎన్నడూ జరగలేదు· దానికి ఏమి సమాధానం చెపుతారు? లా అండ్ ఆర్డర్ మీద మాట్లాడుతున్నప్పుడు లా అండ్ ఆర్డర్ కలిగిన

*** Expunged as ordered by the Chair.

ముఖ్యమంత్రిగారు గాని, హోం మినిష్టరుగారు, హోం అంటే హోం అనుకుంటున్నారో, కాదనుకుంటున్నారో వారు ఇక్కడ లేరు ఇక్కడ ఒకటి మనవి చేస్తున్నాను· ఆదోని గురించి - ఈ ప్రభుత్వం గురించి చెప్పినప్పుడు వారు బాధపడ్డారు· ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి జనార్ధన్‌రెడ్డిగారిపై గతంలో అనేక ఎంక్వయిరీ రిపోర్టులు ఉన్నాయి ఇవాళ, వాళ్ళకు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ గురించి యీ సభలో ప్రస్తావించినప్పుడు ఆయన మీద ఒక ఎంక్వయిరీ జరిగింది· పనివిల్లల నోరుకొట్టి, పాలపొడి - తక్కువైపోడిన ఒక వ్యక్తి ఈనాడు మన ముఖ్యమంత్రిగా ఉన్నారు· ఆనాడు కుంభకోణాలు-దానికి సంబంధించినంతవరకు సమగ్రమైన దర్యాప్తు జరిగింది· యీ హౌసుకు చూపేసు,న్నాను

Chairman:- I am sorry.

(Interruptions from Treasury Benches)

Sri T. Sitaram:- I will read.

Chairman:- Please sit down. please sit down.

Sri T. Sitaram:- The report of K.R. Venugopal...

Chairman:- Please resume your seat.

Sri T. Sitaram:- Sri M.V. Rajagopal, M.A., I.A.S., Education Secretary, on the enquiry conducted by Sri K.R. Venugopal, I.A.S., Director of School Welfare into the affairs of the HBUS Hostel at Vakadu in Nellore District....

ఛైర్మన్.- రిపీట్ చేయకండి·

శ్రీ టి సీతారామ్.- సాక్ష్యం · · ఆ హరిజన విద్యా ఉద్ధారక సంఘం అనే పేరుతో ఏది అయితే అక్కడ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, హాస్టల్స్ నడుపబడుతున్నాయో దానికి సెక్రటరీ అధ్యక్షా వారు సెక్రటరీ నేను మీకు చెప్పుతున్నాను శ్రీ ఎన్ బాలకృష్ణా రెడ్డి, వారి చిన్ననాన్నగారు పెద్దిరెడ్డెంటు, జనార్ధనరెడ్డిగారు సెక్రటరీ, ఇది ఏ పేరుతో ఉందంటే, హరిజన ఉద్ధారక సంఘం అధ్యక్షా, కాని ఒక్క హరిజనుడు కూడా లేడు అందులో ఇది మనదేశానికి పట్టిన పరిస్థితి అధ్యక్షా, ఇవాళ రాష్ట్రముఖ్యమంత్రి క్షయంగా అవినీతి కుంభకోణంలో కూరుకుపోయి సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉంటే, ఒకవైపు ఇది జరుగుతుంటే, మరొకవైపు కుర్చీల కుమ్ములాటలో దినదినం గండం నూరేళ్ళ ఆయువు అన్నట్లు, తన కింద ఉన్నటువంటి కుర్చీ ఎక్కడ వెళ్ళిపోతుందోనని భయంతో ఉండగా, సుస్థిరమైన పరిపాలన యీ రాష్ట్రం ప్రభుత్వానికి యివ్వలేదని మా పార్టీకు అభిప్రాయం ఈ సందర్భంగా కె ఆర్ వేణుగోపాల్ రిపోర్టు చదువుతాను·

The accounts etc., separately but are fictious as the different hostels do not, in reality, exist at all, the eating place for boys and girls is common. The kitchen is common and the stores is common. The total number of students has been shown

Chairman:- I say you resume your seat.

(ఇంటరప్షన్)

యుఆర్ గివెన్ మచ్ టైమ్···· రెస్యూమ్ యువర్ సీట్····

శ్రీ టి· సీతారామ్:- ***

(ఇంటరప్షన్)

ఛైర్మన్:- నతింగ్ గో ఆన్ రికార్డ్····

శ్రీ టి· సీతారామ్:- *** "

(ఇంటరప్షన్)

ఛైర్మన్:- నతింగ్ గో ఆన్ రికార్డ్···

శ్రీ టి· సీతారామ్:- ***

(ఇంటరప్షన్)

ఛైర్మన్:- రెస్యూమ్ యువర్ సీట్· నతింగ్ గో ఆన్ రికార్డ్···ప్లీజ్ కోఆపరేట్···

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am on a point of order.

(Interruptions)

Sir, point of order. Sir, whenever a point of order is raised, it must get precedence over other things. Why do we raise a point of order?

(Interruptions)

అధ్యక్షా, తమతో ఒకటే మనవి· ఇప్పుడు శాసనసభలో మనం అసలు చర్చించుకునే టప్పుడు····

(Interruptions)

If they want to raise anything against any Member or the Chief Minister or a Minister, well, it is within their rights. But until and unless they give a notice, they cannot make a statement or...Kindly look at Rule 281. "No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned...."

*** Expunged as ordered by the chair.

So, let him come forward with a motion. It cannot go like this. I leave it to you, Sir.

ఛైర్మన్:- నాది ఒక మనవి. సభ్యులతో ఒక విన్నపము. నేను యిక్కడ యీ స్పీకర్ సీట్లో కూర్చున్నాను. గౌరవనీయులైన సభాపతి అధ్యక్షులు నన్ను ప్యానెల్ ఛైర్మన్‌గా, ఒక మెంబరుగా నామినేట్‌చేశారు. కాబట్టి, ఆ అవకాశంతో ఇక్కడ కూర్చునే అవకాశం దక్కింది. కాని, ఇందాక ఒక సందర్భంలో విద్యాధరరావుగారు కొంచెం, యీ స్థానాన్ని అవమానపరచేవిధంగా వారు కొన్నిమాటలు మాట్లాడారు. వ్యక్తిగతంగా – నేను ఏదో ఒక పార్శియల్ డౌట్‌లుక్‌గా మాట్లాడుతున్నానని నా యిష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నానని అన్నారు. దయచేసి యీ శాసనసభలో, 1967లో ప్రథమంగా ఎన్నికయ్యాను. ఈనాటికి 18 సంవత్సరాలు అసెంబ్లీ లైఫ్ ఉంది. నాలుగవసారి ఎన్ని కయ్యాను. ఎక్కడ కూడా ఏ విధంగా అన్‌కాన్‌స్టిట్యూషనల్‌గా, పార్శియల్‌గా బిహేవ్ చేయడంగాని జరగలేదు. జరగబోదు. ఈ శాసనసభలోకి వచ్చిన తరువాత అందులో కూడా ఎట్టి పరిస్థితుల్లో కూడా కాన్‌స్టిట్యూషన్‌ను తీసుకుని అందరిని సమానభావంతో చూడాలని ప్రయత్నం చేశాను. ఆఖరికి డి.కె. సమరసింహారెడ్డి కాన్‌స్టిట్యూషన్‌గా తీసుకుని, అపోజిషన్ మెంబరు గురించి, బెజవాడ బెంచెస్ నుంచి అవమానంగా మాట్లాడినా సరే, కాన్‌స్టిట్యూషన్‌గా తీసుకోవాలని, సీనియర్ మెంబరుగా చెప్పాను. దట్ యీజ్ మై యాటిట్యూడ్. అటువంటప్పుడు నేను ఒక పార్శియల్ డౌట్‌లుక్‌తో ఒక పొలిటికల్ బయాస్‌తో మాట్లాడానని, విద్యాధరరావు మాట చెప్పడంవల్ల బహుశ: యీ స్థానంలో కూర్చునే అర్హత లేదని భావిస్తున్నాను. నేను స్పీకర్‌కు ఒక లెటర్‌వ్రాసి ప్యానల్ ఛైర్మన్‌నుంచి నన్ను రిమూవ్ చేయాలని కోరుతున్నాను. దయచేసి, డిప్యూటీ స్పీకర్‌గారిని పిలువండి. నా కాన్‌షియస్ వారు అయింది. Let the Deputy Speaker occupy the Chair.

30 శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, అధ్యక్షా.

శ్రీ కె. విద్యాధరరావు:- సర్, సర్.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- మా లీడర్‌ని మాట్లాడనివ్వండి.

(అంతరాయం)

ఛైర్మన్:- వారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వాలని నేను మిమ్మలను అడిగినప్పుడు తమరు నాకు పర్మిషన్ ఇచ్చారు. మిత్రులు విద్యాధరరావుగారు గాని, ఓంకార్‌గారు గానీ వారిని నేను రిక్వెస్టు చేయలేదు వారిని సమయం కావాలని నేను అడగలేదు. నాకు అవసరం లేదనుకోండి. ఐ గివ్ రెస్పెక్ట్ టు థెమ్.

(అంతరాయం)

ఈ శాసనసభ స్పీకర్‌గారి స్థానాన్ని గౌరవించవలసిన అవసరం చాలా వుంది. విద్యాధరరావుగారు మాట్లాడింది నేను కూడా విన్నాను. నాకు కూడా బాధ కలిగింది. మీరు ఒక స్పీకరుగా వీటిని అన్నిటినే అధిగమించి తప్పు మాట్లాడితే తప్పని చెప్పి ఖండించే మీరు కూడా ఆ స్థానాన్ని గౌరవించవలసిన అవసరం ఉంది మీరు నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఖండించి

ఆ వర్డ్స్ వుంటే ఎక్స్‌పంజ్ చేయండి. మీరు సభను ముందుకు నడిపించి సంతోష్‌రెడ్డిగారితో జవాబు ఇప్పించండి. కానీ మీలోనే బాధ కలిగితే అధ్యక్షా, దానిని ఎవరూ రక్షించలేరు కాబట్టి మీరు దానికి పోవద్దని మనవి చేస్తున్నాను.

One Hon. Member from Treasury Benches:- He should apoligize.

(Interruptions)

శ్రీ కె. విద్యాధరరావు:- ఇందాక కొద్ది క్షణాల క్రితం మీరు ఇచ్చిన రూలింగులో నేను స్పందించి అన్న విషయం మీద మీరు బాధపడుతూ ఒక అబ్జర్వేషన్ చేశారు. "సీనియర్ సభ్యులు, స్పీకర్ స్థానంపట్ల ఒక నమ్మకం, విశ్వాసం గౌరవం లేదని." నేను ఈ సభాముఖంగా తమకు మనవి చేయదలచుకున్నాను. స్పీకర్ స్థానం అంటే నాకు ఎంతో ఉన్నతమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉంది.

(అధికారపక్ష సభ్యులనుంచి ఓహో అన్న మాటలూ)

ఛైర్మన్:- నో కామెంట్స్ ప్లీజ్

శ్రీ కె. విద్యాధరరావు.- నాకు పూర్తి విశ్వాసం ఉంది. అదే విధంగా వ్యక్తిగా మీరన్నా, నాకెంతో గౌరవం. స్నేహభావమే కానీ మీతో విభేదం కానీ అగౌరవం కానీ లేదు. అది మీకూ తెలుసు. కానీ సర్ ఆఫ్‌ది మూమెంట్‌లో మీరు చేసిన వ్యాఖ్యలు కంటిన్యూయస్‌గా మీరు ఆవేశం వ్యక్తపరచడం అది అన్‌పార్లమెంటరీగా, రికార్డులో ఏదయితే పోకూడదో అది మిత్రులు సీతారాంగారు చెప్పారని మీరు ఇచ్చిన కంటిన్యుయస్ అబ్జర్వేషన్ మీద నేను నా యొక్క బాధ్యతగా, ప్రతిపక్ష పార్టీ లీడర్‌గా ఇది చాలా పార్టీ రూలింగన్న ఉద్దేశ్యంతో...

(అంతరాయం)

మీ రూలింగ్ పార్ట్ అన్న అభిప్రాయంతో చెప్పడమే కానీ....

(అంతరాయం)

స్పర్ ఆఫ్ ది మూమెంట్‌లో చెప్పడమే కానీ అయ్యా మీ మీద నాకు గౌరవం లేకపోవడం అన్నది లేదు. దయచేసి తమరు ఆ భావన తీసుకోవద్దు. స్పీకర్ స్థానంతో మీరున్నారు. సభ సాంప్రదాయం ప్రకారం నడపవలసిన బాధ్యత మీ మీద ఉంది చర్చలు అనేక అంశాల మీద అనేకమయిన అబ్జర్వేషన్స్ వస్తాయి. అది సెంటిమెంటల్‌గా తీసుకుని మీరు ఆ విధంగా భావించి మీరు లేచిపోతాము ఇంకొకరు రావాలే అనే భావన ఉండకూడదని నేను మనవి చేస్తూ, ఒకవేళ నేను అన్నది ఏదయినా హార్ష్‌గా ఉంటే ఐ యామ్ సారీ అని తెలియ జేస్తున్నాను. మీరు దయచేసి స్పర్ ఆఫ్ ది మూమెంట్‌లో హుందాగా తీసుకోవాలని చెప్పి నేను మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

ఛైర్మన్:- థాంక్యూ.

శ్రీకె సుబ్బారెడ్డి - పాయింటాఫ్ ఆర్డర్ సర్. వన్ మినిట్ ఎలా చేయండి

ఛైర్మన్:- ఫైనాన్స్ మినిస్టరుగారి మెయిడెన్ స్పీచ్· సభ్యులకు విన్నపం ఏమంటే మీకేదయినా క్లారిఫికేషన్ ఉంటే తరువాత వారిని అడిగి తెలుసుకోండి కానీ మధ్యలో వారిని ఇంటరప్ట్ చేయవద్దు· యూడ్ ఏ ఫైనాన్స్ మినిస్టర్ దిసీజ్ ఏ మెయిడెన్ స్పీచ్ కాబట్టి మీరు కూడా కో ఆపరేట్ చేసి మధ్యలో ఇంటరప్ట్ చేయవద్దని కోరుతున్నాను·

శ్రీ కె· సుబ్బారెడ్డి:- అధ్యక్షా, తమరు పర్మిట్‌చేస్తే మాట్లాడతాను· లేకపోతే లేదు· ఇప్పుడు జరిగిన గందరగోళంలో, the entire House has been misled with regard to the Rule position. Let me explain....

Chairman:- The matter has been subsided. Please co-operate with me. Now, Sri S. Santhosh Reddy, the Finance Minister, to reply.

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, 1991-92 సంవత్సరానికిగాను నేను ప్రవేశ పెట్టిన బడ్జెటుపై ఆరురోజులుగా సుమారు 16 మంది గౌరవసభ్యులు అటు ప్రతిపక్ష సభ్యులూ, ఇటు పాలకపక్ష సభ్యులూ కలసి సుదీర్ఘమయిన చర్చ కొనసాగించారు· ఈ చర్చలో పాల్గొన్నటువంటి - మొదట బడ్జెటు ఇనిషియేట్ చేస్తూ చంద్రబాబునాయుడుగారితో బాటు శ్రీ పి· నాగేశ్వరరావుగారు, శ్రీ బి· వెంకటేశ్వరరావు, శ్రీ ఎం· ఓంకార్, శ్రీ కోనేరు రంగారావు, శ్రీ జి· వెన్నారెడ్డి, శ్రీ సిపాఏ· విద్యాసాగరరావు, శ్రీ సి· నర్సిరెడ్డి, శ్రీ అమానుల్లాఖాన్, శ్రీ వి· జగపతిరావు, శ్రీ రామచంద్రారావు, శ్రీ నూకరాజు, శ్రీ రఘువీరారెడ్డి, శ్రీ సుబ్బారాయుడు, శ్రీ ఎం· నర్సయ్య, శ్రీ టి· సీతారామ్‌గార్లు ఈ చర్చలలో పాల్గొని ఈ చర్చను కొనసాగించినందుకు అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను· అయితే అధ్యక్షా, మొదటిసారిగా నేను ఆర్థికశాఖా మంత్రిగా ఈ శాసనసభలో బడ్జెటు ప్రవేశపెట్టినప్పుడు నేను ఎంతో ఆశించాను· ఈ శాసనసభలో ప్రతిపక్షనాయకులు కానీ, పాలకపక్ష సభ్యులుకానీ చాలా చక్కని సలహాలు ఇచ్చి రాష్ట్రాభివృద్ధికి, ప్రభుత్వానికి తోడ్పడే విధంగా ఇస్తారనుకున్నాను· కానీ నిరాశ ఎదురయింది· నేను ఆశించినట్లు హుందాతనంగా వ్యవహరించలేకపోయారు కొంతమంది సభ్యులు· కానీ కొంతమంది గౌరవసభ్యులు ఎంతో చక్కని సలహాలు ఇస్తూ ఈ శాసన సభా గౌరవాన్ని పెంచేవిధంగా హుందాతనంగా మాట్లాడారు·

దయచేసి గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను· మొన్నకూడా చెప్పాను· వారు మాట్లాడినప్పుడు నేను ఒక్కసారి కూడా లేచి అంతరాయం కలిగించలేదు· ఇప్పుడు నేను మూడ్ రిప్లయి ఇచ్చేవరకూ నాతో సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను·

అధ్యక్షా, తమకు తెలుసు· పాలకపక్షానికి ప్రతిపక్షం మానవుని ధైనందిన జీవితంలో ప్రతిబింబం చూసుకునే విధంగా అద్దం ఏవిధంగా ఉపయోగపడుతుందో, ఆ విధంగా ఉపయోగపడాలి· అదే విధంగా చక్కని సలహాలు ఇవ్వాలి· కానీ దురదృష్టవశాత్తు ఏమంటే - కొన్ని సాలార్‌జంగ్ మ్యూజియం లాంటి మ్యూజియమ్స్ ఉంటాయి· అమానుల్లా ఖాన్‌గారికి తెలుసు· మ్యూజియంలో ఉండే అద్దాలలో పొట్టివారు పొడుగుగానూ, పొడవుగా

ఉండేవారు పొట్టిగానూ, వెడల్పుగా వికృతరూపంతో కనబడుతుంటాయి. వికృతరూపం కనబడుతుంది. నేను వాళ్ల ప్రతిబింబాన్ని మూసి మంచి అద్దంలాగా కనబడతారనుకున్నాను. కానీ భూతద్దంలాగా కనబడ్డారు. కొంతమంది మాట్లాడేప్పుడు వాళ్లస్థాయిని వాళ్లు తగ్గించుకున్నారు.

(చప్పట్లు)

అయినా వాళ్లు మాట్లాడినదానికి మాకు ఏమీ ఇబ్బంది లేదు ఎందుకంటే ప్రజలు చూస్తున్నారు. వాళ్ల స్థాయిఏమిటో, వాళ్లు మాట్లాడే తీరు ఏమిటో, ఏది సత్యదూరమో, ఏది నిజమో అవన్నీ ప్రజలకు కనబడుతున్నది.

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు వేలుపెట్టిచూపుతూ మాట్లాడుటకు ప్రయత్నించారు)

చంద్రబాబునాయుడుగారు ఏదో వేలుపెట్టి చూపుతున్నారు. వారు మాట్లాడేటప్పుడు ఇటు వైపునుండి ఏదయినా అంతరాయం కలిగిస్తే నేను వద్దని చెప్పడం కూడా జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్రతిపక్షాన్ని కించపరిచేవిధంగా మాట్లాడారు.

(అంతరాయం)

ఛైర్మన్:- దయచేసి పోస్టివకేషన్ లేకుండా మాట్లాడండి.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- ఇష్టం వచ్చినట్లు, నోటికి వచ్చినట్లు మాట్లాడి అసభ్య పదజాలం ఉపయోగించి మాట్లాడితే మేము గమ్మున వూరుకుంటే పోస్టివకేషన్ అంటే ఎలా? ఇందులో తమరికి ఏమయినా అన్‌పార్లమెంటరీ అగుపడిందా? పోస్టివకేషన్ అగుపడిందా; ఈ బడ్జెట్‌మీద మాట్లాడుతూ చాలామంది గౌరవసభ్యులు రిచ్‌మ్యాన్ బడ్జెట్ అన్నారు. కొంత మంది సంతోష్‌రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ అసంతోషకరంగా వుందన్నారు. 1991వ సంవత్సరంలో మా ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పుడు ప్రజలు హర్షించారు. ఈ శాసనసభలో కూడా గౌరవసభ్యులు అనేకమంది అభినందించారు. మొన్న మా ముఖ్యమంత్రి గారు "ఓట్ ఆన్ అకౌంట్" బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ఇదే శాసనసభలో ఇక్కడవుండే వాళ్లు ఇది ఎలక్షన్ బడ్జెట్ అన్నారు. అంటే ఈ బడ్జెట్ పోస్టిగ్రెసివ్‌వ్యూస్ కలిగివున్నది. ఆదర్శప్రాయంగా వున్నది. అభ్యుదయ భావాలు కలదని ఒప్పుకుంటూనే ఇది ఎలక్షన్ బడ్జెట్ అన్నారు. ఈనాడు "ఓట్ ఆన్ అకౌంట్" బడ్జెట్‌లో కొంత మార్పులతో ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ రిచ్‌మ్యాన్ బడ్జెట్ అన్నారు. ఎలా రిచ్‌మ్యాన్ బడ్జెట్ అయిందో నాకు అర్థం కావడం లేదు. కొంతమంది బ్యూరోక్రాటిక్ బడ్జెట్ అన్నారు. వాళ్లు వాస్తే మేము పడివాము అన్నారు. ఈ బడ్జెట్‌ను మేము స్వయంగా కూర్చుని ప్రజలయొక్క ఆశలకు, ఆకాంక్షలకు అవ్వంపట్టే విధంగా తయారు చేశామని చెబుతున్నాము. అంతేకాదు. ఈరోజు బ్యూరోక్రాటిక్, అధికార ప్రజాప్రతినిధులు పేరు కానే కాదు. ఈరోజు మేము ఎలక్టెడ్ రిప్రజంటేటివ్స్ అయితే సెలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్ అని మనవి చేస్తున్నాను. ప్రజలయొక్క కష్టాలను తీర్చడానికి కానీ, ప్రజలకు సేవలు అందించడానికి కానీ సమానమైన బాధ్యతలు వున్నాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మా మిత్రులు చంద్రబాబునాయుడుగారు ఇది చెత్త బడ్జెట్ అన్నారు. చెత్త బడ్జెట్ అంటే నాకు ఒకటిగుర్తు వస్తున్నది మహా భారతంలో శ్రీకృష్ణ భగవానుడు ఒక మాట అన్నారు. ధర్మరాజును, దుర్యోధనుడిని

ఇద్దరినీ కూర్చోబెట్టి ధర్మరాజు ఉదయంనుంచీ సాయంత్రంవరకు ఊరిలోకి వెళ్ళి చెడ్డ వాళ్ళందరిని తీసుకొని రమ్మన్నారు. దుర్యోధనుడిని వెళ్ళి మంచి వాళ్ళను వెతుక్కుని రమ్మన్నారు. సాయంత్రము ఇద్దరు తిరిగివచ్చి ధర్మరాజు అన్నారు నాకు ఒక్కడు చెడ్డవాడు అగుపడలేదన్నారు. దుర్యోధనుడేమో నాకు ఒక్కడు మంచివాడు అగుపడలేదన్నారు. ఈరోజు ఈ బడ్జెట్‌ను చెత్త బడ్జెట్ అన్నారు అంటే వారిని ఏమనాలి?

(అంతరాయం)

ఈ బడ్జెట్‌కు ఒక డైరెక్షన్ లేదన్నారు. ఈ బడ్జెట్‌ను మేము ఏ దిశలో పయనింప చేస్తామో సరిగా చెప్పలేదన్నారు. వంద సంవత్సరాల చరిత్ర వున్న మా జాతీయపార్టీకి ఈ రోజు మేము దశ చెప్పాలా అధ్యక్షా, దేశాన్ని ఏ దిశలో పయనింప చేయాలో, ఏ దిశలో నడిపించాలో వారికి వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. వారికి తెలుసు. గంట. గంటకు మా దిశలు మార్చడం మా అభిమతం కాదు. మేము ఈ రోజు మా దిశ చెప్పమంటే హరిజన, గిరిజనోద్ధరణే మా దిశ. ప్రాధాన్యతా రంగాలకు ప్రాధాన్యత కల్పించడమే మా దిశ. 1983వ సంవత్సరంనుంచీ మేము ఎప్పుడూ పెచ్చరిస్తూనే వస్తున్నాము. ప్రాధాన్యత కలిగిన రంగాల్నైన విద్యుచ్ఛక్తి, నీటిపారుదల రంగాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఉపేక్షిస్తున్నారు, అది మంచిది కాదని, రేపు రాబోయే సంవత్సరాలలో దాని ప్రభావం వుంటుందని పెచ్చరించినా కూడా వాళ్ళు ఉపేక్షించడంవల్లనే ఇప్పుడు మేము అనుభవిస్తున్నాము. ఈరోజు రాష్ట్రంలో ఏ పరిస్థితులు ఉన్నాయో మేము వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. కాబట్టి ఈ రోజు మేము అధికారంలోకి వచ్చిన తరువాత రెండుసార్లు విద్యుచ్ఛక్తి, నీటి పారుదల రంగాలకు అధిక ప్రాధాన్యత యివ్వడం జరిగింది. అదేవిధంగా సాంఘిక సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి ఈ రంగానికి పెద్ద మొత్తములో కేటాయింపులు చేసి ప్రగతిపథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. అదేవిధంగా విద్య, ఆరోగ్య రంగాలకు కూడా ఇబ్బందులు కలగని రీతిలో నిధులను కేటాయించడం జరిగింది. అదేవిధంగా ఈ రోజు రెవిన్యూ లోటు ఏర్పడిందని, ఇది ఏ విధంగా పూరిస్తారనే మాట బోడూపూడి వెంకటేశ్వరరావుగారు అన్నారు. రెవిన్యూ లోటు ఇప్పటిది కాదు. 1980వ సంవత్సరంనుంచీ 1983వ సంవత్సరం వరకు రెవిన్యూ సర్‌ప్లస్‌గా వుండేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కానీ 1983వ సంవత్సరంనుంచీ 1990వ సంవత్సరంవరకు డెఫిసిట్ వున్నదంటే దానికి కారణం వారికి తెలుసు. 1980-81 మధ్య 1989-90 నాటికి రెవిన్యూ లోటు 254 కోట్ల రూపాయలు. అదే కాలంలో రెవిన్యూ ఖాతా 306 కోట్ల రూపాయలకు పెరిగింది. 1983వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం అనాలోచితంగా ఉద్యోగస్థుల వయోపరిమితిని తగ్గించి ఒక కలంపోటుతో వేలమంది ఉద్యోగస్థులను రిటైర్ చేసినప్పుడు వాళ్ళు కోర్టుకువెళ్ళి తీర్పు తెచ్చుకున్న తరువాత కోట్ల రూపాయలు భరించే దౌర్భాగ్య పరిస్థితి ఈ ప్రభుత్వానికి కలిగింది. అప్పటి నుంచీ ఈ లోటు ఏర్పడింది. విద్యుచ్ఛక్తి విషయంలో మేము ఏదో తక్కువ చేశామన్నారు. 1990-91వ సంవత్సరంలో మేము బడ్జెట్ ప్రతిపాదన చేసినప్పుడు ఈ రాష్ట్రంలో మా ప్రభుత్వం అప్పుడు 413 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అప్పుడు 120 కోట్ల రూపాయల పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చినదికూడా అందులో జత పరిచాము. కానీ ఈ సంవత్సరం 419 కోట్ల 71 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. అందులో 168 కోట్ల రూపాయలు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చినదానిని పక్కకు పెట్టడం

జరిగింది· చాలామంది మిత్రులు మేము సబ్సిడీలను యివ్వడం లేదని అన్నారు· 1983వ సంవత్సరంలో మేము అధికారాన్ని కోల్పోయే రోజుకు మూడువేల పై చిలుకు మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసి మేము ఆ ప్రభుత్వానికి అందిస్తే 'అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు' ఇష్టం వచ్చినట్లు కనెక్షన్స్ఇచ్చి ఈ రాష్ట్రంలో అందకారం సృష్టించి ఒక్క మెగావాట్టు విద్యుత్కూడా పెంచకుండా ఉత్పత్తిపట్ల శ్రద్ధవహించకుండా ఈ ప్రాధాన్యత కలిగిన రంగాన్ని నిర్లక్ష్యం చేయడంవలన ఈ రోజు ఈ పరిస్థితి ఏర్పడింది· అందుకే మేము ఉత్పత్తులను పెంచడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది· ఎందుకంటే రెనరేషన్ లేకుండా వూరికే పంచుతూపోతే అయ్యేదికాదు· కాబట్టి మేము ఈరోజు ముడ్డనూరు దగ్గరవున్న రాయలసీమ థర్మల్ ప్రాజెక్టుకు పోయిన సంవత్సరం బడ్జెట్లో 60 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఈ సంవత్సరం 80 కోట్ల రూపాయలు బడ్జెట్లో పొందుపరచడం జరిగింది· అంతేగాకుండా విద్యారంగం పట్ల నిర్లక్ష్యం చూపామని కొంతమంది గౌరవ సభ్యులు అభిప్రాయం వెలిబుచ్చారు· కానీ ప్రస్తుత 1990-91వ సంవత్సరానికి సవరించిన అంచనాల మేరకు 1 వెయ్యి 83 కోట్ల 65 లక్షలు, మొత్తంగా విద్యారంగానికి ప్రణాళికేతర పద్దుక్రింద 11 వేల 99 కోట్ల 20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది· ఈ ప్రభుత్వం వీలైనంతమేరకు విద్యాప్రమాణాలు పెంపొందించి విద్యావకాశాలను మరింతమందికి అందుబాటులో వుండేవిధంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను· చంద్రబాబునాయుడుగారు చెప్పారు· దుర్వినియోగం జరిగాయని· ఈరోజు రా· వరకు పుస్తకాలు అమ్ము వేయలేదని, ఈ విషయంలో సాక్షరతా కార్యక్రమాన్ని చిత్తూరుజిల్లా కానీ, నెల్లూరు జిల్లాకానీ ఎంతోమందికి ఈ యొక్క సాక్షరతా కార్యక్రమాన్ని అందించి పేరుతెచ్చుకున్న విషయం మీకు తెలుసు· మిగిలిన జిల్లాల్లోకూడా ఈ కార్యక్రమం జరుగుతూనే ఉంది· అయితే, 2 మాసాలు ఎన్నికలు వచ్చిన సందర్భంగా, కుంటుపడిన మాట వాస్తవమే· ఇప్పుడు ఈ సాక్షరతా కార్యక్రమం మరుమరుగా సాగుతోందని తెలియజేస్తున్నాను·

చాలామంది గౌరవసభ్యులు మాట్లాడినప్పుడు, నేను రెండు రూపాయలకు కిలో బియ్యం, హౌసింగ్ స్కీమ్ గురించి బడ్జెట్ ప్రసంగంలో చెప్పలేదని చెప్పారు· మొదటి పేజీ ప్రసంగంలోనే చెప్పడం జరిగింది· మా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో కొంత పొందుపరచడం జరిగిందని· కొన్ని విజయాలను మాత్రమే ప్రస్తావిస్తామని చెప్పారు· నా బడ్జెట్ ప్రసంగం విన్నారు· నేను ఇచ్చిన వివరాలు పుస్తకంలో చూడలేదు· అందులో స్పష్టంగా చెప్పారు· రెండు రూపాయలకు కిలోబియ్యం గురించి· మాది 1·90 పైసలకు కిలోబియ్యం కాబట్టి అది కొనసాగించుతాము అని· సీతారాంగారు అడిగారు ఆ స్కీమ్ ఉంచుతారా? తీసివేస్తారా అని· తీసివేసే ప్రసక్తి లేదు· మేము కట్టుబడి వుంటాము· కొనసాగిస్తాము అని మనవి చేస్తున్నాను· ఈ విషయంలో ఇలాంటి అభిప్రాయాన్నే రఘువీరారెడ్డిగారు చెప్పారు· అది కేవలం ఆయన వ్యక్తిగత అభిప్రాయం అనీ, మా పార్టీ, ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు· కాబట్టి ఆ ప్రస్తావన అవసరం లేదు· అంతేకాకుండా, ఈ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా, 35 కోట్ల రూపాయలు ఇండ్లస్థలాలకు కేటాయించడం జరిగింది· ఇదివరకు భూమి కొనుగోలుచేసి యిచ్చే పద్ధతి లేకపోతే, అవసరం అయితే పేద ప్రజానీకానికి యిండ్లస్థలాలు యివ్వడానికి భూమి కొనుగోలు చేసి యిస్తామని జి·వో

సదరంపై 35కోట్ల రూపాయలు కేటాయించాము. ఇకపోతే ఇంతకుముందున్న బకాయిలు తీర్చవలసిన బాధ్యత మాపైన వుంది. మేము ఎవరినో నిందిస్తూ, చేతులు కట్టుకొని కూర్చోడానికి మేము రాలేదు. మీరు ఏమిచేసినా, చేయకపోయినా, మాకు వారసత్వంగా మీరు సంక్రమింపజేసిన దానినే ధైర్యంతో. స్థైర్యంతో స్వీకరించి మా ప్రభుత్వం పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. అంతే కాదు. ఈ రోజు చిత్ర బడ్జెట్ అన్నారు. ఈరోజు నూతన ప్రక్రియతో కూడుకొని, పేద, వ్యవసాయ కార్మికుల, స్త్రీ కార్మికుల గురించి ఒక ప్రేమాత్మమయిన, దివ్యవాత్మకమయిన, ఒక అభ్యుదయకాముకమయిన చర్యను తీసుకొని ప్రవేశపెడితే, గర్భిణీ స్త్రీలకు ప్రసూతికి 2 మాసాలముందు, ప్రసూతి తరువాత రెండుమాసాలు మొత్తం 4 మాసాలు ప్రభుత్వం వారికి డబ్బు చెల్లించి, ఉపాధి కల్పించినటువంటి పవిత్రమయిన ఆశయంతో తీసుకున్న కార్యక్రమం ఈ బడ్జెట్‌లో పొందుపరిస్తే అది చిత్ర బడ్జెట్ అవుతుందా అని అడుగుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– ఇది 1985లోనే వచ్చింది. పౌష్టికాహారం గురించి ప్రవేశ పెట్టాము.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– పవిత్రమయిన ఆశయంతో మన ప్రియతమ నాయకుడు శ్రీ పి.వి. నరసింహారావుగారు దీనిని ప్రారంభించారు. అలాంటి చక్కని కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు, పేదవర్గాలకు చెందిన కార్యక్రమాలు, బడుగువర్గాలకు చెందిన కార్యక్రమాలు చెబుతుంటే దీనిని మాని అభినందించలేని వ్యక్తులు అవలంభిస్తున్న దీనిని ఏవిధంగా అర్థం చేసుకోవాలో తెలియడం లేదు. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ గురించి ఏమీ చెప్పలేదంటే న్యాయమా? దాని గురించి 20 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఏ ఒక్క రంగాన్ని కూడా ఉపేక్షించకుండా, ఆర్థికపరిస్థితి ఎంతో సంక్షోభంలో వున్నప్పటికీ, ప్రాధాన్యత కలిగిన రంగాలకు, అభివృద్ధికర రంగాలనూ చూస్తూ, ఇంకోవైపు సంక్షేమ కార్యక్రమాలకు కట్టుబడి వుండి ఇబ్బంది వున్నప్పటికీ సమపాళ్లలో బడ్జెట్ రూపొందించి ఈ కార్యక్రమం చేస్తే మీ నోటినుండి ఒక్క మంచిమాట కూడా చెప్పకపోతే అది న్యాయమా అని అడుగుతున్నాను. ఎందుకంటే తప్పుచేస్తే తప్పనిసరిగా మమ్మల్ని నిందించే హక్కు మీకుంది. మేము అప్రమత్తంగా కుండేవిధంగా హెచ్చరించే హక్కు మీకుంది. కానీ యిష్టం వచ్చిన విధంగా మాట్లాడే హక్కు లేదు. ఈ హౌస్‌లో అనేక సందర్భాలలో చర్చించిన అంశాలను మళ్లీ మళ్లీ ప్రస్తావించే పద్ధతి, వ్యక్తిగతంగా పలుకుబడి సంపాదించుకోడానికి చేసిన ప్రయత్నం. ఇక అనేక సందర్భాలలో శాసనసభలో చర్చించిన అంశం ముఖ్యమంత్రిగారి కొడుక్కు గ్యాస్నెట్ ఇండస్ట్రీ యిచ్చారని. చెప్పాల్సినవి అనేకం ఉన్నాయి. నాకు సంస్కారం అడ్డు వస్తుంది. చాలా సందర్భాలలో సంస్కారం లేకుండా ఇక్కడ యిదివరకు చర్చించిన అంశాలను మరల మరల చర్చించి పత్రికలవాళ్లు రాసుకుంటే పెద్దగా వూగిపోదామని అనుకుంటే కాదు నేను ఏమన్నా చెబుతున్నానా? 7 సార్లు ప్రాకృతిక ఆధారాలు ఉన్నాయి అని లేఖ్ఖ యిచ్చిన అంశాలువుంటే మీకు చీమ కుట్టినట్లుకూడా లేదంటే ఏమనాలి? గడ్డిఅన్నారంలో భూమి కుంభకోణం గురించి, ఆహ్వానహోటల్ గురించి, నాచారం గురించి నేను ప్రస్తావించడం లేదు. అనేక సందర్భాలలో మీరు చర్చించారు కాబట్టి ఆధారం ఉంటే చెప్పండి. నేరం ఉంటే, ఒకవేళ మేము తప్పుచేస్తే శిరస్సు వంచుకుంటామని తెలియజేస్తున్నాను. ప్రభుత్వంలో వున్న మంత్రులుగానీ

ముఖ్యమంత్రిగానీ ప్రతిరోజు కొన్ని వందల, వేల జి.వో.లు యిస్తూ వుంటారు ఎక్కడో జి.వో.లోనూ కుంభకోణం ఉందంటే నమ్మశక్యమైన విషయమేనా అని ప్రశ్నించవలసి వస్తుంది. ఇది ఏ విధంగా ఉందంటే, సీతారాంగారు చెప్పారు. నేను 1983లో ఆయనను ఎరుగుదును అప్పటికీ, యిప్పటికీ చాలా ఎదిగాడు. చాలా లావెక్కాడు. ఆయన మాట్లాడ్డాడు. ఆధారం లేకుండా ఆరోపించడం బాగాలేదు. బుద్ధవిగ్రహాన్ని మేము ముంచామనే చెప్పడం ఎంత వాస్తవం. బుద్ధవిగ్రహాన్ని మేము ముంచడం వాస్తవం అంటే, అవసరమైతే మేము ఎత్తుకు ఒప్పుకోడానికి సిద్ధంగా వున్నామని, నిరాధారమయిన ఆరోపణలువేస్తే, వాటికి మంచిది కాదు. మాకు మంచిది కాదు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. యిక్కడ గ్యాలరీలలోకూర్చున్నవారు రోజూ వింటున్నారు. మన కార్యకలాపాలు చూస్తున్నారు. రచ్చబండ దగ్గర జరిగే పంచాయతీ తీర్పులు సవ్యంగా చేసుకుంటున్నారు. శాసనసభలో బాగా చదువుకొని మన ఎదురుగా ఎందుకూ పనికిరాని చద్దమూటలాగా, ఇనుస్వాంగా, ప్రవర్తిస్తున్నారు అని అనుకుంటున్నారు. చక్కగా, సౌమ్యంగా, సంప్రదాయంగా మనం కబుర్లు చెప్పుకుంటూ పరిచయం చేసుకుంటే ఎవరైనా మనలను హర్షిస్తారు. వేడు మేము ఎన్నాము రేపు వస్తే వుంటారు. కాని మనయొక్క ఔన్నత్యాన్ని, విలువలను కాపాడుకోవలసి అవసరం అందరిదీ వుంది. అటువంటి విలువలు ఎప్పటికీ ఉంటాయి మన విలువలకు తెగోకటి ఇంకా ఆయన తిట్టాడు. నేను తిడతాను. ఈయన తిట్టాడు, అయన తిరగాడు అని అంటే శోభకి అంతు లేదు. కాబట్టి దయచేసి మీరు కనస్ట్రక్టివ్‌గా చూడండి కనస్ట్రక్టివ్ సలహాయివ్వండి. ఒకవేళ ప్రభుత్వం ఏమైనా చేస్తే ప్రభుత్వంలో మేము వుంటాము 3 సంవత్సరాల తరువాత ఎలక్షన్లు వస్తాయి ఇక్కడ చూస్తాడితే ఎవరూ సున్నా చేయగలడు ఎవరి మీద అంటే వారిమీద ఆరోపణ చేయవచ్చు అని వారు చూస్తున్నారు ఎక్కడలు భయపడి వున్నారు. దయచేసి ఈవిధంగా మాట్లాడవద్దని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకా పేరు విషయాల్లోనికి పోయి చర్వితచరణం చేయడం కాదు గాని ఒకమాట చెప్పాలి. ఎరికే వందల్‌బాబు నాయుడుగారి పేరు తీసుకుంటే ఆయనకూడ నొచ్చుకుంటాడు. దానే తీసుకోకుండా ఎట్లా వుండాలి? ఒక గంట కాదు. రెండు గంటలు కాదు. యీ రెండు రోజుల్లో వారే మూడు గంటలు మాట్లాడారు. వారికి హక్కు ఉంది ఇన్‌సిన్సియర్ చేశారు గాబట్టి మాట్లాడారు కాని ఏమైనా మంచి మాటలుచెప్పారా? తమరు విన్నారు. పొతే మేము ఒకటి అనుకున్నాము, బలహీనవర్గాలలో స్త్రీలు మరింత బలహీన వర్గాలకు చెందినవారు, అది తమకుతెలుసు. స్త్రీలు కోఆపరేట్ మూవ్‌మెంటులోకి రానడానికి వీలుంటుదనే వుద్దేశముతో యిద్దరు సభ్యులకు అవకాశం కల్పిస్తే బాగుంటుందనే అభిప్రాయంతో గ్రామాలలో వుండే సహకార సంఘాలలో యిద్దరు సభ్యులకు నామినేషన్ ద్వారా అవకాశం కల్పిస్తామనుకుంటే వారు దానికి కూడా అభ్యంతరం పెట్టారు. వారిని ఒకసారి ఎత్తి గమనించి చేసుకోమనండి. ఈ రాష్ట్రములో కర్నూకపరిషత్తుకు వారు మూడునార్లు నామినేట్ అయి బడ్డారు. రెండుసార్లు అధికారులు, వారు కోర్టుల మట్టూ తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది. వారు నామినేట్ కావచ్చా? ఇద్దరు స్త్రీలు నామినేట్ కారాదట. ఎదెక్కడి న్యాయం? కాబట్టి ఆ విధంగా గాకుండా కొంత బాగా ఆలోచించి చక్కగా మాట్లాడితే బాగుంటుందనే అభిప్రాయం తెలుపుతున్నాను

(ఇంకరప్పన్ను)

పోతే పువ్వాడ నాగేశ్వరరావుగారు చాలా బాగా మాట్లాడారు· వారిని అభినందిస్తున్నాను· కాని ఒక మాట దొర్లింది - పాపం ఆయన మంచివారు· కాని ఏమ్మెందో ఏమో - ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ, ప్రక్కన చంద్రబాబునాయుడు ఉన్నారు గదా, వారి గాలి సోకినట్టుంది - ఆయన ఏమన్నారంటే ఆరుగురు వైస్ ఛాన్సలర్ పోస్టులు ఖాళీగా వున్నవి· వాటిని భర్తీ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారు బేరం కుదరలేదా అన్నారు - ఆ మాట ఒకటి తప్ప అన్ని విషయాలు చాలా బాగుందాగా మాట్లాడారు· ఆయన ఆలోచన విషయాలు అన్నికూడ మేము పరిగణనలోకి తీసుకొని పరిశీలించి తప్పనిసరిగా న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము· ఇకపోతే బోడేపూడి వెంకటేశ్వరరావుగారు కూడ చాలా బాగుందాగా మాట్లాడారు· వారిని కూడ అభినందిస్తున్నాను· ఓంకార్‌గారు కూడ చాలా బాగుందాగా మాట్లాడుతూ చక్కటి సూచనలు చేశారు· వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను· బడ్జెటు లోటును ఏవిధంగా పూరించుకుంటారనే విషయములో వారు రెండు మూడు సలహాలు యిచ్చారు· అవి ఏ మేరకు చట్టరీత్యా మనము చేసుకోగలుగుతామనే విషయం పరిశీలించాలి· స్కెంకోను వచ్చినప్పుడు స్కెంకోను సరిచార్జి విధించాలనే మాట చెప్పారు· అదేవిధంగా ప్లాట్స్ అమ్మితే, కొంటే దానిలో కూడ 10 పర్సంటు ఏదైనా వేస్తే బాగుంటుందని చెప్పారు· ఈ విధంగా చక్కటి సలహాలు యిచ్చారు· తొందరలోనే, యీ శాసనసభ సమావేశాలు ముగిసే లోపల అధికారులతో సంబంధిత మంత్రులతో ఓంకార్ గారిని కూడ ఆహ్వానించి చర్చించి ఏమైనా చేయగలిగితే చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను· అదేవిధంగా మాట్లాడిన సభ్యులందరు చాలా విషయాలు చెప్పారు· మా పార్టీ సభ్యులు పెద్దలు కోనేరు రంగారావుగారు, చిన్నారెడ్డిగారు మాట్లాడారు· చిన్నారెడ్డిగారు అగ్రికల్చర్ యం·ఎస్·సి·లో గోల్డ్ మెడలిస్టు· వారు వ్యవసాయ రంగానికి సంబంధించి చక్కని సలహాలు యిచ్చారు· రామచంద్రరావుగారు కూడ సలహాలు ఇచ్చారు· రఘువీర్ రెడ్డిగారు నేను చెప్పవలసిన జవాబు అంతా ఆయనే చెప్పాడు·

శ్రీ సంతోష్ రెడ్డి :- జనాబ్ అమానుల్లాఖాన్ సాహెబ్ 1978 నుండి నాకు ఒక మంచి దోస్త్ - ఎమ్మెల్యే అయిన తరువాత ఇద్దరం కలిసి ఒకే పార్టీలో పనిచేశాము - ఆయన ఇప్పుడు ఇండిపెండెంట్ గా ఉన్నారు - ఆయన ఇండిపెండెంట్ గా ఉన్నా ఆయన ఆలోచనలు ఎప్పుడూ ప్రజాస్వామ్యయుతంగా ఉంటాయి - ఆయన ఎప్పుడూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రయత్నం చేస్తారు - ఆయన ఎప్పుడూ ఎమర్జెన్సీని వ్యతిరేకించారు - ఆయన ఎప్పుడూ ఫాసిస్టు శక్తులను వ్యతిరేకించారు - ఆయన ఎప్పుడూ మతతత్వ శక్తులను వ్యతిరేకించారు

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– పోతే జగపతిరావుగారితో నాకు 20 సంవత్సరాలుగా చాలా వగ్గరి పరిచయం ఉంది· వారు కనస్ట్రక్టివ్ స్పీచ్ చేయడం, నిజంగా మా అందరికి విస్మయం కలిగించడమే గాక ఒక కనువిప్పుకూడా కలిగింది· రాష్ట్రములో వున్న అసమానతలను తొలగించడానికి ఎక్కడెక్కడైతే వెనుకబడిన ప్రాంతాలు వున్నాయో, ఆ లెవల్స్‌ను దృష్టిలోపెట్టుకొని బడ్జెటులో కేటాయింపులుచేయాలని, అదే విధంగా వ్యవసాయ రంగములో విద్యారంగములో మనకు వుండే యిబ్బందులను గురించి చాలా చక్కగా చెప్పారు· తప్పనిసరిగా జగపతిరావుగారితో ఒక సమావేశము ఏర్పాటు చేయిస్తాను ఈ వెనుకబడిన ప్రాంతాలలో వుండే సమస్యలన్నింటిని కూడ కూలంకషంగా చర్చించి ఆ సమస్య పరిష్కారము కొరకు మేము పాటుపడతామని మనవి చేస్తూ జగపతిరావుగారికి మిగతా సభ్యులందరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను· నర్సిరెడ్డిగారు పెద్దలు· ఎప్పుడు వివాదములోకి వెళ్లరు దురదృష్టం ఏమంటే, మావారికి ఆకలి అయిందో ఏమో – కొంత గొడవ చేశారు· అయినా వారు చాలా చక్కటి సలహాలు యిచ్చారు· కొంత కోపంగా మాట్లాడినా తరువాత దయార్ద్ర హృదయముతో చూశారు· వారికి కూడ ధన్యవాదాలు అర్పిస్తున్నాను· ఇప్పటికే కాలాతీతం అయిపోయింది· ఇంకా వేరే విషయాల్లోకి పోవలసిన అవసరం లేదు· 18 రోజులు మనం యిండివిడ్యువల్ డిమాండ్సుమీద చర్చిస్తాము· వాటిమీద వివరంగా మాట్లాడడానికి వీలుంటుంది· అందుకని మీ సమయం ఎక్కువ తీసుకోకుండా మీ అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్ష, ఆర్థికశాఖ మంత్రిగారికి అనుభవం లేకపోయినప్పటికీ సమర్థులు· ప్రతిపక్షాలవారు చేసిన సూచనలకు సమాధానము చెబుతారనుకుంటే, చక్కటి మాటలతో దాటవేయాలని చూశారు· కాని మాటలతో దాటవేసినా ప్రజలు క్షమించరు·

ఛైర్మన్:– విద్యాధరరావుగారు, క్వశ్చన్ అడగండి· నెంబర్ ఆఫ్ మెంబర్స్ వున్నారు· కమ్ టు ది పాయింట్

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్ష, మేము మంచి కార్యక్రమం చేయబోతూ ఉంటే 9·10 వానికి అడ్డం తగిలారని మంత్రివర్యులు చెప్పారు దాని వర్థింగు గురు ఉంచుకోవాలి· రా· స్త్రీలకు మొట్టమొదటిసారిగా భారతదేశంలో స్థానిక సంస్థలకు రిజర్వేషను తలపెట్టింది ప్రారంభించింది కేవలం తెలుగుదేశం పార్టీ· మీకు [illegible] అంటే జిల్లాలో ఇద్దరిద్దరు డైరెక్టర్సును నామినేట్ చేసుకునే బదులు, [illegible] సంఘాలకు ఇద్దరు స్త్రీలను నామినేట్ చేసుకునే బదులు స్త్రీలకు కొన్ని సీట్లు కేటాయించండి· అదేవిధంగా జిల్లాస్థాయిలో కూడా మహిళలకు కేటాయించండి అప్పుడు మేము ఏదో మహిళలకు చేసామని చెప్పండి· స్త్రీలు కూడా సమాన హక్కు గలవారు వారు ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నుకోబడే శక్తి ఉన్నటువంటి వారు· అందువల్ల వారిని కించ పరచవద్దు· దయచేసి వారు కూడా ఎన్నికలలో పోటీ చేయడానికి ప్రత్యేకంగా వారిని స్థానం కలుగ జేయండి నేను మంత్రివర్యులను నాలుగు ప్రశ్నలు అడగదలచుకున్నాను 1 మాది 100 సంవత్సరాల చరిత్రగల పార్టీ అని అన్నారు· అయ్యా, నిజంగా 100 సంవత్సరాల చరిత్రగల పార్టీ అయితే అసలు మీ పార్టీ నాయకునిపట్ల మీకు విశ్వాసం ఉందా అనే అనుమానం నాకు కలుగుతున్నది· లేట్ శ్రీ రాజీవ్‌గాంధీగారు స్పష్టంగా చెప్పారు స్థానిక

సంస్థలను బలపరచాలి· స్టాట్యుటరీ పవర్సు కలుగజేయాలి పంచాయతీలతోసహా అని చెప్పారు· అటువంటి స్థానికసంస్థలను పూర్తిగా మీరు నీరుగార్చి వేసి ఈనాడు····

ఛైర్మన్.- విద్యాధరరావుగారూ - మీరు డీవియేట్ అవుతున్నారు· This is time for clarifications. Put straight questions please. మీరు స్పీయిట్ అవే క్వశ్చన్ వేయండి·

Sri K. Vidyadhara Rao:- Sir, I am a legislator....

Chairman:- I am sorry I am not going to allow anybody.

Sri K. Vidyadhara Rao:- You are not a teacher. I am not a student. I am a Legislator.

Chairman:- I am sorry - it is not a question of teaching to the people.

Sri K. Vidyadhara Rao:- Sir, then, why don't you adjourn the House and go away please?

ఛైర్మన్:- మీరు ఒక్కరే కాదు· ఇంకా చాలామంది సభ్యులు ఉన్నారు· అందుచేత మీరు స్పీయిట్అవే క్వశ్చన్ వేయండి· ప్లీజ్ క్యారీ ఆన్·

శ్రీ కె· విద్యాధరరావు:- ఈనాడు స్థానిక సంస్థలను నీరు కార్చి స్థానిక సంస్థలకు ఎన్నుకోబడిన వారి అధికారాలను అతిక్రమిస్తూ ఈ ప్రభుత్వం చట్టంలో ఏ మార్పు తేసుకొనివచ్చారో దానిని విరమించుకుంటారా? మీరు చట్టంలో ఏ మార్పులు తేసుకొని వచ్చారో వాటిని మీ నాయకుడు తలపెట్టిన విధంగా స్టాట్యుటరీ పవర్సు ఇచ్చి బలపరుస్తారా లేదా అని అడుగుతున్నాను· 2· రెవిన్యూ అధిగమించడానికి మీరు సూచనలు చేయలేదని మంత్రివర్యులు అన్నారు· లోటు బడ్జెటు - This is not discriminatory or defamatory... 247 కోట్లలోటును పొందుపరుస్తూ మేరు బడ్జెటు ప్రవేశపెట్టారు· మీరు తేసుకున్న కొన్ని చర్యలవల్ల రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతున్నది· కమర్షియల్ టాక్సు డిపార్టమెంటువారు 2-5-1991వ తేదీన 376 నెంబరుగల జి·ఓ·ను రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టులో ఇస్తూ ఇస్యూ చేశారు· కన్జెయినర్సు మీద, బాటిల్సు మీద 1983 నుంచి ఏద్దేతే టాక్సు పే చేస్తారో అది రివైజ్ చేయాలని మీరు ఒక జి·ఓ· ఇస్యూ చేసారు· ఈనాడు ఏద్దేతే Tax which is paid, - passed on to the consumers cannot be refunded. అని ఈనాడు పార్లమెంటులో కూడా మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బిల్లు ప్రవేశపెట్టింది· ఆ నిర్ణయాన్ని అనుసరించి Are you prepared to withdraw that G.O.? it will still enable the State Government to be benefitted to an extent of ₹s.150 crores which will reduce your deficit Budget. 3· అయ్యా, మీరు కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్సును 40 శాతం పెంచారు· రాష్ట్రవ్యాప్తంగా పిల్లలందరు ఆందోళన చెందారు· పిల్లలపట్ల కూడా మీకు దయలేదా?

ఛైర్మన్:- మీకు నేను ఎన్నిసార్లు చెప్పాలి· మీరు డైరక్టుగా క్వశ్చన్ వేయండి· You put the straight question, directly. This is time for clarification.

Sri K. Vidyadhara Rao:- Sir, I am a Legislator.

Chairman:- I am sorry I am not going to allow anybody.

Sri K. Vidyadhara Rao:- Sir, you are not a teacher-I am I am not a student. I am a Legislator.

Chairman:- I am sorry it is not a question of teaching to the students.

(Interruptions)

మంత్రిగారు - మీరు సమాధానం చెప్పండి

(ఇంటర్‌ప్షన్స్)

Sri K. Vidyadhara Rao:- Sir, why don't you then adjourn the House and go away? Are you finding it so irksome? Why cannot I ask the question? The Government has to reply and clarify. I have a right in it. You cannot tell me like that. You cannot dictate the terms like that.

ఛైర్మన్:- మీకు ఎన్నిసార్లు చెప్పాలి?

శ్రీ కె విద్యాధరరావు:- నేను ప్రశ్న అర్థం అయ్యేటట్లు చెప్పాలి· It is not a school. What is that? If you want to shield the Government, you cannot. They are here sitting and hearing but you are raising an objectiion not to put the questions. What is this? I feel sorry but I don't think I have to feel sorry for the way in which you are conducting the House. You are not even allowing us to put the questions. We are not school children here. What is this I say? We are not here to learn two plus two is four. Without giving the details how can they answer? I have not come here to ask "What is your name". When I said there is loss of Revenue I have to tell him as to how he has committed a crime.

Chairman:- Number of people are there.

Sri K. Vidyadhara Rao:- I know it. అధ్యక్ష, మీ వెఖరికి నేను నిరసన తెలుపుతూ కూర్చుంటాను·

ఛైర్మన్:- మినిస్టరుగారూ – ఇండివిడ్యువల్‌గా సమాధానం చెబుతారా? లేకపోతే సభ్యులందరూ అడిగిన తరువాత చెబుతారా?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:- సభ్యులందరూ మాట్లాడిన తరువాత నేను సమాధానం చెబుతాను· వారు చెప్పే పాయింట్సు నేను నోటు చేసుకొంటున్నాను·

శ్రీ పి· అశోకగజపతిరాజు:- అలాగ్గైతే జవాబులు సరిగా రావు·

Chairman:- It is the prerogative of the Minister.

Sri K. Vidyadhara Rao:- It is the prerogative of the Chair and not of the Minister.

శ్రీ డి· చినమల్లయ్య(ఇందుర్తి):- అధ్యక్ష, నేను బడ్జెటుమీద మాట్లాడలేదు· నైను 4 ప్రశ్నలు అడుగుతాను·

ఛైర్మన్:- మనం ఇదివరకు గతంలో క్వియేట్ చేసుకున్న ప్రిసిడెంట్సు అవి· గతంలో అవలంభించిన ప్రిసిడెంట్సు ఈవేళ మనం చేస్తున్నాము· ఇది కొత్తగా చేస్తున్నది ఏమీ కాదు·

(Interruptions by T.D.P. Members)

(All the Members were shouting and nothing was heard excepting the words. " you are unfit")

Sri P. Ashok Gajapathi Raju:- You are unfit...

Sri K. Vidyadhara Rao:- Yes - sir, we stand by it...

(Interruptions)

శ్రీ డి· చినమల్లయ్య:- అధ్యక్ష, ప్రతిపక్షాల విమర్శలకు ఆర్థికశాఖామాత్యులు చాలా సవివరంగా అన్నరు ఇచ్చారు· నేను 1, 2 ప్రతిపాదనలు చేయదలచుకున్నాను· వాటిని మనసారా ఆలోచించి అమలు చేయడానికి పూనుకోవాలి· ఈ బడ్జెటు అన్నివిధాలా ప్రశేపెట్టిన డిమాండు చూసినా, వివరాలు చూసినా పడిపోయిన రూపాయి విలువను, పెరిగిన ధరలను రెండింటిని సమన్వయం చేస్తే ఈనాడు పెట్టిన బడ్జెటు ఇంకా 40 శాతం అదనంగా పెట్టాలి· గత సంవత్సరం బడ్జెటుతో పోల్చుకునే అవకాశాలు ఉన్నాయి కనుక ప్రతి పదుంపై 40 శాతం అదనంగా కలుపుకునే అవకాశం కలుగజేస్తారా? 2· భూసంస్కరణల విషయంలో సుప్రీంకోర్టు సూచనలమేరకు అమలుచేయడానికి ఈ బడ్జెటులో ఏమీ పొందుపరచలేదు— అటువంటి సంస్కరణలు తేసుకొనివచ్చి భూసంస్కరణలు అమలు చేస్తే దేశం అభివృద్ధి అయ్యే అవకాశాలు ఎక్కువ ఉంటాయి· కనుక దానిని సీరియస్‌గా తేసుకొని అమలు చేయడానికి, దీనిలో పొందు పరచడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా?

3· పక్కా గృహాల నిర్మాణానికి ఈనాడు పెరిగిన ధరలప్రకారంగా పడిపోయిన రూపాయి విలువ ప్రకారంగా డబ్బులడం లేదు· ఇప్పుడు డబ్బు ఉన్నవాడు తప్ప పేదవాడు కట్టుకునే అవకాశం లేదు కనుక 8 వేల రూపాయల నుంచి 15 వేల రూపాయలకు పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? 4· ఈ బడ్జెటును ప్రవేశపెట్టిన తీరుపైన నా అభిప్రాయాన్ని చెబుతాను· ఇది నా సూచన· ఇది క్రమశిక్షణకు అనుకూలంగా లేదు·

ఛైర్మన్:– అభిప్రాయం వద్దు· క్లారిఫికేషను మాత్రమే అడగాలి·

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, ఇదీ క్లారిఫికేషనే· అధ్యక్షా, బడ్జెటు మార్చిలో ప్రవేశపెట్టాలి· మార్చిలో బడ్జెటు ప్రవేశపెడితే మే నెలాఖరుకు డిపార్టమెంట్సుకు వెళ్ళాలి· అది కన్సాలిడేట్ బడ్జెటు అంటారు· మే నాటివరకు చేరిన దానిని ఆగస్టువరకు అమలు చేయడంలో ఏమైనా ఒడిదుడుకులు, సవరణలువస్తే వానినీ సప్లిమెంటరీ బడ్జెటుగా సెప్టెంబరులో తీసుకోవాలి· సెప్టెంబరు బడ్జెటును డిశంబరువరకు మళ్ళీ ఏమైనా సవరిస్తే అప్పుడు రీకన్సీలియేషను చేయవలసినటువంటి అవసరం ఉంటుంది· అక్కౌంటెంటు జనరల్ అక్కౌంట్సుతోసహా మళ్ళీ మనం లాస్టులో డిశంబరు, జనవరిలలో ఆలోచించాలి· అది మార్చి లోపల ఖర్చుఅయ్యే అవకాశం ఉంటుంది· దీనికి అనుకూలంగా ఈ బడ్జెటును ప్రవేశపెట్టడం జరగడం లేదు· బడ్జెట్ ఖర్చులు పెరిగి — అవి అమలు జరిగేనాటికి జిల్లాలలో – అలసత్వము, ఆలస్యము, క్రమశిక్షణ పాటించకపోవడం లాంటి దుర్గతి పడుతున్నది· ఎట్లా అమలు చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నది? 9·20 రా·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– విద్యాధరరావుగారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతాను· సహకార సంఘాలలో సభ్యులను చేర్చుకున్న తరువాత సంఘాలకు అధ్యక్షుల విషయంలో రిజర్వేషను విషయంలో వారు ఒక సూచన చేశారు· అది మంచి సూచనే పరిశీలిస్తాము· స్థానికసంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలు గురించి అడిగారు· ప్రజాస్వామ్యానికి మా ప్రభుత్వము కట్టుబడి ఉంది· ఎవరి హక్కులూ హరించే ప్రసక్తి లేదు· సరిగానే చేస్తాము·

శ్రీ కె· విద్యాధరరావు:– ఎవరి హక్కులు, ప్రజాస్వామ్య విలువలు హరించము అని అంటున్నారు· జిల్లాపరిషత్తు డి·డి·ఒ·లకు మండల డి·ఓ·లకు బిలిగ్రాంలు పంపారు· అందులో We have given administrative sanction to the District Development Officers and M.D.O.s to effect transfers. అని చెప్పారు· Are you prepared to restore the powers which have been withdrawn from the Chairman, Zilla Parishad?

శ్రీ యస్· సంతోష్‌రెడ్డి:– ప్రతి జిల్లా పరిషత్తులోను, మండల ప్రజాపరిషత్తులోను, గ్రామ పంచాయతీలలోను అధికారం దుర్వినియోగం చేస్తే యిష్టము వచ్చినట్లుగా వ్యవహరిస్తే వారిమీద చర్యలు తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది· యిష్టము వచ్చినట్లు చేసిన ట్రాన్సఫర్సు యిటువంటివి పరిశీలిస్తాము· టెక్స్‌బుక్స్ గురించి అడిగారు· వారికి తెలియదా? టెక్స్‌బుక్స్ ధర ప్రతి సంవత్సరము పెరిగినట్లుగానే ఈ సంవత్సరము వాటి ధరలు పెరిగినవి· దేశిన చిలమల్లయ్యగారు రూపాయి విలువ 40 శాతము పడిపోయిందని

చెప్పారు· వారు డాలర్లుతో పోల్చారు· కాని రూపాయి విలువ 13 పర్సంటు మాత్రమే తగ్గింది· చినమల్లయ్య పేదలకు కట్టే పక్కా ఇళ్ల నిర్మాణ విషయంలో వారికియిచ్చే డబ్బు సరిపోవడం లేదు· 8000 రూపాయలే కాదు· ఇంకాఎక్కువ కావాలని కోరారు· ఇందు గురించి 63 కోట్ల రూపాయలు పొందుపరిచాము· తొందరగా ఆర్డర్సు పంపుతున్నారు·

శ్రీ డి· చినమల్లయ్య:- ఒక్కొక్క కుటుంబానికి 8000 రూపాయలే యిస్తున్నారు పక్కా యిళ్ల నిర్మాణము కోసము· పెరిగిన ధరల దృష్ట్యా ఆ నొమ్ము సరిపోదు· పెరిగిన ధరల దృష్ట్యా ఆ నొమ్ముతో పేదవారు ఇల్లు కట్టుకునే పరిస్థితిలో లేరు·

శ్రీ. యస్· సంతోష్‌రెడ్డి:- పేదవాడికి కొంతవరకు సహాయము చేసే ఆలోచన చేస్తున్నాము· పేదవాడికి 8000 రూపాయలకంటె యింకా ఎక్కువ పెంచే ప్రసక్తి లేదు· నిర్మాణంలో ఉన్న యిండ్లను తొందరగా పూర్తిచేసి పూర్తిగా వారికి అందచేయాలని ఆర్డర్సు యిచ్చినాము భూసంస్కరణల విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని మనవి చేస్తున్నాను

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- గౌరవ సభ్యులు ప్రశ్నల రూపములో చాలామంది సభ్యులు అడుగుతున్నారు· కానీ నేను దీనిమీద మాట్లాడిన సందర్భంములో తిరిగి ఆ విషయాలన్నింటిని ఇక్కడ ప్రస్తావన చేయదలచుకోలేదు· ఆర్థికమంత్రిగారిని నేను ఒక్కటే అడుగుతున్నాను· రాష్ట్రములో చాలా పరిశ్రమలు మూత పడినవి· ఎ·పి· కార్బైడ్సు, రాయలసీమ పేపరుమిల్సు, డి·బి·ఆర్· మిల్సు ఈ విధముగా చాలా మిల్లులు మూత పడినవి· ఇవి మూతపడిన కారణంగా వేలాది కార్మికులు ఉపాధి కోల్పోయారు·

(ఇంటరప్షన్స్)

యిదేనా పద్ధతి· పద్ధతి కాదండి యిది· యువకులు నేర్చుకోవాలి·.·· మూత పడిన మిల్లులు తెరిపించే ప్రయత్నం చేస్తారా? స్వాలంబనము నుంచి ఆలంబనము వైపుకు వెళ్తుంది· స్వంత రీసోర్సెస్ యింకా ఎక్కువ చేసుకునే విషయంలో ఏవిధముగా చేయాలనే విషయంలో నేను కొన్ని సూచనలు చేశాను· దాని విషయంలో మీరు ఏమైనా ఆలోచన చేశారా? ఈ బడ్జెటు లోటును మీరు ఏరకంగా పూడ్చబోతున్నారు· భూసంస్కరణల చట్టము అమలు పరచాలంటే ఆర్థికపరిస్థితి తీర్చిదిద్దే విషయం గురించి ఆలోచించాలి కదా

శ్రీ యస్· సంతోష్‌రెడ్డి:- ఈ లోటును తగ్గించడానికి అనుత్పాదక ఖర్చులను బాగా తగ్గించడం ద్వారానూ, గట్టి ప్రయత్నాలద్వారా గరిష్ఠస్థాయిలో పన్నుల వసూళ్లు జరపడం ద్వారానూ ఈ లోటును పూడ్చడానికి గట్టి కృషి చేయగలమని మనవి చేస్తున్నాను· మూతపడిన ఇండస్ట్రీస్ విషయంలో ఐ·ఎ·ఎస్· అధికారు, సెక్రటరీ శ్రీ హరినారాయణను వీటి విషయం పరిశీలించమని ఏర్పాటు చేయడం జరిగింది· పునరుద్ధరించడానికి వీలుగా ఉంటే వాటి విషయంలో ఆలోచన చేయమని సభ్యులు వెంకటేశ్వరరావుగారు కూడా చాలా ఇంటరెస్ట్ చూపించుతున్నారు కాబట్టి ఈ మూతపడిన మిల్లుల విషయంలో – వారు కోరినట్లయితే వారు ఇంటరెస్ట్ చూపించినట్లయితే వారితో మీటింగు ఒకటి ఏర్పాటు చేసి వారి సలహాలుకూడా తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మంత్రిగారు అవిధముగా సమాధానాలు చెబుతున్నారు అని అనము· తప్పించుకోవడానికి ఆ పదము ఉపయోగించారు· రాష్ట్రములో పరిపాలన వ్యవహారాలను చక్కదిద్దడానికి ఎడ్మినిస్ట్రేటివ్ రిపార్ట్స్ తెస్తున్నారా? రాష్ట్రములో సన్నకారు, చిన్నకారు రైతుల ప్రయోజనాలను పరిరక్షించే ఉద్దేశ్యముతో మీరు యిది వరకటిలాగ తక్కువ ధరలకు ఎరువులు ఈ ప్రభుత్వము సరఫరా చేస్తుందా? లేదా? పట్టేదార్ పాస్ పుస్తకాలు ఇస్తారా లేదా? ఇస్తే ఎపుడు ఇస్తారు? 376 జి·ఓ· ప్రకారం ఏ మేరకు నష్టము వచ్చింది? కమర్షియల్ టాక్సెస్‌లో బాపిరాజుగారు ఒక నయాపైసా ఏమి చేసేది వుండదు· చివరకు వారి మీసాలకు నూనెకూడా దొరకదు· 9·30 రా·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– ఎరువుల విషయంలో మొన్ననే ఇక్కడ సుదీర్ఘమైన చర్చ జరిగింది· సంబంధిత మంత్రిగారు జవాబిచ్చారు· నేనిప్పుడు చెప్పవలసింది ఏమీ లేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– జవాబు ఇవ్వలేదు· మంత్రిగారు మాకు సమాధాన మిచ్చేవిధంగా చూడాలని తమరిని కోరుతున్నాను· మంత్రిగారు చక్కటి సమాధానమిస్తే, ఈనాడు రైతాంగము ప్రభుత్వానికి బాసటగా నిలుస్తుంది· ప్రభుత్వానికే బాగుంటుంది· రైతులకు మామూలు ధరలకే ఎరువులను ఇవ్వించే శక్తి ఈ ప్రభుత్వానికి వుందాయని అడుగుతున్నాను· జి·ఓ· 376 ప్రకారం ఏ మేరకు నష్టము వచ్చిందని మరీ అడుగుతున్నాను?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– నాకు, ఎక్కువగా మాట్లాడి తక్కువ పనిచేయడం ఇష్టము లేదు· తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేయడం నా ఉద్దేశము· తప్పనిసరిగా మీరు చెప్పినదాన్ని దృష్టిలోపుంచుకొని ఆ విషయాన్ని విచారించి కావాలంటే లెటరు వ్రాస్తాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– రైతులకు పాస్ పుస్తకాలు ఎప్పుడు ఇస్తారు? దీనికి జవాబు చెప్పమనండి?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– పాస్‌పుస్తకాలు తప్పనిసరిగా తొందరలోనే ఇస్తాము·

శ్రీ సి· నర్సిరెడ్డి:– నేను సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను· మహబూబ్‌నగరు జిల్లాలో భీమాప్రాజెక్టు మొత్తం సర్వేజరిగి దాన్ని తీసుకొనడానికి సిద్ధంగావుండే ప్రాజెక్టు అది దాన్ని గురించి గతములో ఎన్నోసారులు ఇక్కడ చర్చకు వచ్చింది· గతములో మంత్రిగారు ప్రాజెక్టును టేకప్ చేస్తామనికూడా అన్నారు· ఆ ప్రాజెక్టును ఎపుడు టేకప్ చేస్తారు?

రెండవది పంచాయతీరాజ్‌లో మండలాలకు యిచ్చిన ఈ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఏదయితే ఉందో, అందులో కంటిన్‌జెన్సీ సిబ్బందికి డబ్బు ఇచ్చే పరిస్థితి, స్వీపర్సుకు డబ్బు ఇచ్చే పరిస్థితి, స్కూలు బిల్డింగ్సుకు రెంట్ ఇచ్చే పరిస్థితి లేదు· వారికి 6 శాతం ఆఫ్ శాలరీస్ ఇస్తామని ఎప్పుడో ఇస్యూ చేసిన పాత జి·ఓ· ఈ రోజు అదేవిధంగా వుంది· అక్కడ వేతనాలు సక్రమంగా చెల్లించడానికి అవకాశాన్ని కలుగజేయాలని కోరుతున్నాను·

పంచాయితీలకు ఇచ్చిన చిన్న చిన్న చెరువుల మెయింటెనెన్స్‌కు తగిన డబ్బులు పంచాయతీల దగ్గర లేవు· పంచాయితీలకు పడిపోయే మెయింటెనెన్స్ గ్యాంటును సక్రమంగా రిలీజ్ చేస్తారా?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– నర్సిరెడ్డిగారు మొదట భీమా ప్రాజెక్టు గురించి అడిగారు· ఆ ప్రాజెక్టు మొత్తం ప్రభుత్వ పరిశీలనతో ఉంది· ఈ సంవత్సరము 10 లక్షల రూపాయలు పొందుపరచాము· దిండి ప్రాజెక్టు కూడా ఇస్తాము·

శ్రీ ఎం· వెంకటేశ్వరరావు(డిచ్‌పల్లి):– ఆర్థికమంత్రిగారు ఇందాకా చాలా సంతోషంగా, "అందరు చెప్పినవి నోట్ చేసుకొన్నాను, పరిశీలన చేస్తానని" ఒక మాటలో అన్నారు గనుక, వారికి థాంక్స్ చెప్పి, ఇక అడగవలసింది ఏమీ లేదని తెలియజేస్తున్నాను·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– నర్సిరెడ్డిగారు 6 పర్సెంట్ ఆఫ్ శాలరీస్ కంటిన్‌జెంట్ స్టాఫ్‌కు ఇవ్వాలని ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు ఆ విషయంలో ప్రయత్నము చేస్తానని మనవి చేస్తున్నాను·

శ్రీ ఎస్· ఆంజనేయులు:– రిమోట్ ఏరియా, వెనుకబడిన ఏరియాలకు సంబంధించిన పథకాలు ఎన్ని పెండింగులో ఉన్నాయి? ఎపుడు పూర్తి చేస్తారు?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– వీలయినంత త్వరలో పూర్తి చేస్తాము·

శ్రీ ఎ· వీరప్ప:– పెదపల్లి ప్రాజెక్టు, పాపాగ్నిపై వుంది· ఆ ప్రాజెక్టు ప్రారంభించబడి వుంది· ఆ ప్రాజెక్టు క్లియరెన్స్ రానటువంటి పరిస్థితి ఈ బడ్జెటులో తెలపలేదు· కాంట్రాక్టర్ క్లియరెన్స్ లేదని పని మానివేసినారు· ఎమౌంటు ఎలాట్ చేయలేదు·– ఆ ప్రాజెక్టు విషయం గురించి అనుకుంటున్నారా లేదా? అది సాగుతుందా లేదా? అని చాలా మంది అనుకుంటున్నారు· ఈ చిత్తశుద్ధి ఎక్కడ నుండి వచ్చిందో నాకు తెలియదు· అన్ని ప్రాజెక్టులు పడిపోతున్నాయని చెబుతున్నారు· ప్రాజెక్టులను శుద్ధిచేసే కర్మాగారాన్ని ఒకటి ఏర్పాటు చేస్తే బాగుంటుంది· ఇంతకూ ఆ ప్రాజెక్టు వస్తుందా లేదా?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– ఆ కంట్రాక్టరు దేనివల్ల పనిచేయలేదో తెలుసుకొంటాను·

శ్రీ కె· నూకరాజు:– హౌసింగు విషయంలో ఆర్థికశాఖ మంత్రిగారు కొంత కేటాయింపులు చేశామని అన్నారు· యూనిట్ కాస్టు పెంచామని అన్నారు· తెలుగుదేశం ప్రభుత్వహయాములో పిషర్‌మెన్‌కు, చేనేత కార్మికులకు ప్రత్యేకంగా హౌసింగ్ కోటా కేటాయించడం జరిగింది· ఇపుడున్న బడ్జెటు ఎలొకేషన్‌లో ఎవరికీ కేటాయింపు చేయలేదు· వాళ్లకు ప్రత్యేకంగా కేటాయింపులు చేస్తారా అని అడుగుతున్నాను·

వెసరాల మండలంలో, వుండెసం వానుపద్ద, వరాహానదిపై రిజర్వాయర్ నిర్మిస్తే 56 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది ఈ విషయం కన్సిడర్ చేయాలని కోరుతున్నాను· ఫిషర్‌మెన్‌కు, చేనేత కార్మికులకు కోఆపరేటివ్ బడ్జెటులో ప్రత్యేక కేటాయింపు

వారికొరకు చేయాలని కోరుతున్నాను· అధ్యక్షా, మరల క్లియర్‌గా చెబుతున్నాను· వరాహ నదిమీద వుండేసం వాగువద్ద రిజర్వాయర్ కట్టినట్లయితే 4 కోట్ల రూపాయలతో పూర్తి అవుతుంది· దానివల్ల 55 వేల ఎకరాల ఆయకట్టు ఏర్పడుతుంది· రిజర్వాయర్ కట్టినట్లయితే 10-15 గ్రామాలు డ్యామేజీకి గురికాకుండా పోతుంది· రిజర్వాయర్‌ను కన్‌స్ట్రక్ట్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను·

శ్రీ ఎస్ సంతోష్‌రెడ్డి:- నూకరాజుగారు చెప్పింది నోట్ చేసుకొన్నాను·

శ్రీ వి· కిష్టారెడ్డి (నారాయణఖేడ్):- నా నియోజక వర్గములో వుజలంపాడు ప్రాజెక్టుకు 30 లక్షలు ఇస్తామని ఓటాన్ ఎకౌంట్ బడ్జెటు అయిన తరువాత ముఖ్యమంత్రిగారు చెప్పారు· దానికి సంబంధించి బడ్జెటులో ఏమైనా ప్రొవిజన్ చేశారా? Foundation stone to this project was laid when Chandrababu Naidu was the Minor Irrigation Minister. He turned the tables. When the Congress Party came to power, our Chief Minister promised to sanction Rs. 30 lakhs to this project.

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:- దాన్ని పరిశీలన చేస్తాను· నోట్ చేసుకోవడం జరిగింది·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎమ్·బి· చౌహాన్:- నేను ఎక్కువ ప్రశ్నలు అడగదలచుకోలేదు· ఒకటే ప్రశ్న 9·40 అడుగుతాను· నా నియోజకవర్గములో దిండి మీడియమ్ ప్రాజక్టు గురించి నేను అడగక ముందే సంతోష్‌రెడ్డిగారు సంతోషముగా వాగ్దానము ఇచ్చారు· సంతోషిస్తున్నాను· కాని 20 ఏళ్లనుంచి ఏ ప్రభుత్వమూ కూడా వాగ్దానాలు ఇస్తూ వోయింది· కనీసం, జనార్ధన రెడ్డిగారు మా నల్లగొండకు 8 ఫిబ్రవరి 1991న వచ్చినప్పుడు ఎస్యూరెన్స్ ఇచ్చారు· జి·వో·ఎమ్·ఎస్·నెం· 338, తేదీ: 12·8·91 - ఇక్కడ ఏన్యుయల్ ప్లాన్ 1991-92లో దిండి ప్రాజక్టు మూడు అడుగులు షట్టర్స్ ఎత్తుపెంచడం కోసం జి·వో లో మెన్షన్ చేయబడింది· కాని బడ్జెట్‌లో చిల్లిగవ్వ ఇవ్వబడలేదు· నాకు భయంగా ఉంది· మీరు సప్లిమెంటరీనుంచి అయినా, కంటిన్‌జెన్సీనుంచి అయినా ఇవ్వండని ప్రార్థిస్తున్నాను·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు బద్దు చౌహాన్‌గారు చెప్పారు దిండి ప్రాజక్టు విషయము· దానికి జి·వో· కూడా ఇచ్చాము· దానికి తగినన్ని నిధులు కూడా ఇచ్చి ఈ సంవత్సరమే మొదలు పెడతాము·

శ్రీ టి· పెంచలయ్య (కోడూరు):- ఆర్·టి·సి·లో బస్ ఛార్జీలు పెంచి, గల్ఫ్ సర్ ఛార్జి అనికూడా పెట్టారు· అది తీసేస్తారా, లేదా? రెండవది, కడప జిల్లాలో రాజంపేట, కోడూరు తాలూకాలలో ప్రసిద్ధి చెందినటువంటి చెయ్యేరు ప్రాజక్టు 15 సంవత్సరాల క్రితం ప్రారంభించబడింది· అప్పుడు ప్రారంభించే సమయములో రు· 6 కోట్లు అని అంచనాలు వేసారు· ఇప్పటికి దాదాపుగా అది ఈ 15 సంవత్సరాలలో రు· 45 కోట్లు అయింది అందులో డ్రాట్ పోర్షన్ ఏరియా క్రింద అయ్యే పరిస్థితి ఉంది· దానికి చేసినటువంటి ఎలోకేషన్స్ ఇప్పుడు చూస్తే అసలు ఉద్యోగస్థుల ఛార్జీలకే సరిపోయే పరిస్థితి లేకుండా

కుండి· దానిని మీరు ఏమైనా పెంచుతారా? ఎప్పటిలోపల చేయించగలుగుతారు? మూడవది, గాలేరు – నగరికి ఇదివరకు ఏదో చేశారు, కేటాయింపులు చేస్తామన్నారు· సిన్న, మొన్న మేము విన్నది ఏమిటంటే ఇన్‌వెస్టిగేషన్ డివిజన్స్ ఇప్పుడు ఏర్పడి ఏదో చేస్తున్నాయి అని· ఎప్పటిలోపల అవి పూర్తి చేస్తారు? మీరు దానిని ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– గాలేరు – నగరికి రు· 10 కోట్లు మేము బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది· అది మీరు చూసే ఉన్నారు·

శ్రీ టి· పెంచలయ్య:– ఒక్క నయాపైస ఖర్చు చేయలేదు·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– ఇప్పుడు చేస్తాము·

శ్రీ టి· పెంచలయ్య:– ఇన్‌వెస్టిగేషన్ డివిజన్స్ మొన్ననే వేశారు· ఎప్పటిలోపల కంప్లీట్ చేస్తారు? ఇప్పుడు ఎంతవరకు ఖర్చయింది· ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? మాకు కాస్త చెప్పండి· నేను స్పెసిఫిక్‌గా అడిగాను· ఆర్·టి·సి·లో సర్‌ఛార్జి తీసేస్తారా లేదా? చెయ్యేరు ప్రాజక్టు ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారు? ఎలోకేషన్స్ ఏ రకంగా ఉన్నాయి? అవి సెలవిస్తారా?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– అవి నోట్ చేసుకొని పరిశీలిస్తాను· ఇప్పుడు నా దగ్గర సమాచారం లేదు· నేను లెటర్ వ్రాస్తాను కావాలంటే·

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (కామారెడ్డి):– గత తెలుగుదేశం ప్రభుత్వములో కామారెడ్డిలో ఉన్న ఆల్కహాల్ ఫ్యాక్టరీ మూసివేశారు· ఇప్పుడు ఉన్న ఆర్థికశాఖామాత్యులు అప్పుడు ఎమ్·ఎల్·ఏగా ప్రశ్న వేశారు· ఆ ఫ్యాక్టరీని తెరుస్తామని చెప్పారు· ఎప్పటివరకు తెరుస్తారో మంత్రిగారు చెపుతారా?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– నేను ఎమ్·ఎల్·ఎ·గా ఉన్నప్పుడు వారు మంత్రిగా ఉండిరి· వారికి సంబంధించినదే నాకు సంబంధించినది· ఆఫీసర్స్‌తో మీటింగు ఏర్పాటుచేసి వివిధంగా పునరుద్ధరించారో ఆలోచిస్తాను·

శ్రీ కె· బొజ్జి (భద్రాచలం):– భద్రాచలం పట్టణములో 10వేల జనాభా ఉంటే మంచినీళ్ల ట్యాంకు కట్టారు· ఇప్పుడు ఆ పట్టణములో దాదాపు 40 వేల మంది అయ్యారు· అలాగే అక్కడి దేవస్థానానికి రోజుకి 4 వేల మంది భక్తులు వస్తున్నారు· అక్కడ మంచినీళ్ల ట్యాంకుకోసం 1988లో సర్వే చేస్తే అది రు· 50 లక్షలకు వచ్చింది· పోయిన మార్చిలో నేను ముఖ్యమంత్రిగారిని అడిగితే తప్పకుండా ప్రయత్నం చేస్తానన్నారు· లెటర్ కూడా ఇచ్చాను· ఈవేళ ఇక్కడ ముఖ్యమంత్రిగారు లేరు· ఆర్థిక మంత్రిగారు ఏమైనా భద్రాచలం ట్యాంకుపిషయం ఏమైనా చేపడతారేమోనని తమద్వారా అడుగుతున్నాను·

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:– మనము ఇప్పుడు 18 రోజులు డిమాండ్స్‌మీద చర్చ చేసుకుంటాము· అప్పుడుకూడా మాట్లాడుకోవచ్చు· ఇప్పటికే చాలా కాలాతీతం అయింది· అందరూ వెళ్లిపోదాము అంటున్నారు, ముగించేయండి·

శ్రీ బి. సత్యనారాయణమూర్తి (పరవాడ):- ఈ సంవత్సరం - 1991-92లో ప్రభుత్వపరంగా జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు స్థాపించే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- లేవు.

شری ابراہیم بن عبداللہ مسقطی :- اولڈسٹی کے اندر سڑکوں کی چوڑائی کرنے کا ایک پلان بنایا گیا تھا جو کافی دنوں سے تعطل میں پڑا ہوا ہے۔ اسکے لئے آپ نے اپنے بجٹ میں کوئی بجٹ نہیں رکھا۔ جب بھی ہم بلدیہ اور قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کے آفیسرس سے ملتے ہیں تو آفیسرس ہمکو جواب دیتے ہیں کہ ہمارے پاس کوئی بجٹ نہیں ہے۔ پھر کام کیسے کروا سکتے ہیں۔ ایسا معلوم ہوتا ہے کہ حکومت اولڈسٹی میں روڈ وائڈننگ کرنا نہیں چاہتی ہے۔ اگر کرنا چاہتی ہے تو کب سے کام شروع کرنیوالی ہے۔ اولڈسٹی کی سڑکیں بالکل تنگ ہوگئی ہیں۔ عوام کو جانے کیلئے راستہ نہیں مل رہا ہے۔ لیکن اب منسٹر صاحب کہتے ہیں کہ روڈ وائڈننگ کیجائیگی۔ میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ آپ نے اپنے بجٹ میں اسکے لئے کوئی بجٹ مختص نہیں کیا ہے پھر کہاں سے کام کروائینگے۔

شری ایس۔ سنتوش ریڈی :- اولڈسٹی کی ترقی کے لئے ہماری سرکار غور کر رہی ہے۔ ہم اولڈسٹی سے یا آپ سے ناراض نہیں ہیں۔ آپ کے جو بھی مسائل ہیں جو بھی مطالبات ہیں ہم اس پر ضرور غور کرینگے۔ میونسپل کارپوریشن کے ڈیمانڈ کل یا پرسوں پیش ہونے والے ہیں اسوقت آپ اپنے مطالبات رکھ سکتے ہیں۔ میونسپل منسٹر صاحب ضرور جواب دینگے اور اگر فینانس کا معاملہ ہو تو میں آپ کے ساتھ ہوں۔

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మంత్రిగారినుంచి కొన్ని సమాధానా9 50 లైనా వస్తాయని మేము అనుకొన్నాము. నేను బడ్జెట్‌ను చెత్త బడ్జెట్ అని అంటే రా. మంత్రిగారి సమాధానాలు పరమచెత్తగా ఉన్నాయి.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరం తెలియజేశారు).

ఛైర్మన్:- మీకు అవకాశం ఇచ్చింది ప్రశ్న అడగడానికి కాని విమర్శించడానికి కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.- అప్పుడప్పుడు జోక్స్‌కూడా లేకపోతే ఎట్లా? ఇది హ్యూమర్.

ఛైర్మన్:- పేషెన్స్ కూడా ఎగ్జాస్ట్ అయిపోతోంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు అందరికీ కాండక్ట్ సర్టిఫికేట్స్ ఇచ్చారు వాళ్ళ వారందరికీ వెరీ గుడ్, మిత్రపక్షాలవారికి కొద్దిగా కాకాపట్టడానికి ఫెయిర్ అన్నారు, మేమంతా బాడ్. మేమంతా సంతోషించాం. అసలు సర్టిఫికేట్లు ప్రజలు ఇవ్వాలి.

ఛైర్మన్.- ఇలా మాట్లాడితే పర్సన్ డిఫీట్ అవుతుంది. మీ ప్రశ్నలకు సమాధానాలు రావు.

శ్రీ ఎస్· చంద్రబాబునాయుడు:- సెల్ఫ్-ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్స్‌కు 25 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని మంత్రిగారు చెప్పారు· గతంలో అంటే 1989-90లో అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు వందకోట్ల రూపాయలు కేటాయించమన్నారు· ఆ సంవత్సరం వంద కోట్ల రూపాయలలో ఎంత ఖర్చుపెట్టారు· ఇక 25 కోట్ల రూపాయలు కేటాయించి ఆరునెలలు అయిపోయింది· అందులో ఇప్పటికి ఎంతమందికి ఎంప్లాయ్‌మెంట్ ప్రొవైడ్‌చేశారు? ఇక గవర్నమెంట్‌కు రెవిన్యూ తగ్గిపోయిందని మీరు చాలాసార్లు చెప్పారు· మొన్న ఎన్నికలకు ముందు మే రెండవ తారీఖున నాలుగు జి·ఓ·లు ఇష్యూ చేశారు· 376 నెం· జి ఓ లో సిమెంట్ ఇండస్ట్రీస్‌కు సేల్స్‌టాక్స్ ఎగ్జెంప్షన్ ఇవ్వడం జరిగింది ఎక్సయిజ్ డ్యూటీని 45 రూ ల నుంచి 70 రూ·లకు పెంచి మళ్లీ దానిని 55 రూపాయలకు తగ్గించారు· ఓ·ఎన్·జి·సి· అయిల్ ఫీల్డ్‌కు సేల్స్‌టాక్స్ ఎగ్జెంప్షన్ ఇవ్వడం జరిగింది· 5 సంవత్సరాలు సేల్స్‌టాక్స్ ఎగ్జెంప్షన్ ఇచ్చారు· ఈ జి·ఓ·లవల్ల ప్రభుత్వానికి ఎంత నష్టంవచ్చిందో ఒక వైట్‌పేపర్ పబ్లిష్ చేస్తారా? ఇక మూడవది 1990-91లో పవర్‌కు మోటివ్‌పోనే 4·3 కోట్ల 65 లక్షలు అంటే 48·2 పర్సెంట్ ఉంటే ఈ సంవత్సరం బడ్జెట్‌లో 584 కోట్లు అంటే 42పర్సెంట్ మాత్రం ఉంది· అంటే 6 పర్సెంట్ డిఫరెన్స్ ఉంది ఇది వాస్తవమేనా?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, ఎన్నిచెప్పినా కొందరిలో పరివర్తన రాదు· అంతే· మనం చక్కని సాంప్రదాయాలను కాపాడాలని ఇంతకుముందు నేను మాట్లాడుతూ విజ్ఞప్తిచేశాను· మళ్లీ చెత్త అన్నాడు అధ్యక్షా· ఇక చంద్రబాబునాయుడుగారు అడిగిన ప్రశ్నలకు రిటన్ అన్సర్స్ పంపుతాను· నేను నోట్ చేసుకొన్నాను·

Chairman:- The House is adjourned to meet again at 8.30 A.M. tomorrow i.e., 30.8.91.

(The House then adjourned at 9.55 P.M. to meet again at 8.30 A.M. on Friday, the 30th August, 1991.)

పేజి నెం.

6. ప్రకటన:

– సభా కార్యక్రమ సలహా సమితి నిర్ణయముల గురించి. .. 212

7. ప్రభుత్వ బిల్లు:

– 1991, నేరవిచారణ ప్రక్రియాస్మృతి (ఆంధ్రప్రదేశ్ రెండవ సవరణ) బిల్లు.
– (ప్రవేశపెట్టబడినది) .. 215

8. సభలోని స్థానమునకు రాజీనామా:

– శ్రీ వై. ఎస్. వివేకానందరెడ్డి రాజీనామా.
(ఆమోదింపబడినది) .. 215

9. 1991–92 సం.నకు బడ్జెటుపై సాధారణ చర్చ. .. 216

10. ప్రకటన:

– సర్వశ్రీ గుమ్మడి నరసయ్య, ఎన్. వి. కృష్ణయ్య, ఎం. ఎల్. ఎ. ల అరెస్టు గురించి. .. 239

11. 1991–92 సం.నకు బడ్జెటుపై సాధారణ చర్చ. – (ఆరవ రోజు) .. 239